అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

శనివారం 01-03-2025

సంపుటి : 11 | సంచిక : 59 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల : 6.50



మందగించిన ఆర్థిక వ్యవస్థ

డిసెంబర్ త్రైమాసికంలో 6.2 శాతమే వృద్ధి

నాలుగేండ్ల కనిష్టానికి

తయారీ రంగం వెలవెల : ఎన్ఎస్ఓ వెల్లడి

వివరాలు 15లో..



మాముసూరు ఎయిర్‌పోర్ట్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తితో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఉత్తర్వులు

ఎయిర్‌పోర్ట్ అథారిటీకీ పౌర విమానయాన శాఖ లేఖ

6లో..



ఫ్రైడే

మార్కెట్లలో కొనసాగుతున్న ట్రంప్ సుంకాల మంట

సెన్సెక్స్ 1400 పాయింట్లకు పైగా పతనం

రూ.9 లక్షల కోట్ల సంపద ఆవిరి

వివరాలు 6లో..



ఆగని పతనం

28 పైసలు క్షీణించి రూ.87.46కి..

భారం కానున్న దిగుమతి ఉత్పత్తులు

వినియోగదారుల నెత్తిన శిరోభారమే : ఆర్థిక నిపుణులు

15లో..



బెదిరిస్తే భయపడం

రాష్ట్రానికి ప్రత్యేకంగా తీసుకొచ్చిన ప్రాజెక్టులేంటో చెప్పండి

సైంధవుడిలా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి... ముమ్మాటికీ రాష్ట్ర ప్రాజెక్టుల్ని అడ్డుకుంటుంది ఆయనే

మోడీ వ్యక్తిగత ఆస్తులు అడగలే.. లిక్కర్ దందా కోసం ఢిల్లీ వెళ్లలే : బీజేపీ, బీఆర్ఎస్‌పై సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వల్లే రాష్ట్రంలో మిగిలిన మెట్రో ప్రాజెక్టుకు అనుమతి లభించడంలేదని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి విమర్శించారు. 'రాష్ట్రానికి ప్రత్యేకంగా తీసుకొచ్చిన ప్రాజెక్టులు ఏంటో చెప్పండి కిషన్ రెడ్డి గారూ...నోరు పెద్దది చేసుకుని బెదిరిస్తే భయపడేవారు ఇక్కడెవరూ లేరు' అని ఆయన కిషన్‌రెడ్డికి కౌంటరిచ్చారు. మెట్రో, ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టులను కిషన్‌రెడ్డి అడ్డుకొంటున్నారని ఆరోపించారు. సబర్మతి సుందరీకరణను ప్రశంసించిన కిషన్‌రెడ్డి, మూసీ ప్రక్షాళన ప్రాజెక్టును మాత్రం వ్యతిరేకిస్తున్నారని అన్నారు. తాము... ప్రధాని మోడీ వ్యక్తిగత ఆస్తుల్ని అడగడం లేదనీ, రాష్ట్రం నుంచి పన్నుల రూపంలో కేంద్రానికి వెళ్లిన నిధుల్లో రాష్ట్ర వాటా ఇవ్వాలని మాత్రమే కోరుతున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిధులన్నీ యూపీ, బీహార్‌లకే ఇస్తోందని విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన పార్టీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. ఆ తర్వాత తనను కలిసిన విలేకర్లతో ...6లో

ప్రజలందరికీ డిజిటల్ హెల్త్ కార్డులు

గోప్యత కోసం చట్టం

వెయ్యి ఎకరాల్లో స్పెషలైజేషన్ క్యాంపస్ నిర్మాణం

ఫ్యామిలీ డాక్టర్ల సంప్రదాయం పెరగాలి : పద్మవిభూషణ్ డాక్టర్ నాగేశ్వరరెడ్డి సన్మాన కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రజలందరికీ డిజిటల్ హెల్త్‌కార్డులు ఇస్తామని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. దానికోసం ఆరోగ్య సమాచార భద్రత, గోప్యత కోసం ప్రత్యేక చట్టం తెస్తామన్నారు. భవిష్యత్ తరాల డాక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఈ డేటానే ఆస్తిగా ఇస్తుందన్నారు. ఆరోగ్యరంగ విస్తరణ, పరిశోధనలు, సేవలు అన్నీ ఒకేచోట లభ్యమయ్యేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. దానికోసం అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో వెయ్యి ఎకరాల్లో అత్యాధునిక వైద్య సదుపాయాలతో హెల్త్ క్యాంపస్‌ను నిర్మిస్తామన్నారు. ఏఐజీ ఆస్పత్రి చైర్మెన్ డాక్టర్ డీ నాగేశ్వరరెడ్డికి పద్మవిభూషణ్ అవార్డు వచ్చిన సందర్భంగా ఎన్ఆర్ఐ వైద్యుల ఆధ్వర్యంలో శుక్రవారం సన్మాన కార్యక్రమం జరిగింది. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ డాక్టర్ నాగేశ్వరరెడ్డికి పద్మవిభూషణ్ రావడంతో తెలుగువారి ఖ్యాతి విశ్వవ్యాప్తం అయ్యిందని చెప్పారు. దేశంలోనే అత్యుత్తమ పురస్కారం భారతరత్న ఇప్పించే బాధ్యతను ...6లో



సన్నగిల్లుతున్న ఆశలు

జీపీఆర్ మిషన్ స్కాన్‌లో కార్మికుల ఆనవాళ్లు!

- మట్టిలో కూరుకుపోయినట్టు ప్రచారం?
- నేడో రేపో ఉత్కంఠకు తెర
- పనిలో 11 రెస్క్యూ టీంలు, మూడు షిఫ్టులు, షిఫ్టుకు 100 మంది
- బోర్ మిషన్‌ను తునకలు చేసి బయటకు పంపుతున్న టీం సభ్యులు
- ఇంకా బురద నీరు రావడంతో ముందుకు వెళ్లలేకపోతున్న రెస్క్యూ టీం

పుకార్లు నమ్మొద్దన్న కలెక్టర్

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగం (ఎల్ఎల్‌బీసీ)లో చిక్కుకున్న వారి కోసం సహాయక చర్యలు మరింత వేగం పుంజుకున్నాయి. సహాయక చర్యల్లో శుక్రవారం కొంత పురోగతి వచ్చినట్టు సమాచారం. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద ఎనిమిది రోజుల కిందట జరిగిన ప్రమాదంలో 8 మంది గల్లంతైన విషయం తెలిసిందే. ప్రమాదం జరిగిన నాటి నుంచి కార్మికులను, ఉద్యోగులను రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేపట్టింది. అన్ని రకాల రక్షణ, సహాయక టీమ్‌లను రప్పించింది. కేంద్ర బృందం వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రమాద స్థలంలో రక్షణ చర్యలను వేగవంతం చేసేందుకు నేషనల్ జియో ఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఎన్‌జీఆర్ఐ) రంగంలోకి దిగింది. కూరుకుపోయిన వారి స్థితిని తెలుసుకునే ప్రయత్నంలో ప్రత్యేక బృందం జీరో గ్రావిటీ రాడార్ (జీపీఆర్) టెక్నాలజీని ఉపయోగించింది. మిషన్ ఆధారంగా బృందం సభ్యులు టన్నెల్‌ను పూర్తిగా స్కాన్ చేశారు. మట్టిలో ఉన్న వారు మూడు మీటర్ల లోతులో కూరుకుపోయినట్టు పరికరాలు గుర్తించినట్టు తెలుస్తోంది. దీంతో ఐదు మృతదేహాలను గుర్తించినట్టుగా వార్తలు బయటకు వచ్చాయి. వీటిని ఎవరూ అధికారికంగా ధ్రువీకరించడం లేదు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని కొట్టిపారేశారు. గల్లంతైన వారిని వెలికి తీయడం కోసం బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయని ...6లో



ఉత్తరాఖండ్‌లో ఘోరం..

మంచులో చిక్కుకున్న 57 మంది కార్మికులు

32 మందిని రక్షించిన ఆర్మీ

ముగ్గురికి గాయాలు.. ఆస్పత్రికి తరలింపు

25 మంది కోసం కొనసాగుతున్న గాలింపు

రంగంలోకి ఆర్మీతో పాటు ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్, ఐటీబీపీ

కఠిన వాతావరణ పరిస్థితులతో సహాయక చర్యలకు ఆటంకం

చమోలీ జిల్లాలో ఘటన

డెహ్రాడూన్ : ఉత్తరాఖండ్‌లో ఘోరం చోటు చేసుకున్నది. గత కొన్ని రోజుల నుంచి భారీగా కురుస్తున్న మంచు ఇక్కడ బీభత్సం సృష్టించింది. మంచు చరియలు విరిగి పడటంతో 57 మంది బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బీఆర్ఓ) కార్మికులు వాటి కింద కూరుకుపోయారు. వారిలో 32 మందిని సహాయక బృందాలు రక్షించాయి. చమోలి జిల్లా మనా గ్రామం వద్ద ఈ ఘటన చోటు చేసుకున్నది. మిగతావారిని రక్షించేందుకు సహాయక, రక్షణ చర్యలు కొనసాగుతున్నాయి. అయితే, అక్కడ వర్షం, భారీగా మంచు కురుస్తుండటంతో సహాయక చర్యలకు ...15లో



ఎస్ఎల్‌బీసీపై సమగ్ర న్యాయ విచారణ చేయాలి

ఇద్దరు కేంద్ర మంత్రులున్నా అందని సాంకేతిక సహాయం

బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

సొరంగ ప్రమాదానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

15లో..

పుప్పాలగూడలో భారీ అగ్నిప్రమాదం

ముగ్గురు మృతి, ఒకరికి తీవ్రగాయాలు

రెండంతస్తుల భవనంలో చెలరేగిన మంటలు


మృతుల్లో ఇద్దరు మహిళలు, బాలిక

పలువురిని కాపాడిన అగ్నిమాపక సిబ్బంది



నవతెలంగాణ-గండిపేట్

రంగారెడ్డి జిల్లా మణికొండ మున్సిపాలిటీ పుప్పాలగూడలో శుక్రవారం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. రెండంతస్తుల భవనంలో మంటలు వ్యాపించడంతో ముగ్గురు మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, బాలిక ...7లో



ఏపీ వార్షిక బడ్జెట్ రూ.3.22 లక్షల కోట్లు

అసెంబ్లీలో ప్రవేశపెట్టిన మంత్రి పయ్యావుల

అమరావతి: ఏపీ శాసనసభలో 2025-26 వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టారు. రూ.3.22 లక్షల కోట్లతో బడ్జెట్‌ను సభ ముందుకు తీసుకొచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ.48వేల కోట్లు కేటాయించారు. రెవెన్యూ వ్యయం రూ.2,51,162 కోట్లు, మూలధన వ్యయం అంచనా రూ.40,635 కోట్లు, రెవెన్యూ లోటు రూ. 33,185 కోట్లు, ద్రవ్య లోటు ...15లో

సంక్షేమానికే పెద్దపీట

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి

సబ్సిడీలు, మార్జిన్ మనీ ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధం

బ్యాంకర్ల ద్వారా స్వయంఉపాధి పథకాలకు రూ. ఆరు వేల కోట్లు

ఈ నెల 2న వనపర్తిలో ప్రారంభించనున్న సీఎం : బ్యాంకర్ల త్రైమాసిక సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బేగంపేటలో బ్యాంకర్లతో సమీక్ష నిర్వహించారు. ఆ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేండ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ కార్పొరేషన్లన్నింటినీ నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. సబ్సిడీలు, మార్జిన్ మనీ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. స్వయం ఉపాధి పథకాలకు బ్యాంకర్లతో కలిసి సుమారు రూ. ఆరువేల కోట్ల విలువైన ఉపాధి పథకాలను వచ్చేనెల 2న సీఎం రేవంత్ రెడ్డి వనపర్తిలో ప్రారంభిస్తారనీ, స్వయం ఉపాధి పథకాల పంపిణీ, సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ఓ పండుగలా నిర్వహిస్తుందని ...15లో



అమ్మకు ఆంక్షలు

గర్భిణులకు సాయంపై కేంద్రం మీనమేషాలు

గర్భిణులు, వారికి పుట్టబోయే బిడ్డలకు పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా ఆరోగ్యకరమైన భావి భారతాన్ని అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన "ప్రధాన మంత్రి మాతృ వందన యోజన" (పీఎంఎంవీవై) పథకం ఒక అడుగు ముందుకు ... రెండడుగులు వెనక్కి అన్న చందాన సాగుతోంది. ఆర్థిక భారాన్ని తగ్గించుకోవాలని సవాలక్ష ఆంక్షలు పెట్టి కేంద్ర ప్రభుత్వం క్రమంగా ఈ స్కీంను అటకెక్కించే ప్రయత్నం చేస్తోంది. 2019-20లో 36.1 శాతం లబ్ధిదారులకు అందగా, 2023-24 కొచ్చేసరికి 8.5 శాతానికి తగ్గిపోయింది. 2017 నుంచి కేసీఆర్ కిట్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం అమలుకు శ్రీకారం చుట్టింది. గతేడాది రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ దీనికి మంగళం పాడింది. దాంతో గత 13 నెలలుగా రాష్ట్రంలో గర్భిణుల ఆర్థిక సాయం పథకం ఆగి పోయింది. బాలింతలు, చిన్న పిల్లల పౌష్టికాహారంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



పీఎంఎంవీవైను అటకెక్కించే యత్నం

మొత్తానికే ఎసరు పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం

బాలింతలు, చిన్న పిల్లల పౌష్టికాహారంపై వివక్ష

ఊరగొండ మల్లేశం

2010లో "ఇందిరాగాంధీ మాతృత్వ సహయోగ్ యోజన" పేరిట గర్భిణుల ఆర్థిక పథకాన్ని దేశంలోని 50 జిల్లాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా కేంద్ర ప్రభుత్వం చేపట్టింది. 2014లో అధికారం చేపట్టిన మోడీ సర్కార్ 2017లో ఈ పథకం పేరు మార్చి 'ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన'గా దేశ వ్యాప్తంగా అమలుకు శ్రీకారం చుట్టింది. మొదటి రెండు కాన్పులకు రూ.5వేల చొప్పున ఈ పథకం కింద అర్హులకు అందిస్తారు. అయితే ఈ పథకం ఆరంభ శూరత్వానికే పరిమితమైంది. మొదట్లో ఆర్భాటం చేసిన కేంద్రం క్రమంగా దీన్ని కుదించే చర్యలు మొదలు పెట్టింది. రెండు కాన్పులకు కాకుండా ఒకే కాన్పుకు ఇస్తామని 2023లో మెలిక పెట్టింది. దేశ వ్యాప్తంగా పెద్దఎత్తున విమర్శలు రావడంతో పథకాన్ని రెండు కాన్పులకు పునరుద్ధరించింది. అయితే రెండవ కాన్పులో ఆడపిల్ల పుడితేనే వర్తింపజేస్తామని షరతులు విధించింది. దాంతో ఈ పథకం లబ్ధిదారుల సంఖ్య ప్రతి ఏటా తగ్గిపోతోంది. జాతీయ ఆహార భద్రతా చట్టం 2013 ప్రకారం దేశంలోని స్త్రీలందరూ ప్రసూతి ప్రయోజనాలకు అర్హులు. ఈ పథకాన్ని ...6లో

బీఓబీ మర్చంట్ యాప్‌తో క్యాష్‌బ్యాక్

సొంతగా రివార్డులు ఇవ్వొచ్చు



హైదరాబాద్ : ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా (బీఓబీ) తాజాగా ఆర్బీఐ మార్గదర్శకత్వంలో సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ (సీబీడీసీ) ఏర్పాటు చేసిన ప్రోగ్రామబిలిటీపై వ్యాపారుల కోసం 'మర్చంట్ లాయల్టీ ప్రోగ్రామ్' పేరుతో కొత్త పైలట్ ప్రాజెక్టును ఆవిష్కరించింది. మర్చంట్ లాయల్టీ లేదా క్యాష్ బ్యాక్ ప్రోగ్రామ్ అనేది భారత బ్యాంకింగ్ రంగంలోనే తొలిదని బీఓబీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజయ్ వి ముడలయర్ పేర్కొన్నారు. ఇది తమ చిన్న, మధ్యతరహా వ్యాపారులకు వినియోగదారులను ఎక్కువగా ప్రోత్సహించేలా క్యాష్‌బ్యాంక్ ఆఫర్‌లను రూపొందించడానికి అధికారం ఇస్తుందన్నారు. బ్యాంక్ ఆఫ్ బరోడాలో ఖాతా కలిగి ఉన్న, బీఓబీ మర్చంట్ యాప్‌లో నమోదు చేసుకున్న స్థానిక రిటైల్ దుకాణాలు, కిరాణా దుకాణాలు, ఫార్మసీలు వంటి వ్యాపారులు ఇప్పుడు స్వతంత్రంగా క్యాష్‌బ్యాక్/లాయల్టీ ప్రోగ్రామ్‌లను రూపొందించుకోవడానికి ఇది వీలు కల్పిస్తుందన్నారు. ఇలాంటి రివార్డ్ ప్రోగ్రామ్‌ను నిర్వహించడానికి మౌలిక సదుపాయాలు లేదా సాఫ్ట్‌వేర్‌ను సేకరించడంలో సంబంధిత పెట్టుబడులు పెట్టాల్సిన అవసరం లేకుండానే ఈ సదుపాయాన్ని పొందవచ్చని ఆ బ్యాంక్ తెలిపింది.

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ తవ్వకాన్ని మధ్యలో ఆపారెందుకు?

హరీశ్‌రావుకు జూపల్లి ప్రశ్న

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ హయాంలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను 200 మీటర్లు తవ్వి ఎందుకు ఆపారని మాజీ మంత్రి హరీశ్‌రావును మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశ్నించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్‌కు పేరు వస్తుందనా? లేక తక్కువ లాభం వచ్చే టన్నెల్‌ను తవ్వడమెందుకని వదిలేశారా? మాజీ మంత్రి హరీశ్‌రావు చెప్పాలన్నారు. రాజకీయ దురుద్దేశంతోనే హరీశ్‌రావు విమర్శలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రమాదం జరిగినప్పుడు ఆ పనులు చేపట్టిన సంస్థ ప్రతినిధులు అప్రమత్తం చేసి ఉండకపోతే 40 మంది వరకు కార్మికులు చనిపోయేవారని తెలిపారు. ప్రాజెక్టుపై మాట్లాడే హక్కు బీఆర్ఎస్‌కు లేదని కొట్టిపారేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నేతలు మెట్టు సాయికుమార్, అల్లం భాస్కర్, గజ్జి భాస్కర్ పాల్గొన్నారు.

మూడెకరాల వరకు రైతు భరోసా చెల్లించండి

అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మూడెకరాల వరకు లబ్దిదారులకు రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి రామకృష్ణరావు, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రఘునందన్ రావు, డైరెక్టర్ గోపితో సమీక్ష సమావేశం నిర్వహించారు. రైతు భరోసా పథకం కింద లబ్ది పొందిన రైతుల వివరాలను గ్రామాల్లో ఫ్లెక్సీల ద్వారా ప్రచారం చేయాలని ఆదేశించారు. లబ్దిదారుల పేర్లు అందరికీ కనిపించేలా, గ్రామ ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేయాలని సూచించారు.

టెన్త్ ప్రీఫైనల్ సమయాన్ని మార్చాలి : పూల రవీందర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఈనెల ఆరో తేదీ నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి ప్రీఫైనల్ పరీక్షల సమయాన్ని మార్చాలని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ ప్రభుత్వాన్ని కోరారు. మధ్యాహ్నం 12.15 నుంచి 3.15 గంటల వరకు నిర్వహించాలని విద్యాశాఖ అధికారులు నిర్ణయించారని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎండల తీవ్రత నేపథ్యంలో విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పదో తరగతి ప్రీఫైనల్ పరీక్షలను ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించాలని సూచించారు. ఈ మేరకు ఎస్‌సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్, ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు ఎ కృష్ణారావుకు ఫోన్‌చేసి విజ్ఞప్తి చేశారు. విపరీతమైన ఎండల నేపథ్యంలో మధ్యాహ్నం పరీక్షలకు హాజరైతే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడతారని వివరించారు.

ఉదయంపూట పరీక్షలు నిర్వహిస్తే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఉండబోవని స్పష్టం చేశారు. విద్యాశాఖ అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు.

ఐబిసి, 2016 క్రింద ఇ-వేలం అమ్మకపు ప్రకటన

మెసర్స్ జివికె ఇండస్ట్రీస్ లిమిటెడ్ (జివికెఐఎల్) (లిక్విడేషన్‌లో)

రిజిస్టర్డు ఆఫీసు: ప్లాట్ నెం.10, పైగా కాలనీ ఫేజ్-1, సర్దార్‌పటేల్ రోడ్, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500003.

ఐబిబిఐ (లిక్విడేషన్ ప్రాసెస్) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 32తో చదవగల ఐబిసి, 2016 యొక్క సెక్షన్ 35(ఎఫ్) క్రింద లిక్విడేటర్ ద్వారా లిక్విడేషన్ ఎస్టేట్ యొక్క ఫార్మింగ్ పార్ట్ జివికెఐఎల్ యొక్క దిగువ ఆస్తులను అమ్మకానికి ఎన్ఇఎస్ఎల్ యొక్క ఇ-వేలం ప్లాట్‌ఫామ్ ద్వారా బిడ్లను ఆహ్వానిస్తున్నారు.

రెగ్యులేషన్స్ 32(ఎ) నుండి (డి) ప్రకారం క్రింద జివికెఐఎల్ యొక్క ఆస్తుల అమ్మకం. పూర్తి వివరాలు దిగువ కలవు	రిజర్వు ధర (రూ.)	ధరావత్తు (రూ.)	బిడ్ పెంపుదల మొత్తం (రూ.)
ప్లాంట్ & మెషినరీ మరియు పవర్ ప్లాంట్ బిల్డింగ్స్: ప్రధానంగా జెగురుపాడు, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, ఆం.ప్ర వద్దగల 1) 148.85 ఎండబ్ల్యు అల్‌స్టోమ్ (జిటి13ఇ2 డ్యూయల్ ఫ్యూయల్) గ్యాస్‌టర్బైన్; 2) 80 ఎండబ్ల్యు అల్‌స్టోమ్ (ఎన్ఇఎస్ఎచ్ఆర్‌ఎస్‌జి ట్రిపుల్ ప్రెషర్), స్టీమ్ టర్బైన్ మరియు 3) 220 ఎండబ్ల్యు సామర్థ్యం కలిగిన ఫేజ్-2 గ్యాస్ బేస్డ్ పవర్‌ప్లాంట్ బిల్డింగ్ మరియు ఇతర ఇక్విప్‌మెంట్, ఎలక్ట్రికల్, ఫిట్టింగులు, ఇన్వెంటరీ, స్టోర్స్, ఫర్నిచర్ & ఫిక్చర్లు మరియు భవనాలు మొదలైన కలిగియున్న ప్లాంట్ & మెషినరీ మొత్తం.	54 కోట్లు	5.4 కోట్లు	1.00 కోటి
ఇ-వేలం ప్రాసెస్ ఇన్ఫర్మేషన్ పత్రం ప్రకారం ఐఓఐ మరియు అన్ని బిడ్ల పత్రాలతో పాటుగా ధరావత్తుతో సమర్పించుటకు చివరి తేదీ:	18.03.2025		
ఇ-వేలం తేదీ & సమయం	తేదీ: 21-03-2025 (ఉ॥ 10.00 నుండి సా॥ 4.00 గం॥ల వరకు) 5 నిమిషాల చొప్పున రా. 7.00గం.ల వరకు అపరిమిత పొడగింపుతో		

1) ఆసక్తిగల దరఖాస్తుదారులు ఆన్‌లైన్ ఇ-వేలం నియమ నిబంధనలు, బిడ్ ఫారం, అర్హత నియమావళి, బిడ్డరుదారులచే డిక్లరేషన్, ధరావత్తు మొత్తాలతో సంబంధిత ఇ-వేలం ప్రాసెస్ ఇన్ఫర్మేషన్ పత్రం వివరాలు https://nesl.co.in/auction-notices-under-ibc నందు లభించు వాటిని రిఫర్ చేయండి.
2) బిడ్ సంబంధిత పత్రాలను ఒరిజినల్స్‌ను అనుసరిస్తూ నిర్దిష్ట ఫార్మాట్‌లోని liqgvk@gmail.com / Info@ksrlms.com కు ఇమెయిల్ ద్వారా మాత్రమే దాఖలు చేయబడాలి.
3) నిర్దిష్ట బిడ్డరుదారులు కోడ్‌లోని సెక్షన్ 29ఎ కింద వర్తించే మేరకు ఏదేని అనర్హతతో బాధపడరని మరియు ఏ దశలోనైనా అనర్హులుగా తేలితే, చేయబడుతుందని హామీ ఇవ్వాలి.
4) బ్యాలెన్స్ అమ్మకపు పరిగణన (అనగా ఆమోదించబడిన బిడ్ మొత్తం ప్లస్ ఇతర వర్తించే పన్నులు/సుంకాలు సెట్-ఆఫ్ / స్వీకరించిన ఈఎండి సర్దుబాటు తర్వాత) చెల్లించడానికి విజయవంతమైన బిడ్డర్‌కు అనుమతించబడిన గరిష్ట సమయం ఎల్ఓఐ తేదీ నుండి 120 రోజులు.
5) ఆసక్తిగల దరఖాస్తుదారు ధరావత్తును డిపాజిట్ చేయాలి మరియు ధరావత్తు మరియు బిడ్‌ఫారాలను సమర్పించుటకు అవసరమైన సహాయానికి లిక్విడేటర్ @9849039674 లేదా అతని అధీకృత ప్రతినిధులు సిఏ. మయాంక్ పాడియా @7990455609, శ్రీ.విజయ క్రిష్ణ @ 94917 91079 వారిని సంప్రదించవచ్చు.
6) ఈ ఆహ్వానం కాబోయే బిడ్డర్‌లను ఆహ్వానించడానికి ఉద్దేశించబడింది మరియు విక్రయాన్ని అమలు చేయడానికి లిక్విడేటర్ లేదా కంపెనీకి ఎలాంటి కట్టుబడిఉండదని స్పష్టంచేయబడింది. లిక్విడేషన్ ప్రాసెస్ యొక్క ఆసక్తిలో తనవిచక్షణ మేరకు ఇ-వేలం నియమ నిబంధనలను పొడగించు/ వాయిదావేయు/ రద్దుచేయు మరియు/ లేదా సవరించు, తొలగించు హక్కు లిక్విడేటర్‌కు ఉంటుంది మరియు వేలంకు సంబంధించి ఏ దశలోనైనా ఎటువంటి కారణాలు తెలుపకుండానే లేదా ఏదేని ముందస్తు నోటీసు లేకుండా ఏదేని బిడ్‌ను తిరస్కరించు హక్కు అతనికి ఉంది.
7) ఇ-వేలం అనునది "ఎక్కడ ఎలా ఉన్నది" మరియు అక్కడ అలాగే" మరియు 'రికోర్స్ లేకుండా" ప్రతిపాదితన మాత్రమే నిర్వహించబడును.

తేది: 01-03-2025
ప్రదేశం: హైదరాబాద్

సం/- సిఏ. సాయి రమేష్ కనుపర్తి
జివికె ఇండస్ట్రీస్ లిమిటెడ్ యొక్క లిక్విడేటర్
IBBI Reg No.: IBBI/IPA-001/IP-P00910/2017-2018/11510
ఏఎఫ్ఏ 31-12-2025 వరకు చెల్లుబాటు
సంప్రదించు చిరునామా: ప్లాట్ 6-బి, రోడ్ నెం.2, బంజారా హిల్స్, హైదరాబాద్-500034. సెల్: +91 9849039674

తెలంగాణ ప్రభుత్వం
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, యూనివర్సిటీ బిల్డింగ్స్ డివిజన్, ఉస్మానియా యూనివర్సిటీ.

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు

ఇ నిట్. నెం.195/1 to 5/EE/UBD/2025., తేది : 27.02.2025

పని యొక్క పేరు : (1) స్నానాల గదుల పునరుద్ధరణ, (గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు, హైటెక్ బోయ్స్ హాస్టల్ (రెస్ట్ వింగ్) యొక్క, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ వద్ద, ఓ.యు. క్యాంపస్‌లో., (2) ఎస్‌డబ్ల్యూ పైప్‌లైన్ సమకూర్చుట మరియు ఇన్‌స్పెక్షన్ చాంబర్స్ యొక్క నిర్మాణం, మానేరు బోయ్స్ హాస్టల్ వద్ద, ఓ.యు. క్యాంపస్‌లో., (3) యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ అండ్ గైడెన్స్ బ్యూరో కార్యాలయానికి పైకప్పు మరమ్మతులు కల్పించుట., ఓ.యు. క్యాంపస్‌లో., (4) కొత్త ఎస్‌డబ్ల్యూ పైప్‌లైన్ సమకూర్చుట, తార్నాక వద్ద, 'ఎల్' టైప్ & 'ఆర్' టైప్ క్వార్టర్స్, ఓ.యు. క్యాంపస్‌లో., (5) యుపివిసి కిటికీలు, వెంటిలేటర్ సమకూర్చుట, లా బ్లాక్-1లో మరియు రూమ్ నెం. 17,41 & 83 (మెయిన్ బ్లాక్) సిహెచ్‌డబ్ల్యూ-1 కు మరమ్మతులు సమకూర్చుట., క్యాంపస్ హాస్టల్ ఫర్ ఉమెన్,ఓ.యు. క్యాంపస్‌లో., బిడ్ల పనుల నెం. (1 నుంచి 5) యొక్క ముగింపు కొరకు చివరి తేదీ/సమయం : 17.03.2025 సా.05.00 గం. వరకు., ఇపివి వర్క్ నెం.1). రూ.7,41,870/-, ఇపివి వర్క్ నెం.2). రూ.8,24,755/-, ఇపివి వర్క్ నెం.3).రూ.7,69,247/-, ఇపివి వర్క్ నెం.4).రూ.7,16,598/-, ఇపివి వర్క్ నెం.5).రూ.6,17,272/-., పేరు మరియు చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, బిల్డింగ్స్ డివిజన్, ఓ.యు. హైదరాబాద్-7, ఫోన్ నెం. 9849741549, తదుపరి వివరాలను 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ www.tender.telangana.gov.in వద్ద తేది : 28.02.2025 @ సా.04.00 గం. నుంచి చూడవచ్చును.

సం/-ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హైదరాబాద్-7.

DIPR R.O.No.10751-PP/CL/ADVT/1/2024-25, Dt:28.02.2025

BAMBINO AGRO INDUSTRIES LIMITED

CIN: L15440TG1983PLC004363
Registered Office: 4E, Surya Towers, S.P. Road, Secunderabad – 500 003
Ph No: 040 44363322; Email Id: cs@bambinoagro.com; Website: www.bambinoagro.com

ప్రకటన

ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ (ఐఈపిఎఫ్)కు కంపెనీ యొక్క ఈక్విటీ వాటాల బదిలీ

ఇక్కడ ఇవ్వబడ్డ ప్రకటన ఏమనగా, కంపెనీల చట్టం,2013 లోని సెక్షన్ 124 యొక్క నిబంధనలను అనుసరించి.. చెల్లించకుండా బకాయిగా ఉన్న తేదీ నుంచి చట్టబద్ధంగా ఏడు సంవత్సరాల కాలవ్యవధి ముగిసినందున, ఆర్థిక సంవత్సరం 2016-17 కొరకు క్లెయిం చేయని ఫైనల్ డివిడెండ్ మొత్తం ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ (ఐఈపిఎఫ్)కి బదిలీ చేయబడ్డాయి.

కంపెనీల చట్టం,2013 లోని సెక్షన్ 124 యొక్క నిబంధనను అనుసరించి.. వరుసగా ఏడు సంవత్సరాలు లేదా ఎక్కువకాలం క్లెయిం చేయని డివిడెండ్‌కు సంబంధించిన అన్ని వాటాలు ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ ఖాతాకు బదిలీ చేయబడ్డాయి.

సదరు వాటాదారులు, ఎవరి డివిడెండ్/వాటాలు ఐఈపిఎఫ్ అథారిటీకు బదిలీ చేయబడ్డాయో, పూర్తి వివరాలను కంపెనీ,దానియొక్క వెబ్‌సైట్ www.bambinoagro.com వద్దకు అప్‌లోడ్ చేసింది. క్లెయిం చేయని డివిడెండ్లు మరియు ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ ఖాతాకు బదిలీ చేయు వాటాల వివరాలను పరిశీలించుటకు పైన చెప్పబడిన వెబ్‌సైట్‌ను రిఫర్ చేయాల్సిందిగా వాటాదారులను కోరుతున్నాం.

ఆర్థిక సంవత్సరం 2016-17 మరియు ఆ తర్వాతి సంవత్సరాల కొరకు ఫైనల్ డివిడెండ్‌ను నగదుగా మార్చుకోని సభ్యులు సదరు డివిడెండ్ మొత్తాలను ఏప్రిల్ 05, 2025న లేదా ముందుగా క్లెయిమ్ చేసుకోగలరు. ఏప్రిల్ 05, 2025 తర్వాత క్లెయిం చేయని డివిడెండ్ ఖాతాలోని మొత్తం మరియు వాటాలు ఐఈపిఎఫ్ అథారిటీకు బదిలీ చేయబడ్డాయి.

పై అంశంపై ఏవైనా ఫిర్యాదులున్నచో, శ్రీమతి. శోభా ఆనంద్, వైస్ ప్రెసిడెంట్ ఎం/ఎస్. కె ఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ యూనిట్: బాంబినో ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్, సెలీనియం బిల్డింగ్, టవర్ బి, ప్లాట్ నెంబర్లు : 31-32, ఆర్థిక జిల్లా: నానక్‌రామ్‌గూడ, శేరిలింగంపల్లి మండలం, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ, ఇండియా-500032., టెలి: + 91-40-67162222., ఇమెయిల్ ఐడి : einward.ris@kfintech.com ను సంప్రదించవలసిందిగా వాటాదారులను కోరడమైనది.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 28.02.2025.

బాంబినో ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్ కొరకు
సం/-
(స్వీటీ రాయ్)
కంపెనీ సెక్రటరీ & కాంప్లియెన్స్ అధికారి

ఫారం నెం.ఎన్‌సిఎల్‌టి 3 A

పిటీషన్ వివరణాత్మక ప్రకటన
(రూల్ 35 చూడండి)
సిపి నెం.55/59/హెచ్‌డిబి/2024

పిటిషన్ ప్రకటన

నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ రూల్స్, 2016లోని రూల్ 70 మరియు ఇతర వర్తించే రూల్స్‌తో చదవగల కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 59 కింద సభ్యుల రిజిస్టర్ సవరణ కోసం దిగువ వారిపై 14.11.2024న శ్రీ అంది గోపాల కృష్ణ యొక్క జిపిఏ హోల్డర్ అయిన శ్రీ పొట్లూరి వెంకటేశ్వర రావు ద్వారా పిటీషన్ సమర్పించబడింది:

1) మెస్సర్స్ ఆర్ఆర్ఆర్‌కె ఎంటర్‌ప్రైజ్ ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం.192/బి, ఫేజ్ 2, ఐడిఏ చెర్లపల్లి, రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500051. (ఇకపై "ది కంపెనీ" అని పిలుస్తారు)
2) శ్రీ రవి విష్ణు, తండ్రి రవి రాధాకృష్ణ మూర్తి, నివాసం: 8-3-966/18, నాగార్జున నగర్, ఎస్‌బిఐ వెనుక, శ్రీనగర్ కాలనీ మెయిన్ రోడ్, యెల్లారెడ్డిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500073.
3) శ్రీమతి రవి కస్తూరి, భర్త రవి విష్ణు, నివాసం: 8-3-966/18, నాగార్జున నగర్, ఎస్‌బిఐ వెనుక, శ్రీనగర్ కాలనీ మెయిన్ రోడ్, ఎల్లారెడ్డిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500073.
4) శ్రీ రవి రాధా కృష్ణ మూర్తి, తండ్రి రవి సూర్యనారాయణ, నివాసం: 8-3-966/18, నాగార్జున నగర్, ఎస్‌బిఐ వెనుక, శ్రీనగర్ కాలనీ మెయిన్ రోడ్, యెల్లారెడ్డిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500073.
5) మెస్సర్స్ ఆసమ్ సెక్యూరిటీస్ & ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్లాట్ నెం.303, 3వ అంతస్తు, 8-2-293, రోడ్ నెం.14, అనుష్క ట్రెండ్జ్ బిల్డింగ్, బిఎన్‌రెడ్డి కాలనీ, బంజారా హిల్స్, హైదరాబాద్, ఖైరతాబాద్, తెలంగాణ-500034.
6) శ్రీ కౌశిక్ యలమంచిలి, తండ్రి యలమంచిలి శివ రామకృష్ణ, నివాసం:ప్లాట్ నెం.8-2-293/ఎన్ఎల్/228, రోడ్ నెం.10ఏ, జూబ్లీ హిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500033.
7) శ్రీ.గుండిమెడ దినేష్ కుమార్, తండ్రి గుండిమెడ ధర్మ, నివాసం: ఇ.నెం.2-94/ఏ, జర్నలిస్ట్ కాలనీ సబ్బవరం, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్-531035.
8) శ్రీ కొత్తమాసు శ్రీ.సూర్య ప్రతాప్, తండ్రి కొత్తమాసు విశ్వేశ్వరరావు, నివాసం: ఇ.నెం.12-8-32, స్టేషన్ రోడ్, ఎస్‌బిఐ ఎదురుగా, కోవూరు-534350.
9) రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, 2వ అంతస్తు, కార్పొరేట్ భవన్, జిఎస్‌ఐ పోస్ట్, తట్టిఅన్నారం, నాగోల్, బండ్లగూడ, హైదరాబాద్-500068 మరియు

ఈ పిటీషన్ 03.04.2025న నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ యొక్క కోర్ట్ హాల్ 1 సమక్షంలో విచారణకు నిర్ణయించబడింది. ఈ పిటిషన్‌కు మద్దతు ఇవ్వాలనుకునే లేదా వ్యతిరేకించాలనుకునే ఎవరైనా వ్యక్తి పిటిషనర్ యొక్క అడ్వకేట్, అతను లేదా అతని అడ్వకేట్ సంతకంచేసిన తన ఉద్దేశ్యపు నోటీసును పేరు మరియు చిరునామాతో పంపాలి, తద్వారా పిటిషన్ విచారణకు నిర్ణయించిన తేదీకి రెండు రోజుల ముందు పిటిషనర్ అడ్వకేట్ వారికి చేరుకోవచ్చు. అతను పిటిషన్‌ను వ్యతిరేకించాలనుకునే చోట, వ్యతిరేకతకు కారణాలు లేదా అతని అఫిడవిట్ కాపీని సదరు నోటీసుతో అందించాలి. పిటిషన్‌కు సంబంధించిన కాపీని దిగువ సంతకందారుని అందుకు నిర్దేశించిన ఛార్జీలు చెల్లించిన తర్వాత దానిని కోరుతున్న ఏ వ్యక్తికైనా అందజేస్తారు.

తేది: 27-02-2025
ప్రదేశం: హైదరాబాద్

వి. వెంకట రామి రెడ్డి
పిటిషనర్ కొరకు కౌన్సిల్
ఫ్లాట్ నెం. 302, 6-3-563/25/1&2, హిల్ పార్క్ అవెన్యూ,
హిల్ టాప్ కాలనీ, ఎర్రమంజిల్ (ఇర్రం మంజిల్), హైదరాబాద్-500082
మొబైల్ నెం. 9542239039. మెయిల్ ఐడి: vvrr@vangaassociates.com

యాక్సిస్ ఫైనాన్స్ లిమిటెడ్

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని (రూల్ 8(6)తో చదవగల)

అనుబంధం-4-ఏ

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు), హామీదారులు/తనఖాదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టు పెట్టబడిన/చార్జ్ చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తులను యాక్సిస్ ఫైనాన్స్ లిమిటెడ్, సెక్యూర్డు క్రెడిటర్ యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినది, వాటిని రుణగ్రహీత(లు), తనఖాదారులు/ హామీదారులు అనగా **1) శ్రీమతి కల్పన పరమేష్ నాప్పలపాటి** (రుణగ్రహీత & తనఖాదారు), **2) శ్రీ. మారేళ్ల పరమేష్** (సహ-రుణగ్రహీత & తనఖాదారు) (ఇకమీదట నామ్మడిగా "రుణగ్రహీతలు"గా పేర్కొనబడును)వారి నుండి బకాయిలు **27 ఫిబ్రవరి, 2025 నాటికి రూ.1,16,44,394/- (రూపాయలు ఒకకోటి పదహారు లక్షల నలభైనాలుగువేల మూడువందల తొంభై నాలుగు మాత్రమే)** (సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీచేసిన 31 జనవరి, 2024తేదినాటి డిమాండ్ నోటీసు తేది నాటికి బాకీపడిన మొత్తం- **రూ.1,14,75,296/- (రూపాయలు ఒకకోటి పద్నాలుగు లక్షల డెబ్భైఐదువేల రెండువందల తొంభైఆరు మాత్రమే)**, తుది చెల్లింపు/ రియలైజేషన్ వరకు డిఫాల్ట్/ పెనాల్ వడ్డీ మరియు ఇతర చార్జీలతోపాటుగా కాంట్రాక్చువల్ రేటుతో తదుపరి వడ్డీతో రికవరీ కొరకు **"ఎక్కడ ఎలా ఉన్నది" మరియు "అది అక్కడ అలాగే"**ప్రాతిపదికన **18 మార్చ్, 2025**న విక్రయించబడుతుంది. ఆస్తుల వివరణ, రిజర్వు ధర (ఆర్‌పి), ధరావత్తు (ఈఎండి) మరియు అమ్మకం వివరాలు దిగువ కలవు:

షెడ్యూల్ -1
స్థిరా సెక్యూర్డు అసెట్ యొక్క వివరణ

తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, గండిపేట మండలం, మణికొండ మునిసిపాలిటీ పరిధిలోని నెక్నంపూర్ గ్రామం, అలకపూర్ టౌన్‌షిప్‌లోని 3700 చదరపు అడుగుల యొక్క పూర్తి ప్లింత్ ఏరియాతో 143.00 చ.గ.లు లేదా 119.54 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణంతో సర్వే నెం.146లోని సెక్టార్-1లోని ప్లాట్ నెం.121/పార్ట్-ఏ కలిగిన అసంపూర్తి ఇండిపెండెంట్ నివాస ఇంటి మొత్తం మరియు సరిహద్దులు:
తూర్పున: పొరుగువారి స్థలం,
పశ్చిమాన: 40'-0" వెడల్పు రోడ్డు
ఉత్తరాన: ప్లాట్ నెం.121/పార్ట్-ఎ,
దక్షిణాన: ప్లాట్ నెం.121/పార్ట్

షెడ్యూల్-2
ఇ-వేలం వివరాలు

ఆస్తి/ల వివరణ	షెడ్యూల్-1 ప్రకారం
ఇ-వేలం తేదీ & సమయం	తేదీ: 18.03.2025 సమయం: ఉ.11.00 గంటల నుండి మ.12.00 గంటల వరకు, 5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపులతో
బిడ్ సమర్పణ తేదీ & సమయం	తేదీ: 15.03.2025 సా.4:00 గంటలకు ముందుగా

రిజర్వ్ ధర: 1,42,29,000/- (రూపాయలు ఒక కోటి నలభై రెండు లక్షలు ఇరవై తొమ్మిది వేలు మాత్రమే)
* **ఫ్లాట్ / ఆస్తులు అమ్మకపు ధర కంటే తక్కువకు విక్రయించబడవు**

ధరావత్తు (ఆర్‌పిలో 10%): రూ.14,22,900/- (రూపాయలు పద్నాలుగు లక్షల ఇరవై రెండు వేల తొమ్మిది వందలు మాత్రమే)

బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,00,000/- (రూపాయలు ఒక లక్ష మాత్రమే).

సంప్రదించు వ్యక్తి వివరాలు & మొబైల్ నెం.లు: శ్రీ శేఖర్ దుద్దుపూడి: మొబైల్: 9666398777
శ్రీమతి వచన స్వామి : మొబైల్: 7406368669
శ్రీ స్వప్నీల్ తివారీ : మొబైల్: 9820063208

విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నియమ& నిబంధనలకు కోసం, దయచేసి వెబ్‌సైట్ అనగా https://sarfaesi.auctiontiger.net/EPROC/ and www.axisfinance.in; లో అందించిన లింక్‌ను చూడండి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 (6) / రూల్ 9 (1) కింద చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకపు ప్రకటన

దీనిని పైన పేర్కొన్న తేదీన ఇ-వేలం అమ్మకాన్ని నిర్వహించడం గురించి పేర్కొన్న రుణగ్రహీత/లు, హామీదారు/లు మరియు తనఖాదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) మరియు రూల్ 9(1) కింద నోటీసుగా కూడా పరిగణించాలి.

తేదీ: 27 ఫిబ్రవరి, 2025
ప్రదేశం: ముంబయి

అధికృత అధికారి
యాక్సిస్ ఫైనాన్స్ లిమిటెడ్

IndusInd Bank

నెం.25, స్టెపెల్ రీచ్, ఎ-బ్లాక్, 3వ అంతస్తు, క్యాథడ్రల్ రోడ్, గోపాలపురం, చెన్నై-600001

బహిరంగ ప్రకటన (సెక్యూరిటీ ఇంట్రెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు యొక్క ప్రత్యామ్నాయ సర్వీసులు

ఇందుమూలంగా దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు నోటీసు ఇవ్వడమేమనగా **ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ (ఐబిఎల్)** నుండి వారు పొందిన రుణ సదుపాయాలను తిరిగిచెల్లింపులో వారు డిఫాల్ట్ చెందినందున, అందుకు ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం బ్యాంక్ యొక్క బుక్స్‌లో **ఖాతా నాన్-పెర్ఫార్మింగ్ అసెట్స్‌**గా వర్గీకరించబడినవి. ఆ తరువాత, దిగువ ఇచ్చిన వివరాల ప్రకారం సంబంధిత నోటీసు/ల తేదీ నుండి 60 రోజుల్లోపు నోటీసుల్లో పేర్కొన్నట్లుగా పై చెప్పిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేటుతో తదుపరి మరియు ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలు మొదలైన వాటితో పూర్తి బాకీపడిన మొత్తాలను తిరిగిచెల్లించమని వారిని డిమాండ్ చేస్తూ మరియు సదరు రుణగ్రహీతలను కోరుతూ వారి చివరగా తెలిసిన చిరునామాలకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం,2002 (SARFAESI చట్టం)లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును బ్యాంక్ జారీచేసింది. అయితే, సెక్యూరిటీయ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2005 (SARFAESI రూల్స్) యొక్క రూల్ 3 ప్రకారం ఈ ప్రచురణ రూపంలో మాచే సర్వీసు చేయబడుతున్నది:

రుణ ఖాతా నెం: AHJ00022N; ఎన్‌పిఏ తేదీ: 07.05.2020; 13(2) నోటీసు తేది: 14.02.2025; **రుణగ్రహీత:** శ్రీ నీలి భాస్కర్ రాజు, తండ్రి నారాయణపేట హనుమంతు, చిరునామా: ఇ.నెం.37-93/91, మధురా నగర్ కాలనీ, రామకృష్ణపురం, మల్కాజ్‌గిరి, హైదరాబాద్-500094, తెలంగాణ రాష్ట్రం ;**సహ-రుణగ్రహీత :** 1) శ్రీమతి నీలి మున్ని, భర్త నారాయణపేట హనుమంతు, 2) శ్రీమతి నీలి ఎన్ పి హనుమంతు, తండ్రి సీతా రాములు, 3) శ్రీమతి నీలి ప్రసన్న, తండ్రి భాస్కర్ రాజు, సహ-రుణగ్రహీత లందరి చిరునామా: ఇ.నెం.37- 93/91, మధుర రామకృష్ణ నగర్, హైదరాబాద్ 500094, తెలంగాణ రాష్ట్రం.

ఆస్తికి సంబంధించిన వివరణ: జగ్జీవన్ నగర్ కాలనీ, ముత్యాల్ రావు కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, ఆర్.కె.పురం, హైదరాబాద్ రిజిస్ట్రేషన్ జిల్లాలోని మల్కాజ్‌గిరి గ్రామంలో ఉన్న మరియు ఉన్న భూమిపై నిర్మించబడుతున్న బిల్డింగ్, అందులోని అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగులు మరియు సర్వే నెం.218/1/3లోని దాదాపు 150 చ.గ.ల విస్తీర్ణంతో ప్లాట్ నెం.సి-59, ప్లాట్ నెం./ఇంటి నెం.37-70/23/1/2 మొత్తం భాగం మరియు **ప్లాట్లకు సరిహద్దులు:** ఉత్తరం: 20' వెడల్పు రోడ్డు, దక్షిణం:20' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.లు సి-60, పడమర: ప్లాట్ నెం.లుసి-58.

మేము ఇందుమూలంగా రుణగ్రహీతను ఈ నోటీసు తేది నుండి 60రోజుల్లోపు మాకు బాకీపడిన మొత్తం దానిపై తదుపరి వడ్డీ ప్లస్ ఖర్చులు, చార్జీలు, వ్యయాలతోసహా జారీచేసిన సంబంధిత డిమాండ్ నోటీసుల్లో మరింత స్పష్టంగా పేర్కొన్న బాకీపడిన మొత్తం తిరిగిచెల్లించమని కోరడమైనది,విఫలంచెందితే మీ స్వంత ఖర్చులు మరియు పరిణామాలతో సదరు రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/ చట్టబద్ధమైన వారసులు/ చట్టబద్ధమైన ప్రతినిధుల పూర్తి రిస్క్‌తో సెక్యూర్డ్ అసెట్స్ యొక్క స్వాధీనంలోకి తీసుకొనుటకు మరియు విక్రయించుటకు వర్తించు రూల్స్ పరిమితి లేకుండా మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద పై సెక్యూర్డ్ ఆస్తులు/ స్థిరాస్తు(ల)పై చర్య తీసుకొనుటకు ముందుకు సాగుతాము.

SARFAESI చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, బ్యాంకు యొక్క వ్రాతపూర్వకమైన అనుమతి లేకుండానే పై చెప్పిన సెక్యూర్డ్ అసెట్స్ అమ్మకం, లీజు లేదా ఇతర రూపాల్లో బదిలీచేయుట నుండి మీరందరూ నిషేధించబడినారని దయచేసి ఈ విషయాన్ని గమనించగలరు. మీచే సదరు సెక్షన్ యొక్క ఏదేని ఉల్లంఘణ విషయంలో SARFAESI చట్టం మరియు/ లేదాఈ విషయంలోని ఏదేని ఇతర లీగల్ ప్రొవిజన్ యొక్క సెక్షన్ 29 క్రింద పేర్కొన్నట్లుగా పీనల్ ప్రొవిజన్స్ సహాయం కోరవచ్చును.

చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్(8) ప్రకారం, ఐబిఎల్‌చే వెచ్చించిన అన్ని ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలతోసహా ఐబిఎల్ యొక్క బకాయిలను అమ్మకం లేదా బదిలీ కొరకు నిర్ణయించిన తేదీకి ముందుగా ఏదేని సమయానికి ఐబిఎల్‌కు చెల్లించినట్లయితే, సెక్యూర్డ్ అసెట్స్ ఐబిఎల్‌చే విక్రయించబడవు లేదా బదిలీచేయబడవు మరియు సెక్యూర్డ్అసెట్ బదిలీ లేదా అమ్మకంకొరకు ఐబిఎల్‌చే తదుపరి చర్యలు తీసుకోబడవు.

తేది: 01-03-2025
ప్రదేశం: హైదరాబాద్

సం/-
ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ తరఫున
అధీకృత అధికారి

ఫారం నెం.ఎన్‌సిఎల్‌టి 3 A

పిటీషన్ వివరణాత్మక ప్రకటన
(రూల్ 35 చూడండి)
సిపి నెం.63/59/హెచ్‌డిబి/2024

పిటిషన్ ప్రకటన

నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ రూల్స్, 2016లోని రూల్ 70 మరియు ఇతర వర్తించే రూల్స్‌తో చదవగల కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 59 కింద సభ్యుల రిజిస్టర్ సవరణ కోసం దిగువ వారిపై 14.11.2024న శ్రీ గుత్తా వెంకటరత్నం యొక్క జీపీఏ హోల్డర్ అయిన శ్రీ పొట్లూరి వెంకటేశ్వర రావు ద్వారా పిటీషన్ సమర్పించబడింది:

1) మెస్సర్స్ ఆర్ఆర్‌కె ఎంటర్‌ప్రైజ్ ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం.192/బి, ఫేజ్ 2, ఐడిఏ చెర్లపల్లి, రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500051. (ఇకపై "ది కంపెనీ" అని పిలుస్తారు)
2) శ్రీ రవి విష్ణు, తండ్రి రవి రాధాకృష్ణ మూర్తి, నివాసం: 8-3-966/18, నాగార్జున నగర్, ఎస్‌బిఐ వెనుక, శ్రీనగర్ కాలనీ మెయిన్ రోడ్, యెల్లారెడ్డిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500073.
3) శ్రీమతి రవి కస్తూరి, భర్త రవి విష్ణు, నివాసం: 8-3-966/18, నాగార్జున నగర్, ఎస్‌బిఐ వెనుక, శ్రీనగర్ కాలనీ మెయిన్ రోడ్, ఎల్లారెడ్డిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500073.
4) శ్రీ రవి రాధా కృష్ణ మూర్తి, తండ్రి రవి సూర్యనారాయణ, నివాసం: 8-3-966/18, నాగార్జున నగర్, ఎస్‌బిఐ వెనుక, శ్రీనగర్ కాలనీ మెయిన్ రోడ్, యెల్లారెడ్డిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500073.
5) మెస్సర్స్ ఆసమ్ సెక్యూరిటీస్ & ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్లాట్ నెం.303, 3వ అంతస్తు, 8-2-293, రోడ్ నెం.14, అనుష్క ట్రెండ్జ్ బిల్డింగ్, బిఎన్‌రెడ్డి కాలనీ, బంజారా హిల్స్, హైదరాబాద్, ఖైరతాబాద్, తెలంగాణ-500034.
6) శ్రీ కౌశిక్ యలమంచిలి, తండ్రి యలమంచిలి శివ రామకృష్ణ, నివాసం:ప్లాట్ నెం.8-2-293/ఎన్ఎల్/228, రోడ్ నెం.10ఏ, జూబ్లీ హిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500033.
7) శ్రీ.గుండిమెడ దినేష్ కుమార్, తండ్రి గుండిమెడ ధర్మ, నివాసం: ఇ.నెం.2-94/ఏ, జర్నలిస్ట్ కాలనీ సబ్బవరం, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్-531035.
8) శ్రీ కొత్తమాసు శ్రీ.సూర్య ప్రతాప్, తండ్రి కొత్తమాసు విశ్వేశ్వరరావు, నివాసం: ఇ.నెం.12-8-32, స్టేషన్ రోడ్, ఎస్‌బిఐ ఎదురుగా, కోవూరు-534350.
9) రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, 2వ అంతస్తు, కార్పొరేట్ భవన్, జిఎస్‌ఐ పోస్ట్, తట్టిఅన్నారం, నాగోల్, బండ్లగూడ, హైదరాబాద్-500068

మరియు ఈ పిటీషన్ 03.04.2025న నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ యొక్క కోర్ట్ హాల్ 1 సమక్షంలో విచారణకు నిర్ణయించబడింది. ఈ పిటిషన్‌కు మద్దతు ఇవ్వాలనుకునే లేదా వ్యతిరేకించాలనుకునే ఎవరైనా వ్యక్తి పిటిషనర్ యొక్క అడ్వకేట్, అతను లేదా అతని అడ్వకేట్ సంతకంచేసిన తన ఉద్దేశ్యపు నోటీసును పేరు మరియు చిరునామాతో పంపాలి, తద్వారా పిటిషన్ విచారణకు నిర్ణయించిన తేదీకి రెండు రోజుల ముందు పిటిషనర్ అడ్వకేట్ వారికి చేరుకోవచ్చు. అతను పిటిషన్‌ను వ్యతిరేకించాలనుకునే చోట, వ్యతిరేకతకు కారణాలు లేదా అతని అఫిడవిట్ కాపీని సదరు నోటీసుతో అందించాలి. పిటిషన్‌కు సంబంధించిన కాపీని దిగువ సంతకందారుని అందుకు నిర్దేశించిన ఛార్జీలు చెల్లించిన తర్వాత దానిని కోరుతున్న ఏ వ్యక్తికైనా అందజేస్తారు.

తేది: 27-02-2025
ప్రదేశం: హైదరాబాద్

వి. వెంకట రామి రెడ్డి
పిటిషనర్ కొరకు కౌన్సిల్
ఫ్లాట్ నెం. 302, 6-3-563/25/1&2, హిల్ పార్క్ అవెన్యూ,
హిల్ టాప్ కాలనీ, ఎర్రమంజిల్ (ఇర్రం మంజిల్), హైదరాబాద్-500082
మొబైల్ నెం. 9542239039.
మెయిల్ ఐడి: vvrr@vangaassociates.com

ఫారం నెం.ఎన్‌సిఎల్‌టి 3 A

పిటీషన్ వివరణాత్మక ప్రకటన
(రూల్ 35 చూడండి)
సిపి నెం.62/59/హెచ్‌డిబి/2024

పిటిషన్ ప్రకటన

నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ రూల్స్, 2016లోని రూల్ 70 మరియు ఇతర వర్తించే రూల్స్‌తో చదవగల కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 59 కింద సభ్యుల రిజిస్టర్ సవరణ కోసం దిగువ వారిపై 14.11.2024న శ్రీ వల్లమూడి నరసింహ్మా రావు యొక్క జిపిఏ హోల్డర్ అయిన శ్రీ పొట్లూరి వెంకటేశ్వర రావు ద్వారా పిటీషన్ సమర్పించబడింది:

1) మెస్సర్స్ ఆర్ఆర్‌కె ఎంటర్‌ప్రైజ్ ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం.192/బి, ఫేజ్ 2, ఐడిఏ చెర్లపల్లి, రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500051. (ఇకపై "ది కంపెనీ" అని పిలుస్తారు)
2) శ్రీ రవి విష్ణు, తండ్రి రవి రాధాకృష్ణ మూర్తి, నివాసం: 8-3-966/18, నాగార్జున నగర్, ఎస్‌బిఐ వెనుక, శ్రీనగర్ కాలనీ మెయిన్ రోడ్, యెల్లారెడ్డిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500073.
3) శ్రీమతి రవి కస్తూరి, భర్త రవి విష్ణు, నివాసం: 8-3-966/18, నాగార్జున నగర్, ఎస్‌బిఐ వెనుక, శ్రీనగర్ కాలనీ మెయిన్ రోడ్, ఎల్లారెడ్డిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500073.
4) శ్రీ రవి రాధా కృష్ణ మూర్తి, తండ్రి రవి సూర్యనారాయణ, నివాసం: 8-3-966/18, నాగార్జున నగర్, ఎస్‌బిఐ వెనుక, శ్రీనగర్ కాలనీ మెయిన్ రోడ్, యెల్లారెడ్డిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500073.
5) మెస్సర్స్ ఆసమ్ సెక్యూరిటీస్ & ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్లాట్ నెం.303, 3వ అంతస్తు, 8-2-293, రోడ్ నెం.14, అనుష్క ట్రెండ్జ్ బిల్డింగ్, బిఎన్‌రెడ్డి కాలనీ, బంజారా హిల్స్, హైదరాబాద్, ఖైరతాబాద్, తెలంగాణ-500034.
6) శ్రీ కౌశిక్ యలమంచిలి, తండ్రి యలమంచిలి శివ రామకృష్ణ, నివాసం:ప్లాట్ నెం.8-2-293/ఎన్ఎల్/228, రోడ్ నెం.10ఏ, జూబ్లీ హిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500033.
7) శ్రీ.గుండిమెడ దినేష్ కుమార్, తండ్రి గుండిమెడ ధర్మ, నివాసం: ఇ.నెం.2-94/ఏ, జర్నలిస్ట్ కాలనీ సబ్బవరం, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్-531035.
8) శ్రీ కొత్తమాసు శ్రీ.సూర్య ప్రతాప్, తండ్రి కొత్తమాసు విశ్వేశ్వరరావు, నివాసం: ఇ.నెం.12-8-32, స్టేషన్ రోడ్, ఎస్‌బిఐ ఎదురుగా, కోవూరు-534350.
9) రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, 2వ అంతస్తు, కార్పొరేట్ భవన్, జిఎస్‌ఐ పోస్ట్, తట్టిఅన్నారం, నాగోల్, బండ్లగూడ, హైదరాబాద్-500068

మరియు ఈ పిటీషన్ 03.04.2025న నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ యొక్క కోర్ట్ హాల్ 1 సమక్షంలో విచారణకు నిర్ణయించబడింది. ఈ పిటిషన్‌కు మద్దతు ఇవ్వాలనుకునే లేదా వ్యతిరేకించాలనుకునే ఎవరైనా వ్యక్తి పిటిషనర్ యొక్క అడ్వకేట్, అతను లేదా అతని అడ్వకేట్ సంతకంచేసిన తన ఉద్దేశ్యపు నోటీసును పేరు మరియు చిరునామాతో పంపాలి, తద్వారా పిటిషన్ విచారణకు నిర్ణయించిన తేదీకి రెండు రోజుల ముందు పిటిషనర్ అడ్వకేట్ వారికి చేరుకోవచ్చు. అతను పిటిషన్‌ను వ్యతిరేకించాలనుకునే చోట, వ్యతిరేకతకు కారణాలు లేదా అతని అఫిడవిట్ కాపీని సదరు నోటీసుతో అందించాలి. పిటిషన్‌కు సంబంధించిన కాపీని దిగువ సంతకందారుని అందుకు నిర్దేశించిన ఛార్జీలు చెల్లించిన తర్వాత దానిని కోరుతున్న ఏ వ్యక్తికైనా అందజేస్తారు.

తేది: 27-02-2025
ప్రదేశం: హైదరాబాద్

వి. వెంకట రామి రెడ్డి
పిటిషనర్ కొరకు కౌన్సిల్
ఫ్లాట్ నెం. 302, 6-3-563/25/1&2, హిల్ పార్క్ అవెన్యూ,
హిల్ టాప్ కాలనీ, ఎర్రమంజిల్ (ఇర్రం మంజిల్), హైదరాబాద్-500082
మొబైల్ నెం. 9542239039.
మెయిల్ ఐడి: vvrr@vangaassociates.com

ఫారం నెం.ఎన్‌సిఎల్‌టి 3 A

పిటీషన్ వివరణాత్మక ప్రకటన
(రూల్ 35 చూడండి)
సిపి నెం.61/59/హెచ్‌డిబి/2024

పిటిషన్ ప్రకటన

నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ రూల్స్, 2016లోని రూల్ 70 మరియు ఇతర వర్తించే రూల్స్‌తో చదవగల కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 59 కింద సభ్యుల రిజిస్టర్ సవరణ కోసం దిగువ వారిపై 14.11.2024న శ్రీ నిమ్మగడ్డ హసీల యొక్క జిపిఏ హోల్డర్ అయిన శ్రీ పొట్లూరి వెంకటేశ్వర రావు ద్వారా పిటీషన్ సమర్పించబడింది:

1) మెస్సర్స్ ఆర్ఆర్‌కె ఎంటర్‌ప్రైజ్ ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం.192/బి, ఫేజ్ 2, ఐడిఏ చెర్లపల్లి, రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500051. (ఇకపై "ది కంపెనీ" అని పిలుస్తారు)
2) శ్రీ రవి విష్ణు, తండ్రి రవి రాధాకృష్ణ మూర్తి, నివాసం: 8-3-966/18, నాగార్జున నగర్, ఎస్‌బిఐ వెనుక, శ్రీనగర్ కాలనీ మెయిన్ రోడ్, యెల్లారెడ్డిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500073.
3) శ్రీమతి రవి కస్తూరి, భర్త రవి విష్ణు, నివాసం: 8-3-966/18, నాగార్జున నగర్, ఎస్‌బిఐ వెనుక, శ్రీనగర్ కాలనీ మెయిన్ రోడ్, ఎల్లారెడ్డిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500073.
4) శ్రీ రవి రాధా కృష్ణ మూర్తి, తండ్రి రవి సూర్యనారాయణ, నివాసం: 8-3-966/18, నాగార్జున నగర్, ఎస్‌బిఐ వెనుక, శ్రీనగర్ కాలనీ మెయిన్ రోడ్, యెల్లారెడ్డిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500073.
5) మెస్సర్స్ ఆసమ్ సెక్యూరిటీస్ & ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్లాట్ నెం.303, 3వ అంతస్తు, 8-2-293, రోడ్ నెం.14, అనుష్క ట్రెండ్జ్ బిల్డింగ్, బిఎన్‌రెడ్డి కాలనీ, బంజారా హిల్స్, హైదరాబాద్, ఖైరతాబాద్, తెలంగాణ-500034.
6) శ్రీ కౌశిక్ యలమంచిలి, తండ్రి యలమంచిలి శివ రామకృష్ణ, నివాసం:ప్లాట్ నెం.8-2-293/ఎన్ఎల్/228, రోడ్ నెం.10ఏ, జూబ్లీ హిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500033.
7) శ్రీ.గుండిమెడ దినేష్ కుమార్, తండ్రి గుండిమెడ ధర్మ, నివాసం: ఇ.నెం.2-94/ఏ, జర్నలిస్ట్ కాలనీ సబ్బవరం, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్-531035.
8) శ్రీ కొత్తమాసు శ్రీ.సూర్య ప్రతాప్, తండ్రి కొత్తమాసు విశ్వేశ్వరరావు, నివాసం: ఇ.నెం.12-8-32, స్టేషన్ రోడ్, ఎస్‌బిఐ ఎదురుగా, కోవూరు-534350.
9) రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, 2వ అంతస్తు, కార్పొరేట్ భవన్, జిఎస్‌ఐ పోస్ట్, తట్టిఅన్నారం, నాగోల్, బండ్లగూడ, హైదరాబాద్-500068

మరియు ఈ పిటీషన్ 03.04.2025న నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ యొక్క కోర్ట్ హాల్ 1 సమక్షంలో విచారణకు నిర్ణయించబడింది. ఈ పిటిషన్‌కు మద్దతు ఇవ్వాలనుకునే లేదా వ్యతిరేకించాలనుకునే ఎవరైనా వ్యక్తి పిటిషనర్ యొక్క అడ్వకేట్, అతను లేదా అతని అడ్వకేట్ సంతకంచేసిన తన ఉద్దేశ్యపు నోటీసును పేరు మరియు చిరునామాతో పంపాలి, తద్వారా పిటిషన్ విచారణకు నిర్ణయించిన తేదీకి రెండు రోజుల ముందు పిటిషనర్ అడ్వకేట్ వారికి చేరుకోవచ్చు. అతను పిటిషన్‌ను వ్యతిరేకించాలనుకునే చోట, వ్యతిరేకతకు కారణాలు లేదా అతని అఫిడవిట్ కాపీని సదరు నోటీసుతో అందించాలి. పిటిషన్‌కు సంబంధించిన కాపీని దిగువ సంతకందారుని అందుకు నిర్దేశించిన ఛార్జీలు చెల్లించిన తర్వాత దానిని కోరుతున్న ఏ వ్యక్తికైనా అందజేస్తారు.

తేది: 27-02-2025
ప్రదేశం: హైదరాబాద్

వి. వెంకట రామి రెడ్డి
పిటిషనర్ కొరకు కౌన్సిల్
ఫ్లాట్ నెం. 302, 6-3-563/25/1&2, హిల్ పార్క్ అవెన్యూ,
హిల్ టాప్ కాలనీ, ఎర్రమంజిల్ (ఇర్రం మంజిల్), హైదరాబాద్-500082
మొబైల్ నెం. 9542239039.
మెయిల్ ఐడి: vvrr@vangaassociates.com

ఫారం నెం.యుఆర్‌సి-2

చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన నోటీసు ఇవ్వవలసిన ప్రకటన
(కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 374(బి), కంపెనీల (రిజిస్టర్ చేయుటకు అధికారం ఇవ్వబడిన) రూల్స్, 2014 లోని రూల్ 4(1)కు అనుగుణంగా)

1. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, వాటాల ద్వారా కంపెనీల చట్టం, 2013లోని చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద ఒక కంపెనీ లిమిటెడ్‌గా నమోదు కాబడుతున్న ఎం/ఎస్. సాఫ్ట్‌నాటిక్స్ ఎల్ఎల్‌పి, ఒక లిమిటెడ్ లయేబిలిటీ పార్ట్‌నర్‌షిప్ (ఎల్ఎల్‌పి)కి సంబంధించి రిజిస్ట్రార్ ఎట్ సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్(సిఆర్‌సి), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫెయిర్స్(ఐఐసిఏ) వారికి పదిహేను రోజుల తరువాత.. కానీ, ముప్పై రోజులు ముగియుటకు ముందే దరఖాస్తు చేయుటకు ప్రతిపాదించబడిందని కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 366 యొక్క సబ్-సెక్షన్ (2)కు అనుగుణంగా తెలియజేయడమైనది.
2. కంపెనీ యొక్క ప్రధాన ఉద్దేశ్యాలు దిగువ విధంగా కలవు :
   (1) కంపెనీల చట్టం, 2013లోని చాప్టర్ XXI యొక్క పార్ట్ I యొక్క నిబంధనల క్రింద ఎల్ఎల్‌పి నుంచి ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మారడం ద్వారా ఎం/ఎస్. సాఫ్ట్‌నాటిక్స్ ఎల్ఎల్‌పి, ఒక లిమిటెడ్ లయేబిలిటీ పార్ట్‌నర్‌షిప్ (ఎల్ఎల్‌పి) యొక్క ఆస్తులు, అప్పులు, వర్క్ ఎక్స్‌పీరియెన్స్ సర్టిఫికెట్లు, గవర్నమెంట్ లేదా నాన్‌గవర్నమెంట్ రిజిస్ట్రేషన్లు లేదా లైసెన్సులు మొత్తాన్ని టేకోవర్ చేయుటకు..
   (2) ఇండియా లోపల లేదా బయట నిర్వహించుటకు :- సాఫ్ట్‌వేర్, టెస్టింగ్ టూల్స్/రూటైన్స్, వెరిఫికేషన్ మరియు వ్యాలిడేషన్ టూల్స్/రూటైన్స్ యొక్క అభివృద్ధి., విఎల్ఎస్ఐ అభివృద్ధి మరియు అలాంటి ఇతర ఉత్పత్తుల అభివృద్ధి మరియు బిజినెస్ అండర్‌టేకింగ్స్‌కు సహాకరించుటకు సేవలను సమకూర్చడం, సాంకేతికతను వినియోగించడం ద్వారా వాటియొక్క ఆపరేషన్స్ మరియు నిర్వహణ మరియు వాటికి సంబంధించిన కన్సల్టేషన్ సర్వీసెస్ సమకూర్చడం., యొక్క వ్యాపారం.
3. ప్రతిపాదిత కంపెనీ యొక్క డ్రాఫ్ట్ మెమోరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ యొక్క ప్రతిని ఆఫీసు: 7వ అంతస్తు, మైహోం ట్విట్జా, ప్లాట్ నెం.30/ఎ, సర్వే నెం. 83/1, టిఎస్ఐఐసి, హైదరాబాద్ నాలెడ్జ్ సిటీ, రాయిదుర్గ్, పాన్‌ముక్తా, మాదాపూర్, హైదరాబాద్, షేక్‌పేట, తెలంగాణ, ఇండియా, 500081 వద్ద పరిశీలించుకోవచ్చును.
4. ఈ దరఖాస్తును వ్యతిరేకించదలచిన ఏ వ్యక్తి అయినా వారి అభ్యంతరాలను, ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఇరవైఒక్క రోజుల్లోపు రిజిస్ట్రార్ ఎట్ సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్(సిఆర్‌సి), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫెయిర్స్(ఐఐసిఏ), ప్లాట్ నెం.6, 7, 8, సెక్టార్-5, ఐఎంటి మనేసర్, జిల్లా: గుర్గామ్(హర్యానా), పిన్‌కోడ్-122050 వారికి, దాంతోపాటు కంపెనీకి దానియొక్క రిజిష్టర్డు ఆఫీసు వద్దకు ఒక కాపీతో వ్రాతపూర్వకంగా తెలియజేయవలెను.

తేది : 28 ఫిబ్రవరి, 2025

దరఖాస్తుదారు యొక్క పేరు
సాఫ్ట్‌నాటిక్స్ ఎల్ఎల్‌పి కొరకు,
జయరామ్ సునక్క,
డిజైనేటెడ్ పార్ట్‌నర్,
డిపిఐఎన్ : 08077540.

బహిరంగ ప్రకటన

మెసర్స్ డెక్కన్ క్రానికల్ హోల్డింగ్స్ లిమిటెడ్ యొక్క పర్సనల్ గ్యారెంటర్ శ్రీ.తిక్కవరపు వినాయక్ రవి రెడ్డి యొక్క రుణదాతలు శ్రద్ధ వహించుట కొరకు ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డు ఆఫ్ ఇండియా కోడ్, 2016 లోని సెక్షన్ 102 క్రింద ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్-1 వారి 25 ఫిబ్రవరి, 2025తేదీ నాటి ఉత్తర్వుల ఆధారంగా సిపి(ఐబి) నెం.5/95/హెచ్‌డిబి/2022 లో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా దాఖలుచేసిన దరఖాస్తు విషయంలో మెసర్స్ డెక్కన్ క్రానికల్ హోల్డింగ్స్ లిమిటెడ్ యొక్క పర్సనల్ గ్యారెంటర్ శ్రీ.తిక్కవరపు వినాయక్ రవి రెడ్డి యొక్క వ్యక్తిగత ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ ప్రారంభమైనదిగా ఆదేశించారు.

	సంబంధిత వివరాలు	
1.	పర్సనల్ గ్యారెంటర్ పేరు	తిక్కవరపు వినాయక్ రవి రెడ్డి
2.	పర్సనల్ గ్యారెంటర్ శాశ్వత నివాస చిరునామా	నివాసం: ప్లాట్ నెం.53, ఇంటి నెం.8-2-703/ఏ-6-డి, రోడ్ నెం.12, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ
3.	ఐబిసి, 2016 క్రింద పర్సనల్ గ్యారెంటర్‌కు సంబంధించి ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ ప్రారంభ తేది	25 ఫిబ్రవరి, 2025
4.	రిజొల్యూషన్ ప్రాసెస్ యొక్క ముగింపు అంచనా తేది	23 ఆగస్టు, 2025
5.	ఐబిబిఐతో రిజిస్టరైనట్లుగా నియమించబడిన ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రొఫెషనల్ యొక్క పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	ఎస్ రంగయన్ IBBI/IPA-002/IP-N00866/2019-2020/12770
6.	రిజల్యూషన్ ప్రొఫెషనల్ నమోదిత చిరునామా మరియు ఇ-మెయిల్ ఐడి	ప్లాట్ నెం.81, 3వ స్ట్రీట్, ఫేజ్-1, దాలర్స్ కాలనీ, మొగంబక్కం, తంబారం ఈస్ట్, చెన్నై-600126 kangayan.s@gmail.com;
7.	రిజల్యూషన్ ప్రొఫెషనల్‌తో సంప్రదింపులకు మరియు క్లెయింలు సమర్పించుటకు చిరునామా & ఇ-మెయిల్ ఐడిలవ	kangayan.s@gmail.com;
8.	క్లెయింలు దాఖలుచేయుటకు చివరి తేది	26 మార్చ్, 2025

ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డు ఆఫ్ ఇండియా (ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ ఫర్ పర్సనల్ గ్యారంటర్స్ టు కార్పొరేట్ డెటార్స్) రెగ్యులేషన్స్, 2019 లోని రెగ్యులేషన్ 7(1) క్రింద ఫారం-బి లో 26.03.2025న లేదా ముందుగా రుజువులతో వారి క్లెయింలను సమర్పించుటకు శ్రీ.తిక్కవరపు వినాయక్ రవి రెడ్డి యొక్క రుణదాతలను కోరడమైనది. ఫారం-బి కాపీని దిగువ వెబ్‌సైట్ https://ibbi.gov.in//en/home/ downloads నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. రుణదాతలు వారి రుజువులతో క్లెయింలను పై పట్టికలోని కాలమ్ నెం.8లో పేర్కొన్న చివరి తేదిన లేదా ముందుగా నేరుగా లేదా ఎలక్ట్రానిక్ విధానం ద్వారా సమర్పించవచ్చు లేదా భౌతిక కాపీని కొరియర్/ పోస్ట్/ స్పీడ్ పోస్ట్ ద్వారా పంపవచ్చును. తప్పుడు లేదా తప్పుదోవ పట్టించు క్లెయిం దాఖలుచేయడం వలన జరిమానాలు విధించబడతాయి.


చెన్నై,
28 ఫిబ్రవరి, 2025

ఎస్ రంగయన్
రిజల్యూషన్ ప్రొఫెషనల్
IBBI/IPA-002/IP-N00866/2019-2020/12770

ఈ-శ్రమ్ రిజిస్ట్రేషన్లు నత్తనడక

స్వచ్ఛందం కావడంతో ముందుకు రాని కార్మికులు | నమోదులో వెనుకబడిపోతున్న రాష్ట్రాలు, యూటీలు

తెలుగు రాష్ట్రాలదీ అదే దారి



న్యూఢిల్లీ : అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులతో పాటు వలస కార్మికుల నమోదు కోసం కేంద్ర ప్రభుత్వం 2021 ఆగస్టులో ప్రారంభించిన ఈ-శ్రమ్ పోర్టల్ పని తీరు ఆశాజనకంగా కన్పించడం లేదు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అసంఘటిత కార్మికుల సమాచారాన్ని నమోదు చేయడానికి కేంద్రం రూ.704 కోట్ల బడ్జెట్‌తో ఈ పోర్టల్‌ను ప్రారంభించింది. 2021 డిసెంబర్ 31లోగా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. వలస కార్మికుల నమోదును చేపట్టి, ఆ సమాచారాన్ని కేంద్రానికి అందజేయాలని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు పొందాలంటే కార్మికులు విధిగా ఈ పోర్టల్‌లో తమ పేర్లు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. అయితే కార్మికుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ నత్తనడక నడుస్తోంది. నమోదులో పురోగతిని తెలియజేసే నివేదికను అందించడానికి మరింత సమయం ఇవ్వాలని 2022 మార్చి 18న సుప్రీంకోర్టును కేంద్రం అభ్యర్థించింది. ఆ సమయానికి 27.45 కోట్ల మంది అసంఘటిత కార్మికులు పోర్టల్‌లో తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఇక వలస కార్మికుల నమోదుకు సంబంధించి అనేక రాష్ట్రాలు వెనుకబడిపోయాయి. మహారాష్ట్ర 36.07 శాతం, తమిళనాడు 34.48 శాతం, తెలంగాణ 34.9 శాతం, గుజరాత్ 48.4 శాతం లక్ష్యాన్ని మాత్రమే చేరుకున్నాయి. దీంతో కోర్టు ఆయా రాష్ట్రాలకు మరో ఆరు వారాల గడువు ఇచ్చింది.

2021 ఆగస్ట్ 26న ప్రారంభమైన ఈ-శ్రమ్ పోర్టల్ నిర్వహణ కోసం 2019-20, 2024-25 మధ్యకాలానికి కేంద్ర ప్రభుత్వం రూ.704 కోట్లు కేటాయించింది. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమాచారాన్ని ఆధార్‌తో అనుసంధానిస్తారు. ఈ సమాచారంలో కార్మికుడి పేరు, వృత్తి, చిరునామా, వృత్తి ఏ తరహాకు సంబంధించింది, విద్యార్హతలు, నైపుణ్యం, కుటుంబ వివరాలు ఉంటాయి. 16-59 సంవత్సరాల మధ్య వయస్కులై ఉండి, ఈఎస్‌ఐ, ఈపీఎఫ్‌ఓ, నేషనల్ పెన్షన్ సిస్టమ్ వంటి వ్యవస్థల్లో సభ్యులు కాని వారి వివరాలు మాత్రమే ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేస్తారు. పోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకున్న ఎనిమిది కోట్ల మంది కార్మికులకు రేషన్ కార్డులు జారీ చేయాలని 2023 ఏప్రిల్ 20న సుప్రీంకోర్టు ఆదేశించడంతో దానికి ప్రాధాన్యత ఏర్పడింది. అదే విధంగా మరో ఎనిమిది కోట్ల మందికి కూడా రేషన్ కార్డులు ఇవ్వాలని గత సంవత్సరం మార్చి 19న న్యాయస్థానం ఆదేశించింది.

రాష్ట్రాల పనితీరు ఇలా...

వాస్తవానికి అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల సంఖ్య ఇంకా ఎక్కువగానే ఉంటుంది. కార్మికుల రిజిస్ట్రేషన్‌కు సంబంధించి ఒడిషా (78.58 శాతం), జార్ఖండ్ (73.68 శాతం), పశ్చిమ బెంగాల్ (66.39 శాతం), హర్యానా (65.38 శాతం), ఛత్తీస్‌గఢ్ (63.68 శాతం) మంచి పనితీరు కనబరిచాయి. అదే సమయంలో బాగా అభివృద్ధి చెందిన రాష్ట్రాలైన తెలంగాణ (30.91 శాతం), తమిళనాడు (34.63 శాతం), మహారాష్ట్ర (37.20 శాతం), ఆంధ్రప్రదేశ్ (40.04 శాతం), గుజరాత్ (42.20 శాతం), కర్నాటక (45.92 శాతం)లో రిజిస్ట్రేషన్ రేటు తక్కువగా ఉంది. కేరళ ఇటీవలే 50 శాతం రేటును దాటింది. ఇలాంటి పరిస్థితుల్లో వంద శాతం రిజిస్ట్రేషన్లు జరగడానికి సంవత్సరాలే పట్టేలా ఉంది.

వెనుకబడిపోయిన రాష్ట్రాలు

2020-21 ఆర్థిక సర్వే ప్రకారం దేశంలో కార్మికుల సంఖ్య 53.53 కోట్లు. వీరిలో 43.99 మంది అసంఘటిత రంగంలో పనిచేస్తున్నారు. 2024 మార్చి 31 నాటికి 29.51 కోట్ల మంది మాత్రమే ఈ-శ్రమ్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసుకున్నారు. అంటే దేశంలోని అసంఘటిత రంగ కార్మికుల్లో మూడింట రెండు వంతులకు పైగా (67.08 శాతం) పోర్టల్‌లో నమోదై ఉన్నారు. అయితే ఇది 2020-21లో కార్మికుల సంఖ్య ఆధారంగా వేసిన లెక్క. ఆ తర్వాత ఈ-శ్రమ్ పోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకున్న అసంఘటిత కార్మికుల సంఖ్య క్రమేపీ పెరుగుతూ వస్తోంది. 2024 మార్చి 31న 29.51 కోట్లుగా ఉన్న వీరి సంఖ్య ఈ సంవత్సరం ఫిబ్రవరి 19 నాటికి 30,65,04,015కి చేరింది. అయితే ఇక్కడ ఆందోళన కలిగించే విషయమేమంటే 26 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ రేటు జాతీయ సగటు రేటు (63.25 శాతం) కంటే తక్కువగా ఉంది. ఉత్తరాఖండ్ (95.05 శాతం), ఢిల్లీ (91.74 శాతం), బీహార్ (82.49 శాతం) రాష్ట్రాలు మాత్రమే మెరుగైన రిజిస్ట్రేషన్ రేటు సాధించాయి.

ఏం చేయాలంటే...

ఈ-శ్రమ్ అనేది చాలా ముఖ్యమైన కార్యక్రమమే. అయితే ఇది స్వచ్ఛందంగా జరుగుతోంది. తప్పనిసరి రిజిస్ట్రేషన్ కాకపోవడంతో కార్మికులు పెద్దగా ముందుకు రావడం లేదు. పైగా కార్మికులు తమంత తాముగా వివరాలు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. కంప్యూటర్‌లో వివరాల నమోదుకు కొంత ఖర్చవుతోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నగదు బదిలీ వంటి చర్యల ద్వారా ఆర్థిక ప్రయోజనం కల్పిస్తే కార్మికులు మరింత ఉత్సాహంగా తమ వివరాలు నమోదు చేసుకుంటారు. ఇక్కడ మరో సమస్య కూడా ఉంది. ఈ-శ్రమ్ పోర్టల్‌పై పెద్దగా ప్రచారం జరగడం లేదు. కొందరు ఇంటి పనివారు, వీధి వ్యాపారులకు దీని గురించే తెలియదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు యజమానులు, కాంట్రాక్టర్ల ద్వారా తమ వద్ద పనిచేస్తున్న కార్మికుల పేర్లు పోర్టల్‌లో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ-శ్రమ్ పోర్టల్‌లో పేరు నమోదు చేసుకునే కార్మికులకు ఈఎస్‌ఐ, పీఎఫ్ వంటి సౌకర్యాలు ఉండకూడదు. సంఘటిత రంగంలో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికులు, చిన్న, మధ్య తరహా సంస్థల్లో పనిచేస్తున్న వారు ఈ రెండు సౌకర్యాలనూ పొందుతూనే ఉన్నారు. దీంతో వారు ఈ-శ్రమ్ పోర్టల్‌లో చేరలేకపోతున్నారు. ఈ-శ్రమ్ పోర్టల్‌లో వలస కార్మికులు, గిగ్ వర్కర్ల సమాచారం లభించడం లేదు. పోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకుంటున్న వారిలో అత్యధికులు (52.13 శాతం) వ్యవసాయ కార్మికులే. అయితే వారి కోసం ఎలాంటి చట్టాలు అమలులో లేవు.

ఎండిన వరి పంటలకు నష్టపరిహారమివ్వాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ సీఎంకు బహిరంగ లేఖ



నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఎండి పోయిన వరి పంటలకు నష్ట పరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ లేఖను శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా రబీ సీజన్‌లో బోరు బావుల కింద వేలాది మంది రైతులు వరి పంటను సాగు చేశారని చెప్పారు. పంటకు సరిపడా నీళ్లు అందుతాయనే ఉద్దేశంతో ఎప్పటిలాగే ఈ సీజన్‌లో వేల ఎకరాల్లో వరి సాగు చేశారని తెలిపారు. భూగర్భ జలాలు అడుగంటడంతో 15 మండలాల్లోని 40 గ్రామాల్లో సుమారు 3,000 ఎకరాల వరి పంట ఎండిపోతోందన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే నష్టం పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. చిన్న, సన్నకారు, మధ్యతరగతి రైతాంగం ఎకరాకు రూ.30 వేలకు పైగా పెట్టుబడి పెట్టారని, పంట చివరి దశలో నీరందక పోతే తీవ్రంగా నష్టపోయే ప్రమాదముందన్నారు. పంట ఎండిపోతే కనీసం పెట్టుబడులు కూడా రావని, కుటుంబ అవసరాలు తీరకపోగా అప్పుల భారం పడుతుందని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వెంటనే రైతులకు తగిన భరోసా కల్పిస్తూ వ్యవసాయ అధికారుల ద్వారా నివేదికలు తెప్పించుకొని కనీసం ఎకరాకు రూ.25వేల నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని లేఖలో పేర్కొన్నారు.

కోర్టుకు ఇవ్వచ్చు... కొత్త వారికి కాదు

- మోడీ డిగ్రీపై హైకోర్టుకు తెలిపిన ఢిల్లీ వర్సిటీ
- తీర్పు రిజర్వ్ చేసిన న్యాయస్థానం

న్యూఢిల్లీ : సమాచార హక్కు చట్టం కింద ప్రధానమంత్రి డిగ్రీని బహిర్గతం చేయవచ్చా లేదా అనే విషయంపై ఢిల్లీ హైకోర్టు తన తీర్పును రిజర్వ్ చేసింది. ప్రధాని నరేంద్ర మోడీ 1978లో తీసుకున్న బీఏ డిగ్రీని న్యాయస్థానానికి సమర్పించేందుకు తనకు అభ్యంతరం లేదని, కానీ దానిని కొత్త వారికి అందించలేమని ఢిల్లీ యూనివర్సిటీ హైకోర్టుకు తెలియజేసింది. మోడీ డిగ్రీ రికార్డులను చూసేందుకు అనుమతించాల్సిందిగా కేంద్ర సమాచార కమిషనర్ ఇచ్చిన ఆదేశాలను సవాలు చేస్తూ యూనివర్సిటీ 2017లో న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సచిన్ దత్తా గురువారం తన తీర్పును రిజర్వ్ చేశారు. సమాచార కమిషనర్ ఆదేశాలను తోసిపుచ్చాలని యూనివర్సిటీ తరఫున వాదనలు వినిపించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోరారు. సమాచార హక్కు చట్టం కింద ఇచ్చిన దరఖాస్తు రాజకీయ దురుద్దేశంతో కూడినదని ఆయన ఆరోపించారు. సమాచార హక్కు వేదికను ఆశ్రయించడానికి కేవలం ఉత్సుకత ఉంటే సరిపోదని వాదించారు. 'ఓ కొత్త వ్యక్తి యూనివర్సిటీకి చెందిన ఆర్‌టీఐ కార్యాలయంలో ప్రవేశించాడు. పది లక్షల మంది విద్యార్థుల్లో ఒకరి డిగ్రీ సర్టిఫికెట్ ఇవ్వాలని కోరాడు. ఇదే ఈ కేసు' అని అన్నారు. ఎవరైనా వచ్చి మరొకరి డిగ్రీని అడగవచ్చా అని ప్రశ్నించారు. విద్యార్థుల మార్కుల షీట్లు, డిగ్రీలను యూనివర్సిటీ విశ్వాస ప్రాతిపదికన తన వద్ద ఉంచుకుంటుందని, వాటిలో వ్యక్తిగత సమాచారం ఉంటుందని తెలిపారు. కాగా దరఖాస్తుదారుని తరఫున న్యాయవాది సంజయ్ హెగ్డే వాదనలు వినిపిస్తూ విద్యకు సంబంధించిన వివరాలు బహిరంగ సమాచారం కిందికి వస్తాయని, అవి తరచుగా నోటీస్ బోర్డులు, వార్తా పత్రికల్లో కన్పిస్తుంటాయని చెప్పారు. మోడీ 1978లో ఢిల్లీ యూనివర్సిటీ నుంచి బీఏ డిగ్రీ, 1983లో గుజరాత్ యూని వర్సిటీ నుంచి ఎంఏ డిగ్రీ పొందారని బీజేపీ చెబుతోంది. అయితే ఆ డిగ్రీలు నకిలీవని విమర్శకులు, ఆమ్‌ఆద్మీ పార్టీ ఆరోపించాయి.

ఈయూ కమిషన్ చీఫ్‌తో మోడీ భేటీ

ఎఫ్‌టీఏపై చర్చలు

న్యూఢిల్లీ : యూరోపియన్ యూనియన్ (ఈయూ) కమిషన్ చీఫ్ ఉర్సులా వాన్ డెర్ లేయన్‌తో ప్రధాని మోడీ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పెండింగ్‌లో ఉన్న ద్వైపాక్షిక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని (ఎఫ్‌టీఏ) ను ఈ ఏడాది చివరి నాటికి ముగించే దిశగా చర్చలు జరిపామని మోడీ తెలిపారు. అలాగే నూతన వ్యూహాత్మక భద్రత, రక్షణ భాగ స్వామ్య ఒప్పందంపై కూడా చర్చించినట్లు చెప్పారు. భారత్-ఈయూల మధ్య సంబంధం సహజమైనది, సేంద్రీయమైనదని మోడీ ఈ సందర్భంగా అభి వర్ణించారు. ప్రజాస్వామ్య విలువలు, ఉమ్మడి నమ్మకంపై ఈ బంధం ఆధారపడి ఉంటుందని చెప్పారు. ఉర్సులా వాన్ డెర్ లేయన్ మాట్లాడుతూ ఆర్థిక సమస్యలు, సాంకేతిక సహకారం, భద్రత, రక్షణ వంటి అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ప్రస్తుతం నెలకున్న భౌగోళిక, రాజకీయ సందర్భం నేపథ్యంలో భారత్‌తో నిర్ణయాత్మక చర్యను కోరుకుంటున్నట్లు చెప్పారు. 21 మంది కమిషనర్లతో కూడిన యూరోపియన్ యూనియన్ ప్రతినిధి బృందంతో కలిసి ఉర్సులా వాన్ డెర్ లేయన్ ప్రస్తుతం భారత్‌లో పర్యటిస్తున్నారు. ఒక దేశంలో ఇంత భారీ బృందంతో ఈయూ కమిషన్ చీఫ్ పర్యటన జరపడం ఇదే మొదటిసారి. రష్యాపై ఆంక్షలపై ఎటువంటి చర్చలు జరగలేదని కేంద్ర విదేశాంగ శాఖ అధికారులు తెలిపారు. అయితే ఈ భేటీ ఉక్రెయిన్ వివాదంపై విస్తృతమైన చర్చలు జరిగినట్లు ఈయూ అధికారి ఒకరు చెప్పారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ)పై భారత్-ఈయూ మధ్య 2007లో తొలిసారిగా చర్చలు జరిగాయి. 2022లో పునఃప్రారంభమయ్యాయి. అయినా ఇప్పటి వరకూ ఎలాంటి పురోగతి లేదు.



హెచ్‌సీయూ నిర్మాణ భవనం కూలడంపై సమగ్ర విచారణ జరిపించాలి

గాయపడిన కార్మికులను ఆదుకోవాలి

కాంట్రాక్టర్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి : సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రామ్‌మోహన్‌రావు

నవతెలంగాణ-మియాపూర్

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో నిర్మాణంలో ఉన్న బిల్డింగ్ కూలి గాయపడిన కార్మికులను రాష్ట్ర ప్రభుత్వమే ఆదుకోవాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రామారావు డిమాండ్ చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో గురువారం రాత్రి నిర్మాణంలో ఉన్న భవనం ఒక్కసారిగా కూలిపోవడంతో 11 మంది కార్మికులు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ఘటనలో గాయపడిన కార్మికులను శుక్రవారం సీఐటీయూ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో నిర్మాణంలో ఉన్న భవనం కూలిపోవడం కాంట్రాక్టర్ నాసిరకం పనులకు నిదర్శనమన్నారు. గతంలోనూ యూనివర్సిటీలో మూడు నిర్మాణాలు ఇదే రీతిలో కూలిపోయాయని గుర్తుచేశారు. వాటిని గుణపాఠంగా తీసుకోకుండా యూనివర్సిటీ యాజమాన్యం అదే నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తోందని మండిపడ్డారు. ఒడిశా, బీహార్ తదితర ప్రాంతాలకు చెందిన కార్మికులను తీసుకొస్తూ వారికి కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. మండుటెండల్లో కేవలం రేకుల షెడ్లలో నివాస ఏర్పాటు చేశారన్నారు. ఒకవైపు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, మరోవైపు కనీస సౌకర్యాలు లేక కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి నాసిరకం పనులు చేస్తున్న కాంట్రాక్టర్‌పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గాయపడిన కార్మికులకు పూర్తిగా యూనివర్సిటీ యాజమాన్యం, కాంట్రాక్టర్స్ బాధ్యత వహించి కార్మికుల ఆరోగ్యం మెరుగుపడేంత వరకు రోజూ వారికి వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని కోరారు. వారంతా వేరే ప్రాంతాలకు చెందిన వారు కావడంతో ఇక్కడ ఏ కార్మిక సంఘానికి తమ బాధలు చెప్పుకోవాలో తెలియక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ విషయాలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని, లేని పక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐటీయూ నాయకులు కొంగర కృష్ణ పాల్గొన్నారు.

లౌకిక శక్తులు ఏకం కావాలి

ఆర్‌ఎస్‌ఎస్ భావజాలాన్ని తిప్పికొట్టాలి

నయా ఉదారవాద విధానాలతో పెట్టుబడిదారుల ప్రయోజనాలకు రక్షణ కల్పిస్తున్న కేంద్రం : సీపీఐ(ఎం) మహారాష్ట్ర 24వ మహాసభలో ప్రకాశ్ కరత్





నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

బీజేపీ వెనుక రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఫాసిస్ట్ భావజాలం ఉన్నదనీ, ఆ పార్టీని ఓడించేందుకు అన్ని లౌకిక శక్తులు, పార్టీలు కలిసి పని చేయాలని సీపీఐ(ఎం) సమన్వయకర్త ప్రకాశ్ కరత్ పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) మహారాష్ట్ర 24వ రాష్ట్ర మహాసభ పర్భాని జిల్లా సేలు నగరంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రకాశ్ కరత్ మాట్లాడుతూ.. మోడీ నేతృత్వంలోని ఆర్ఎస్ఎస్-బీజేపీ పాలన నయా-ఫాసిస్ట్, మతతత్వ, కులతత్వ, కార్పొరేట్ అనుకూల స్వభావాన్ని కలిగి ఉందని విమర్శించారు. దేశంలో మోడీ సర్కార్ నయా ఉదారవాద విధానాలతో పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడుతోందని విమర్శించారు. హిందూత్వ కార్యక్రమాన్ని నియంతృత్వం, బలవంతంతో అమలు చేస్తోన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కేంద్ర సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. సీపీఐ(ఎం) స్వతంత్ర బలం పెంచుకోవాలనీ, వామపక్ష శక్తులను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో మితవాత, సామ్రాజ్యవాద శక్తులు పెరుగుతున్నాయనీ, మరోవైపు వామపక్ష శక్తులు కూడా ముందుకు వస్తున్నాయని తెలిపారు. సామ్రాజ్యవాద శక్తుల పెరుగుదల ప్రపంచంపైన, భారత్‌పైన తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. లాటిన్ అమెరికా, శ్రీలంకతో పాటు వివిధ దేశాలలో వామపక్ష శక్తుల ప్రతిఘటన, విజయాలను ఆయన వివరించారు.

సీపీఐ(ఎం) మహారాష్ట్ర రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఉదయ్ నార్కర్ మాట్లాడుతూ.. "కమ్యూనిస్టులు ప్రతిపాదిస్తున్న స్వేచ్ఛ మానవ స్వేచ్ఛ. మా పోరాటం గాజా నుంచి పర్భానీ వరకు" అని అన్నారు. బీజేపీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చోటు చేసుకున్న పర్భానీలో పోలీసు కస్టడీలో సోమనాథ్ సూర్యవంశీ హత్యను, బీడ్‌లోని మసాజోగ్ సర్పంచ్ సంతోశ్ దేశ్‌ముఖ్ హత్యను ఆయన తీవ్రంగా ఖండించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరాఠ్వాడ విశ్వవిద్యాలయ పేరు మార్పు ఉద్యమం, నిజాంకు వ్యతిరేకంగా హైదరాబాద్ విముక్తి పోరాటం వంటి మిలిటెంట్ ఉద్యమంలో అమరవీరులను గుర్తు చేశారు.

అంతకుముందు సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు నరసయ్య ఆడమ్, ఉదయన్ శర్మ, దత్తా మానే, శివగొండ ఖోట్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల స్థూపానికి సీపీఐ(ఎం) సీనియర్ నేతలు నివాళులర్పించారు. సోలాపూర్‌కు చెందిన ప్రజా నాట్య మండలి కళా బృందం విప్లవాత్మక గీతాలను, నృత్యాలను ప్రదర్శించింది.

ఈ మహాసభలో సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు నీలోత్పల్ బసు, అశోక్ ధావలే, కేంద్ర కమిటీ సభ్యురాలు మరియం ధావలే, సీపీఐ(ఎం) పర్భాని జిల్లా కార్యదర్శి ఉద్ధవ్ పౌల్ సేలు, ప్రొఫెసర్ యు.ఆర్ థోంబల్ పాల్గొన్నారు

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

ప్రజలకు అనుకూలంగా కేంద్ర బడ్జెట్‌లో సవరణలు చేయాలి



సమ్మెతో సహా అన్ని రకాల పోరాటాలకు సిద్ధం కావాలి : సీఐటీయూ అఖిల భారత అధ్యక్షులు కె.హేమలత

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ అఖిల భారత అధ్యక్షులు కె.హేమలత డిమాండ్ చేశారు. వాటిని అమలు లోకి తీసుకొచ్చే ప్రయత్నాలను ఎక్కడికక్కడ తిప్పికొట్టాలనీ, దేశవ్యాప్త సమ్మెతో పాటు అన్ని రకాల పోరాటాలకు సన్నద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ప్రజలకు అనుకూలంగా కేంద్ర బడ్జెట్‌లో సవరణలు చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర ఆఫీస్‌బేరర్లు, కౌన్సిల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. కేంద్రం ప్రవేశపెట్టిన 2025-26 వార్షికబడ్జెట్ దేశ ప్రజల ప్రయోజనాలను కాదని పెట్టుబడిదారులకు లాభాలు కల్పించేలా ఉందని విమర్శించారు. దీనిలో సవరణలు చేసి ప్రజల ప్రయోజనాలను కాపాడాలని కోరుతూ దేశ వ్యాపితంగా కార్మికవర్గం, ప్రజలు చేసిన ఆందోళన, పోరాటాలను పరిగణనలోకి తీసుకొని గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి, జాతీయ ఆరోగ్య మిషన్ వంటి పథకాలకు నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే ఆహారం, ఆరోగ్యం, ఎరువులు, గ్యాస్ సబ్సిడీలను పెంచాలని కోరారు. ప్రభుత్వరంగ పరిశ్రమలను ప్రయివేటు పరం చేయాలనీ, దేశ మౌలిక వనరులను కార్పొరేట్లకు అప్పగించే నిర్ణయాలను విడనాడాలని సూచించారు. విద్యుత్, ఖనిజ వనరులను ప్రయివేటీకరించాలనే దుర్మార్గపూరిత ఆలోచనను విడనాడాలని డిమాండ్ చేశారు. కీలకమైన అణు రంగంలో ప్రయివేటు సంస్థలకు భాగస్వామ్యం కల్పించాలన్న బడ్జెట్ ప్రతిపాదన దేశ ప్రయోజనాలకు నష్టదాయకమని హెచ్చరించారు. బడ్జెట్ సవరణల్లో దేశ ప్రజలకు ప్రయోజనాలు చేకూర్చే నిర్ణయాలను తీసు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఆ యూనియన్ అఖిల భారత కోశాధికారి ఎం.సాయిబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడారు. కార్యదర్శి నివేదికను భాస్కర్ ప్రవేశపెట్టగా దానిపై సమావేశంలో చర్చించారు. సంతాప తీర్మానాన్ని రాష్ట్ర ఉపాధ్యక్షులు పద్మశ్రీ ప్రవేశపెట్టారు.

అవసరమైతే ప్రతిఘటిస్తాం

అదనంగా పది శాతం టారిఫ్ బెదిరింపులపై చైనా స్పష్టీకరణ

ఫెంటనిల్‌ను సాకుగా చూపిస్తున్నారని విమర్శ



బీజింగ్ : అమెరికా తాజాగా విధించే టారిఫ్‌లపై అవసరమైతే ప్రతిఘటిస్తామని చైనా స్పష్టం చేసింది. ఈ మేరకు చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ శుక్రవారం ఒక ప్రకటన జారీ చేసింది. చైనా దిగుమతులపై అదనంగా 10శాతం టారిఫ్‌లు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది. కెనడా, మెక్సికో దిగుమతులపై 25శాతం టారిఫ్‌లతో పాటు చైనా దిగుమతులపై అదనంగా 10శాతం టారిఫ్‌లు విధిస్తామని ట్రంప్ చెప్పారు. అమెరికా ఇలాంటి బెదిరింపులకు దిగడాన్ని చైనా తీవ్రంగా వ్యతిరేకిస్తోందని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి లిన్ జియాన్ శుక్రవారం చెప్పారు. ఫెంటనిల్ అంశాన్ని సాకుగా చూపిస్తూ అదనంగా పది శాతం సుంకాలకు దిగుతోందని ఆయన విమర్శించారు. చైనాను బ్లాక్ మెయిల్ చేయడానికి, ఒత్తిడి తీసుకు వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని, కానీ చైనా ఇదంతా చూస్తూ వూరుకోదని, చట్టబద్ధమైన తన ప్రయోజనాలను పరిరక్షించుకోవడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటామని చెప్పారు.

అయితే ఇటువంటి వాణిజ్య టారిఫ్‌ల యుద్ధంలో విజేత అంటూ ఎవరూ వుండరని చైనా పదే పదే చెబుతున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అమెరికా ఏకపక్షంగా విధించే ఈ టారిఫ్‌లు ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలను తీవ్రంగా ఉల్లంఘిస్తున్నాయన్నారు. ఇరు దేశాల ప్రజల ప్రయోజనాలతో పాటూ మొత్తంగా ప్రపంచ ప్రయోజనాలను కూడా ఇవి దెబ్బతీస్తాయన్నారు. ఫెంటనిల్ అనేది అమెరికా సొంత సమస్య అని ఆయన వ్యాఖ్యానించారు. అయినా కూడా ఫెంటనిల్ సమస్యపై అమెరికా స్పందనకు మానవతా దృక్పథంతో చైనా మద్దతునిచ్చిందన్నారు. ఒత్తిడి తీసుకురావడం, బలవంతపెట్టడం, బెదిరింపులకు దిగడం వంటి చర్యలు చైనాతో వ్యవహారానికి సరైన మార్గం కాదని అన్నారు. పరస్పర గౌరవం అన్న మౌలికాంశాన్ని వదిలిపెట్టి ఇటువంటి చర్యలకు దిగడాన్ని ఆయన ఖండించారు.

తప్పని నిరూపిస్తే జూపల్లి రాజీనామా చేస్తారా?

- మాజీమంత్రి వి.శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్‌ఎస్ హయాంలో ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ 12 కిలోమీటర్ల మేర తవ్వలేదని మంత్రి జూపల్లి కృష్ణారావు చెబుతున్న విషయం తప్పని నిరూపిస్తే తన మంత్రి పదవికి రాజీనామా చేస్తారా? అని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ నేత వి.శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. తాను మాట్లాడేది తప్పైతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని ఆయన సవాల్ విసిరారు. సొరంగంలో ఊట నీళ్లు వస్తున్నాయని కార్మికులు చెబుతున్న వినకుండా వారిపై ఒత్తిడి తెచ్చారని ఆయన ఆరోపించారు. మాజీ మంత్రి హరీశ్ రావు సలహాలు తీసుకునే బదులు కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగ పదవిలో ఉండి గుత్తా సుఖేందర్ రెడ్డి అబద్ధాలాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, డాక్టర్ మెతుకు ఆనంద్, పెద్ది సుదర్శన్ రెడ్డి, బీఆర్‌ఎస్ నేత కురువ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

సంపాదకీయం

మోడీ 'కోత'ల వ్యూహం!



కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు దక్కాల్సిన వాటాకు మోడీ కోత పెట్టాలని భావిస్తున్నారా? దీని ద్వారా ద్రవ్య లోటును పూడ్చుకోవాలని ప్రయత్నిస్తున్నారా? దశలవారీగా దీన్ని అమలు చేసేందుకు కసరత్తు చేస్తున్నారా? ఈ ప్రశ్నలన్నింటికీ అవుననే సమాధానమే వస్తున్నది. రాష్ట్రాల పన్ను వాటాను తగ్గించేందుకు ఆర్థికశాఖ ఇప్పటికే ప్రతి పాదనలు సిద్ధం చేసినట్టు 'రాయిటర్స్' ఒక సంచలన కథనాన్ని ప్రచురించింది. కేంద్ర వ్యూహాత్మక చర్యలపై అనేక అంశాల్ని ఇందులో ప్రస్తావించింది. ఇప్పటివరకు కేంద్ర పన్నుల ద్వారా రాష్ట్రాలకు వచ్చే వాటా నలభై ఒక్కశాతం ఉండగా ఇందులో ఒకశాతం తగ్గించి నలభైకి పరిమితం చేయాలనే ఆలోచనతో కేంద్రం ముందుకు సాగుతున్నది! ఇలా చేయడం ద్వారా కేంద్రానికి అదనంగా రూ.35వేల కోట్ల ఆదాయం సమకూరనుంది. ఆర్థికవేత్త అరవింద్ పనగరియా నేతృత్వం లోని ఆర్థిక సంఘానికి ఈవిషయమై మోడీ సర్కార్ ఇప్పటికే ప్రతిపాదించినట్టు సమా చారం. అంతకన్నా ముందు మార్చి నెలాఖరున జరిగే కేంద్ర కేబినెట్ భేటీలో పన్ను వాటాల్లో కోతకు మోడీ ఆమోదం తెలిపి ఆ తర్వాత పరిశీలన నిమిత్తం ఆర్థిక సంఘానికి పంపే అవకాశముంది. ఈ నిర్ణయానికి ఫైనాన్స్ కమిషన్ పచ్చజెండా ఊపితే ఇక 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి ఇది అమల్లోకి రానుంది.

దేశంలో అధికారాన్ని చేపట్టిన వారెవరైనా పార్టీలు, రాజకీయాలకతీతంగా నడుచుకోవాలి. రాష్ట్రాలకు న్యాయబద్ధంగా రావాల్సిన నిధుల్ని త్వరితగతిన విడుదల చేయాలి.ఏదైనా విపత్తులాంటిది వస్తే అవసరాన్ని బట్టి 'ప్రత్యేక' ంగా ఆదుకోవాలి కూడా. కానీ ఈ దశాబ్దకాలంగా జరుగుతున్న పరిణామాల్ని చూస్తే మోడీ సర్కార్ అలాంటి విధానాలకు ఎప్పుడో స్వస్తి పలికినట్టు తేటతెల్లమవుతున్నది. ఎనభైయవ దశకంలో కేంద్ర పన్నుల్లో ఇరవై శాతం ఉన్న వాటా రానురానూ 41 శాతానికి పెరిగింది. రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి దృష్ట్యా వీలైతే పెంచాలి, తప్పదనుకుంటే అలాగే ఉంచాలి.కానీ అందులోనూ కోత విధించడానికి సిద్ధమవ్వడం సమంజసం అనిపించుకోదు. ఈ ఆర్థిక సంవత్సరానికి గానూ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో కేంద్రం ద్రవ్యలోటు 4.8 శాతం ఉండగా అదే సమయంలో రాష్ట్రాల ద్రవ్యలోటు దేశ జీడీపీలో 3.2 శాతంగా ఉంది. ప్రస్తుత ఆర్థిక ఏడాదిలో వసూళ్లను బట్టి మాత్రమే కేంద్రం ఈ అంచనా వేసింది. భవిష్యత్తులో పన్ను వసూళ్లు భారీగా పెరిగితే, రాబడి కూడా మరింత పెరుగుతుంది.

నాలుగేండ్ల క్రితం కరోనా మహమ్మారి దేశాన్ని ఎంతగానో ఉక్కిరిబిక్కిరి చేసిందో తెలిసిందే. ఎన్నో పరిశ్రమలు మూతపడ్డాయి. ప్రజల కొనుగోలుశక్తి పూర్తిగా పడిపోయింది. ఉపాధి రంగం ఇంకా కోలుకోనేలేదు. ఇలాంటి విపత్కర పరిస్థితిని అర్థం చేసుకుని ఆదుకోవాల్సిన కేంద్రం కాడి వదిలేసింది చూశాము. తర్వాత కాలంలో సెస్సులు, సర్‌చార్జీలను విధించిందని, ఇందులో ఏమాత్రం వాటా దక్కకుండా చేసి రాష్ట్రాలపై అధికభారం మోపిందని ప్రభుత్వాలు మొత్తుకున్నాయి. అయినా కేంద్రం ముందుకే వెళ్లింది తప్ప వెనుకడుగు వేయలేదు. గతంలో మొత్తం పన్ను ఆదాయంలో సెస్సులు, సర్‌చార్జీల వాటా 9శాతం నుంచి 12శాతంగా ఉండేది. అది ఇప్పుడు పదిహేను శాతానికి పెరి గింది. దీనికితోడు పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ భారం రాష్ట్రాలకు గుదిబండగా మారింది. వాస్తవానికి జీడీపీలో అరవై శాతం వాటా రాష్ట్రాలు అందిస్తున్నాయని, 2017 జులై నుంచి జీఎస్టీ అమల్లోకి వచ్చాక రాష్ట్రాలకు సొంతంగా పన్నులు పెంచుకునే అవకాశాలు లేకుండా పోయాయని రాయిటర్స్ పేర్కొంది. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటాను తగ్గిస్తే ఇంకేముంది? ప్రభుత్వాలు మరిన్ని ఇబ్బందుల్లో పడుతాయి. సంక్షేమ పథకాలపై కూడా దీని ప్రభావం పడక తప్పదు.

కేంద్రం గత ఐదేండ్లుగా ద్రవ్యలోటు గ్రాంట్లు రూ.1.18లక్షల కోట్ల నుంచి రూ.13,700కోట్లకు తగ్గించింది. రాష్ట్రాల హక్కులకు పాతరేస్తున్నది.వాటాలు, గ్రాంట్లు, నిధుల విషయమై అనేక కొర్రీలు పెడుతున్నది. కేంద్ర ఆర్థిక విధానాలు తమ రాష్ట్రాలకు తీవ్రనష్టం చేస్తు న్నాయని రాష్ట్ర ప్రభుత్వాలు ఆందోళన చేస్తున్నా పట్టించుకున్న దాఖలాల్లేవు. కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రులైతే ప్రధాని తీరును బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఢిల్లీ వేదికగా కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఆందోళన కూడా చేపట్టారు. అయినప్పటికీ కేంద్రం తీరు 'దున్నపోతుపై వర్షం పడ్డ' చందమే! ఇప్పటికే బీజేపీ పాలిత ప్రభుత్వాలను ఒకరకంగా, బీజేపీయేతర ప్రభుత్వాలను ఇంకోరకంగా చూస్తూ రాష్ట్రాలపై వివక్షను ప్రదర్శిస్తున్నది. ఈ నేపథ్యంలో పన్నుల వాటాలో 'ఒక్కశాతం' కుదింపును అమలు చేస్తే కేంద్ర,రాష్ట్రాల మధ్య ఎడబాటు మరింత పెరిగే అవకాశం ఉన్నది. ఆర్థికాన్ని చక్కదిద్దే పేరుతో ఏ రాష్ట్రానికి కోతలు పెట్టినా అంతిమంగా దాని ప్రభావం ప్రజల పైనే పడుతుందన్న విషయాన్ని పాలకులు విస్మరించడం ఇక్కడ బాధాకరం.

కేంద్రం గత ఐదేండ్లుగా ద్రవ్యలోటు గ్రాంట్లు రూ.1.18లక్షల కోట్ల నుంచి రూ.13,700కోట్లకు తగ్గించింది. రాష్ట్రాల హక్కులకు పాతరేస్తున్నది.వాటాలు, గ్రాంట్లు, నిధుల విషయమై అనేక కొర్రీలు పెడుతున్నది. కేంద్ర ఆర్థిక విధానాలు తమ రాష్ట్రాలకు తీవ్రనష్టం చేస్తు న్నాయని రాష్ట్ర ప్రభుత్వాలు ఆందోళన చేస్తున్నా పట్టించుకున్న దాఖలాల్లేవు. కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రులైతే ప్రధాని తీరును బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఢిల్లీ వేదికగా కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఆందోళన కూడా చేపట్టారు. అయినప్పటికీ కేంద్రం తీరు 'దున్నపోతుపై వర్షం పడ్డ' చందమే!

డోనాల్డ్ ట్రంప్ - కిస్సింజర్ విరుద్ధ వ్యూహం



విజయ్ ప్రసాద్

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఫోన్‌చేసి, తన ప్రభుత్వం ఉక్రెయిన్‌లో శాంతి ప్రక్రియకు కట్టుబడి ఉంటుందని చెప్పాడు. ఈ ఒప్పందంలో భాగంగా తూర్పు ఉక్రెయిన్, క్రిమియాలోని కొన్ని భాగాలు రష్యా చేతుల్లోనే ఉంటాయని ట్రంప్ పాలనా విభాగం స్పష్టం చేసింది. నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్ (నాటో) ప్రధాన కార్యాలయం వద్ద ట్రంప్ రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సెత్ మాట్లాడుతూ, ఉక్రెయిన్ 2014కు ముందున్న తన సరిహద్దులకు తిరిగి వెళ్తుందనే భావన, అంటే క్రిమియా రష్యాతో జరిగే చర్చల్లో భాగం కాదనేది "అవాస్తవమని" అన్నాడు. అమెరికాకు సంబంధించి నంత వరకు, ఉక్రెయిన్‌కు నాటో సభ్యత్వం సాధ్యం కాదని అన్నాడు. అమెరికా, యూరోపియన్ భద్రతాపైన ప్రాథమికంగా కేంద్రీకరించడమే కాకుండా ప్రధానంగా తన సొంత దేశ ప్రయోజనాల పైనే దృష్టి పెట్టిందని హెగ్సెత్ నాటోతో చెప్పాడు. నాటోలో యూరోపియన్ నాయకులు చేయగలిగింది, చర్చల్లో ఉక్రెయిన్‌కు స్థానం కల్పించాలని డిమాండ్ చేయడమే. అయితే రష్యా చర్చలకు రావడానికి రాయితీలివ్వాలన్న అమెరికా చేసిన ఒత్తిడికి వ్యతిరేకంగా చాలా కొద్దిమందే మాట్లాడారు. ఉక్రెయిన్, యూరోప్‌లు తమ అభిప్రాయాల్ని తెలియజేయవచ్చు కానీ ట్రంప్ మాత్రమే ఎజెండాను నిర్ణయిస్తాడని హెగ్సెత్ అన్నాడు. "దేన్ని అనుమతిస్తాడు, దేన్ని అనుమతించడనేది స్వేచ్ఛాయుత ప్రపంచ నాయకుడు, ప్రెసిడెంట్ ట్రంప్ పరిధిలో ఉంటుంది".

హెగ్సెత్ బ్రస్సెల్స్‌లో ఉండగా, ట్రంప్ తన సన్నిహితుడైన ఎలోన్‌మస్క్‌తో వాషింగ్టన్‌లో ఉన్నాడు. ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించాలని వారిరువురూ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. గడచిన ఐదు దశాబ్దాలకు పైగా అమెరికా ప్రభుత్వం ఇప్పటికే ముఖ్యంగా సాంఘిక సంక్షేమ కేటా యింపుల విషయంలో బాగా కుంచించుకు పోయింది. ఆయుధ పరిశ్రమ లాంటి పెద్ద కార్పోరేషన్‌ల పర్యవేక్షణలో రక్షించబడిన ప్రాంతాలు మిగిలాయి. ఈ పరిశ్రమ ఎప్పుడూ అపవిత్రం కానిదిగానే కనిపించింది. అమెరికాలో సైనిక వ్యయంలో కోత విధిస్తే అది కొనసాగడం అసాధ్యం. అయితే ఆయుధ పరిశ్రమ విశ్రాంతిగా ఉండడం తేలిక. మస్క్, అతని బృందం మిలిటరీ ఒప్పందాల్ని తగ్గించబోవడం లేదు, కానీ మిలిటరీ, పౌర ఉద్యోగుల వెంట పడుతున్నారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో అమెరికాకు ఏడుగురు నాలుగు నక్షత్రాల (ఫోర్ స్టార్) జనరల్స్ ఉండగా, ఇప్పుడు అమెరికాకు 44 మంది అలాంటి వారున్నారు. సిబ్బంది సంఖ్య, యుద్ధంలో విజయాల మధ్య ఒక విలోమ సంబంధం ఉంటుంది. మాకు ఎక్కువ మంది ఉన్నతాధికారులు అవసరం లేదు, దిగువ స్థాయిలో పోరాడే యోధుల అవసరం ఎక్కువగా ఉంటుంది. ట్రంప్ పాలనా విభాగం ఈ చర్యల్ని ప్రాథమికమైన తప్పులుగా అర్థం చేసుకుంటుంది."అమెరికాకు ప్రథమ స్థానం" ఇచ్చేందుకు కట్టుబడి, తనకు ప్రయోజనం లేని, ఖర్చుతో కూడిన యుద్ధాల కొనసాగింపునకు ఇష్టపడని అధ్యక్షుని అసాధారణ దురుసుతనంగా వీటిని కొన్ని సందర్భాల్లో చూస్తున్నారు. కానీ ఇది, ఉక్రెయిన్, అమెరికా మిలిటరీకి సంబంధించి, పుతిన్‌తో మాట్లాడిన ట్రంప్ హ్రస్వ దృష్టితో కూడిన తప్పుడు అంచనా. దీన్ని ఇతర దేశాల వ్యవహారాల్లో జోక్యం చేసుకోని వ్యూహంగా చూడడం కంటే, చైనాను ఒంటరిని చేయడానికి ట్రంప్, రష్యాతో స్నేహంగా ఉండేందుకు కిస్సింజర్ విరుద్ధ వ్యూహాన్ని అనుసరించే ప్రయత్నం చేస్తున్నాడని అర్థం చేసుకోవడం ముఖ్యం.

రష్యా, అమెరికా ఉనికికి ముప్పుగా పరిణమించదనే విషయం ట్రంప్‌కు తెలుసు. యూరోప్‌కు రష్యా ఇంధన అమ్మకాలకు సంబంధించి అమెరికా ప్రభుత్వానికె లాంటి భయం లేదు. ఎందుకంటే, ఈ ప్రాథమిక సరుకుల అమ్మకాలు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై అమెరికా కున్న అదుపును బలహీనపర్చడానికి సాహసించవు. అయితే చైనా వేగవంతమైన శాస్త్ర, సాంకేతిక అభివృద్ధితోపాటు నూతన ఉత్పత్తి శక్తులు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కీలకమైన రంగాల్లో అమెరికా ఆధిపత్యానికి ముప్పు కలిగిస్తాయి. కూటములు, శత్రువుల పట్ల ట్రంప్ వైఖరిని ప్రేరేపించేది, అమెరికా దృష్టిలో ఉన్న చైనా నుండి వచ్చే ముప్పే.

కిస్సింజర్ వ్యూహం : రష్యాను ఒంటరి చేయడానికి చైనాతో స్నేహం

హెన్రీ కిస్సింజర్ (1923-2023) అత్యంత ప్రభావవంతమైన అమెరికా విదేశాంగ విధానం అధికారుల్లో ఒకరు. 1969 నుండి 1974 వరకు రిచర్డ్ నిక్సన్ అధ్యక్షుడిగా ఉన్న కాలంలో కిస్సింజర్, అమెరికా విదేశాంగ విధానాన్ని నిర్వహించాడు. నిక్సన్, కిస్సింజర్‌లు ఇరువురూ సోవియట్ యూనియన్, పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా (పీఆర్ సీ)ల మధ్య ఉన్న వివాదాన్ని చాలా దగ్గరగా చూశారు. నిక్సన్ అధ్యక్షునిగా ఎన్నికైనప్పుడు, జెన్బావో ద్వీపం చుట్టూ ఉన్న రష్యా-చైనా సరిహద్దు వివాదం, బీజింగ్‌పై సోవియట్ యూనియన్ అణుదాడితో మరింత తీవ్రమైంది. రెండు పెద్ద యూరేషియన్ దేశాలు అట్లాంటిక్ కూటమికి వ్యతిరేకంగా ఒక ముఖ్యమైన యూనియన్‌ను నిర్మించకుండా అడ్డుకున్నందున ఈ వివాదం అమెరికాకు చాలా విలువైనదిగా కిస్సింజర్ గుర్తించాడు. రష్యా, చైనాలు ఏకమైతే, అవి ప్రపంచంలోని పాశ్చాత్య శక్తుల పునాదుల్ని బలహీనపరుస్తాయని కిస్సింజర్‌కు తెలుసు. ఆ కూటమిని అడ్డుకోవాలంటే, ఈ రెండు దేశాల మధ్య ఒక లోతైన చీలికను సృష్టించడానికి చైనా, సోవియట్ల వివాదాన్ని ఉపయోగించుకోవడం కిస్సింజర్ విధానం. చైనాతో కుదిరిన సయోధ్య, అమెరికా దురాక్రమణకు వ్యతిరేకంగా వియత్నాం జాతీయ విముక్తి దళాల యుద్ధంలో వారికి సేనల కదలికల వ్యూహానికి సంబంధి ంచిన మార్గాన్ని మూసేయడానికి అమెరికాకు అనుమతిచ్చింది. ఆ కారణంతో కిస్సింజర్, 1970లో పాకిస్థాన్ ద్వారా చైనా ప్రభుత్వంతో రహస్య చర్చలు ప్రారంభించి, 1971 లో రహస్యంగా బీజింగ్ పర్యటించాడు. ఆ విధంగా ఆ తర్వాత సంవత్సరం నిక్సన్ చైనా సందర్శనకు మార్గం సుగమం చేశాడు. తన చైనా పర్యటన తరువాత వైట్ హౌస్ సిబ్బందితో జరిగిన రహస్య సంభాషణలో కిస్సింజర్ ముఖ్యమైన వ్యాఖ్య చేశాడు: "చైనీయులు చాలా గంభీరమైన మనుషులు. వారు మన మంచిని కోరుకోరు. ఆ విషయంలో మనకెలాంటి భ్రమల్లేవు. అయితే సోవియట్ ఒత్తిడి, ఆగ్నేయాసియాలోని పరిస్థితితో మన మొత్తం పరిస్థితుల దృష్ట్యా చైనీయులను తీసుకొనిరావడం మనకు ప్రయోజనం. రష్యా చైనాల విభజన అమెరికా ప్రయోజనం కోసమే కాబట్టి నిక్సన్ చైనాలో పర్యటించాడు. ఆ విధంగా అమెరికా, ఆసియా ఖండం చుట్టూ తన అధికారాన్ని సృష్టించ గలిగింది. సోవియట్ యూనియన్ కుప్పకూలిన తరువాత కూడా కిస్సింజర్, రష్యాను ఒంటరి చేయడానికి, యూరోప్ పై ఆధిపత్యాన్ని కొనసాగించడానికి అమెరికా చైనాతో స్నేహం చెయ్యాలని అంటూనే ఉన్నాడు. కిస్సింజర్ రచించిన 600 పేజీల పుస్తకం "ఆన్ చైనా"లో కూడా అదే విధమైన వాదన.

చైనాను ఒంటరి చేయడానికి రష్యాతో స్నేహ వ్యూహం

సోవియట్ యూనియన్ పతనంతో అమెరికా ప్రభుత్వం రష్యా, చైనా, రెంటిలో రష్యాతో ఎక్కువ స్నేహం చెయ్యాలనే ఒక వ్యూహాన్ని రచించింది. 1991 నుండి 1999 వరకు బోరిస్ యెల్సిన్ అధ్యక్షునిగా ఉన్న కాలంలో రష్యా అమెరికాకు లొంగి ఉండడం సంపూ ర్ణమైందనీ, రష్యన్లు యురేషియా ఖండంలో ఒక చిన్న ఆటగాడిగా మారిపోతారని విదేశాంగ విధాన ఉన్నత వర్గాల వారు భావిం చారు. 1998 లో రష్యా జీ-7 లో ప్రవేశం అనేది విధేయతకు పరాకాష్ట. రష్యా ప్రజానీకంలో క్రైస్తవం తిరిగి రావడం, అదే విధంగా రష్యా యూరోప్ వైపు చూసే సంస్కృతిని ప్రోత్సహించడంతో రష్యా తన పాశ్చాత్య సంస్కృతిని స్వీకరించి, సార్వభౌమాధికారం నుండి లేదా ఆసియా నుండి దూరం జరిగిందనీ, అందువల్లే చైనా నుండి దూరమైనట్టు భావించారు. 1993లో అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్, యెల్సిన్‌కు ఫోన్ చేసి, "మనం దీర్ఘకాలం పాటు కలిసి ఉన్నామనే విషయాన్ని మీకు తెలియజేయాలని, నేను అనుకుంటున్నాని" అన్నాడు.

2000 చివరిలో అమెరికాలో ఒక తీవ్ర మితవాద వర్గం రెండు అంశాల్ని గుర్తించింది. మొదటిది, చైనా ఉత్పత్తి శక్తుల సాంకేతిక అభివృద్ధి అమెరికా సంస్థల మేథో సంపత్తి ఆధిపత్యాన్ని తీవ్రంగా బెదిరించింది. రెండోది, రష్యా నూతన జాతీయవాదం, సార్వభౌమాధికారం (పుతిన్ దేశభక్తియుత పార్టీల ఆవిర్భావం ద్వారా గుర్తించబడిన), తెల్లవారి ఆధిపత్యం మరియు రష్యన్ సాంప్రదాయవాదం పై ఆధారపడింది. అమెరికాలో తీవ్ర మితవాద వర్గం, రష్యన్ దేశభక్తియుత జాతీయవాదాన్ని తన సొంత భావజాలంగా చూస్తుంటే, చైనా కమ్యూనిజాన్ని తన ప్రత్యర్థిగా చూస్తుంది. తన మొదటి అధ్యక్ష పదవీకాలంలోనే ట్రంప్ యూరోప్‌ను తక్కువ భావనతో చూసేందుకు, చైనాను ఒంటరి చేయడానికి రష్యాతో స్నేహంగా ఉండేందుకు ప్రయత్నిం చాడు. ఈ కిస్సింజర్ విరుద్ధ వ్యూహం ప్రగతిశీలమైనది కాదు, అయితే అదే విధమైన ప్రతిఘాతకమైనది, ప్రమాదకరమైనది కూడా. విరుద్ధమైన పాత్ర దారులతో అదే విభజన వ్యూహాన్ని, అమెరికా ఆధిపత్యాన్ని ఖాయం చేసే ఏకీకృత లక్ష్యం.

2007లో పుతిన్ మ్యూనిచ్ భద్రతా మహాసభలో అమెరికా నుండి అధికారికంగా విడిపోయిన నాటి నుండి చైనా, రష్యాల మధ్య ఏర్పడిన సంబంధాన్ని బద్దలు కొట్టడానికి ఇప్పుడు అమెరికా ప్రయత్నం చేస్తోంది. చైనా, రష్యాల మధ్య మంచి సహకారం చాలా వేగంగా బలపడింది. రెండు దేశాలూ తమ సొంత కరెన్సీలో వస్తువులు, సేవల బదిలీ కింద భద్రతా ఒప్పందం చేసుకున్నాయి. ఈ సంబంధాల్ని విచ్ఛిన్నం చేయడం అంత తేలికైన పని కాదు కానీ ఇప్పుడు ట్రంప్ ఇదే వ్యూహాన్ని అమలు చేయాలని నిర్ణయించుకున్నాడు.

1971లో కిస్సింజర్, చైనా నాయకత్వం గురించి చేసిన అంచనాను గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది."వారి లక్ష్యం వంద శాతం రాజకీయమైనది. వీరు సైద్ధాంతిక స్వచ్ఛత కలిగిన వారనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. చౌ-ఎన్-లై1920లోనే, అంటే చైనా కమ్యూనిస్ట్ పార్టీ ఏర్పాటుకు ముందే ఫ్రాన్స్‌లోని కమ్యూనిస్ట్ పార్టీలో చేరాడు. ఈ తరం వారు యాభై ఏళ్ల పాటు పోరాడి, వాణిజ్యం కోసం లాంగ్ మార్చ్ చెయ్యలేదు". ఈ దృష్టి కోణం చౌ-ఎన్-లై, మావో సేటుంగ్‌లను మాత్రమే కాక వ్లదిమీర్ పుతిన్, షీ జిన్‌పింగ్‌లను కూడా ఆకర్షించింది. వారు కూడా గత దశాబ్ద కాలంగా అమెరికా వ్యతిరేక పోరాటంలో ఉక్కుపాదం కింద నలిగి పోతున్నారు. ట్రంప్ అనుసరించే కిస్సింజర్ విరుద్ధ వ్యూహాన్ని స్వీకరించడానికి చిన్న చిన్న మాటలు పుతిన్‌ను ఆకర్షించే అవకాశం లేదు.

1971లో కిస్సింజర్, చైనా నాయకత్వం గురించి చేసిన అంచనాను గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది."వారి లక్ష్యం వంద శాతం రాజకీయమైనది. వీరు సైద్ధాంతిక స్వచ్ఛత కలిగిన వారనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. చౌ-ఎన్-లై1920లోనే, అంటే చైనా కమ్యూనిస్ట్ పార్టీ ఏర్పాటుకు ముందే ఫ్రాన్స్‌లోని కమ్యూనిస్ట్ పార్టీలో చేరాడు. ఈ తరం వారు యాభై ఏళ్ల పాటు పోరాడి, వాణిజ్యం కోసం లాంగ్ మార్చ్ చెయ్యలేదు". ఈ దృష్టి కోణం చౌ-ఎన్-లై, మావో సేటుంగ్‌లను మాత్రమే కాక వ్లదిమీర్ పుతిన్, షీ జిన్‌పింగ్‌లను కూడా ఆకర్షించింది. వారు కూడా గత దశాబ్ద కాలంగా అమెరికా వ్యతిరేక పోరాటంలో ఉక్కుపాదం కింద నలిగి పోతున్నారు. ట్రంప్ అనుసరించే కిస్సింజర్ విరుద్ధ వ్యూహాన్ని స్వీకరించడానికి చిన్న చిన్న మాటలు పుతిన్‌ను ఆకర్షించే అవకాశం లేదు.

("పేపుల్స్ డెమోక్రసీ" సౌజన్యంతో)
అనువాదం: బోడపట్ల రవీందర్, 9848412451



కార్మిక ఉద్యమ మార్గదర్శి... కామ్రేడ్ సరోజ్ చౌదరి

"ఎక్కడ పీడనలేని సమాజం ఆవిష్కరించ బడుతుందో..
ఎక్కడ స్త్రీ, పురుషులు సమానంగా చూడబడతారో..
ఎక్కడ చిన్నపిల్లలు బిచ్చమెత్తే దుస్థితిలో ఉండక, పూలవలే వికసిస్తారో
ఎక్కడ స్త్రీలు తమ శరీరాలను అమ్ముకునే దౌర్భాగ్యం ఉండదో
ఎక్కడ గులాబీ రేకులపై పడిన తొలి కిరణాల వెలుగు తళుకుమంటుందో
అలాంటి సమాజాన్ని ఏఐఐఇఏ కోరుకుంటోంది" అని ప్రకటించిన సృజనశీలి కామ్రేడ్ సరోజ్ చౌదరి.

అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం (ఏఐఐఇఏ)ను సమున్నత శిఖరాలకు తీసుకువెళ్లిన సరోజ్ బీమా ఉద్యోగులకే గాక, మొత్తం కార్మిక వర్గానికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన మేరునగధీరుడు. బంగ్లాదేశ్‌లో 1మార్చి1927లో జన్మించిన ఆయన 1946లో హిందుస్తాన్ కో-ఆపరేటివ్ ఇన్సూరెన్స్ కంపెనీలో క్లర్క్‌గా చేరారు. నళినిరంజన్ సర్కార్ బీమా కంపెనీ యాజమాన్యానికి వ్యతిరేకంగా బీమా ఉద్యోగులు చేపట్టిన రెండు గంటల ధర్నాలో ప్రసంగించడం వలన సరోజ్ వాక్పటిమ మొట్టమొదటిసారిగా ప్రపంచానికి తెలిసింది.అప్పటికే బీమా ఉద్యోగులను సంఘటితం చేసే కృషిలో ఉన్న సునీల్ మైత్రా, ఇతర బీమా నాయకులు సరోజ్‌లో 'లీడర్'ను చూడగలిగారు.అలా మొదలైన ఆయన ప్రస్థానం అప్రతిహతంగా సాగింది.1959లో ఏఐఐఇఏ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సరోజ్ 1988 వరకు ఆ బాధ్యతలో కొనసాగారు.



రాజకీయాలు, ఆర్థిక రంగం, చరిత్ర, సాహిత్యం వంటి అంశాల్లో లోతైన అవగాహన కలిగిన మేధావి. సోదర కార్మికులతో కలసి వినయపూర్వకంగా ముచ్చటించే తత్వం, అసమానుడైనా సమిష్టి నిర్ణయాలకు కట్టుబడే నైజం, సహచర నాయకుల్లో, క్యాడర్లలో స్ఫూర్తిని నింపేతత్వం సరోజ్ వ్యవహారశైలికి అద్దం పడుతుంది. హిందుస్తానీ సంగీతమైనా, రవీంద్రుని సంగీతమైనా అది ఆయనకు సుపరిచితం. సంగీతాన్ని, నాటకాలను ఆస్వాదించడం మాత్రమే కాదు, వాటిలో తప్పొప్పులు సైతం చెప్పగల దిట్ట. ఏ భాష సాహిత్యమైనా,ఏ సంస్కృతి అయినా ఆయనకు పరిచయం అవసరం లేదు. కలకత్తాలో ఆనాటి ఈస్టర్న్ జోనల్ లైబ్రరీలో ఉన్న అనేక సాహిత్య గ్రంథాలను, ప్రబంధాలను సరోజ్ అవపోసన పట్టారు.సరోజ్ ఆ లైబ్రరీలో చదవని పుస్తకం లేదు. ఫాసిస్టు వ్యతిరేక సాహిత్యాన్ని దేన్నీ వదల్లకుండా అధ్యయనం చేశారు.

మాటకుమాట బదులివ్వడంలో సరోజ్‌కు సాటిలేరు.1974 వేతన సవరణ ఒప్పందం ఖరారైన తర్వాత యాజమాన్యం ఆయనతో 'ఎప్పుడూ ఏఐఐఇఏ ఎందుకు విజయాలు సాధిస్తుందని' అడిగారట. దీనికి ఆయన తడుముకోకుండా 'మేము మీకంటే కొంచెం తక్కువ అసమర్థులం' అన్నారట. ఆనాటి ఎల్ఐసి ఛైర్మన్ ఎంఆర్.బిడే ఒకసారి ఏఐఐఇఏతో చర్చల సందర్భంగా 'నేను మీ వాదనలను అంగీకరించటం లేదు' అనడంతో దానికి సరోజ్ బదులిస్తూ 'మా వాదనలు మిమ్ములను ఒప్పించలేవు, మా శక్తి తప్పక మిమ్ములను ఒప్పిస్తుంది' అన్నారట. అనేక అంశాలపై ఆయన రాసిన వ్యాసాలు, చేసిన ప్రసంగాలు బీమా ఉద్యోగులకు నేటికి ఆదర్శమే.


1998లో హైదరాబాద్‌లో జరిగిన ఏఐఐఇఏ సమావేశాల్లో (సరోజ్ చివరి ప్రసంగం) సోషలిజానికి కాలం చెల్లిందంటూ పుస్తకం రాసిన ఫుకుయమను ఆయన నిశితంగా విమర్శిస్తూ సోషలిజం అజేయమని ప్రకటిం చారు. మనుషుల మెదళ్లను మొద్దుబరుస్తున్న టీవీ మాధ్యమాన్ని, వినిమయదారీ సంస్కృతిని ఆయన తూర్పారబట్టారు. విశ్వకవి ఠాగూర్‌ను ఉటంకిస్తూ మనిషిపై విశ్వాసం కోల్పోవడం పాపమన్నారు. ఇది సరోజ్ దార్శనికతకు నిదర్శనం.ప్రభుత్వరంగంలో ఎల్ఐసి,జిఐసి సంస్థలను పరిరక్షించాలని అహర్నిశలూ కృషి చేసిన ఆయన ప్రజలను,పాలసీదారులను భాగాస్వాములను చేయాలని పరితపించారు. ఏఐఐఇఏ సమావేశాలు మధురైలో జరిగినప్పుడు ఆయన పాలసిదారులకు విశిష్ట సేవలందించాలని సమావేశ ప్రతినిధులకు పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన పాలసీదారులకు సత్వర సేవలందించడంలో ప్రాముఖ్యం ఇవ్వాలని ఆయన ఉద్యోగులను కోరారు. ఎప్పుడు ప్రజలు,పాలసీదారులు ఎల్ఐసిని తమ సొంతఆస్తిగా భావిస్తారో,అప్పుడు వారు తప్పక మన పోరాటాలకు మద్దతిస్తారని ఆయన చెప్పారు.సమాజాన్ని, మారుతున్న పరిస్థితులను నిరంతరం అధ్యయనం చేసే సరోజ్ యువ కామ్రేడ్లను నిరంతరం అధ్యయనం చేయమంటూ ప్రోత్సహించేవారు.సోషలిస్టు సూత్రాల హేతుబద్ధతను, శాస్త్రీయతను వివరించేవారు.

"వర్గాలుగా చీలిపోయిన సమాజంలో ఏ ఒక్క హక్కు, సదుపాయం యాజమాన్యం దయతో ఇచ్చింది కాదు.ఇప్పుడు మనం అనుభవిస్తున్న ప్రతిదానికి నిరంతరం పోరాటం చేశాం.అవి కొనసాగుతాయన్న భ్రమలు మనకుండకూడదు. మనం పోరాడుతున్నంత కాలం మాత్రమే వాటిని పరిరక్షించుకోగలం." ఏఐఐఇఏను వర్గపోరాట సంస్థగా రూపాంతరం చెందడానికి అహర్నిశలూ కృషిచేసిన సరోజ్ 17జూన్1999న చనిపోయారు. భౌతికంగా ఆయన దూరమైనా, ఆయన సోషలిజ ఆశయం అశేష కార్మికవర్గాన్ని ముందుకు నడిపిస్తూనే ఉంటుంది. సరోజ్ ఆకాంక్షించిన దోపిడీ రహిత సమాజ స్థాపనకు నడుం బిగించడమే బీమా ఉద్యోగులు ఆయనకిచ్చే నిజమైన నివాళి.

(నేడు సరోజ్ చౌదరి 98వ జయంతి)

- పి సతీష్, 9441797900

జెన్‌కోను విస్మరిస్తున్నది ప్రయివేటు విద్యుత్తు కోసమేనా?




గీట్ల ముకుందరెడ్డి
94900 98857

తెలంగాణ పునరుత్పాదక ఇంధన విధానం-2025ని రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. పదేళ్ల పాటు ఈ విధానం అమల్లో ఉండనుంది. పర్యావరణ హితం కాని కర్బన్ ఉద్గారాలను తగ్గించడమే ప్రధాన లక్ష్యంగా, అదేవిధంగా రాష్ట్ర విద్యుత్ డిమాండ్‌ను చేరుకోవడమే లక్ష్యంగా ఈ విధాన ప్రకటన ఉద్దేశ మని ప్రభుత్వం చెబుతున్నది. నిస్సందేహంగా సాంప్రదాయక శిలాజ (బొగ్గు, సహజవాయువు) ఇంధన వినియోగం కన్న సాంప్రదాయేతర పునరుత్పాదక (సోలార్, విండ్ తదితర) వనరుల వినియోగం పర్యావరణానికి ఎంతో మేలుచేస్తాయి. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి లక్ష్యాల్లో సోలార్ పవర్ ఉత్పత్తి 52శాతం ఉంది. సోలార్ సెల్స్ (ఫోటో వోల్టాయిక్ సెల్స్) జీవితకాలం 25 నుండి ముప్పై ఏండ్లు మాత్రమే. వీటి వ్యర్థాలు సిలికాన్, కాడ్మియం, టెల్యూరియం భూగర్భజలాల్లోకి చేరి ఎన్నో రకాల సూక్ష్మజీవులు చని పోతాయని, ఫలితంగా పంటల దిగుబడి తగ్గిపోతుందని పర్యావరణ నిపుణులు పేర్కొంటున్నారు. మరొక సమస్య విద్యుత్ స్టోరేజీ సమస్య. సోలార్ పవర్ ఉత్పత్తి డే టైం లో మాత్రమే జరుగుతుంది. వ్యవసాయానికి డే టైంలో ఉచిత విద్యుత్ సోలార్ పవర్ ఉత్పత్తి పెరగడం వల్లనే సాధ్యమైంది. విద్యుత్ స్టోరేజ్ జరగాలంటే పెద్ద ఎత్తున లిథియం ఆయాన్ బ్యాటరీలు వినియోగించాలి. బ్యాటరీల్లో వాడే సిలికాన్, గ్రాఫైట్, కాపర్ తదితర పదార్థాల వ్యర్థాల వల్ల ఉత్పన్నమయ్యే పర్యావరణ సమస్యల గురించి విధాన ప్రకటనలో మాట మాత్రం లేదు. 2030 నాటికి మూడులక్షల టన్నులకు పైగా సోలార్ ప్యానల్ వ్యర్థాలు పేరుకు పోతాయని ఒక అంచనా. విధాన ప్రకటనలో వేస్ట్ మేనేజ్మెంట్ చర్యలు ఏమిటో తెలుపలేదు. ఇక్కడ గమనించవలసిన అంశం ఏమిటంటే ఉద్గారాలను తగ్గించే పేరుతో ప్రభుత్వ రంగ సంస్థ జెన్కోను పూర్తిగా విస్మరించి ప్రయివేటు రంగాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ విధాన ప్రకటన ఉన్నది. కేంద్ర ప్రభుత్వానికి కావలసింది కూడా ఇదే. ఇప్పటికే కేంద్రం విద్యుత్ సవరణ చట్టం-2022, నేషనల్ మోనిటైజేషన్ పైప్‌లైన్ పేరిట విద్యుత్ రంగం ప్రయివేటీకరణకు, కాంట్రాక్టీకరణకు పూను కుంటున్న ది. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల నిర్మాణానికయ్యే భారీ ఖర్చుల వలన విద్యుత్ యూనిట్ రేటు భారీగా పెరగనున్నది.

రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులకు భారీగా రాయితీలను ఇస్తామని ప్రభుత్వం పేర్కొంది. సౌర, పవన, పునరుత్పాదక ఇందనం, ఎనర్జీ స్టోరేజీ (బ్యాటరీంపంప్ స్టోరేజీ) ప్రాజెక్టులు, జియోథర్మల్, గ్రీన్ హైడ్రోజన్ వంటి పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల ఏర్పాటును ప్రోత్సహించనుంది. ప్రస్తుతం రాష్ట్ర పునరుత్పాదక విద్యుత్తు సరఫరా సామర్థ్యం 10,095.20 మెగావాట్లు ఉండగా, 2029-30 నాటికి 31,400 మెగావాట్లకు పెంచాలని సర్కారు లక్ష్యంగా పెట్టుకుంది. 2034-35 నాటికి 49,500 మెగావాట్లకు పెంచాలని భావిస్తోంది. విద్యుత్తు పంపిణీ సంస్థ (డిస్కం)లు టారిఫ్ ఆధారిత కాంపిటీటివ్ బిడ్డింగ్ ద్వారా కొత్త సౌర, పవన, పంప్డ్ స్టోరేజీ విద్యుత్తు ప్లాంట్లు, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం, జియో థర్మల్, మినీ హైడల్, వ్యర్థాల నుంచి విద్యుదుత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు బిడ్లను ఆహ్వానించనున్నాయి. వీటిని గ్రిడ్‌కు అనుసంధానం చేసి, విద్యుత్తును కొనుగోలు చేయనున్నాయి. డెవలపర్లకు ప్రభుత్వ స్థలాలను నామమాత్రపు అద్దెతో లీజుకిస్తాయి. డెవలపర్లు రాష్ట్రంలో సౌర, పవన విద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటు చేసుకుని ప్రయివేటు సంస్థలకు అమ్ముకోవచ్చు. సొంత అవసరాలకూ వాడుకోవచ్చు.

పునరుత్పాదక విద్యుత్తు ప్రాజెక్టులను స్థాపించే భూములకు నాలా కన్వర్షన్ నుంచి మినహాయింపు. టీజీ-ఐపాస్ ద్వారా సింగిల్ విండో విధానంలో సత్వర అనుమతులు. పారిశ్రామిక హోదా కల్పించి అన్ని రకాల ప్రోత్సాహకాలు. ప్రతి మెగావాటుకు నాలుగెకరాల చొప్పున భూగరిష్ట పరిమితి చట్టం నుంచి మినహాయింపు. భూముల కొనుగోళ్లపై స్టాంప్ డ్యూటీ వంద శాతం రిఫండ్. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు సౌర, పవన విద్యుత్తు వాడుకుంటే ఎనిమిదేండ్ల పాటు విద్యుత్తు సుంకం నుంచి మినహాయింపు. డిస్కంలకు విద్యుత్తు విక్రయిస్తే ప్రోత్సాహకాలు. సౌర, పంప్, బ్యాటరీ స్టోరేజీ ప్రాజెక్టులకు యాభై శాతం రాష్ట్ర జీఎస్టీ రిఫండ్ చేస్తారు. ఇళ్లు, ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలపై ఏర్పాటు చేసే రూఫ్ టాప్ సోలార్ ప్రాజెక్టులకు వంద శాతం రాష్ట్ర జీఎస్టీని తిరిగి చెల్లిస్తారు. పంప్డ్ స్టోరేజీ విద్యుత్తు ప్రాజెక్టు (పీఎస్పీ)లకు ప్రభుత్వ భూములను 45 ఏళ్ల పాటు లీజుకిస్తారు. ఒకే ప్రాంతంలో సౌర, పవన, పవనం ఫ్లోటింగ్ సోలార్ వంటి హైబ్రిడ్ పునరుత్పాదక విద్యుత్తు ప్రాజెక్టులతో పాటు విండ్ స్టోరేజ్, హైబ్రిడ్ - స్టోరేజీ వంటి ప్రాజెక్టుల ఏర్పాటును ప్రోత్సహిస్తామని విధాన ప్రకటనలో పేర్కొన్నారు.



ఉమ్మడి రాష్ట్రంలో 1959లో ఏర్పడిన ఏపీఎస్ఈబి, చంద్రబాబు మొదటిసారి అధికారంలో చేపట్టిన తర్వాత 1998లో జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్ట్రిబ్యూషన్ కంపెనీలుగా మూడు ముక్కలైంది. తెలంగాణ ఏర్పడిన తర్వాత టీ(ఎస్)జి జెన్‌కోగా ఏర్పడింది. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ జెన్‌కోను బలహీనపరుస్తూ వస్తున్నాయి. వాజ్‌పేయి నాయకత్వంలోని అప్పటి ఎన్డీయే (బీజేపీ) సర్కార్ తీసుకొచ్చిన విద్యుత్ చట్టం-2003 ద్వారా ప్రయివేటు కంపెనీలకు, క్యాప్టివ్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు, ఇతర ప్రభుత్వ రంగ సంస్థలు విద్యుత్ ఉత్పత్తిలోకి ప్రవేశించడానికి అవకాశం ఏర్పడింది. బొగ్గు ఉత్పత్తిలో ఉన్న సింగరేణి సంస్థ విద్యుత్ ఉత్పాదన రంగంలోకి 2010లో ప్రవేశించింది. 1200 మె.వా.ల (2x600 మె.వా.) ప్రాజెక్టు నిర్మాణాన్ని మంచిర్యాల జిల్లా, జైపూర్‌లో మొదలు పెట్టింది. 2016 సెప్టెంబర్‌లో ఉత్పత్తి ప్రారంభించింది. సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ అయినప్పటికీ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం (రూ. 8250 కోట్లు) భారీగా పెరిగింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంతో తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ కొనుగోలు ఒప్పందం అధిక ధరలకు చేసుకున్నది. మార్వా ప్రాజెక్టు నుండి జరిగే విద్యుత్ ఉత్పత్తి ధర, ఇతర ఖర్చులు కలిపితే యూనిట్ ధర రూ.5కు మించుతుంది. అంతేకాకుండా భవిష్యత్తులో ధరలను సవరిస్తారు. సోలార్ విద్యుత్తును కేంద్ర ప్రభుత్వం విధించిన సీలింగ్ ధర యూనిట్ రూ.4.50లకు భిన్నంగా యూనిట్‌కు రూ.5.50 చెల్లించి తీసుకోవడానికి ఆయా ప్రయివేటు సోలార్ కంపెనీలతో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకున్నది. మరోవైపు విద్యుత్ చట్టం 2003, పరిశ్రమల వంటి పెద్ద వినియోగదారులు రాష్ట్ర ప్రభుత్వ విద్యుత్ సంస్థల నుండే కాకుండా నేరుగా బహిరంగ మార్కెట్‌లో విద్యుత్తును కొనే అవకాశాన్ని కల్పించింది. పవర్ ఎక్స్చేంజిల్లో దొరికే చౌక విద్యుత్తును పరిశ్రమలు ఇటీవల పెద్దఎత్తున కొనడం మొదలు పెట్టాయి. దీంతో ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సంస్థల ఆదా యానికి భారీగా గండిపడింది. ఒకవైపు పరిశ్రమల కోసం అధిక ధరకు ప్రయివేటు విద్యుత్తు కొనుగోలు చేస్తున్న విద్యుత్ సంస్థలకు, అవే పరిశ్రమలు తమ వద్ద కాకుండా పవర్ ఎక్స్చేంజిల్లో విద్యుత్తును కొనుగోలు చేస్తున్నాయి.

2014-15లో జెన్‌కో ఉత్పత్తి 19185 మిలియన్ యూనిట్లు కాగా 2024 ఏప్రిల్ నుండి డిసెంబరు 31 వరకు అయిన విద్యుత్ ఉత్పత్తి 21711.45 మి.యూ. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు మొత్తం విద్యుత్ స్థాపక ఉత్పత్తి సామర్థ్యం 7,778 మెగావాట్లు కాగా, 2023 డిసెంబర్ నాటికి స్థాపక ఉత్పత్తి సామర్థ్యం 19,475 మెగావాట్లు. అయితే 2014-15లో జెన్‌కో స్థాపిత సామర్థ్యం 5,295.26 మెగావాట్లు కాగా, 2023 మార్చి 31 నాటికి జెన్‌కో స్థాపిత సామర్థ్యం 6,485.26 మెగావాట్లు. పి.ఎల్.ఎఫ్ 63 శాతం మాత్రమే. ఈ కాలంలో రాష్ట్రంలో 11697 మెగావాట్ల స్థాపిత సామర్థ్యం పెరగ్గా, జెన్‌కో స్థాపిత సామర్థ్యం పెరిగింది కేవలం 1190 మెగావాట్లు మాత్రమే. మిగతాది సింగరేణి, ప్రయివేటు, సోలార్ సంబంధించినదే. కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వరంగ సంస్థ అయిన జెన్‌కోను పాలకులు ఎంత నిర్వీర్యం చేస్తున్నది దీన్నిబట్టే అర్థమవుతుంది. తెలంగాణ పవర్ జనరేషన్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో కొత్త ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.



సైన్సుతో మెరుగైన జీవితం

కుతూహలమే ఆవిష్కరణలకు మూలం : జన విజ్ఞాన వేదిక ఆవిర్భావ దినోత్సవ సదస్సులో వక్తలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సైన్సుతో మెరుగైన జీవితం సాధ్యమవుతుందని పలువురు వక్తలు తెలిపారు. శుక్రవారం జన విజ్ఞాన వేదిక ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని ఆంధ్ర మహిళా సభ ప్రాంగణంలో జెన్నీ అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో జన విజ్ఞాన వేదిక సైన్స్ కమ్యూనికేషన్స్ కన్వీనర్ ఎ.రామచంద్రయ్య, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజా, ప్రొఫెసర్ ఎం.మమత, ఆంధ్ర మహిళా సభ కార్యదర్శి పి.రజనీ, జేవీవీ రాష్ట్ర నాయకురాలు ప్రొఫెసర్ విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ కె.కరుణాదేవి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వసుంధర, కార్యక్రమం కో ఆర్డినేటర్లు డాక్టర్ ప్రమీల, డాక్టర్ రమణి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రామచంద్రయ్య "సైన్సు-సూడో సైన్సు-యాంటీ సైన్సు" అనే అంశంపై మాట్లాడారు. మనిషి తన చుట్టూ ఉన్న పరిసరాలను గమనిస్తూ తన అవసరాలకు అనుగుణంగా ఆవిష్కరణలు చేసుకున్నారని తెలిపారు. ప్రకృతిని గమనిస్తూ ఆ ప్రకృతి సూత్రాల మేరకు తయారు చేసుకున్నారని చెప్పారు. ఊహించుకున్నదే నిజమనుకుంటే మూఢ నమ్మకంగా మారుతుందనీ, అదే పరీక్షించుకుంటే నిజమైన సైన్స్ అవుతుందని వివరించారు. గమనిస్తూ, ప్రశ్నించుకుంటూ, ప్రయోగాలు చేసుకుంటూ సైన్సు సిద్ధాంతం ముందుకొస్తుందని తెలిపారు. ఎవరైనా తమ కిష్టమైన నమ్మకాలను అనుసరిస్తే సమస్య లేదనీ, అదే అందరూ అనుసరించాలంటూ మూఢ నమ్మకాలను రుద్దడం సరికాదని అన్నారు. మన దేశంలో రకరకాల పద్ధతుల్లో సైన్సుకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నారని చెప్పారు. నిధుల కొరత కారణంగా భారతదేశంలో సైన్సు మిగిలిన దేశాలతో సమానంగా అభివృద్ధి చెందడం లేదని తెలిపారు.

ప్రొఫెసర్ మమత "సైన్సులో మహిళల పాత్ర"పై మాట్లాడారు. సాంకేతిక పరిజ్ఞానం బాగా పెరిగిందనీ, అయితే అందులో మన ఎదుగుదలకు ఉపయోగపడే వాటినే తీసుకోవాలని సూచించారు. వైజ్ఞానిక యాత్రలకు వెళ్లాలనీ, శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకుని శాస్త్రవేత్తలు ఎలా అవుతామని ఆలోచించుకోవాలని కోరారు. సునీతా విలియమ్స్ లాంటి వారిని చూస్తే మహిళలు ఎంత ఎత్తుకు ఎదగగలరో స్ఫూర్తినిస్తుందన్నారు. మహిళా శాస్త్రవేత్తల సంఖ్య ఇంకా పెరగాలని ఆకాంక్షించారు. మహిళా నాయకులే స్ఫూర్తిగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. రాజా రాజా మాట్లాడుతూ మహిళలకు అవకాశమిస్తే ఏదైనా సాధించగలుగుతారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వెయ్యి మందికిపైగా నోబెల్ బహుమతి పొందిన వారుంటే అందులో ఒకే ఒక్క మహిళ మేరీ క్యూరీ రెండు విభిన్న రంగాల్లో నోబెల్ బహుమతులను కైవసం చేసుకున్నదని చెప్పారు. పురుషాధిక్యత, కుటుంబ బాధ్యతలు, సంప్రదాయాలు తదితర అంశాలు మహిళల ప్రతిభ బయటికి రాకుండా చేస్తున్నాయని తెలిపారు. సావిత్రిభాయి పూలే, దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకుని పోరాడుతూ జీవితంలో ఎదగాలని సూచించారు. రజనీ మాట్లాడుతూ ఒక క్రమమైన పద్ధతిలో చేసుకునే అవగాహన, విశ్లేషణ, దానిని అనుభవంలో పెట్టడమే సైన్స్ అని చెప్పారు. మహిళలను ఎదగకుండా ఆపుతున్న ఛాందస భావాలు వీడి శాస్త్రీయంగా ఆలోచించాలని సూచించారు. మహిళలు మారితే సమాజం మారుతుందనీ, దేశం మారుతుందని చెప్పారు. మహిళలకు తమ శక్తి మీద తమకు నమ్మకం ఉండాలన్నారు.

విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలు న్యూనతాభావం వీడాలని సూచించారు. స్వేచ్ఛ పేరుతో ఎవరి ట్రాప్‌లోనూ పడకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. విషయంపై, సమాజంపై ప్రేమను అలవర్చుకోవాలన్నారు. మహిళల వెనుకబాటుకు పురుషులు కారణం కాదని వివరించారు. మన ఎదుగుదలను మనమే నిర్దేశించుకోవాలన్నారు. ఈ సదస్సుకు డాక్టర్ ప్రమీల, డాక్టర్ రమణి కో ఆర్డినేటర్లుగా వ్యవహరించారు. కార్యక్రమంలో జేవీవీ నాయకులు శ్రీనివాస్, లింగస్వామి, భరత్, శాంతి, భీమేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జాతీయ సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన వారికి ఆహుతులు ప్రశంసాపత్రం, బహుమతులు అందజేశారు.

అసత్యాలతో ప్రమాదం

- జన విజ్ఞాన వేదిక ఎడ్యుకేషన్ సబ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ కోయ వెంకటేశ్వరరావు
- జేవీవీ ఆధ్వర్యంలో సైన్సు దినోత్సవం

నవతెలంగాణ- ఓయూ

సూడో సైన్స్‌తో సమాజానికి ప్రమాదమని జన విజ్ఞాన వేదిక ఎడ్యుకేషన్ సబ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ కోయ వెంకటేశ్వరరావు చెప్పారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఫర్ ఉమెన్‌లో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాస్తవాలు వక్రీకరిస్తూ, అసత్యాలు చెబుతూ అదే సైన్స్ అంటూ ఓ వర్గం ప్రచారం చేయడం దారుణమన్నారు. దీన్ని అందరూ వ్యతిరేకించాలని కోరారు. ప్రొఫెసర్ విజ్ఞులత మాట్లాడుతూ.. సైన్స్‌తోనే సమాజం అభివృద్ధి చెందింది.. చెందుతుందని చెప్పారు. మానవుడి నిత్య జీవితంలో సైన్స్ ఒక భాగం అన్నారు. టెక్నాలజీ రోజురోజుకూ అభివృద్ధి చెందడం ద్వారా దేశం సాంకేతిక రంగంలో దూసుకెళ్తోందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి సైన్సును అవగాహన చేసుకుని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జేవీవీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ బిఎస్.రెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.శ్రీనివాస్, నాగసూరి వేణుగోపాల్, ఆంధ్ర మహిళా సభ కళాశాల కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ డాక్టర్ పి.రజిని, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.కరుణా దేవి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వసుంధర, ఐక్యూసి కోఆర్డినేటర్ డాక్టర్ ప్రమీల, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. సెమినార్‌కు ముందు జనవిజ్ఞాన వేదిక పతాకావిష్కరణ చేశారు.

ప్రాజెక్టులకు అనుమతులు తేలేకపోవడం మీ వైఫల్యమే

- చెన్నై, బెంగుళూరు మెట్రోల విస్తరణకు అనుమతి..హైదరాబాద్‌ను విస్మరించడమేంటి?
- పదేపదే వినతులిచ్చినా పట్టదా?: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి ఘాటు లేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ నుంచి కేంద్ర మంత్రి వర్గంలో ఉన్న కిషన్‌రెడ్డి రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులకు అనుమతిప్పించకపోవడం ముమ్మాటికీ ఆయన వైఫల్యమేనని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తనపై కిషన్‌రెడ్డి చేసిన విమర్శలపై ఆయన శుక్రవారం స్పందించారు. ఈ మేరకు కిషన్‌రెడ్డికి ఒక లేఖ రాశారు. మెట్రో ఫేజ్-2, మూసీ పునరుజ్జీవనం, ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం, దక్షిణ భాగానికి అనుమతులు, రీజినల్ రింగ్ రైలు, డ్రై పోర్ట్ నుంచి సీ పోర్ట్‌కు గ్రీన్‌ఫీల్డ్ రహదారి మంజూరుపై కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపారు. చెన్నై, బెంగుళూర్ మెట్రోల విస్తరణకు అనుమతులిచ్చి హైదరాబాద్‌ను విస్మరించిన తీరును ఎండగట్టారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు హర్‌దీప్ సింగ్ పురీ, నితిన్ గడ్కరీ, మనోహర్ లాల్ ఖట్టర్‌ను కలిసిన తేదీలు, ఇచ్చిన వినతిపత్రాలను తన లేఖలో ప్రస్తావించారు. మూసీ పునరుజ్జీవనం ప్రాధాన్యాన్ని తెలియజేసేందుకు రాష్ట్ర అధికారుల బృందాన్ని కిషన్ రెడ్డి వద్దకు పంపిన విషయాన్ని గుర్తు చేశారు. ఢిల్లీలో కిషన్‌రెడ్డిని తాను స్వయంగా కలిసి తెలంగాణకు సంబంధించి రూ. 1,63,559.31 కోట్లవిలువైన ప్రాజెక్టుల అనుమతులు, నిధుల మంజూరుపై చర్చించిన విషయాన్ని లేఖలో ప్రస్తావించారు. పదేపదే లేఖలు రాసినా..వినతి పత్రాలిచ్చినా పట్టదా? అని ప్రశ్నించారు. 2019 నుంచి కేంద్ర మంత్రిగా ఉంటూ రాష్ట్రానికి ఒక్క ప్రాజెక్టుకూ అనుమతి తీసుకురాలేకపోయారనీ, నిధుల మంజూరును సాధించలేకపోయారని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు జైపాల్ రెడ్డి, వెంకటస్వామి కేంద్ర మంత్రులుగా ఉన్న కాలంలో తెలంగాణకు సాధించిన ప్రాజెక్టులను, ప్రగతిని వివరించారు.

భాగ్యలక్ష్మి ఆలయ నిర్వహణ యథాతథం

హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

చార్మినార్‌లో వద్ద ఉన్న భాగ్యలక్ష్మి ఆలయ నిర్వహణ బాధ్యతలు దేవాదాయ శాఖ స్వీకరించాలని దేవాదాయ శాఖ ట్రిబ్యునల్ ఉత్తర్వుల అమలును హైకోర్టు నిలిపివేస్తూ, యథాతంగా ఉండాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది విచారణను మార్చి 21కి వాయిదా వేసింది. 1960 నుంచి భాగ్యలక్ష్మి ఆలయ నిర్వహణ మహంత్ మనోహర్‌దాసు, మహంత్ రామ్‌చంద్ర దాస్ పర్యవేక్షణలో ఉంది. రాజ్‌మోహన్ దాస్ వారసుల ఆజమాయిషీ చెల్లదంటూ రాంచంద్రదాసు కుమార్తె ట్రిబ్యునల్‌లో పిటిషన్ వేశారు. అసిస్టెంట్ కమిషనర్ పర్యవేక్షణలో దేవాదాయ శాఖ ఆధీనంలో ఆలయ నిర్వహణ ఉండాలని ట్రిబ్యునల్ ఇచ్చిన ఉత్తర్వులను రాజ్‌మోహన్ దాస్ వారసులు శశికళ ఇతరులు హైకోర్టులో సవాలు చేశారు. ట్రిబ్యునల్ ఉత్తర్వుల అమలును నిలిపివేస్తూ జస్టిస్ లక్ష్మీనారాయణ అలిశెట్టి శుక్రవారం మధ్యంతర ఆదేశాలను జారీ చేశారు.



ఆధార్ లేకపోయినా వైద్యం

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వాస్పత్రుల్లో ఆధార్ కార్డు లేకపోయినా వైద్య సేవలు అందజేస్తున్నట్టు రాష్ట్ర వైద్య శాఖ హైకోర్టులో కౌంటర్ దాఖలు చేసింది. ఆధార్ లేకపోవడం వల్ల ప్రమీల అనే పేదరాలికి వైద్యం అందలేదంటూ దాఖలైన పిల్‌లో ప్రభుత్వం కౌంటర్ వేసింది. బి.శ్రీనివాస్‌రెడ్డి వేసిన పిల్‌పై విచారణ ముగిస్తున్నట్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజయ్‌పాల్ ఆధ్వర్యంలోని బెంచ్ శుక్రవారం ప్రకటించింది. పత్రికలో ప్రమీల అనే మహిళకు ఆధార్ లేకపోవడం వల్ల వైద్యం అందలేదన్నది నిజం కాదని ప్రభుత్వం చెప్పింది.

పెన్షన్ బెనిఫిట్స్ చెల్లించండి

మహబూబాబాద్ జిల్లా తొర్రూరుకు చెందిన పదవివిరమణ పొందిన హెడ్‌మాస్టర్ చొల్లేటి రాజసుకన్యకు రావాల్సిన బెనిఫిట్స్ 8 వారాల్లోగా చెల్లించాలనీ, ఇదే తరహా పిటిషన్లు దాఖలు చేసిన ఉద్యోగులకు కూడా చెల్లించాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. పదవీ విరమణ చేసి ఆరు నెలలు దాటిందనీ, ప్రభుత్వం గ్రాట్యుటీ, పీఎఫ్ ఇతర బెనిఫిట్స్ చెల్లించడం లేదని పిటిషనర్ల వాదనల తర్వాత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు శుక్రవారం ఉత్తర్వుల జారీ చేశారు. కౌంటర్లు దాఖలు చేయాలని ప్రభుత్వానికి నోటీసులు జారి చేస్తూ విచారణను వాయిదా వేసింది.

రాధాకిషన్‌రావు కేసులో తీర్పు రిజర్వు

రియల్‌ఎస్టేట్ వ్యాపారి చక్రధర్‌గౌడ్ పంజాగుట్ట పోలీసులకు తన ఫోన్ ట్యాపింగ్ జరిగిందంటూ చేసిన కేసును కొట్టేయాలంటూ ఆ కేసులో నిందితుడిగా ఉన్న రిటైర్డు పోలీస్ అధికారి రాధాకిషన్‌రావు వేసిన పిటిషన్‌పై హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది. ఇదే కేసులో రెండో నిందితుడిగా ఉన్న సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు వేసిన పిటిషన్‌లో ఇప్పటికే వాదనలు పూర్తి కావడంతో హైకోర్టు తీర్పును వాయిదా వేసింది. రాధాకిషన్‌రావు కేసులో తీర్పును తర్వాత చెబుతామని జస్టిస్ లక్ష్మణ్ ప్రకటించారు. ఇదే తరహా ఫోన్ ట్యాపింగ్ కేసులో రాధాకిషన్‌రావు అరెస్టయ్యారనీ, అప్పుడుచెప్పిన వాంగ్మూలంలోని అంశాల ఆధారంగానే చక్రధర్‌గౌడ్ మళ్లీ ఫిర్యాదు చేశారని లాయర్ చెప్పారు. ఈకేసులో రాధాకిషన్‌రావును అరెస్టు చేయవద్దని గతంలోనే హైకోర్టు ఆదేశించింది. ఇరుపక్షాల వాదనల తర్వాత తీర్పును వాయిదా వేస్తున్నట్లు చెప్పింది.

క్వింటా మిర్చికి రూ.25 వేలు చెల్లించాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవికుమార్

ములుగు జిల్లా రామన్నగూడెంలో రైతుల మిర్చి కల్లాల పరిశీలన



నవతెలంగాణ-ఏటూరునాగారం

రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన మిర్చికి క్వింటాకు రూ.25 వేలు చెల్లించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం రామన్నగూడెం గ్రామంలో రైతుల మిర్చి కల్లాలను సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవికుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ.. జిల్లాలో 25 వేల ఎకరాల్లో మిర్చి సాగవుతున్నదని తెలిపారు. గత రెండేండ్లుగా గిట్టుబాటు ధర లేక మిర్చి రైతులు ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఎకరాకు రూ.30వేల నుంచి రూ.50వేలకు కౌలుకు తీసుకొని దాదాపు రూ.2లక్షలకు పైగా పెట్టుబడి పెట్టి పంటలు పండిస్తున్నారని చెప్పారు. కానీ, ఒక్కరిద్దరు రైతులకు మాత్రమే గరిష్టంగా 20 కింటాళ్ల మిర్చి వస్తుందని, 15 క్వింటాళ్లకు దిగుబడి దాటే పరిస్థితి లేదన్నారు. దిగుబడి తగ్గినా మద్దతు ధర వస్తుందనుకొని మిర్చిని మార్కెట్‌కు తరలిస్తే.. వరంగల్, ఖమ్మం మార్కెట్‌లో క్వింటాకు రూ.12వేల నుంచి రూ.13వేలకు మించి ధర పలకట్లేదని రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. రైతులకు మద్దతు ధర చట్టం తేవాలని స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి ఒకటిన్నర రెట్లు అదనంగా మద్దతు ధర ఉండాలని పేర్కొన్నదని, మద్దతు ధర చట్టం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని రైతు సంఘాలు కోరుతున్నా అమలు చేయట్లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం మిర్చి ధర విషయంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా క్వింటాకు రూ.25వేలు ఇచ్చి కొనుగోలు చేయాలని కోరారు. ఏటూరునాగారం కేంద్రంగా కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జిల్లా మిర్చి రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి, ఎండీ దావూద్, పొదిల్ల చిట్టిబాబు, జిల్లా కమిటీ సభ్యులు ఎండీ గఫూర్ పాషా, తీగల ఆగిరెడ్డి, జగటి చిన్న, తోకల రవి, ధనుష్, బాలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజలందరికీ డిజిటల్ హెల్త్ కార్డ్‌లు

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్రంలో హెల్త్ టూరిజం పాలసీ తెస్తున్నామనీ, ప్రపంచంలో ఉన్నవారందరికీ హైదరాబాద్ నగరం నుంచే వైద్య సేవలు అందించాలనేదే ప్రభుత్వ అభిమతమని వివరించారు. ఫార్మారంగం విస్తరణకు కట్టుబడి ఉన్నామనీ, ఇప్పటికే దేశంలోని 35 శాతం ఫార్మా సేవల్ని తెలంగాణనే అందిస్తుందని చెప్పారు. దేశంలోనే తొలిసారిగా పేదలకు మెరుగైన కార్పొరేట్ ఉచిత వైద్యం అందించే ఆరోగ్యశ్రీని ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తెచ్చారని గుర్తుచేశారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచామనీ, ఒక్క ఏడాదిలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.900 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. ఫ్యామిలీ డాక్టర్ల సంప్రదాయం పెరగాలని ఆకాంక్షించారు. వైద్యుల ఆత్మీయ పలకరింపుతోనే సగం రోగం నయం అవుతుందన్నారు. కానీ రోజురోజుకూ ఈ పరిస్థితుల్లో మార్పులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విదేశీ రోగుల సంఖ్య పెరుగుతున్నదనీ, వారికోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం రూపొందించే ఆరోగ్య విధాన ముసాయిదాలో డాక్టర్ నాగేశ్వరరెడ్డి సలహాలు, సూచనలు స్వీకరిస్తామన్నారు. ఏఐజీ సంస్థను విస్తరిస్తే, రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు దామోదర రాజనర్సింహ, ఎన్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి, డీ శ్రీధర్‌బాబు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే జీ వివేక్ వెంకటస్వామి, మాజీ హోం మంత్రి ప్రభాకర్‌రెడ్డి, ఎన్ఆర్ఐ వైద్యులు డాక్టర్ విష్ణురెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ నాగేశ్వరరెడ్డిని ముఖ్యమంత్రి, మంత్రులు సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత డాక్టర్ నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజల్లో ఇప్పుడిప్పుడే గ్యాస్ట్రో ఎంట్రాలజీపై అవగాహన పెరుగుతున్నదని చెప్పారు.

బెదిరిస్తే భయపడం



(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ కిషన్‌రెడ్డి వ్యాఖ్యలపై స్పందించారు. తెలంగాణలో ప్రాజెక్టుల గురించి కేంద్రమంత్రి వర్గంలో ఎప్పుడైనా ప్రస్తావించారా? అని కిషన్‌రెడ్డిని ప్రశ్నించారు. ఇప్పటివరకు ఎన్ని ప్రాజెక్టులను మీరు రాష్ట్రానికి తీసుకొచ్చారని నిలదీశారు. కేంద్ర మంత్రి సైంధవుడి పాత్ర పోషిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కిషన్‌రెడ్డి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలంటే, ఈ ప్రాజెక్టులన్నింటికీ అనుమతులు తీసుకొని హైదరాబాద్‌కు రావాలన్నారు. గతంలో ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారనీ, ఎన్ని కోట్ల మందికి ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కేంద్రం తెలంగాణకు ఎన్ని ఇండ్లు ఇచ్చిందో చెప్పాలన్నారు. వ్యవసాయంలో నల్ల చట్టాలు తీసుకొచ్చి కేంద్రం వందల మంది రైతులను బలితీసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. మెట్రో నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు ఉన్నాయా? అంటూ అవహేళన చేయడం దేనికి సంకేతమన్నారు. తాము ఢిల్లీకి వెళ్లి లిక్కర్ దందాలు చేయడం లేదనీ, రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం వెళ్తున్నామని బీఆర్ఎస్ నేతలనుద్దేశించి ఎద్దేవా చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వల్లే రాష్ట్రానికి ప్రాజెక్టులు రావడంలేదన్నారు. రాష్ట్రాలపై ఒకే భాషను బలవంతంగా రుద్దొద్దని సూచించారు. మన మాతృభాష తెలుగు పరిరక్షణకు తాము కట్టుబడి ఉన్నామన్నారు. ప్రభుత్వం అన్ని జీవోలను తెలుగులో కూడా ఇస్తోందని తెలిపారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాదిలో ఎంపీ సీట్లు తగ్గవని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చెబుతున్నారని, కానీ పెరుగుతాయని మాత్రం ఎక్కడా చెప్పలేదన్నారు. డీలిమిటేషన్ పేరిట దక్షిణాదికి అన్యాయం చేసేందుకు బీజేపీ కుట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఉత్తరాదిలో సీట్లు పెంచుకుని ఆ రాష్ట్రాల సీట్లతోనే అధికారంలోకి రావాలని కమలానాథులు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ఇప్పటికే నిధులన్నీ ఉత్తరాది రాష్ట్రాలకు ఇస్తూ.. దక్షిణాదికి అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీట్లు రాని దక్షిణాది రాష్ట్రాలను మాత్రం నిర్వీర్యం చేయాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.

పదవులు రాలేదని నిరుత్సాహ పడొద్దు

పదవులు రాలేదని కాంగ్రెస్ నేతలు ఎవరూ నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి కచ్చితంగా పదవులు వస్తాయన్నారు. 'నాలుగైదేండ్లుగా జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చాం. పార్టీలో నమ్మకంగా ఉన్నవారికి ఉన్నత పదవులు ఇచ్చాం. పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తున్నాం. మండలాలు, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఫీడ్‌బ్యాక్ తీసుకొని పదవులిస్తాం. ప్రస్తుతం రెండేండ్ల కాలానికి కార్పొరేషన్ చైర్మెన్లుగా పదవులు ఇచ్చాం. మార్చి 10 లోపు జిల్లాల వారీగా ఇన్‌చార్జి మంత్రులు నామినేటెడ్ పదవులకు సంబంధించిన నివేదికలు ఇవ్వాలి' అని సీఎం కోరారు. 'మంచిని మైకులో చెప్పాలి.. చెడును చెవిలో చెప్పాలి' అందుకు రివర్స్‌గా చెబుతున్నారని క్యాడర్‌నుద్దేశించి అన్నారు. 'రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసే వరకూ మనం విశ్రమించొద్దు. ప్రతిపక్షాలు చేసే విమర్శలను పట్టించుకోవద్దు. రాహుల్ ప్రధాని అయితే, దేశం అభివృద్ధి అవుతుంది. కాంగ్రెస్‌కు తక్కువ.. ఎక్కువ.. అనే తారతమ్యాల్లేవు. అనుభవజ్ఞులైన ఇద్దరిని ఇప్పటికే రాజ్యసభకు నామినేట్ చేశాం. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. రాష్ట్రంలో కులగణన అనేది అతిపెద్ద కార్యక్రమం. దేశంలోనే అత్యధిక పన్నులు కడుతున్న రాష్ట్రం తెలంగాణ. కష్టపడి పనిచేసే వారికి అవకాశాలు ఇవ్వాల్సిన బాధ్యత పార్టీపైనే ఉంటుంది' అని అన్నారు.

దేశాన్ని కాపాడేది కాంగ్రెస్సే: మీనాక్షి నటరాజన్

స్వాతంత్ర్యం కోసం పోరాడింది కాంగ్రెస్సే...దేశాన్ని కాపాడేది కాంగ్రెస్సే అని రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసమే రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేశారని తెలిపారు. ఈ ప్రభుత్వం కాంగ్రెస్ కార్యకర్తల త్యాగంతో ఏర్పడిందన్నారు. సామాజిక న్యాయం కోసం, మార్పు కోసం పార్టీ కార్యకర్తలు కష్టపడ్డారని అన్నారు. మార్పు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ప్రతి కార్యకర్త పేద వాడి కోసం పని చేయాలనీ, వారి ముఖంలో నవ్వులు చూడాలని సూచించారు. అప్పుడే మనం పని చేసినట్టు అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ గ్రామానికి వెళ్లి జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టాలని పిలుపునిచ్చారు. పార్టీలో ఎలాంటి అంతర్గత విభేదాలు లేవన్నారు. తమ పార్టీలోనే ప్రజాస్వామ్యం ఎక్కువగా ఉందన్నారు. పార్టీ పటిష్టతకు, రాజ్యాంగ పరిరక్షణకు అందరం కలిసి పని చేస్తామని తెలిపారు. పార్టీ అధిష్టానం ఇచ్చిన బాధ్యతలను నెరవేరుస్తానని చెప్పారు. సమావేశంలో పీసీసీ, పీఈసీ సభ్యులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అనుబంధ సంఘాల చైర్మెన్లు, కార్పొరేషన్ చైర్మెన్లు, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, అధికార ప్రతినిధులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. కాచిగూడ రైల్వే స్టేషన్‌లో తెలంగాణ నూతన ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌కు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ స్వాగతం పలికారు.

'ఫ్రై'డే

మార్కెట్లలో కొనసాగుతున్న ట్రంప్ సుంకాల మంట

సెన్సెక్స్ 1400 పాయింట్లకు పైగా పతనం

రూ.9 లక్షల కోట్ల సంపద ఆవిరి



ముంబయి : దలాల్ స్ట్రీట్‌ను ట్రంప్ టారిఫ్‌ల దడ వీడటం లేదు. ఇప్పటికే చైనా నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై అదనంగా 10 శాతం సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాజాగా చేసిన ప్రకటన భారత మార్కెట్లను కుదేలు చేసింది. విదేశీ మదుపర్లు భారీగా తమ పెట్టుబడులను వెనక్కి తీసుకోవడం తదితర పరిణామాలతో వారాంతం సెషన్‌లో సెన్సెక్స్, నిఫ్టీలు 2 శాతం మేర విలువ కోల్పోయాయి. అమ్మకాల ఒత్తిడితో శుక్రవారం బీఎస్ఈ సెన్సెక్స్ 1,414.33 పాయింట్లు లేదా 1.90 శాతం పతనమై 73,198కు పడిపోయింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో 1,471 పాయింట్లు కోల్పోయింది. మదుపర్ల సంపద దాదాపు రూ.9 లక్షల కోట్లు హరించుకుపోయింది. బీఎస్ఈలో లిస్టెడ్ కంపెనీల మొత్తం విలువ రూ.384 లక్షల కోట్లకు పడిపోయింది. సెన్సెక్స్ బాటలోనే ఎన్ఎస్ఈ నిఫ్టీ 420.35 పాయింట్లు లేదా 1.86 శాతం క్షీణించి 22,125 వద్ద ముగిసింది. వరుసగా ఎనిమిదో సెషన్‌లోనూ నిఫ్టీ నష్టాలు చవి చూసింది.

గతేడాది సెప్టెంబర్ 27న జీవిత కాల గరిష్ట స్థాయి 85,978.25 పాయింట్లను తాకిన బీఎస్ఈ సెన్సెక్స్.. నాటి నుంచి ఇప్పటి వరకూ 12,780.15 పాయింట్లు లేదా 14.86శాతం నష్టపోయింది. మరోవైపు ఎన్ఎస్ఈ సూచీ అప్పటి నుంచి ఇప్పటి వరకూ 4,153 పాయింట్లు లేదా 15.80 శాతం నష్టపోవడంతో ఇన్వెస్టర్లు బోరుమంటున్నారు.

వారాంతం సెషన్‌లో సెన్సెక్స్-30లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మినహా అన్నీ నేల చూపులు చూశాయి. టెక్ మహీంద్రా 6 శాతానికి పైగా నష్టపోగా, ఇండస్‌ఇండ్ బ్యాంకు 5 శాతం చొప్పున అధిక నష్టాలు చవి చూసిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్ టెల్, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, టైటాన్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, నెస్లే, మారుతి సుజుకి స్టాక్స్ అధికంగా నష్టపోయిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. ఆసియా మార్కెట్లలో సియోల్, టోక్యో, షాంఘై, హాంకాంగ్ భారీ నష్టాలను చవి చూశాయి. యూరోపియన్ యూనియన్ మార్కెట్లు పూర్తిగా నష్టాలతో ముగిశాయి. గురువారం వరకూ విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.556.56 కోట్ల విలువైన వాటాలు ఉపసంహరించారు.

ప్రధాన కారణాలు..

అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికైనప్పటి నుంచి పలు దేశాలపై విపరీతంగా టారిఫ్‌లను విధిస్తున్నారు. ఇది అంతర్జాతీయ వాణిజ్య యుద్ధానికి దారి తీయొచ్చనే భయాలు మార్కెట్లను బెంబేలెత్తిస్తున్నాయి. మెక్సికో, కెనడాపై విధించిన సుంకాలు మార్చి 4 నుంచి అమల్లోకి వస్తాయని ఇటీవలే ప్రకటించారు. చైనాపై అదనంగా మరో 10 శాతం సుంకం విధిస్తానని.. తక్షణమే ఇది అమల్లోకి వస్తోందని తాజాగా ట్రంప్ ప్రకటించడం మార్కెట్లను భయాందోళనకు గురి చేశాయి. యూరోపియన్ యూనియన్‌పైనా 25 శాతం సుంకాలు వేస్తామని తెలిపారు. ఈ పరిణామాలు మదుపర్లను బెంబేలెత్తిస్తున్నాయి.

భారత్ బ్యాంక్‌ల ఆదాయాలు బలహీనంగా ఉండొచ్చన్న అంచనాలు ఆందోళనకు గురి చేశాయి. అదే విధంగా చైనా ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటుందన్న విశ్లేషణలకు తోడు ఆ దేశం ఈ మధ్య పెట్టుబడులకు వీలుగా కొత్త నిర్ణయాలు తీసుకోవడంతో ఎఫ్ఐఐలు ఆ దేశానికి తరలిపోతున్నాయి.



హస్త కళాకారుల సంక్షేమానికి కృషి

చేతివృత్తి కళాకారుల నైపుణ్యాన్ని పెంపొందించేందుకు యూనివర్సిటీలో సెగ్మెంట్ : మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

11 మంది హస్త కళాకారులకు అవార్డులు

నవతెలంగాణ - ముషీరాబాద్

రాష్ట్రంలో వివిధ హస్తకళల్లో నైపుణ్యం గల సుమారు లక్ష మంది కళాకారుల సంక్షేమం కోసం తెలంగాణ హస్తకళల అభివృద్ధి సంస్థ పని చేస్తుందని చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తెలంగాణ హస్తకళల అభివృద్ధి సంస్థ, నాబార్డు సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ నగరంలోని తెలంగాణ కళాభారతి (ఎన్టీఆర్ స్టేడియం)లో ఏర్పాటుచేసిన క్రాఫ్ట్ టెక్స్‌టైల్స్ మేళాను తెలంగాణ హస్తకళల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, ప్రిన్సిపాల్ సెక్రటరి శైలజా రామయ్యర్, నాబార్డు తెలంగాణ చీఫ్ జనరల్ మేనేజర్ బి.ఉదయ్ భాస్కర్, ఓఎన్‌టీ భాషాతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం నెలకొల్పుతున్న యూనివర్సిటీలో చేతివృత్తి కళాకారుల నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఒక సెగ్మెంట్‌ను ఏర్పాటు చేసి ప్రోత్సహిస్తామన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే కులవృత్తులను ప్రోత్సహించి.. కళాకారులు రూపొందించిన కళారూపాలకు విశేష ప్రచార్యం కల్పిస్తున్నామని తెలిపారు. కళాకారుల జీవితాల్లో వెలుగులు నింపాలన్న సదాశయంతో గోల్కొండ హ్యాండీక్రాఫ్ట్ హస్తకళాభివృద్ధి సంస్థ ముందుకు సాగుతున్నదన్నారు. ఇటువంటి మేళాల ద్వారా వినియోగదారులకు కళాకారులు మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా ఉత్పత్తులు అందిస్తారని తెలిపారు. ఎక్కడ ఏ అధికారిక కార్యక్రమం జరిగినా హస్తకళాకారులు చేసిన కళాకృతులనే బహుమానంగా ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. శైలజ రామయ్యర్ మాట్లాడుతూ.. కళాకారులను ప్రోత్సహించడంలో భాగంగా ప్రతి సంవత్సరం పదిమంది కళాకారులకు రాష్ట్ర స్థాయి అవార్డులు ప్రదానం చేస్తున్నామని చెప్పారు. మన కళల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఇటువంటి ప్రదర్శనలు ఎంతో దోహదపడతాయన్నారు.

11 మంది కళాకారులకు అవార్డులు, నగదు అందజేత

క్రాఫ్ట్, టెక్స్‌టైల్స్ మేళాలో ఏర్పాటు చేసిన వేదికపై 2022 సంవత్సరానికిగాను 11 మంది నైపుణ్యం కలిగిన కళాకారులకు సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి అవార్డులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. మొదటి బహుమతి విజేత ఆదిలాబాద్‌కు చెందిన రుకియా బాయికి రూ.51 వేలతో పాటు అవార్డు, ద్వితీయ బహుమతి రెహమాన్‌కు రూ.41 వేలు, తృతీయ బహుమతి రాకేష్‌కు రూ.35 వేలు, మిగిలిన 8 మంది కళాకారులు రామకృష్ణ, మమత, ఓంకార చారి, పెంటయ్య, మేరి, సుజాత, సుల్తాన, లక్ష్మీకి రూ.20 వేల చొప్పున అందచేశారు.

అమ్మకు ఆంక్షలు

(మొదటిపేజీ తరువాయి)

మహిళలందరికి వర్తింపజేయాల్సింది పోయి క్రమంగా కుదిస్తోంది. సవాలక్ష ఆంక్షలు పెట్టి లబ్దిదారులకు అందకుండా చేసేందుకు ప్రయత్నిస్తోంది. 2018-19లో 25.5 శాతంగా ఉన్న అమలు రేటు 2020-21లో 36.1 శాతం పెరిగింది. ఆ తర్వాత 2021-22లో 22.6 శాతానికి పడిపోయింది. సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని 2022-23లో మాత్రం 33.2 శాతానికి పెంచింది. గతేడాది ఈ పథకాన్ని పక్కన పెట్టేంత పని చేసింది. ఫలితంగా 2023-24లో ఈ స్కీం కింద లబ్ది పొందిన వారి సంఖ్య ఏకంగా 8.5 శాతానికి పడిపోయింది. రాబోయే రోజుల్లో దీనికి ఆదరణ తగ్గుతోందనే సాకు చూపి... పూర్తిగా ఈ పథకాన్ని అటకెక్కించేందుకు కేంద్రం కుట్ర చేస్తోందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

నిర్లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం

"ప్రధాన మంత్రి మాతృ వందన యోజన" స్కీంకు అనుసంధానంగా గత బీఆర్ఎస్ సర్కార్ 2017 జూన్ 2న 'కేసీఆర్ న్యూట్రిషన్ కిట్స్'ను ప్రారంభించింది. కేంద్రం ఇచ్చే రూ.5,000కు అదనంగా రూ.7 వేలు కలిపి రెండు కాన్పుల వరకు ఆడబిడ్డ పుడితే రూ.13 వేలు, మగ బిడ్డకు రూ.12 వేలు మూడు వాయిదాల్లో చెల్లించారు. వీటితో పాటు కిలో న్యూట్రిషనల్ మిక్స్ పౌడర్, కిలో ఖర్జూరం, మూడు బాటిళ్ల ఐరన్ సిరప్, 500 గ్రాముల నెయ్యి మొదలగు 16 వస్తువులను అందజేశారు. ఈ పథకం వల్ల ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య భారీగా పెరిగింది. అప్పటి వరకు ప్రభుత్వాస్పత్రుల్లో 30, ప్రయివేట్ ఆస్పత్రుల్లో 70 శాతం ఉన్న సగటు 2023 కల్లా తిరగబడింది. ప్రభుత్వాస్పత్రుల్లో 76.3 ప్రయివేట్ ఆస్పత్రుల్లో 23.7శాతానికి మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత దీని పేరును 'తల్లి మరియు శిశు ఆరోగ్యం' పేరిట కొన్ని ప్రాంతాల్లో పంపిణీ చేశారు. ఆ తర్వాత ఈ పథకంపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ఆసక్తి చూపలేదు. ఫలితంగా ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాల రేట్ 20 శాతానికి పడిపోయిందని భావిస్తున్నారు.

తమిళనాడు, ఒడిశాలో పకడ్బందీగా అమలు

కేంద్రం పీఎంఎంవీవై పథకం ప్రారంభించక ముందు నుంచే దేశంలోని కొన్ని రాష్ట్రాలు గర్భిణీ స్త్రీలకు సాయం అందిస్తున్నాయి. 1987 నుంచి తమిళనాడు, 2009 నుంచి ఒడిశా రాష్ట్రాలు కేంద్రం అందించే రూ.5వేల కన్న ఎక్కువ సాయాన్ని అందిస్తున్నాయి. ఒడిశాలో గర్భిణీలకు రూ.10,000, తమిళనాడులో రూ.18,000 అందిస్తున్నాయి. ఒడిశాలో 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు ఈ మొత్తాన్ని రెట్టింపు చేశారు. తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే 24,000కు పెంచుతామని హామీ ఇచ్చింది. దేశీయ అమలు సగటు 10గా ఉంటే ఒడిశా సగటు 64 శాతం, తమిళనాడు సగటు 84 శాతంగా ఉందని గణాంకాలు చెబుతున్నాయి.

మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణలోని వరంగల్‌లో ఎయిర్‌పోర్ట్ తీసుకురావటానికి రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషి ఫలించింది. దశాబ్దకాలంగా ఊరిస్తోన్న మామునూరు ఎయిర్‌పోర్ట్ కలను నిజం చేసేలా కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రత్యేక విజ్ఞప్తి మేరకు ఈ ఎయిర్‌పోర్ట్ ఆపరేషన్స్‌కి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఉత్తర్వులు ఇచ్చారు. ఇందుకు సంబంధించి గతనెల 25న ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) చైర్మెన్‌కు పౌర విమానయాన శాఖ కార్యదర్శి అమిత్ కుమార్ ఝా లేఖ రాశారు. ఈ లేఖను రాష్ట్ర రోడ్లు మరియు భవనాల మంత్రిత్వ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ, హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్(హెచ్ఐఏఎల్)కు జత చేసింది. మామునూరు ఎయిర్ పోర్ట్ అభివృద్ధి, తిరిగి అందుబాటులోకి తెచ్చే అనుమతి కోసం ఏఏఐ లేఖ రాసినట్టు కేంద్ర పౌర విమానయాన శాఖ లేఖలో ప్రస్తావించింది. తెలంగాణ ప్రభుత్వం గతేడాది నవంబర్, డిసెంబర్‌లో పంపిన లేఖలను ప్రస్తావిస్తూ మామునూరు ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి హెచ్ఐఏఎల్ 'నో అబ్జెక్షన్ సర్టిఫికేట్(ఎన్ఓసీ)' జారీ చేసినట్టు పేర్కొన్నది. అలాగే మామునూరు ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి కావాల్సిన 253 ఎకరాల అదనపు భూమిని తెలంగాణ ప్రభుత్వం ఏఏఐకి అప్పగించేందుకు ఇంతకు ముందే రూ.205 కోట్లను విడుదల చేసినట్టు వెల్లడించింది.

హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ నిర్మాణ సమయంలో కేంద్రం, హెచ్ఐఏఎల్ సంస్థ మధ్య ఒప్పందం కుదిరినట్టు తెలిపింది. ఈ ఒప్పందంలోని క్లాజ్ 5.2లో ప్రకారం 25 ఏండ్ల లోపు, ప్రస్తుత ఎయిర్‌పోర్ట్‌కు 150 కిలో మీటర్ల పరిధిలో కొత్తగా దేశీయ/అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుమతించరాదని పేర్కొన్నది. దీంతో ఈ పరిధిలో తెలంగాణలో మరో ఎయిర్‌పోర్టు నిర్మాణం జరగలేదని వివరించింది. అయితే ఈ ఒప్పందంపై హెచ్ఐఏఎల్ ఇచ్చిన ఎన్ఓసీని ఈ ఏడాది జనవరి 15న తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి సమర్పించిందని పేర్కొన్నది. ఈ లేఖను పరిగణనలోకి తీసుకొని, వరంగల్‌లోని మామునూరు ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి అనుమతిస్తున్నట్టు స్పష్టం చేసింది. అయితే హెచ్ఐఏఎల్, కేంద్రం మధ్య కుదిరిన ఒప్పందంలోని క్లాజ్ 5.2పై ప్రస్తుతం ఇచ్చిన ఎన్ఓసీ కేవలం మామునూరు ఎయిర్ పోర్ట్‌కు మాత్రమే వర్తిస్తుందని పేర్కొన్నది.

సీఎం రేవంత్ ప్రత్యేక చొరవ

వరంగల్‌లోని మామునూరు ఎయిర్‌పోర్ట్‌ను ఆపరేషన్స్‌లోకి తెచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపారు. గతేడాది నవంబర్ 26న ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో భేటీ అయ్యారు. దాదాపు అరగంటకు పైగా సాగిన ఈ భేటీలో మామునూరు ఎయిర్‌పోర్ట్‌ను అందుబాటులోకి తెచ్చే అంశంపై చర్చించారు. తెలంగాణలో రెండో పెద్ద నగరమైన వరంగల్‌లో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు అవసరమైన నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ (ఎన్ఓసీ)ను రాష్ట్ర ప్రభుత్వం జీఎంఆర్ నుంచి (రెండు ఎయిర్ పోర్ట్‌ల మధ్య 150 కిలో మీటర్ల దూరం ఉండాలనే నిబంధన) పొందిందని సీఎం వివరించారు. దీనికోసం 253 ఎకరాల భూ సేకరణకు అవసరమైన రూ.205 కోట్లను ఏఏఐకి అందజేసిందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. విమానాశ్రయ పనులకు అవసరమైన అనుమతులు, అక్కడి నుంచి విమానాలు నడిపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడిని సీఎం కోరారు. వీటితో పాటు భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, ఆదిలాబాద్‌లలో విమానాశ్రయాలను మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తిపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సానుకూలంగా స్పందించారు.

సన్నగిల్లుతున్న ఆశలు

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు.

క్లిష్టంగా రెస్క్యూ ఆపరేషన్ ..: కలెక్టర్ ప్రకటన

ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్న కార్మికుల ఆచూకీ ఇంకెన్ని రోజులకు తెలుస్తుందో తెలియడం లేదు. 11 రెస్క్యూ టీంలు మూడు షిఫ్టుల్లో షిఫ్టుకు 100 మంది చొప్పున పని చేస్తున్నాయి. అయినా నిమిషానికి 5 వేల లీటర్ల నీరు వస్తుండటంతో పనులకు ఆటంకంగా మారింది. అయితే మూడు మీటర్ల లోతులో కార్మికుల ఆనవాళ్లు గుర్తించామని జరుగుతున్న పుకార్లను నమ్మొద్దని కలెక్టర్ ప్రకటన చేశారు. శుక్రవారం జేపీ బేస్ క్యాంప్ ఆఫీస్‌లో సహాయక బృందాల అధికారులతో జిల్లా కలెక్టర్ ఎస్పీ, ఇరిగేషన్ స్పెషల్ సెక్రెటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఎన్‌డీఆర్ఎఫ్ అధికారి సుఖేందు, టీఎస్ఎస్పీడీసీఎల్ సిఎండి ముషరఫ్ ఆలీ, ఆర్మీ అధికారులు కల్నల్ పరీక్షిత్ మెహ్రా, కల్నల్ అమిత్ కుమార్ గుప్తా, సింగరేణి మైన్స్ రెస్క్యూ అధికారి బలరాం, హైడ్రా అధికారులు, జేపీ కంపెనీ ప్రతినిధులతో టన్నెల్ కొనసాగుతున్న సహాయక చర్యలపై సమీక్ష నిర్వహించారు. టన్నెల్‌లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు ప్రయత్నాలు తీవ్రంగా కొనసాగిస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. వైద్య సిబ్బంది ఆక్సిజన్ అందుబాటులో ఉంచారని, టన్నెల్‌లో 12 బృందాలు నిరంతరం పని చేస్తున్నాయని వివరించారు. వాటిలో ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ, ఫైర్ సర్వీసెస్, నేషనల్ జియో ఫిజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, హైడ్రా, సౌత్ సెంట్రల్ రైల్వే ప్లాస్మా కట్టర్స్, ర్యాట్ మైనర్స్, బృందాలు నిరంతరం సమన్వయంతో సహాయక చర్యలు వేగవంతం చేసినట్టు చెప్పారు. పక్కా ప్రణాళికతో సహాయక చర్యలకు కావాల్సిన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుంటూ నీటిని పంపుల ద్వారా బయటికి తరలిస్తూ, ప్లాస్మా గ్యాస్ కట్టర్ ద్వారా శిథిలాలను తొలగిస్తున్నట్టు తెలిపారు. వీలైనంత త్వరగా కన్వేయర్ బెల్ట్‌ను ఉపయోగంలోకి తీసుకొస్తామని, బురదను తీసేందుకు ఎస్కావేటర్లను సిద్ధం చేసినట్టు వివరించారు. ప్రత్యేక కెమెరాలు, సెన్సార్ల ద్వారా లోపలి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు. కార్మికుల క్షేమంపై రోజురోజుకూ ఆందోళన పెరుగుతోంది. ప్రభుత్వం కూడా వారిని ఎలాగైనా రక్షించాలని శతవిధాలా ప్రయత్నిస్తోంది.

కార్మికులను గుర్తించినట్టు ప్రచారం

జీపీఆర్ మిషన్ స్కాన్‌లో కార్మికుల ఆనవాళ్లు గుర్తించినట్టు నేషనల్ జియో ఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ చెబుతున్నట్టు ప్రచారం జరిగింది. జలపాతాలు ఉన్నట్టు చెబుతున్నారు. ఇక్కడే మిషన్ ద్వారా కార్మికుల అవశేషాలను గుర్తించినట్టు చెబుతున్నారు. ఐదుగురిని గుర్తించినట్టు ప్రచారం జరిగింది. శనివారం సాయంకాలం నాటికి కార్మికులను బయటకు తీసుకొచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే, సజీవంగానా? మృతదేహాలుగానా? ఎలా అనేది తెలియదు. ఉత్కంఠ కొనసాగుతోంది.

ఇంకెన్నాళ్లు..?

సొరంగం వరకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీ, ఎమ్మెల్సీలు అధికారులు వచ్చి పోతున్నారు.. 24 గంటలు సొరంగంలో సహాయక చర్యల్లో బృందాలు ఉన్నాయని, ఘటనా స్థలానికి రెస్క్యూ టీంలు చేరుకున్నాయని చెబుతున్నారు. ఇలా 8 రోజులుగా చెబుతూనే ఉన్నారు. కార్మికులను మాత్రం గుర్తించడం లేదని పలువురు తెలిపారు. మంత్రులు సుడిగాలి పర్యటన చేస్తున్నారు తప్ప పనులు వేగం పెంచడంలో చిత్తశుద్ధిని ప్రదర్శించడం లేదని ఆయా పార్టీల నాయకులు విమర్శించారు. గల్లంతైన కార్మికులను వెలికి తీయడానికి ఇంకెంత కాలం పడుతుందోనని సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.

ప్లాట్ కొనుగోలుదారులపై భారం వేయొద్దు

ఓపెన్ స్పేస్ చార్జీలను లేఅవుట్ ఓనర్ల నుంచే వసూలు చేయాలి

సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ డిమాండ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

లేఅవుట్ క్రమబద్ధీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాల మేరకు 14శాతం ఓపెన్ స్పేస్ చార్జీల భారం సామాన్య ప్లాట్ కొనుగోలుదారులపై పడుతుందని సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.వెంకటేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓపెన్ స్పేస్‌లను వదలకుండా లే అవుట్ వేసిన రియల్టర్లు బాధ్యత వహించాలే తప్ప ప్లాటు కొనుగోలుదారులపై భారం వేయడం సమంజసం కాదని స్పష్టం చేశారు. 10 శాతం ప్లాట్లు అమ్మిన లేఔట్లలో మిగతా 90 శాతం ప్లాట్లను లేఔట్ ఓనర్లు క్రమబద్ధీకరించుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు.

కొత్తగా దరఖాస్తు చేసుకునే అవకాశం కూడా కల్పించిందని గుర్తు చేశారు. 90 శాతం ఖాళీగా ఉన్న లేఔట్లలో ఓపెన్ స్పేస్‌లకు అవసరమైన స్థలాన్ని స్థానిక సంస్థలు స్వాధీనం చేసుకుని మిగతా ప్లాట్లను మాత్రమే క్రమబద్ధీకరించే విధంగా ప్రభుత్వం తక్షణమే మార్గదర్శకాలను సవరించాలని డిమాండ్ చేశారు. ఓపెన్ స్పేస్ తీసుకోలేని పక్షంలో ఆ చార్జీలను లేఔట్ ఓనర్ల నుంచే వసూలు చేసే చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఓపెన్ స్పేస్ చార్జీలు చెల్లించకుండా లేఅవుట్ల ఓనర్లకు క్రమబద్ధీకరణ చేయొద్దని, భవిష్యత్‌లో ప్లాట్ కొనుగోలుదారులపై ఓపెన్ స్పేస్ చార్జీల భారం లేకుండా చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ప్రిన్సిపాల్ వేధిస్తున్నారు

- టీచర్ల సమస్యలపై ఎమ్మెల్సీ అభ్యర్థిని ప్రశ్నించినందుకే..

వరంగల్ ఎల్‌బీ కాలేజీ ఎదుట అసిస్టెంట్ ప్రొఫెసర్ ధర్నా



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ లాల్ బహదూర్ (ఎల్‌బీ) కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసాద్ తనను వేధింపులకు గురి చేస్తున్నారంటూ అసిస్టెంట్ ప్రొఫెసర్ రాధ శుక్రవారం కాలేజీ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా స్వతంత్ర అభ్యర్థి గాలి హర్షవర్ధన్‌రెడ్డి కళాశాలకు వచ్చిన సమయంలో టీచర్ సమస్యలపై ప్రశ్నించానని తెలిపారు. అందుకు ప్రతిగా కళాశాల యాజమాన్యం తనకు నోటీసులు ఇచ్చిందని, వాటిని తీసుకోకపోవడంతో కళాశాల నుంచి వెళ్లి పోవాలని ప్రిన్సిపాల్ హుకుం జారీ చేశారని తెలిపారు. ఏడేండ్లుగా ఫిలాసఫీ సబ్జెక్టులో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నానన్నారు. కళాశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాల పేరిట ప్రిన్సిపాల్ నిధులు దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. ఉస్మానియా గ్రాడ్యుయేట్ అసోసియేషన్ సొసైటీ కింద నడుస్తున్న కళాశాలలో ప్రిన్సిపాల్ ఏకపక్షంగా వ్యవహరిస్తు న్నారన్నారు. కళాశాలలో జరుగుతున్న అన్యాయాలపై ఉస్మానియా గ్రాడ్యుయేట్ అసోసియేషన్ సొసైటీ దృష్టి సారించాలని కోరారు.

శ్మశానవాటికకు స్థలం కేటాయించాలి

- మృతదేహంతో ఆర్డీఓ కార్యాలయం వద్ద ఆందోళన



నవతెలంగాణ-గజ్వేల్

శ్మశానవాటికకు స్థలం కేటాయించాలంటూ సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఆర్డీఓ కార్యాలయం వద్ద ఆర్‌అండ్‌ఆర్ కాలనీ ఎర్రవల్లి గ్రామ ముస్లింలు శుక్రవారం మృతదేహంతో ఆందోళన చేపట్టారు. మల్లన్న సాగర్ ముంపు గ్రామాల్లో ఒకటైన ఎర్రవల్లివాసులను గజ్వేల్ పట్టణ శివారులోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి తరలించారు. ఆ ప్రాంతంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఇచ్చిన హామీలు ఇప్పటికీ నెరవేర్చలేదని ముస్లింలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేండ్లుగా కనీసం శ్మశాన వాటిక కూడా లేక వారు పడుతున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకువెళ్లినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం నజియా అనే మహిళ మృతి చెందడంతో శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆ మృతదేహంతో గజ్వేల్ ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగినట్టు వారు తెలిపారు. స్థలం కేటాయించే వరకు ఆందోళన విరమించేది లేదని అక్కడే బైటాయించారు. ఈ మేరకు ఆర్డీవో కార్యాలయాధికారులకు వినతిపత్రం అందజేశారు. గజ్వేల్ మజీద్ కమిటీ చైర్మెన్ సయ్యద్ మతీన్ కార్యాలయం వద్దకు చేరుకొని సమస్యకు తాత్కాలిక పరిష్కారం చూపారు. మృతదేహాన్ని గజ్వేల్ పట్టణంలోని దర్గాకు తరలించడంతో బాధితులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

ఏసీబీ వలలో హెడ్ మాస్టర్

- రూ.20వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వైనం

నవతెలంగాణ-కొత్తగూడెం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలోని కూలిలైన్ హై స్కూల్ హెడ్ మాస్టర్ రవీందర్ రూ.20వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. అధికారులు, బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తగూడెం పట్టణంలోని కూలిలైన్ హైస్కూల్ పిల్లలకు ప్రభుత్వం సెల్ఫ్ డిఫెన్స్ కోసం కరాటే నేర్పిస్తోంది. అందులో భాగంగా కరాటే శిక్షకురాలు 3 నెలల పాటు క్లాసులు చెప్పాల్సి ఉంటుంది. ఈ క్లాసులకు నెలకు రూ.10వేలు చొప్పున మూడు నెలలకు రూ.30 వేల జీతం ఇవ్వాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఆ జీతాన్ని హెడ్మాస్టర్ అకౌంట్‌లోకి వేయగా.. వాటిని కరాటే మాస్టర్‌కు ఇచ్చేందుకు పలు ధపాలుగా తిప్పించుకున్నారు. ఎన్నిసార్లు విన్నవించినప్పటికీ రూ.20 వేలు లంచం డిమాండ్ చేశారు. దాంతో కరాటే శిక్షకురాలు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. శుక్రవారం కరాటే శిక్షకురాలు ప్రధానోపాధ్యాయుడు రవీందర్‌కు డబ్బులు ఇస్తున్న సమయంలో ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

ద్వితీయ ప్రాధాన్యత ఓట్లే కీలకం

ఇప్పుడు ఏ ఎన్నికలైనా.. ఎన్ని తక్కువ ఓట్లున్నా.. ఎగ్జిట్‌పోల్స్ సర్వసాధారణంగా మారాయి. దీనిలో భాగంగా 25,797 మాత్రమే ఓట్లున్న వరంగల్-ఖమ్మం- నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటర్ల తీర్పుపైనా ఉత్కంఠ నెలకొంది. కేవలం టీచర్లే కాకుండా మిగతా వర్గాల్లోనూ ఈ ఎన్నికలపై ఆసక్తి నెలకొనడంతో ఎగ్జిట్‌పోల్ సర్వే సంస్థలు ఈ ఎన్నికలపైనా ఫోకస్ చేశాయి.

- వరంగల్-ఖమ్మం- నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలపై ఉత్కంఠ
- గెలుపుపై అభ్యర్థుల అంచనాలు
- ఫోకస్ పెట్టిన ఎగ్జిట్ పోల్స్ సర్వే సంస్థలు
- నర్సిరెడ్డికి 36శాతం విజయావకాశాలు ఉన్నట్టు సర్వేలు
- ఆ తర్వాతి స్థానంలో 31శాతంతో శ్రీపాల్‌రెడ్డి..
- తర్వాతి స్థానాల్లో పూల రవీందర్, హర్షవర్ధన్‌రెడ్డి

3వ తేదీన ఫలితాలు.. అందరిలోనూ ఉత్కంఠ

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఈ ఎన్నికల్లో పోటీ పడిన కొందరు అభ్యర్థులు సర్వే సంస్థలను ఉపయోగించుకోవడంతో వారు ఫలితాలను విశ్లేషించారు. సీ-ప్యాక్, ఆరా మస్తాన్, కోడెమో వంటి సంస్థలతో పాటు కొన్ని యూట్యూబ్ చానల్స్ సైతం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఫలితాలపై విశ్లేషణ చేశాయి. ఈ మూడు సర్వే సంస్థల అంచనాల ప్రకారం టీఎస్ యూటీఎఫ్, టీపీటీఎఫ్‌తో పాటు మరో 21 సంఘాలు బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డికే విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నాయి. బ్యాలెట్ పత్రాలతో జరిగిన ఈ ఎన్నికల్లో ప్రాధాన్యతా క్రమంలో ఓట్లేసే అవకాశం ఉన్న దృష్ట్యా ద్వితీయ ప్రాధాన్యత ఓట్లు కీలకంగా మారే అవకాశం ఉందని కూడా సంస్థలు విశ్లేషించాయి.


36శాతం ఓట్లతో అలుగుబెల్లికే విజయావకాశం..!

ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండకు చెందిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గం మొత్తం 12 జిల్లాల్లోని 93 మండలాల్లో విస్తరించి ఉంది. ఈ నియోజకవర్గ వ్యాప్తంగా 25,797 మంది ఓటర్లు ఉన్నారు. వీరి కోసం ఏర్పాటు చేసిన 200 పోలింగ్ కేంద్రాల్లో 24,133 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో మొత్తం 19 మంది అభ్యర్థులు పోటీపడ్డారు. వీరిలో ప్రస్తుతం ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఉన్న అలుగుబెల్లి నర్సిరెడ్డికే విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయని సర్వే సంస్థలు అంచనా వేశాయి. ఆరా మస్తాన్ అనే సర్వేసంస్థ అత్యధికంగా 38.4 శాతం, సీ-ప్యాక్ 36.1 శాతం ఓట్లు వస్తాయని తేల్చాయి. ఒక కోడెమో సంస్థ మాత్రం శ్రీపాల్‌రెడ్డి (33.4శాతం) కన్నా కేవలం 0.1 శాతం ఓట్లతో అలుగుబెల్లి (33.5శాతం) ముందుంటారని పేర్కొంది. ఇక ఈ మూడు సర్వేసంస్థలు ఇచ్చిన రిపోర్టుల ప్రకారం అలుగుబెల్లి తర్వాతి స్థానాల్లో సరాసరిన శ్రీపాల్‌రెడ్డి 31 శాతం, పూల రవీందర్ 15 శాతం, హర్షవర్ధన్‌రెడ్డి 8 శాతం, బీజేపీ అభ్యర్థి సర్వోత్తమ్‌రెడ్డి 7 శాతం, ఇతరులు 3 శాతం ఓట్లు సాధిస్తారని అంచనా వేశాయి. ఈ సర్వేలతో పాటు అలుగుబెల్లి విజయావకాశాలపై ఆయన్ను బలపరిచిన సంఘాలు, ఉపాధ్యాయ వర్గాలు మాత్రం విశ్వాసంతో ఉన్నాయి.

సౌమ్యుడు.. పనిచేస్తాడనే నర్సిరెడ్డి వైపు మొగ్గు..!

ప్రస్తుత ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఉన్న నర్సిరెడ్డికి సౌమ్యుడు, ఉపాధ్యాయుల కోసం నిరంతరం పనిచేస్తారనే పేరుండటం కలిసి వచ్చిందని విశ్లేషణలు ఉన్నాయి. ఎవరు ఫోన్ చేసినా ఆయనే స్వయంగా ఆన్సర్ చేస్తారని ఉపాధ్యాయవర్గాల్లో చర్చ ఉంది. సమస్యల పరిష్కారం కోసం ఆయన గతంలో చేసిన కృషి, ప్రలోభాలకు లొంగని కమిట్‌మెంట్ ఉన్న సంఘాల మద్దతు.. ఇవన్నీ నర్సిరెడ్డిని విజయతీరానికి చేర్చుతాయనే అంచనాలు వేశాయి. వరంగల్‌తో పోల్చితే ఉమ్మడి ఖమ్మం, నల్లగొండలో నర్సిరెడ్డికి అధిక ఓట్లు పోలైనట్టు తెలుస్తోంది. పోలింగ్ రోజున నర్సిరెడ్డి వరంగల్ జిల్లాపై ఫోకస్ చేసి పోలింగ్ బూత్‌లకు తిరగటం కూడా లాభించిందనే అంచనాలున్నాయి. అయితే పోటీ తీవ్రంగా ఉన్న దృష్ట్యా గత ఎన్నికల్లో





మాదిరిగా ఈ ఎన్నికల్లోనూ ద్వితీయ ప్రాధాన్యత ఓటు వరకు వెళ్లాల్సి రావొచ్చని భావిస్తున్నారు. అలా జరిగినా మిగతా అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసినవారిలో అత్యధికులు ద్వితీయ ప్రాధాన్యత ఓటు నర్సిరెడ్డికే వేశారని సర్వే సంస్థలు స్పష్టం చేస్తున్నాయి. ఉపాధ్యాయ వర్గాలు కూడా ఇదే అభిప్రాయాన్ని వెలువరిస్తున్నాయి. మొత్తమ్మీద ఈనెల 3వ తేదీన ఈ ఎన్నికల ఫలితాల వరకూ ఉత్కంఠ కొనసాగనుంది.

నియోజకవర్గంలో బలంగా టీఎస్‌యూటీఎఫ్

ఈ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో టీఎస్ యూటీఎఫ్, టీపీటీఎఫ్ బలంగా ఉన్నాయి. మొత్తం 12 జిల్లాల్లో కలిపి టీఎస్ యూటీఎఫ్‌కు సుమారు 15వేల మంది వరకు సభ్యులు ఉన్నారు. వీరిలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ఓటు హక్కు లేదు. వారిని మినహాయిస్తే తక్కువలో తక్కువగా సభ్యత్వం ఉన్నవారిలో 10వేల మంది ఓటుహక్కు కలిగి ఉన్నారు. టీఎస్ యూటీఎఫ్‌కు తోడు మరో 22 సంఘాల మద్దతు కూడా నర్సిరెడ్డికి ఉండటం కూడా లాభించిందనే అంచనాలు ఉన్నాయి. మరో ప్రధాన సంఘం పీఆర్టీయూ నేతలు ముగ్గురుకి పైగా పోటీ పడ్డారు. వీరిలో శ్రీపాల్‌రెడ్డి, పూల రవీందర్, హర్షవర్ధన్‌రెడ్డి పీఆర్టీయూ ఓట్లను తలాకొన్ని చీల్చుకున్నారని సర్వేసంస్థలు విశ్లేషిస్తున్నాయి. వీరికితోడు సుందర్‌రాజు యాదవ్‌కు కొన్ని బీసీ ఓట్లు పడి ఉంటాయని లెక్కగట్టాయి. శ్రీపాల్‌రెడ్డికి పీఆర్టీయూ ఓటర్లలోనూ ఆయనకు సానుకూల ఓట్లు ఆశించిన స్థాయిలో పడలేదని అంచనా.

సాగునీటి కోసం..

చివరి ఆయకట్టుకు నీరందించాలని రైతుల డిమాండ్

ఇరిగేషన్ అధికారుల నిర్బంధం

నవతెలంగాణ-బోధన్


రైతులతో మాట్లాడుతున్న పోలీసులు


కార్యాలయం లోపల ఉన్న అధికారులు

పంటలు చేతికొచ్చే సమయానికి సాగునీరు అందడం లేదని, దాంతో ఆరుగాలం శ్రమటోడ్చి సాగుచేసిన పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన చెందుతూ నిజామాబాద్ జిల్లా సాలూర మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఇరిగేషన్ అధికారులను రైతులు నిర్బంధించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. సాలూర క్యాంప్ నుంచి నిజాంసాగర్ ప్రాజెక్టు పరిధిలోని డీ-28 కెనాల్ పరిధిలో 33 వేల ఎకరాల ఆయకట్టు సాగవుతుంది. దీనికి 450 క్యూసెక్కుల సాగునీరు విడుదల చేయాలి. కానీ, 28 కి.మీ. మేరకు 380 క్యూసెక్కుల సాగునీరు మాత్రమే పారుతోంది. దాంతో సరిపడా సాగునీరు రాకపోవడంతో రైతులు అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. యాసంగి సీజన్‌లో భాగంగా అధికారులు వరి, తదితర పంటలకు ఆరు విడతలుగా సాగునీరు అందించాలి. అందులో భాగంగా డిసెంబర్ 13 నుంచి 31 వరకు మొదటి విడత, జనవరి 10 నుంచి 20 వరకు రెండవ విడత, జనవరి 31 నుంచి ఫిబ్రవరి 14 వరకు మూడవ విడత, ఫిబ్రవరి 21 నుంచి మార్చి 3 వరకు నాలుగవ విడత సాగనీరు అందించాలి. మరో రెండు విడతలు రైతుల అవసరాన్ని బట్టి అందించాలి. కానీ డీ 28 కెనాల్ పరిధిలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందడం లేదు. దాంతో రైతుల వరిపంట పొలాలు ఎండిపోయి నెర్రలు ఏర్పడ్డాయి. మార్చి చివరి వరకు మరో విడత సాగునీరు సక్రమంగా అందిస్తే పంటలు కోతకు వస్తాయని దానికి అనుగుణంగా అధికారులు సాగునీటిని అందించాలని ఆయకట్టు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

సాగునీరు చివరి ఆయకట్టు వరకు సక్రమంగా అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకపోవడంతో విసుగు చెందిన రైతులు ఇరిగేషన్ కోటగిరి మండల డీఈ భూమన్న, ఏఈ సత్యనారాయణ, ఏఈ శృతిని బంధించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై డీఈ భూమన్నను వివరణ కోరగా.. ఎగువ భాగంలో ఉన్న కొంతమంది రైతులు అక్రమంగా సాగునీటిని మళ్లించుకోవడంతో ఇక్కడ రైతులకు సరిగ్గా సాగునీరు అందక సమస్య తలెత్తిందని తెలిపారు. ఉన్నతాధికారులకు ఈ సమస్య వివరించి, డీ-28 కెనాల్ పరిధిలోని రైతుల పంటలకు సాగునీరు సక్రమంగా అందేలా చర్యలు చేపడతామని తెలిపారు.

పోలీసుల రాకతో అధికారుల విడుదల

సాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ ఇరిగేషన్ శాఖ అధికారులను నిర్బంధించిన ఘటనను తెలుసుకున్న బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు, ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని రైతులను సముదాయించి అధికారులను విడిపించారు. అనంతరం అధికారులతో, రైతులతో చర్చలు జరిపి సమస్య పరిష్కారం అయ్యేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.

పుప్పాలగూడలో భారీ అగ్నిప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నారు. నార్సింగి పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గండిపేట్ మండలం మణికొండ మున్సిపాలిటీ పుప్పాలగూడలోని పాషా కాలనీ అపార్ట్‌మెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌లో వ్యాపార సముదాయాలు ఉన్నాయి. మొదటి, రెండవ అంతస్తులో ప్రజలు నివాసం ఉంటున్నారు. ప్రమాదవశాత్తు శుక్రవారం సాయంత్రం గ్రౌండ్ ఫ్లోర్‌లో మంటలు చెలరేగాయి. అవి మొదటి, రెండవ అంతస్తుల్లోకి వ్యాపించాయి. దాంతో దట్టమైన పొగ అలుముకుంది. వెంటనే అపార్ట్‌మెంట్‌లోని వాసులు బయటకు పరుగులు తీశారు. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వారు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో మొదటి అంతస్తులో ఇద్దరు మహిళలు జమీలా (75), సహానా (40), ఓ చిన్నారి సిజిరా (4) చిక్కుకున్నారు. వీరిని అగ్నిమాపక సిబ్బంది బయటకు తీసుకొచ్చారు. అనంతరం అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ముగ్గురూ మృతిచెందారు. ఈ ఘటనలో మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. కారు పూర్తిగా దగ్ధమైంది. రెండో అంతస్తులో ఉన్న చిన్నారులతోపాటు మరో ఐదుగురిని తాడు సాయంతో అగ్నిమాపక సిబ్బంది కాపాడారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. సహాయక చర్యలు ముమ్మరం చేశారు. భవనంలో ఉన్న ఇతరులను బయటకు పంపించారు. భవనంలో మంటలు వ్యాపించడంతో సిలిండర్లు పేలడం వల్ల ప్రమాద తీవ్రత పెరిగినట్టు స్థానికులు తెలిపారు. ఘటనకు గల కారణాలు తెలియాల్సి ఉంది. నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కండక్టర్ ఆత్మహత్య

- రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలో ఘటన

ఉన్నతాధికారుల వేధింపులే కారణం : కుటుంబ సభ్యుల ఆరోపణ

నవతెలంగాణ-యాచారం


(ఫైల్)

పురుగుల మందు తాగి కండక్టర్ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రంగారెడ్డి జిల్లా యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసు కుంది. సీఐ నందీశ్వర్‌రెడ్డి, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. యాచారం గ్రామపంచాయతీ పరిధిలోని గాండ్లగూడలోని కోరే అంజయ్య (55) ఇబ్రహీంపట్నం డిపోలో కండక్టర్‌గా పనిచేస్తున్నాడు. విధి నిర్వహణ సమ యంలోనే అంజయ్య పురుగుల మందు తాగాడు. గమనించిన స్థానికులు అతన్ని ఆస్పత్రికి తరలించారు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందాడు. ఆర్టీసీ అధికారుల వేధింపులే అంజయ్య మృతికి కారణమని కుటుంబ సభ్యులు ఆరోపించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

'పింక్ బుక్' మెయింటెన్ చేస్తాం..

భవిష్యత్‌లో ఎవరినీ వదిలిపెట్టం : రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్సీ కవిత హెచ్చరిక



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

ప్రతిపక్ష నాయకులపై దాడులు, దౌర్జన్యాలపై తాము 'పింక్ బుక్కు' మెయింటెన్ చేస్తున్నామని, భవిష్యత్‌లో ఎవరినీ వదిలిపెట్టబోమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. వనపర్తి జిల్లా కొల్లాపూర్ మండలం, సింగోటం గ్రామంలో రెండో యాదాద్రిగా పేరొందిన శ్రీ నరసింహ స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, కార్యకర్తలతో కలిసి కవిత పూజలు చేశారు. అనంతరం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి పుణ్యక్షేత్ర అభివృద్ధికి అప్పటి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి చొరవతో కేసీఆర్ రూ.17 కోట్లు మంజూరు చేశారని చెప్పారు. కానీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆ నిధులను ఆపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మంత్రి జూపల్లి తక్షణమే రూ.17 కోట్ల నిధులను విడుదల చేసి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వాలు, పాలకులు మారినా గత ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను కొనసాగించి ప్రజలకు మేలు జరిగేలా చూడాలన్నారు.

సోషల్ మీడియా వేదికగా ప్రతిపక్ష నాయకులు ప్రశ్నిస్తే వారిపై లేనిపోని కేసులు మోపి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. అధికారం ఉందని ఈ రకంగా ప్రవర్తిస్తే 'పింక్ బుక్' మెయింటెన్ చేస్తామన్నారు. భవిష్యత్‌లో తమకు అవకాశం వస్తుందని, అప్పుడు ఎవరినీ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. అదేవిధంగా నియోజకవర్గంలో బీఆర్ఎస్ కార్యకర్తలపై హత్యలు, దాడులు జరుగుతున్నా పోలీసులు ఇప్పటివరకు కనీసం నిందితులను గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

కంకర క్వారీలో ప్రమాదం

హిటాచి డ్రైవర్ మృతి


నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం



సంగారెడ్డి జిల్లా కాజీపల్లిలోని గంగోత్రి కంకర క్వారీలో శుక్రవారం జరిగిన ప్రమాదంలో హిటాచీ డ్రైవర్ మృతి చెందాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన శ్రీనివాస్(30) పదేండ్ల నుంచి కాజిపల్లి గ్రామంలో నివాసం ఉంటూ హిటాచీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అయితే గంగోత్రి కంకర క్వారీలో శుక్రవారం తెల్లవారుజామున డిటోనేటర్లు పేల్చిన సమయంలో.. ప్రమాదవశాత్తు హిటాచీ క్వారీలో పడిపోవడంతో, అందులో ఉన్న శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందాడు. అతని మృతదేహాన్ని పటాన్‌చెరు ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ రవీందర్‌రెడ్డి తెలిపారు.

గుబులు.. ధీమా

- కరీంనగర్ పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థుల్లో అంతర్మథనం
- ఓటింగ్ సరళిపై చర్చోపచర్చలు
- పెరిగిన ఓటింగ్.. ఎవరివైపు వెళ్లిందోనన్న అనుమానాలు





నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఎమ్మెల్సీ అభ్యర్థుల్లో గుబులు మొదలైంది. మూడ్రోజుల్లో వచ్చే ఫలితం ఎలా ఉంటుందోనని వారు ఓవైపు గుబులు.. మరోవైపు పైకి ధీమాగా ఉన్నారు. ఉమ్మడి కరీంనగర్-నిజామాబాద్- ఆదిలాబాద్- మెదక్ నియోజకవర్గ పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రధాన అభ్యర్థుల్లో గురువారం సాయంత్రం పోలింగ్ పూర్తయినప్పటి నుంచే ఆందోళన ప్రారంభమైంది. బూత్ వారీగా పోలైన ఓట్లు, శ్రేణులు చేసిన సర్వే రిపోర్టును నిశితంగా పరిశీలించే పనిలో పడ్డారు. అనుకూలతలు ఉన్న బూత్ కంటే ప్రతికూలంగా కనిపించిన బూత్‌ల్లో ఏ మేరకు మొదటి ప్రాధాన్యత సాధించామనే లెక్కల్లో తమ అనుచరులతో తలమునకలయ్యారు. గతం కంటే పెరిగిన ఓటింగ్ ఎవరిని ప్రభావితం చేస్తుందోనన్న చర్చ ఉండగా.. పోటీపడి మరీ డబ్బులు పంపిణీ చేసిన రెండు జాతీయ పార్టీల భవితవ్యం ఏంటనే ప్రశ్నలూ ఉత్పన్నమవుతున్నాయి. ఏదేమైనా పట్టభద్రుల్లో కాంగ్రెస్ నుంచి నరేందర్‌రెడ్డి, బీజేపీ నుంచి అంజిరెడ్డి, బీఎస్పీ నుంచి హరికృష్ణ, స్వతంత్ర అభ్యర్థిగా నిలిచిన శేఖర్‌రావు మధ్యే తీవ్ర పోటీ ఉండనున్నట్టు తెలుస్తోంది. టీచర్ ఎమ్మెల్సీ కంటే పట్టభద్రుల స్థానంపైనే అందరి చూపు ఉండగా.. ఈ నెల 3న లెక్కించబోయే ఓట్లలో ఎవరికి తూకం పడనుందో తేలిపోనుంది.

ప్రధానంగా అందరి చూపు కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ అధినేత నరేందర్‌రెడ్డి వైపే ఉంది. గతం కంటే ఈసారి కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన ప్రజాప్రతినిధులు ఎక్కువ మంది ఉండటంతోపాటు ప్రస్తుతం రాష్ట్రంలోనూ ఆ పార్టీయే అధికారంలో ఉంది. దీంతో నరేందర్‌రెడ్డి గెలుపు నల్లేరు మీద నడకే అన్న ఊహాగానాలు వినిపించాయి. అయినప్పటికీ ముగ్గురు బలమైన ప్రత్యర్థులు బరిలో ఉండటం, పెరిగిన ఓటింగ్ శాతంతో ఆ పార్టీలోనూ అంతర్మథనం మొదలైంది. బూత్ వారీగా పార్టీ శ్రేణుల నుంచి సమాచారం సేకరిస్తూ గెలుపు అంచనాలను లెక్కగడుతున్నారు.

బీసీ నినాదం, విన్నర్ పబ్లికేషన్స్ అధినేతగా యువతలో సుపరిచితులైన ప్రసన్న హరికృష్ణ ఎన్నికలకు ఆర్నెళ్ల ముందు నుంచే ప్రచారంలోకి దిగారు. కాంగ్రెస్ టికెట్టు ఆశించారు. రాకపోవడంతో బీఆర్ఎస్ మద్దతు, అధికార పార్టీకి చెందిన కొంతమంది నేతల సపోర్టుతో బీసీ నినాదాన్ని ఎంచుకుని మరీ బరిలో నిలిచారు. తన గెలుపు అంచనాపై అనుచరులతో లెక్కలుగట్టే పనిలో పడ్డారు. బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి కేంద్ర మంత్రి బండి సంజయ్‌పైనే భారం వేసి ప్రచారం నిర్వహించారు. మెజార్టీ గ్రాడ్యుయేట్లలో ఆయన పట్ల విముఖతే కనిపించినా.. బీజేపీకి చెందిన ఎమ్మెల్యేలూ 8మంది ఈ గ్రాడ్యుయేట్ సెగ్మెంట్లలోనే ఉండటం, సంజయ్, కేంద్రంలోని మోడీ చరిష్మా కలిసొస్తుందనే ధీమాలో అంజిరెడ్డి, ఆయన అనుచర గ్రూపు ఉన్నది. బడ్జెట్ స్కూళ్ల అసోసియేషన్ రాష్ట్ర ప్రతినిధిగా సుమారు 20ఏండ్లు ట్రస్మాలో పని చేసిన యాదగిరి శేఖర్‌రావు దాదాపు 10వేలకుపైగా ఉన్న పాఠశాలలు, అందులోని సిబ్బంది శ్రమపైనే ఆశలు పెట్టుకున్నారు.

టీచర్ ఎమ్మెల్సీ స్థానం ఎవరికి దక్కేనో..

పీఆర్‌టీయూ నుంచి బరిలో నిలిచిన వంగ మహేందర్‌రెడ్డి, బీజేపీ నుంచి కొమురయ్య, టీపీటీఎఫ్, టీఎస్‌యూటీఎఫ్, ఎస్సీఎస్టీయూఎస్ మద్దతుతో నిలబడిన అశోక్‌కుమార్ మధ్య పోటీ తీవ్రంగానే సాగింది. మొత్తం 27,088 ఓట్లలో 24895 (91.90శాతం) ఓట్లు పోలయ్యాయి. అయితే వీరిలో సైతం ఎవరి గెలుపు ధీమాలో వారు ఉన్నారు.



ఈ నెల 8 వరకూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి : కలెక్టర్ పమేలా సత్పతి

ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పరిధిలోని పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు గురువారం పోలింగ్ ప్రక్రియ పూర్తవగా.. సాయంత్రం నుంచే ఆయా బ్యాలెట్ బాక్స్‌లను కరీంనగర్‌కు చేర్చారు. నగరంలోని బీఆర్ అంబేద్కర్ స్టేడియానికి శుక్రవారం తెల్లవారుజాము వరకూ రావడంతో గ్రాడ్యుయేట్, టీచర్ బ్యాలెట్ బాక్స్‌లను వేర్వేరుగా స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచారు. స్టేడియం వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ.. ఈనెల 3న జరిగే కౌంటింగ్ ప్రక్రియ కూడా సజావుగా సాగేందుకు అందరూ సహకరించాలని కోరారు. పోలింగ్ కేంద్రాల వారీగా లెక్కింపు ఉంటుందని, ఈనెల 8వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని తెలిపారు.



ఓయూ వీసీకి సివి.రామన్ ఎక్సలెన్సీ అవార్డు

నవతెలంగాణ-హిమాయత్ నగర్

జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓయూ వీసీ మోలుగరం కుమార్‌కు సర్ సివి.రామన్ ఎక్సలెన్సీ అవార్డు-2025 దక్కింది. శుక్రవారం తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో సభ్యులు ఓయూ వీసీని ఆయన ఛాంబర్‌లో కలిసి శాలువాతో సత్కరించి, అవార్డుతో పాటు జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.. ఆధునిక భారతీయ విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధన ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసిన వ్యక్తుల్లో సర్ సివి.రామన్ ఒకరన్నారు. ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ.. భారతదేశంలో పుట్టి ప్రయోగాలు చేసి నోబెల్ బహుమతి అందుకున్న మొదటి శాస్త్రజ్ఞులు ప్రొఫెసర్ సివి.రామన్ అని, ఆయనను నేటి విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకుని సైన్స్ రంగంలో అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిగా ఉజ్వల్ చందర్, లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పన్ డైరెక్టర్ లైన్ ప్రేమ్‌చంద్, మునోత్ జైన్, సంస్థ కార్యదర్శి డాక్టర్ అక్తర్ అలీ, ప్రోగ్రాం అడ్వైజర్ డాక్టర్ రవితేజ, విద్యావేత్త ఇట్టా ఉదయశ్రీ పాల్గొని వీసీకి అభినందనలు తెలిపారు.

మాజీ మంత్రి హరీశ్‌రావుపై కేసు

- కాంగ్రెస్ నాయకులు చక్రధర్‌గౌడ్ ఫిర్యాదు

నవతెలంగాణ-దుండిగల్

మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు, మరో నలుగురిపై మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. కాంగ్రెస్ నాయకుడు చక్రధర్‌గౌడ్ ఫిర్యాదు మేరకు పోలీసులు 351(2) క్ర/w3, (5) బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు అనుచరులు తనను చంపుతామని, అంతు చూస్తామని బెదిరిస్తున్నట్టు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. దాంతో పోలీసులు కేసు నమోదు చేసి ఏ1గా వంశీకృష్ణ, ఏ2గా హరీశ్‌రావు, ఏ3గా సంతోష్ కుమార్, ఏ4గా పరశు రాములు, ఏ5గా వంశీ పేర్లను చేర్చారు. తన ఫోన్ ట్యాప్ చేశారని చక్రధర్‌గౌడ్ గతంలో పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది. ఈ కేసులో ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. అయితే, నిందితుడు వంశీకృష్ణ బెయిల్‌పై విడుదలై తనను బెదిరిస్తున్నారని చక్రధర్‌గౌడ్ ఫిర్యాదులో పేర్కొన్నారు.

15 మంది ఆర్ఎంపీలపై కేసులు నమోదు

- తెలంగాణ మెడికల్ కౌన్సిల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పరిధికి మించి వైద్యం చేస్తున్న 15 మంది ఆర్ఎంపీలపై కేసులు నమోదు చేసినట్టు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ తెలిపింది. ఈ మేరకు కౌన్సిల్ పబ్లిక్ రిలేషన్స్ కమిటీ చైర్మెన్ డాక్టర్ నరేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్‌లో 10 మంది, గజ్వేల్‌లో ఐదుగురు నకిలీ వైద్యులపై కేసులు నమోదు చేసినట్టు చెప్పారు. గత నెలలో జీడిమెట్ల, మియాపూర్, గజ్వేల్ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎన్ఎంసీచట్టం 34, 54టీఎస్ఎంపీఆర్ చట్టం 22 ప్రకారం కేసులు నమోదు చేసినట్టు వివరించారు. పరిధి దాటి వైద్యం చేసే ప్రతి ఒక్కరిపై కేసులు నమోదు చేస్తామనీ, రాష్ట్రంలో ఎన్ఎంసీ చట్టాన్ని పూర్తిగా అమలు చేస్తామనీ, దీనిపై తమ వైఖరిలో ఎటువంటి మార్పు ఉండదని కౌన్సిల్ వైస్ చైర్మెన్ డాక్టర్ జి. శ్రీనివాస్ స్పష్టం చేశారు.

డ్రగ్ లైసెన్స్ లేకుండా మందుల షాపులు

- ఔషధాలను స్వాధీనం చేసుకున్న డీసీఏ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో డ్రగ్ లైసెన్స్ లేకుండా నడుస్తున్న మెడికల్ షాపులపై డ్రగ్ కంట్రోల్ అధికారులు దాడులు నిర్వహించారు. హైదరాబాద్‌లోని షేక్‌పేట్‌లో బైరి రాధాకిషన్ నిర్వహిస్తున్న మెడికల్ షాప్‌పై దాడి చేసి రూ.80 వేల విలువైన 30 రకాల మందులను స్వాధీనం చేసుకున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో మొహమ్మద్ అస్గర్ అలీ నిర్వహిస్తున్న మెడికల్ షాప్ నుంచి రూ.70 వేల విలువైన 28 రకాల మందులను సీజ్ చేశారు. నకిలీ క్లిని క్కులలో ఎలాంటి డ్రగ్ లైసెన్స్ లేకుండా నిల్వ ఉంచిన మందులనూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రంగారెడ్డి జిల్లా ఫారూఖ్‌నగర్ మండలం, మొఘలాయిగిద్ద గ్రామంలో ఎస్.వెంకటరెడ్డి నిర్వహిస్తున్న తిరుమల ఫస్ట్ ఎయిడ్ నుంచి 22 రకాల మందులను, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కీసర మండలం నాగారం గ్రామంలో ఏనుగు రాజిరెడ్డి నిర్వహిస్తున్న తిరుమల ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నుంచి 20 రకాల మందులను, మహబూబ్‌నగర్ జిల్లా అదే మండలంలో పంచౌరస్తాలో ఆయుర్వేదిక్ డాక్టర్ జి.లక్ష్మి నారాయణ నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వర క్లినిక్‌పై దాడి చేసి 37 రకాల మందులను (ఇందులో మూడు రకాల ఫీజిషియన్ శాంపిల్స్ ఉన్నాయి.) స్వాధీనం చేసుకున్న మందుల ధర రూ.1.10 లక్షలని అధికారులు తెలిపారు. చట్ట విరుద్ధంగా మందులు కలిగి ఉన్నందుకుగాను కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అదే విధంగా ఆహారోత్పత్తుల పేరుతో రిబోవిన్ టాబ్లెట్స్‌ను అమ్ముతున్నట్టు హైదరాబాద్ లోని హబ్సిగూడలో అధికారులు గుర్తించారు. దీనిని హైదరాబాద్‌లోని బాలాపూర్ మండలంలో ఉన్న ఐశ్వర్య బయో కేర్ తయారు చేస్తున్నది. మరోవైపు రంగారెడ్డి, హైదరాబాద్, జగిత్యాల, నాగర్‌కర్నూల్, సంగారెడ్డి, నిజామాబాద్, వనపర్తి, వికారాబాద్, జనగాం, ఖమ్మం జిల్లాల్లో తప్పుడు ప్రకటనలో అమ్ముతున్న మందులను అధికారులు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశారు.

మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్నాం

ఇంటర్నేషనల్ ఉమెన్ సమ్మిట్ లో మంత్రి కొండా సురేఖ




నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణలో అధికారంలో ఉన్న ఇందిరమ్మ ప్రభుత్వం మహిళా సాధికారతకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందనీ, మహిళా సాధికారతకు అనువైన వాతావరణాన్ని సృష్టించడానికి సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా కృషిచేస్తున్నారని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పునరుద్ఘాటించారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఉమెన్స్ ఇంటర్నేషనల్ సమ్మిట్ ఆన్ ఎంటర్‌ప్రెన్యూర్ అండ్ బీ2బీ ఎక్స్‌పో - 2025లో మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..రాణి రుద్రమ దేవి నుంచి మొదలుకొని నేటి వ్యాపారవేత్తల వరకు మహిళలు సమాజానికి వెన్నెముకగా ఉన్నారని గుర్తుచేశారు. వారి సాధికారత సామాజిక పురోగతి మాత్రమే కాదనీ, ఆర్థికాభివృద్ధికి కీలకమని నొక్కి చెప్పారు. మహిళా సాధికారత కోసం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా వివరించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ఐదేండ్లలో లక్ష మంది మహిళా కోటీశ్వరులను తయారు చేయడానికి ప్రభుత్వ చేయూతనిస్తుందన్నారు. స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు, నైపుణ్యాభివృద్ధి అందజేస్తున్నామని తెలిపారు. దేశంలోనే మొదటిసారిగా రాష్ట్రం ఆధ్వర్యంలో మహిళా ఎంటర్‌ప్రెన్యూర్‌ల కోసం తొలి ఇంక్యుబేటర్ హబ్‌ను ఏర్పాటు చేశామన్నారు. మహిళల నేతృత్వంలోని వ్యాపారాలకు టీ-ఐడీఈఏ ప్రత్యేక ప్రోత్సాహాలు అందిస్తున్నట్టు తెలిపారు. పాడి, వస్త్రాలు, ఆహార ప్రాసెసింగ్ వంటి రంగాలకు మద్దతిస్తున్నట్టు చెప్పారు. ఐటీ, సౌరశక్తి, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో మహిళలను ప్రోత్సహిస్తున్న తీరును వివరించారు.

భానుడి భగభగే

- ఈ నెల రెండో వారం నుంచి పెరుగుదల • ఐఎండీ హీట్ వార్నింగ్
- అసాధారణంగా పెరగనున్న ఉష్ణోగ్రతలు • పలు రాష్ట్రాల్లో 40 డిగ్రీలను దాటే అవకాశం
- గోధుమ పంటపై ప్రభావం • అధిక టెంపరేచర్‌తో దిగుబడి తగ్గే ఛాన్స్



న్యూఢిల్లీ : మార్చిలో భానుడు తన ప్రతాపాన్ని చూపనున్నాడు. సాధారణానికి మించి అధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశాలున్నాయి. దీంతో ఈ నెల అత్యంత హీట్ 'మార్చి'గా నిలవనున్నది. ఈనెలలో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెంటీగ్రేడుకు చేరే అవకాశమున్నది. కొన్ని రాష్ట్రాల్లోనైతే దానికి మించి నమోదయ్యే పరిస్థితులున్నాయి. భారత వాతావరణ సంస్థ(ఐఎండీ) ఈ మేరకు హెచ్చరికలు జారీ చేసింది. ఈ ఉష్ణోగ్రత ప్రభావం గోధుమ పండించే ప్రాంతాలపై తీవ్రంగా పడనున్నది. అక్కడ ఉష్ణోత్రలు మరింతగా పెరగొచ్చని ఐఎండీ అధికారుల అంచనా.

అక్కడ సాధారణం కంటే 6 డిగ్రీలు ఎక్కువే..!

మార్చి రెండోవారం నుంచి ఉష్ణోగ్రతలు పెరగొచ్చని అంచనా. ఈనెల ముగిసేనాటికి అనేక రాష్ట్రాలలో గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెంటీగ్రేడ్‌కు మించి నమోదయ్యే అవకాశాలున్నాయని అధికారి చెప్పారు.

మధ్య, ఉత్తర భారత్‌లోని గోధుమను పండించే ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఆరు డిగ్రీలు పెరగొచ్చని మరొక అధికారి వివరించారు. "మార్చి నెల గోధుమ, శనగ, రాప్‌సీడ్ పంటలకు అనుకూలంగా ఉండదు. పంటలు వేడి ఒత్తిడిని ఎదుర్కొనే అవకాశమున్నది" అని తెలిపారు. గోధుమ, శనగ, రాప్‌సీడ్ వంటి శీతాకాల పంటల సరైన పెరుగుదలకు తక్కువ ఉష్ణోగ్రతలు అవసరం. కానీ, మార్చి నెలలో ఐఎండీ హీట్ వార్నింగ్‌తో ఈ పంటల దిగుబడి తగ్గే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. 2022లోనూ ఇవే పరిస్థితులు ఎదురయ్యాయి. ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఉష్ణోగ్రతలు పెరగటంతో గోధుమ దిగుబడి తగ్గింది. దీంతో ఎగుమతులపై భారత్ నిషేధం విధించాల్సిన పరిస్థితు ఏర్పడ్డాయి.

'గోధుమ దిగుబడికి తీవ్రమైన ముప్పు'



మార్చిలో నమోదయ్యే అధిక ఉష్ణోత్రలు గోధుమ దిగుబడికి తీవ్రమైన ముప్పును కలిగిస్తాయని వాతావరణ శాఖకు చెందిన ఇద్దరు అధికారులు హెచ్చరించారు. ప్రపంచంలో రెండో అతిపెద్ద గోధుమ ఉత్పత్తిదారుగా ఉన్న భారత్‌లో గతమూడేండ్లుగా పంట దిగుబడి పేలవంగా ఉన్నది. దీంతో దేశంలో గోధుమ కొరతను పూడ్చటానికి భారత్ ఇతర దేశాలపై ఆధారపడా ల్సి వస్తున్నది. ఇందుకు అధిక మొత్తంలో ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే, దీనిని నుంచి బయటపడటానికి ఈ ఏడాది పంట దిగుబడి పైనే భారత్ ఆశలు పెట్టుకున్నది. కానీ, అధిక ఉష్ణోగ్రతలపై ఐఎండీ హెచ్చరికలు ఇప్పుడు ఆందోళనను కలిగిస్తున్నాయి. "ఈ ఏడాది మార్చి అసాధా రణ వేడి నెలగా ఉండబోతున్నది. ఈనెలలో ఎక్కువ భాగం కనిష్ఠ, గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయి" అని ఐఎండీకి చెందిన సీనియర్ అధికారి ఒకరు తెలిపారు.

వర్సిటీల స్వయంప్రతిపత్తిని కాలరాస్తున్న యూజీసీ



- పరిధికి మించి రాజకీయ ప్రేరేపిత జోక్యం
- ఆర్థిక బాధ్యతల నుంచి తప్పుకోవడం ఉన్నత విద్యకు మరణశిక్ష లాంటిది : విద్యా కమిషన్ తీర్మానం
- సంతకం చేసిన పలువురు విద్యావేత్తలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తిని, వాటి హక్కులను యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) కాలరాస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదని పలువురు విద్యావేత్తలు, ప్రొఫెసర్లు, మేధావులు అభిప్రాయపడ్డారు. ఇటీవల తెలంగాణ విద్యాకమిషన్ ఆధ్వర్యంలో యూజీసీ ముసాయిదా మార్గదర్శకాలపై సెమినార్‌ను నిర్వహించింది. అందులో చేసిన తీర్మానాన్ని శుక్రవారం విడుదల చేసింది. ఎమ్మెల్సీ కోదండరామ్, ప్రొఫెసర్లు తిరుపతిరావు, మురళి మనోహర్, రమామెల్కోటే, డి నరసింహరెడ్డి, పద్మజషా, కె లక్ష్మినారాయణ, ముత్యంరెడ్డి, విద్యాకమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళి, సభ్యులు పిఎల్ విశ్వేశ్వరరావు, చారకొండ వెంకటేశ్, జ్యోత్స్న శివారెడ్డి, జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి, జి హరగోపాల్, సులేమాన్ సిద్దిఖీ, శాంతాసిన్హా, ఎస్ సత్యనారాయణ తదితరులు తీర్మానంపై సంతకం చేశారు. విశ్వవిద్యాలయాలు, సిబ్బంది నియామకం, పదోన్నతి కోసం కనీస ప్రమాణాలు ఉన్నత విద్యలో ఉండడం కోసం యూజీసీ ముసాయిదా మార్గదర్శకాలను సిద్ధం చేసిందని తెలిపారు. యూజీసీ ఉన్నత విద్యలో విద్య, పరిశోధన, ఆవిష్కరణలకు మద్దతు ఇచ్చే గ్రాంట్ల సంస్థ అని తెలిపారు. ఉన్నత విద్యాసంస్థలకు కనీస ప్రమాణాలను నిర్ణయించే విధులతోపాటు ఇటీవలి కాలంలో రాజకీయ ప్రేరేపిత జోక్యాలతో దాని పరిధికి మించి పాలనా నిర్మాణాల్లోకి మరింత చొరబడిందని విమర్శించారు. ఇదే సమయంలో గ్రాంట్ ఇవ్వడం వంటి విధులను తీవ్రంగా తగ్గించిందని స్పష్టం చేశారు. ఇది ప్రముఖ ఉన్నత విద్య/పరిశోధన సంస్థలను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుందని తెలిపారు. వర్సిటీల వీసీల నియామకం కోసం సెర్చ్ కమ్ సెలెక్షన్ కమిటీని ఏర్పాటు చేసే అధికారాన్ని రాష్ట్రాల గవర్నర్లకు అప్పగించడం అత్యంత వివాదాస్పద ప్రతిపాదన అని విమర్శించారు. వారు కేంద్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు రాజ్యాంగంలోని సమాఖ్య నిర్మాణం కింద దేశంలోని అన్ని రాష్ట్రాలూ వాటి స్వంత చట్టాలను కలిగి ఉన్నాయని వివరించారు. వాటి ఆధారంగా రాష్ట్ర వర్సిటీలు నిర్వహించబడతాయని తెలిపారు. వర్సిటీలు స్వయంప్రతిపత్తిని కలిగి ఉన్నాయని పేర్కొన్నారు. గవర్నర్లకు వీసీలను నియమించే అధికారాన్ని అప్పగించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర గణనీయంగా తగ్గుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సమాఖ్యవాదం అనే భావనపైనే యూజీసీ దాడి చేస్తున్నదని విమర్శించారు. ఈ నిర్ణయం వ్యవస్థను కేంద్రీకరిస్తుందని తెలిపారు. గవర్నర్లు స్వయంగా వీసీలను ఎంపిక చేస్తారని పేర్కొన్నారు. వారి అధ్యక్షతన అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఎంపిక కమిటీల్లో గవర్నర్ మరో విద్యానామినీగా కలిగి ఉంటారని వివరించారు. తమిళనాడు, కేరళ వంటి అనేక రాష్ట్రాలు ఇప్పటికే యూజీసీ ప్రతిపాదిత మార్గదర్శకాలపై ప్రజాభిప్రాయాన్ని తీసుకుని అభ్యంతరాలను లేవనెత్తుతూ సంబంధిత అసెంబ్లీల్లో తీర్మానాలను ఆమోదించాయని గుర్తు చేశారు. వర్సిటీల స్వయంప్రతిపత్తిని క్షీణింపజేసే విధాన పాలనను అమలు చేస్తూ ఆర్థిక బాధ్యతల నుంచి యూజీసీ తప్పుకోవడం లాంటి చర్యలు ఉన్నత విద్యావ్యవస్థను మరణశిక్ష లాంటిదని తెలిపారు.

ప్రజాభద్రతలో పోలీసు జాగిలాలు

- ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్‌రెడ్డి



నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

శాంతి భద్రతల పరిరక్షణ, నేరస్థులను పట్టుకోవటంలో పోలీసు జాగిలాలు చూపిస్తున్న ప్రతిభ ప్రశంసనీయమైనదనీ, ఇవి ప్రజాభద్రతకు పూచీగా నిలుస్తున్నాయని రాష్ట్ర ఇంటెలిజెన్స్ చీఫ్ డీజీపీ శివధర్‌రెడ్డి మెచ్చుకున్నారు. మొయినాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ ఇంటెలిజెన్స్ ట్రెనింగ్ అకాడమీ (ఐఐటీఏ) అకాడమీలో శుక్రవారం జరిగిన పోలీసు జాగిలాలు, హ్యాండ్లర్స్(జాగిలాల నిర్వాహకులు)ల శిక్షణానంతర ముగింపు కవాతుకు శివధర్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. మారుతున్న సమాజంలో నేరాల రూపురేఖలు కూడా విపరీత పోకడలకు దారి తీస్తున్నాయనీ, వీటిని అరికట్టటంలో పోలీసులతో పాటు జాగిలాల పాత్ర కూడా కీలకంగా మారిందని ఆయన అన్నారు. పాతకాలపు శిక్షణారీతిలతో పాటు ఆధునిక శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంతో జాగిలాలకు ట్రెనింగ్ ఇవ్వటం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంతో పాటు తెలంగాణ, ఆంధ్ర రైల్వే పోలీసు శాఖలు గోవా, త్రిపుర రాష్ట్రాలకు చెందిన పోలీసు జాగిలాలు కూడా ఇక్కడ శిక్షణలో పాల్గొనటం సంతోషకరమన్నారు. జాగిలాలతో పాటు వాటి నిర్వాహకులైన హ్యాండ్లర్స్ పాత్ర కూడా నేరాలను నిరోధించటంలో కీలకంగా మారుతున్నదని ఆయన చెప్పారు.

అకాడమీ ప్రిన్సిపాల్ అరవింద్‌రావు మాట్లాడుతూ.. గత తొమ్మిది నెలల పాటు 72 జాగిలాలు, 101 మంది హ్యాండ్లర్స్‌కు నేర పరిశోధనలో అన్ని రకాలుగా శిక్షణనివ్వటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పోలీసు జాగిలాలు నిర్వహించిన పరేడ్ ఆకర్షణీయంగా సాగింది. ఈ సందర్భంగా పోలీసు జాగిలాలు తాము తొమ్మిది నెలల పాటు నేర్చుకున్న వివిధ రకాల శిక్షణలపై చేసిన ప్రదర్శనలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా, బాంబులను వెతకటం, మందుపాతరలను పసిగట్టటం, మాదక పదార్థాలను గుర్తించటం, నేరస్థులను గుర్తించటం, మంకీ వాక్, క్రాక్‌వాక్ తదితర విన్యాసాలు ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి పలువురు సీనియర్ ఐపీఎస్ అధికారులు హాజరయ్యారు.

ఇంటర్ పరీక్షలను పటిష్టంగా జరపాలి

- ముందస్తు ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్లు, ఎస్పీలకు సీఎస్ శాంతికుమారి ఆదేశం
- 9.96 లక్షల మంది విద్యార్థుల దరఖాస్తు
- 1,532 పరీక్షా కేంద్రాల ఏర్పాటు : ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఈనెల ఐదో తేదీ నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలను పటిష్టంగా జరపాలని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతికుమారి ఆదేశించారు. ఈనెల 25 వరకు జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణపై ఆమె శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు ,కమిషనర్ ఆఫ్ పోలీసులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య, మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్, ఇంటర్ బోర్డు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాంతికుమారి మాట్లాడుతూ ఈనెల ఐదు నుంచి ప్రారంభమయ్యే ఇంటర్ వార్షిక పరీక్షలకు అన్ని ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రతను పటిష్టం చేయాలని ఆయా జిల్లాల కలెక్టర్లు, హైదరాబాద్ పోలీస్ కమిషనర్లను కోరారు. ప్రశ్నాపత్రాలను ఆయా స్ట్రాంగ్ రూమ్‌ల్లో నుంచి పోలీస్ స్టేషన్‌లోకి తరలించే ముందు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. రిసెప్షన్ సెంటర్లలో పటిష్టమైన బందోబస్తు ఉండాలని కోరారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో 144 సెక్షన్‌ని విధించాలని అన్నారు. విద్యార్థులు, పరీక్షా సిబ్బంది ఎటువంటి ఎలక్ట్రిక్ గ్యాడ్జెట్లను పరీక్షా కేంద్రాల్లోపలికి అనుమతించకుండా తనిఖీలు చేసి, పటిష్టమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిరాక్స్ సెంటర్లను మూసివేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరేందుకు టీజీఎస్ఆర్టీసీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైద్య శాఖ ద్వారా ఓఆర్ఎస్ అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వికలాంగులకు, అంధ విద్యార్థులకు స్క్రైబ్‌ను ఏర్పాటు చేయాలన్నారు.

ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 9,96,971 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యేందుకు దరఖాస్తు చేశారని చెప్పారు. 1,532 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పరీక్షలను ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తామని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,532 చీఫ్ సూపరింటెండెంట్లను, 1,532 డిపార్ట్‌మెంటల్ అధికారులను, 29,992 మంది ఇన్విజిలేటర్లను, 75 మంది ఫ్లయింగ్ స్క్వాడ్‌లను, వంద మంది సిట్టింగ్ స్క్వాడ్‌లను నియమించామని చెప్పారు. జిల్లా పరీక్షల కమిటీ, హై పవర్ కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు. అనంతరం జిల్లాల వారీగా ఇంటర్ పరీక్షల నిర్వహణపై తీసుకున్న చర్యల గురించి జిల్లా కలెక్టర్లు వివరించారు.



ఇండ్లను కూల్చబోం..

- ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదు : చెరువులను సందర్శించిన హైడ్రా కమిషనర్
- పునరుద్ధరణ పనులపై క్షేత్ర స్థాయిలో పరిశీలన

నవతెలంగాణ-సిటీబ్యూరో/ ఉప్పల్/కూకట్‌పల్లి

హైదరాబాద్ నగరంలో చెరువుల పరిరక్షణ, పునరుద్ధరణ, సుందరీకరణ పనుల్లో ఎక్కడా నివాసాలను తొలగించబోమని, ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. హైడ్రా ఆరు చెరువులను అభివృద్ధి చేస్తోంది. ఇందులో భాగంగా హైడ్రా కమిషనర్ శుక్రవారం క్షేత్ర స్థాయిలో ఆరు చెరువులను పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి చెరువుల పునరుద్ధరణ పనులకు సహకరించాలని కోరారు. చెరువుల పునరుద్ధరణ, సుందరీకరణ పనులకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతనిస్తున్నదని వారికి వివరించారు. ఈ బాధ్యతను హైడ్రాకు రాష్ట్ర ప్రభుత్వం అప్పగించిందని, అందుకు మిగతా ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో ముందుకెళ్తున్నామని తెలిపారు. స్థానికుల నుంచి మంచి సహకారం అందడం ఆనందించదగ్గ విషయమని, త్వరలోనే చెరువుల్లో జీవకళను అందరూ చూస్తారని భరోసా కల్పించారు. చెరువుల బఫర్ జోన్లలో ఇంటి స్థలాలు కోల్పోయిన వారికి ప్రభుత్వం టీడీఆర్ కింద సహాయం అందిస్తుందని చెప్పారు. ఇప్పటికే నివాసాలున్న ఇండ్లను కూల్చబోమన్నారు. చెరువుల పునరుద్ధరణ, సుందరీకరణతో ఆయా ప్రాంతాలకు ప్రాధాన్యత పెరుగుతుందని చెప్పారు. హైదరాబాద్ నగరంలో చెరువుల పునరుద్ధరణ, సుందరీకరణపై హైడ్రా దృష్టి సారించింది. దాదాపు రూ. 58.50 కోట్లతో సున్నం చెరువు, తమ్మిడికుంట, కూకట్‌పల్లి నల్లచెరువు, ఉప్పల్ నల్లచెరువు, రాజేంద్రనగర్‌లోని భమ్రుఖ్ ఉద్దీన్ దౌలా చెరువు, బతుకమ్మ కుంటను మొదటి విడతగా అభివృద్ధి చేస్తోంది. ప్రస్తుతం ఈ చెరువులలో డీ వాటరింగ్ పనులను చేపట్టింది. ముందుగా వ్యర్థ జలాలను బయటకు తీసి, డ్రై చేస్తున్నారు. వచ్చే జూన్ నాటికి ఈ చెరువుల పునరుద్ధరణ, సుందరీకరణ పనులు పూర్తి చేయాలన్న లక్ష్యంతో హైడ్రా ముందుకెళ్తోంది. నగరంలో చెరువుల పునరుద్ధరణ, సుందరీకరణ పనులకు సంబంధించి విమోస్ టెక్నోక్రాట్స్ రూపొందించిన డీపీఆర్ (డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు), కాన్సెప్ట్‌లను పరిశీలించి పనుల పురోగతిని సమీక్షించారు.

అంతులేని నిర్లక్ష్యం

ఉత్తరాఖండ్ ఘటనపై సీఐటీయూ విమర్శ

న్యూఢిల్లీ : ఉత్తరాఖండ్‌లో ఆకస్మిక హిమపాతంలో 57 మంది కార్మికులు చిక్కుపోయిన ప్రమాదానికి అంతులేని నిర్లక్ష్యమే కారణమని సీఐటీయూ విమర్శించింది. ప్రమాదరక పరిస్థితుల్లో పనిచేస్తున్న కార్మికుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి భద్రతా ఏర్పాట్లు చేయలేదని పేర్కొంది. చిక్కుకుని పోయిన రక్షణ కార్మికుల కోసం వేగంగా సహాయక చర్యలు పూర్తి చేయాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు సీఐటీయూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. హిమపాతం సంభవించిన ప్రాంతానికి రక్షణ దళాలు కూడా చేరుకోలేకపోతున్నాయనే వార్త కార్మికులు ఎలాంటి కష్టతరమైన భౌగోళిక పరిస్థితుల్లో పనిచేస్తున్నారనే దుస్థితిని వెల్లడిస్తుందని ప్రకటనలో సీఐటీయూ పేర్కొంది. సరిహద్దుల్లో రోడ్డు నిర్మాణాన్ని చేపట్టిన కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ ఈ కాంట్రాక్టు కార్మికులను పనిలో పెట్టడం, రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా లేకపోవడం, సిగ్గులేకుండా ఉదాసీనంగా వ్యవహరించడం, 24 గంటల్లో ఆకస్మిక హిమపాతం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినా ఎలాంటి నివారణ ఏర్పాట్లు, సంసిద్ధత లేకుండా కార్మికులను పనిలోకి దింపడం వంటి చర్యలు కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్న పూర్తి నిర్లక్ష్యాన్ని సూచిస్తుందని సీఐటీయూ విమర్శించింది. ఈ ఏడాది మొత్తం కొండచరియలు విరిగిపడ్డం, ఆకస్మిక హిమపాతం కురుస్తుందనే హెచ్చరికల నేపథ్యంలో కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో పెట్టడంతో పాటు జరిమానా విధించాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. బిఆర్ఒ నిర్మాణ పనుల్లో భాగమైన వలస కార్మికులు అవసరమైన భద్రత, ఆరోగ్యం, రవాణా, నివాసం వంటి సౌకర్యాలు లేకుండా పని చేస్తున్నారని, ఈ ఘటనలో కమ్యూనికేషన్ సౌకర్యాలు కూడా లేకపోవడం సహాయక కార్యక్రమాలకు కూడా అడ్డంకిగా మారాయని సీఐటీయూ ఆందోళన వ్యక్తం చేసింది.

అగ్రరాజ్యాన్ని కుదిపేస్తున్న సెక్స్ కుంభకోణం !

ఇంటెలిజెన్స్ సంస్థలో ప్రకంపనలు

వాషింగ్టన్ : అగ్ర రాజ్యాన్ని మరో సెక్స్ కుంభకోణం కుదిపేస్తోంది. దీంతో ట్రంప్ ప్రభుత్వంలో, పాలక పార్టీలో ప్రకంపనలు తలెత్తే అవకాశం కనిపిస్తోంది. ఎన్ఎస్ఏ (నేషనల్ సెక్యూరిటీ ఏజెన్సీ)కి చెందిన ఇంటెలిజెన్స్ సిబ్బంది తమ సంస్థకు చెందిన ఇంటెలింకె అనే మెసేజింగ్ యాప్‌ను ఉపయోగించుకుని అందులో చాట్ రూమ్‌ను ఏర్పాటు చేసుకున్నారని ఆరోపణలు వచ్చాయి. ఆ చాట్‌రూమ్‌లో వారందరూ లింగ మార్పిడి విధానాలు, విచ్చలవిడి లైంగిక సంబంధాల గురించి మాట్లాడుకున్నారని తెలుస్తోంది. దీనిపై అమెరికా జాతీయ ఇంటెలిజెన్స్ సంస్థ డైరెక్టర్ తులసీ గబ్బార్డ్ ఓ ఉత్తర్వును జారీ చేశారు. ఈ చాట్ రూమ్‌లో పాల్గొని అసభ్యకరమైన, అభ్యంతరకరమైన, లైంగిక దోపిడీలకు సంబంధించి చర్చలు జరిపిన, సందేశాలు పంపిన వారిని నిఘా వర్గాలు గుర్తించాయని తెలిపారు. వారికి సంబంధించి ఒక మెమోను కూడా జారీ చేసినట్లు ఆమె ఎక్స్ పోస్టులో ధృవీకరించారు.

అసలేమిటి ఈ కుంభకోణం ?

ఎన్ఎస్ఏకి చెందిన ఇంటెలింక్ మెసేజింగ్ యాప్‌లోని చాట్ లాగ్‌లను మన్‌హటన్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌కి చెందిన పరిశోధకులు సంపాదించారు. ఈ రికార్డులను పరిశీలించినట్లైతే అనేక నిఘా సంస్థలకు చెందిన సిబ్బంది ఏదో ఒక రీతిలో అనైతిక ప్రవర్తనకు పాల్పడ్డారని తెలుస్తోందని ఎన్ఎస్ఏ వర్గాలు తెలిపాయి.

'హయత్ నగర్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి'



నవతెలంగాణ-హయత్‌నగర్

విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా హయత్ నగర్‌లో ఉన్న వర్డ్ అండ్ డీడ్ పాఠశాల ముందు ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని వార్డ్ అండ్ డీడ్ సీఈవో ఏలినేజర్, స్టాఫ్ కోరారు. ఈ మేరకు శుక్రవారం టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి, గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వారు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో వార్డ్ అండ్ డీడ్ సీఈవో ఏలినేజర్, స్టాఫ్ వెంకటరమణ, ఆనంద్, హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్నగొని రవీందర్ గౌడ్, మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

మూగజీవాల దాహాన్ని తీర్చుదాం : కొప్పుల

నవతెలంగాణ-హయత్‌నగర్



వేసవికాలం దృశ్య మూగజీవాల దాహాన్ని తీర్చుదామని, ప్రతి ఒక్కరూ ఇంటి బయట మూగజీవాల కోసం నీళ్లను ఏర్పాటు చేయాలని మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం జీహెచ్ఎంసీ, వెటర్నరీ సిబ్బందితో కలిసి కాస్మోపాలిటన్ కాలనీలో వారి ఇంటి బయట మూగజీవాల కోసం నీళ్లను ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం వివిధ కాలనీలలో ఉన్న వారందరూ ఇంటి బయటి వాకిలిని పైపులతో కడగకుండా ఒక బకెట్ నీళ్లతో చల్లుకోవాలని సూచించారు. ఇతర అవసరాలకు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని నీళ్లను వృధా చేయొద్దని కోరారు. ప్రతి ఒక్కరీ ఇంటి బయట నీళ్లను బకెట్లలో, టబ్‌లలో, పెద్ద బాటిల్స్‌ని కట్ చేసి వాటిని నీళ్లతో నింపి పెట్టాలని కోరారు.

ప్రజాభివృద్ధి కోసం పనిచేసేది కమ్యూనిస్టులే



- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మహ్మద్ అబ్బాస్

నవతెలంగాణ -చంపాపేట్

దేశంలో హిందూత్వ శక్తులను ఎదిరించి.. ప్రజాభివృద్ధి కోసం పనిచేసేది, ప్రజల సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులే అని సీపీఐ(ఎం) పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మహ్మద్ అబ్బాస్ అన్నారు. సీపీఐ(ఎం) హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ ప్లీనరీ సమావేశాన్ని ఐఎస్‌సదన్ క్రాస్ రోడ్ సంతోష్ నగర్‌లోని అలంక మీరిభవన్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ నాయకత్వంలో నడుస్తున్న ఎన్.డి.ఏ కూటమి హిందూత్వ అరాచక శక్తులను ఎంకరేజ్ చేస్తుందని ఆరోపించారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న ఎన్.డి.ఏ కూటమి కులం, మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలను పెంచుతోందని విమర్శించారు. కింది నుంచి పై వరకు, పై నుంచి కింది వరకు ప్రతి సంస్థలో, ప్రభుత్వ శాఖల్లో ఆర్ఎస్ఎస్ అనుచరులను చొప్పించి.. ప్రస్తుత రాజ్యాంగాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఒకవైపు ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేటు పెట్టుబడిదారులకు అప్పనంగా కట్టబెడుతూ నిరుద్యోగ సమస్యను పెంచుతోందని, మరోవైపు నిత్యవసర సరకుల ధరలను పెంచుతూ ప్రజలను ఆకలితో అలమటించేలా వ్యవహరిస్తోందని విమర్శించారు.

భారతదేశం బాగా అభివృద్ధి చెందుతోందని చెప్తూ.. దేశ ఆర్థిక వ్యవస్థ అంతా కేవలం టాటా, బిర్లా, ఆదాని, అంబానీల చేతుల్లో ఇరికించారని మండిపడ్డారు. ప్రభుత్వ విధానాలు ఇలా ఉండగా.. ప్రజల కష్టాలకు, పేదరికానికి, వివిధ సమస్యలకు కారణం పాపాలు పెరుగిపోవడమేనని అనడం విడ్డూరమన్నారు. పాపాలు తొలగిపోవాలంటే యాత్రలు, జాతరలు, కుంభమేళాలు పురస్కారాలు నిర్వహించడమే మార్గం అన్నట్టు వ్యవహరించడం దుర్మార్గమన్నారు. కుంభమేళాలో అనేక అరాచకాలు జరిగాయని, అక్కడి నీరు పూర్తిగా కలుషితమైందని శాస్త్రజ్ఞులు చెబుతుంటే.. ఆ నీళ్ల తాగొచ్చని, అది పవిత్రమైన నీళ్లని స్వయంగా ఉత్తరప్రదేశ్ మంత్రులు, కేంద్ర మంత్రులు చెప్పడం అవివేకం అని అన్నారు. మరోవైపు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై విద్వేషపూరిత వాఖ్యాలు చేయడం సామాజిక విద్వేషమేనని అన్నారు. ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కాగానే అసెంబ్లీ నుంచి అంబేద్కర్ చిత్రపటాన్ని తొలగించి.. మోడీ చిత్రపటాన్ని ఆవిష్కరించడం భారతీయ సమాజానికి సిగ్గుచేటని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో లౌకిక వ్యవస్థను కాపాడుతూ విద్య, వైద్యం, ఉద్యోగం, సమస్యల పరిష్కారం కోసం పనిచేయకుండా ఏ దేశం అభివృద్ధి చెందదని చరిత్ర చెబుతుందని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ, సామాజిక వ్యవస్థ, రాజకీయ వ్యవస్థ సరైనటువంటి దారిలో ఉండాలంటే కార్మికులు, కర్షకులు, సమస్త ప్రజానీకం ఐక్యమై ఉధృతమైన పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని పిలుపు నిచ్చారు. సీపీఐ(ఎం) పార్టీ హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి. విఠల్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి. నాగేశ్వర్, ఎల్. కోటయ్య, ఎం.మీనా, ఎం. శ్రావణ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ సత్తార్, ఎస్. కిషన్, కే. జంగయ్య, పి. శశికళ, ఎ.కృష్ణ, రామ్ కుమార్, మహేష్ దుర్గే, పి.దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

పలు చోట్ల ఘనంగా సైన్స్ డే వేడుకలు

- విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించాలి
- సైన్స్, సాంకేతిక అభివృద్ధితోనే భావితరాలకు ఉజ్వల భవిష్యత్తు



నవతెలంగాణ-బడంగ్‌పేట్

నేటి సమాజంలో విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించి, తమ ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని ఇండియన్ మిసైల్ సైంటిస్టు, మాజీ డియర్ డీఎల్ డైరెక్టర్ చీఫ్ కంట్రోలర్ మాజీ డిఆర్ డిఎల్ డైరెక్టర్ పద్మశ్రీ గ్రహీత డాక్టర్ ప్రహ్లాద రామారావు అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్ గుల్‌లోని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాల యంవీయస్సార్‌లో శుక్రవారం జాతీయ సైన్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సైన్సెస్ అండ్ హ్యుమానిటీస్ డిపార్ట్మెంట్ హెచ్‌ఓడి ప్రొ.ఏ.ఆర్.సుబ్రమణ్యం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రహ్లాద రామారావు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక అభివృద్ధితోనే ఉపాధి అవకాశాలు పెరిగాయని, పరిశోధనల ద్వారా ఇంకా వివిధ రంగాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. 2047 వరకు ఇండియా శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రపంచంలోనే మొదటి స్థానాన్ని చేరుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మెన్, పీవీఆర్ కశ్యప్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయా గుంటూరు, సీనియర్ డీన్ ప్రొ. వర్ధని చుండూరు, డీన్‌లు ప్రొ. వేణుగోపాల్ రావు, ప్రొ. ప్రసన్నకుమార్, హెచ్‌ఓడీలు, ప్రొఫెసర్లు, టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్, పీఆర్‌ఓ జానయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చంపాపేట్



చంపాపేట్ డివిజన్ కర్మన్‌ఘాట్ పరిధిలోని శ్రీచైతన్య పాఠశాలలో సైన్స్ డే (విజ్ఞాన ప్రదర్శ)ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు రకాల ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో రమేష్ (టెక్నికల్ ఆఫీసర్), ఏ.జి.ఎం. సతీష్, ఆర్. ఇ రవీందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఫణి మాధవి, ఉప ప్రధానోపాధ్యాయులు సుందర్ సింగ్, డీన్ సతీష్, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-తుర్కయంజాల్

సైన్స్ ద్వారా విద్యార్థులు కొత్త ప్రయోగాలు చేస్తూ చదువులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని శాస్త్రవేత్త డాక్టర్ లింగయ్య సూచించారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని తుర్కయంజాల్ మున్సిపాలిటీ రాగన్నగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సైన్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఐసిటీకి చెందిన శాస్త్రవేత్త డాక్టర్ లింగయ్య హాజరై మాట్లాడారు. భవిష్యత్‌లో సైన్సు ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సైన్స్ పట్ల ఆలోచింపచేసే విధంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సి. వరలక్ష్మి, సీనియర్ ఉపాధ్యాయులు యాదయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో



లిటిల్ ఏంజెల్స్ స్కూల్లో సైన్స్ డే ఘనంగా నిర్వహించినట్టు స్కూల్ డైరెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివి రామన్ భౌతిక శాస్త్ర పరిశోధనలను మలుపు



తిప్పిన రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్నారని తెలిపారు. సివి రామన్‌ను నోబెల్ అవార్డు వరించిందని, ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం ప్రతిఏటా ఫిబ్రవరి 28 సైన్స్ డే గా నిర్వహిస్తున్నారని తెలిపారు. తర్వాత ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్ విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీసి వారిని ప్రోత్సహించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం ప్రతిభను కనబరిచిన విద్యార్థులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజ్ గౌడ్, హయత్ నగర్ ఎంఈఓ శ్రీనివాస్, హయత్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు రవీందర్ రెడ్డి, స్కూల్ డైరెక్టర్లు డాక్టర్ స్నేహ, డాటా స్వప్న, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- సిటీబ్యూరో

వనస్థలిపురం శ్రీ ఆదిత్య ఐఐటీ కాన్సెప్ట్ స్కూల్లో సైన్స్ ఫెయిర్‌ను ఘనంగా నిర్వహించినట్టు స్కూల్ చైర్మెన్ డాక్టర్ కెఎస్‌వి సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాలనీ



ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీలు మల్రెడ్డి యాదిరెడ్డి, కంచి కృష్ణమోహన్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఎన్జీఆర్ఐ చీఫ్ సైంటిస్ట్ ప్రొఫెసర్ పీవీ సుందర్ రాజు



ప్రారంభించినట్టు తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తే, వారు ఉన్నత శిఖరాలను అదిరోహిస్తారని తెలిపారు. స్కూల్ చైర్మెన్ ఫ్యూచర్ ఇంవేటర్స్ ఎక్స్పో 2025 పేరిట విద్యార్థులు ప్రదర్శించిన కిడ్నీల పని తీరు, ఆర్టిఫి



షియల్ ఇంటె లిజెన్స్ రోబోట్ గ్రహ శకలాలు, బుజ్జి కార్, వ్యవసాయ ఉత్పత్తులు మొదలగునవి విశేషంగా అలరించాయని, భవిష్యత్‌లో శాస్త్రవేత్తలుగా విద్యార్థులు రాణించగలరని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఫెయిర్ కో ఆర్డినేటర్ మమత, ప్రిన్సిపాల్ సరిత, ఉపాధ్యాయులు, వివిధ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బడంగ్‌పేట్

పాఠశాల దశ నుండే విద్యార్థులు విద్యతో పాటు శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించి.. ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని జల్‌పల్లి మున్సిపల్ శ్రీరాం కాలనీ మాజీ కార్పొరేటర్ పల్లపు శంకర్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న శ్రీరాం కాలనీలోని విద్యా భారతి ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కే. లక్ష్మీనారాయణ, శ్రీధర్ గౌడ్, జల్‌పల్లి బీజేపీ అధ్యక్షులు కపిల్ గౌడ్,



స్కూల్ చైర్మెన్, ప్రిన్సిపల్ పల్లపు భీమ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే-ఐజేయూ సభ్యత్వ నమోదు ప్రారంభం



- త్వరలో జిల్లా మహాసభలు
- యూనియన్ రాష్ట్ర కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి

నవతెలంగాణ-ఎల్బీనగర్

రంగారెడ్డి జిల్లాలో టీయూడబ్ల్యూజే -ఐజేయూ బలోపేతం చేసేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. జిల్లా యూనియన్ కార్యవర్గ సమావేశం తొర్రూర్‌లోని శ్రీరస్తు బ్యాంకెట్ హాల్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మార్చి 3 వరకు జిల్లాలో యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టిన తర్వాత జిల్లా మహాసభలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ మహాసభల సందర్భంగా జిల్లాలో 25 ఏండ్లు పూర్తి చేసుకున్న జర్నలిస్టులకు ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని కోరారు. ఆయా నియోజకవర్గాలకు జిల్లా కమిటీ బాధ్యులు, ఆయా ప్రెస్ క్లబ్‌ల అధ్యక్షులు ఇంచార్జిలుగా వ్యవహరిస్తారని తెలిపారు. జిల్లా బాధ్యులు సమిష్టిగా కృషి చేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో యునియాన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, మాఫీసిల్ జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా జాయింట్ సెక్రెటరీ సూరపల్లి మధుసూదన్, జాతీయ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సలీమ్ పాషా, మేకల సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు కటకం సుభాష్, ప్రసాద్, సంయుక్త కార్యదర్శులు జగన్‌గౌడ్, రాజేష్, కోశాధికారి సంరెడ్డి శశిపాల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు పాండు, వెగ్గలం శ్యామ్, బద్దుల మల్లేష్ యాదవ్, దర్శనం జంగయ్య, ఆర్. శేఖర్, ఆవంచ సురేందర్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ -నాగోల్



ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని నాగోల్ డివిజన్‌లో ఉన్న రాక్ టౌన్ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి, కాలనీ అభివృద్ధి కోసం తగిన నిధులను మంజూరు చేయాలని రాక్ టౌన్ కాలనీ సంక్షేమ సంఘం కోరింది. ఈ మేరకు శుక్రవారం రాక్ టౌన్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాక్ టౌన్ కాలనీ సంక్షేమ సంఘం వారు మాట్లాడుతూ కాలనీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు ఇంకా ఉన్నాయని అన్నారు. వాటికి సరిపడా నిధులను మంజూరు అయ్యేలా చూడాలని ఎమ్మెల్యేని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలో రాక్ టౌన్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి, కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్ర వినోద్ రెడ్డి, కార్యదర్శి జైపాల్ రెడ్డి, సంజీవరెడ్డి, మాజీ అధ్యక్షులు రామ్ రెడ్డి, కొండల్ రెడ్డిలు, అస్మాన్ గడ్ తదితరులు ఉన్నారు.

చెత్తకు నిప్పు..

అగ్నిమాపక సిబ్బంది రాకతో తప్పిన ప్రమాదం



- ఘటనాస్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్

నవతెలంగాణ-హయత్‌నగర్

గుర్తు తెలియని వ్యక్తులు చెత్తకు నిప్పు పెట్టారు. దీంతో హయత్ నగర్ డివిజన్‌లోని శారదా నగర్‌లో ఉన్నటువంటి ఎండిపోయిన చెట్లకు, గడ్డికి నిప్పు అంటుకోవడంతో అది కాస్త పెద్దగా మారి మంటలు ఎగసిపడుతున్నాయి. సమాచారం అందుకున్న హయత్‌నగర్ అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎల్బీనగర్ శాసన సభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అక్కడికి చేరుకొని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలు బహిరంగ ప్రదేశాలలో చెత్తాచెదారానికి నిప్పంటించడం లాంటివి చేయకూడదని సూచించారు. వేసవి కాల దృష్ట్యా అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. తర్వాత అగ్ని ప్రమాదం పట్ల వెంటనే స్పందించి..మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బందిని అభినందించారు.

వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-హయత్‌నగర్

ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అబ్దుల్లాపూర్మెట్ మండలం మునగనూరు గ్రామానికి చెందిన కొరగంచి సుధీర్ కుమార్.. గత నెల 13న ఇంట్లో వాళ్లతో గొడవపడి వెళ్ళిపోయాడు. ఇప్పటికీ తిరిగి రాలేదు. గతంలో ఇంట్లో వాళ్లతో రెండు, మూడు సార్లు గొడవపడి వెళ్ళిపోయి వచ్చేవాడని, అలాగే వస్తాడని ఎదురుచూశారు. కానీ అతను ఇంటికి రాలేదు. దీంతో అతని ఆచూకి కోసం బంధువులు, చుట్టుపక్కల వారి వద్ద ఆరా తీయగా ఎలాంటి ఆచూకీ లభించకపోవడంతో హయత్ నగర్ పోలీస్ స్టేషన్‌లో అతని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వసతి గృహానికి వాటర్ ప్యూరిఫైర్ వితరణ



నవతెలంగాణ- హయత్‌నగర్

ప్రభుత్వ వసతి గృహాల్లో మెరుగైన వసతులు అందించి, పిల్లలకు సరైన పోషకాహారం అందించాలని ఎల్బీనగర్ శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మన్సూరాబాద్ డివిజన్ చిత్రసీమ కాలనీలో ఉన్న ప్రభుత్వ బీసీ బాలికల హాస్టల్‌ను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కొన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని బాలికలు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ తప్పకుండా అధికారులతో మాట్లాడి మీ యొక్క సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. దానిలో భాగంగా హాస్టల్‌కి వాటర్ ప్యూరిఫైయర్ అందజేసినట్టు తెలిపారు. ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి కానీ, మా నాయకుల దృష్టికి కానీ తీసుకొస్తే తప్పకుండా వాటిని పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. రాబోయే పరీక్షల మీద శ్రద్ధ పెట్టి మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, జగదీష్ యాదవ్, టంగుటూరి నాగరాజు, జక్కిడి రఘువీర్ రెడ్డి, సూరజ్ యస్థాని, విజయ్ భాస్కర్ రెడ్డి, జగదీష్ గౌడ్, కడమంచి ఆనంద్, హాస్టల్ సిబ్బంది రమేష్, సంధ్య, విఠల్ పాల్గొన్నారు.

'మహిళలు జాగ్రత్తలు పాటిస్తూ ముందుకెళ్లాలి'



నవతెలంగాణ-నాగోల్

మహిళలు పలు జాగ్రత్తలను పాటిస్తూ.. ఎవరికి భయపడకుండా ధైర్యంగా ముందుకెళ్లాలని పోలీస్ అధికారులు సూచించారు. రాచకొండ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం రాచకొండ ఎస్‌ఓటీ, ఎల్బీనగర్ ఇంచార్జి అడిషనల్ డీసీపీ ఎండి షాకీర్ హుసేన్ సూచనల మేరకు రాచకొండ ఏహెచ్‌టీయూ వారి ఆధ్వర్యంలో శుక్రవారం నాగోల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు.. బాల కార్మికులు, నిర్బంధ కార్మికులు, బాలికలు, మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులు, బాల్య వివాహాలు తదితర వాటిపై అవగాహనా సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ బాలికలు, మహిళలు, పిల్లలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, బలవంతపు వ్యభిచారం, వేరే దేశాలకు అమ్మేయడం, యాచన, యాంటీ ర్యాగింగ్, సైబర్ క్రైమ్స్ మరియు ప్రయాణంలో టి.సేఫ్ అప్లికేషన్, రోడ్డు భద్రత, డ్రగ్స్, ఈవ్ టీజింగ్, కొత్త చట్టాలు బిఎన్ఎస్, బిఎన్ఎస్ఎస్, బిఎస్ఏ లపైన అవగాహన కల్పించినట్టు వెల్లడించారు.

మహిళలు ఒంటరిగా ఆటోలు, బస్సులలో ప్రయాణిస్తున్నపుడు ఏదైనా అనుమానంగా అనిపిస్తే వెంటనే డయల్ 100ను సంప్రదించాలని సూచించారు. సైబర్ బెదిరింపులు, సైబర్ మోసాలకు గురి అయితే సైబర్ క్రైమ్స్ డయల్-1930, ఉమెన్ హెల్ప్ లైన్-1091, 181, చైల్డ్ హెల్ప్ లైన్-1098/112, డయల్-100 అండ్ రోడ్ సేఫ్టీ మరియు ముందు జాగ్రత్త చర్యలపై కూడా వివరించినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎన్.లక్ష్మి దేవి, రాచకొండ ఏహెచ్‌టీయూ ఎస్ఐ కే.రాములు నాయక్, ఎస్ఐ జి. వెంకట శ్రీను, ఏఎస్ఐ పి. శ్రీనివాసరావు, మహిళ ఏఎస్ఐ అనురాధ, 500 మంది విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం, తదితరులు పాల్గొన్నారు.

సుప్రజ హాస్పిటల్‌లో అరుదైన ఆపరేషన్

నవతెలంగాణ-సిటీబ్యూరో

నాగోల్‌లోని సుప్రజ హాస్పిటల్‌లో ఒకే కాన్పులో ఓ మహిళ ముగ్గురు పిల్లలకు జన్మించినట్లు హాస్పిటల్ ఎండి సిగ విజయ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మండలం షేర్‌గూడ నుండి నరకోడి భవాని అనే మహిళ ప్రసవం కోసం శుక్రవారం హాస్పిటల్‌లో అడ్మిట్ అయిందని తెలిపారు. ఆమె ఒకే కాన్పులో ముగ్గురు పిల్లలకు జన్మించినట్లు చెప్పారు. ఇందులో ఇద్దరు ఆడ పిల్లలు, ఒక మగ శిశువు జన్మించినట్లు వెల్లడించారు. తల్లీ బిడ్డలూ ఆరోగ్యంగా ఉన్నారని చెప్పారు. ఈ ఆపరేషన్‌ను గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రీజ, డాక్టర్ లక్ష్మారెడ్డి, పీడియాటీషన్ డాక్టర్ శ్రీనివాస్‌లు విజయవంతం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం అజయ్ కుమార్ గౌడ్, ఏజీఎం మహమూద్, ఏజీఎం మాధవరెడ్డి, హాస్పిటల్ సిబ్బంది తదితరుల పాల్గొన్నారు.

ఘనంగా టైలర్స్ డే వేడుకలు



నవతెలంగాణ-అంబర్‌పేట

టైలర్స్ డే వేడుకలను సేవ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుట్టుమిషన్‌కు పూజలు నిర్వహించారు. అంబర్‌పేట పోలీస్ స్టేషన్ డీఐ మల్లీశ్వరి ముఖ్య అతిథిగా హాజరై పలు వురు టైలర్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మికవేత్త చందర్ పాల్ బాబా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ భక్త రామదాసు జయంతి ఉత్సవాలు..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

తెలంగాణ ప్రభుత్వ భాష, సంస్కృతి ఆధ్వర్యంలో శ్రీ త్యాగ రాజ ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలో శ్రీ భక్త రామదాసు జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ పాండురంగ్ ముతాలిక్ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ భక్త రామదాసు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులున్నారు.

పట్టణ పాలనలో ఆరోగ్యానిదే కీలక పాత్ర..

● జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి



నవతెలంగాణ-సిటీబ్యూరో

పట్టణ పాలనలో ఆరోగ్యానిదే కీలక పాత్ర ఉంటుందని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి తెలిపారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అనిమల్ బయోటెక్నాలజీలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆరోగ్యం 'ప్రజారోగ్యం, పట్టణ పాలనలో దాని భూమిక' అన్న అంశంపై మాట్లాడారు. నేషనల్ సైన్స్ డే కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని, సీవీ రామన్‌ను స్మృతులను స్మరించుకుంటూ మన భవిష్యత్తును రూపొందించడంలో సైన్స్ కీలక పాత్రను హైలైట్ చేసిన రోజన్నారు. సైన్స్ సమాజాన్ని ప్రగతి పథంలో నడిపించే ప్రాముఖ్యతను ఆయన చెప్పారు. ఒక ఆరోగ్యం దక్పథాన్ని అవలభించడం ద్వారా ప్రజారోగ్యం, జంతు ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ పరస్పర సంబంధాన్ని అర్థం చేసుకోవడం సమర్థవంతమైన పట్టణ పాలనకు కీలకంగా మారుతుందని ఇలంబర్తి పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ వివిధ ఆరోగ్య పర్యావరణ ప్రాజెక్టుల ద్వారా ఒక ఆరోగ్య విధానాన్ని అమలు చేయడానికి చేస్తున్న కృషిని ఆయన వివరించారు. నగరాలు వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో ప్రజారోగ్యం, జంతువుల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ అంతర్గతంగా అనుసంధానమై ఉన్నాయని, దీనిని గుర్తించి చర్యలు తీసుకోవడం అనివార్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐఏబీ డైరెక్టర్ డా.జీ.తారు శర్మ, పీహెచ్‌డీ విద్యార్థులు, పాఠశాలల విద్యార్థులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి

పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలి : జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి





నవతెలంగాణ-సిటీబ్యూరో

ఈనెల 5వ తేదీ నుంచి జరగనున్న ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఈ. వెంకటాచారి అన్నారు. శుక్రవారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లోని సరోజిని నాయుడు వనిత మహా విద్యాలయంలోని శంకర్ జీ ఆడిటోరియంలో చీఫ్ సూపరిటెండెంట్లు, డిపార్టుమెంటల్ సూపరిటెండంట్‌లతో ఇంటర్మీడియట్ పరీక్షలపై నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలు ఈనెల 5వ తేదీ నుంచి 25వ తేదీ వరకు 244 కేంద్రాలలో నిర్వహిస్తున్నామన్నారు. పరీక్షలు రాసేందుకు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర విద్యార్థులు 85,753 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 93,465 మంది మొత్తంగా 1,79,218 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్టు ఆయన తెలిపారు. ఇంటర్ పరీక్షలను ప్రశాంతంగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో మౌలిక సౌకర్యాలు తాగునీరు, టాయిలెట్స్, మెరుగైన సానిటేషన్ సరియైన ఫర్నిచర్, వైద్య సౌకర్యాలు ఉండేలా చూడాలని సూచించారు.

ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించే పరీక్షల నిర్వహణకు హైదరాబాద్‌లో ట్రాఫిక్ దృష్ట్యా విద్యార్థులు ఉదయం 8గంటల వరకే కేంద్రాలకు చేరుకోవాలన్నారు. అదేవిదంగా సంబంధిత అధికారులు కేటాయించిన విధులను అత్యంత జాగ్రత్తతో అప్రమత్తంగా నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రశ్నాపత్రాల కవరు సీల్ తీయటం, జవాబు పత్రాలను కవరులో ఉంచి సీల్ వేయడం సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతుందన్నారు. చీఫ్ సూపరిటెండెంట్‌కి తప్ప మిగతా వారికి మొబైల్ ఫోన్ అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి సంబంధిత అధికారిచే జారీ చేయబడిన ఐడీ కార్డులు ఉంటేనే తప్ప ఇతరులను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరాదని డీఆర్వో వెంకటా చారి సూచించారు. విద్యార్థులు ముందుగా హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని.. హాల్ టికెట్‌లో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా కేంద్రాల లొకేషన్‌లను ముందుగా పరిశీలించుకోవాలన్నారు. ఏవైనా సందేహాలుంటే టోల్ ఫ్రీ నెంబర్ 040-2970 0934 ద్వారా నివృతి కోసం సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి డి.ఒడ్డెన్న, చీఫ్ సూపరిటెండెంట్స్, డిపార్టుమెంటల్ ఆఫీసర్స్, ఏసీస్, కస్టోడి యన్స్ సంబంధిత అధికారులు తదితరులున్నారు.

'రవీంద్రభారతి' జానపద కళాకారులకు హారతిగా ఉండాలి

● జానపద అకాడమీ జేఏసీ అధ్యక్షుడు మురళీధర్ దేశ్ పాండే

● తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్ర, రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-ముషీరాబాద్

రవీంద్ర భారతి ఆగ్రాధిపత్య భారతిగా కాకుండా జానపద కళాకారుల హారతిగా ఉండాలని తెలంగాణ జానపద అకాడమీ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు మురళీధర్ దేశ్ పాండే, తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్ర, రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. తెలంగాణ జానపద కళాకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని టీపీఎస్‌కే హాల్లో భూపతి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జానపద కళాకారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మురళీధర్ దేశ్ పాండే హాజరై మాట్లాడుతూ కళాకారుల కలలకు నిలయమైన రవీంద్ర భారతి నేడు అగ్రధిపత్య కొరలో చిక్కుకొని అగ్రధిపత్య భారతిగా మారిందన్నారు. రవీంద్ర భారతి అగ్రధిపత్య భారతిగా కాకుండా జానపద కళాకారుల హారతిగా ఉండాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రవీంద్రభారతి అగ్ర ఆధిపత్య భారతిగా ఉంది జానపద కళాకారులకు రవీంద్రభారతి హారతిగా ఉండాలన్నారు. కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఇవ్వనిచో రవీంద్రభారతి ముట్టడి కార్యక్రమం మార్చి చివరి వారంలో చేస్తామని హెచ్చరించారు. కొండూరు భాస్కర్ మాట్లాడుతూ కొలాటం భజన బృందాలకు ఆధ్యాత్మిక ప్రచారం కోసం జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జాయింట్ యాక్షన్ కమిటీ నుండి గడ్డం సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక సారథిలో వేయి మందికి అదనంగా ఉద్యోగాలు ఇవ్వా లన్నారు. తెలంగాణ జానపద అకాడమీ ఏర్పాటు చేసి రూ.500కోట్లు కేటాయిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ఎల్లారెడ్డి, చంద్రబోస్, తాళ్ళపల్లీ సంధ్యా జేనర్ధన్ నిర్మల తదితరులు పాల్గొన్నారు

రేపు మహిళా శక్తి మహాకుంభ్ వేడుకలు

● లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మెన్ జస్మత్ పటేల్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా శక్తి మహాకుంభ్, మహిళా దినోత్సవ వేడుకలను సికింద్రాబాద్‌లోని గుజరాతీ పాఠశాలలో మార్చి 2న నిర్వహిస్తున్నట్లు లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మెన్ జస్మత్ పటేల్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం హైదర్‌గూడ, ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో సేవలందిస్తున్న మహిళలకు గో సేవ, సనాతన సేవ, ఆరోగ్య సేవ మొదలైన రంగాలలో పని చేస్తున్న మహిళలను గోరత్న, మహిళా రత్న, వైద్య రత్న, సమాజ రత్న అవార్డులు ప్రధానం చేస్తామన్నారు. జంట నగరాలలోని అన్ని మహిళా సంస్థలు, సుందర్ కంద్ మండల్, రామాయణ మండల్, జాగ్రన్ మండల్, కిట్టి ప్రాపర్టీ గ్రూప్ సంస్థలను ఆహ్వానించినట్లు తెలిపారు. మార్చి-2న వేదిక వద్ద నిర్వహించే ప్రదర్శనలో మహిళలకు ఉచిత స్టాళ్లు అందించబడతాయన్నారు. పాల్గొనే మహిళలకు లక్కీ డ్రా ద్వారా 100 మంది విజేతలకు వెండి నాణేలు ప్రధానం చేస్తామని స్టాళ్ల కోసం పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు డా.కె.లక్ష్మణ్, చెన్నూరు ఎమ్మెల్యే జి.వివేక్, సినీ నటుడు సుమన్, మిస్ ఇండియా-24 సుధాజైన్, సమాజ సేవకురాలు కాజల్ హిందుస్తానీ, శిల్ప దేశ్ ముఖ్ హాజరవుతున్నట్లు ఆయన చెప్పారు.ఈ సమావేశంలో ఫౌండేషన్ ప్రతినిధులు ఆర్.కె.జైన్, రిదేష్ జాగిర్దార్, జైన్ రత్న మీనా ముఖర్జీ పాల్గొన్నారు.

'విద్యార్థుల అభిరుచిని గుర్తించి ప్రోత్సహించాలి'



● డీఆర్‌డీఎల్ శాస్త్రవేత్త డా.జి.నరేష్ కుమార్

● శ్రీ చైతన్య పాఠశాల నల్లకుంట బ్రాంచ్‌లో "సైన్స్ ఎక్స్ పో"

నవతెలంగాణ-హిమాయత్ నగర్

పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల అభిరుచి, ఆసక్తులను గుర్తించి ప్రోత్సహించాలని, అప్పుడే వారు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోగలరని డీఆర్ డీఎల్ శాస్త్రవేత్త డా.జి.నరేష్ కుమార్ అన్నారు. శుక్రవారం నల్లకుంట బ్రాంచీ, శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహించిన ప్రీ-ప్రైమరీ, ప్రైమరీ తరగతుల విద్యార్థులందరూ "సైన్స్ ఎక్స్ పో"లో ఆసక్తిగా పాల్గొని, ఎన్నో అద్భుతమైన అంశాలను స్వయంగా తయారు చేసి వాటి పనితీరు, ప్రత్యేకతను అద్భుతంగా వివరించారు. ఈ సందర్భంగా జోన్ ఏజీఎం నూర్ మహమ్మద్ ఆలీ మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహించిన 'సైన్స్ ఎక్స్ పో'లో విద్యార్థులందరూ పట్టుదలతో శ్రమించి ఆసక్తికరంగా అన్ని అంశాలను అద్భుతంగా వివరించడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడంలో శ్రీ చైతన్య విద్యా సంస్థలు ముందుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్, కో-ఆర్డినేటర్ పుల్లారావు, డీన్ నీలగిరి, ఇన్‌చార్జీలు మురళీ, రవి, నీరజ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొని, విద్యార్థులను అభినందించారు.

పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

● పీడీఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపొంగి నాగరాజు

● ముఖ్యమంత్రికి విద్యార్థుల బహిరంగ లేఖ



నవతెలంగాణ-ముషీరాబాద్

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపొంగి నాగరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం పీడీఎస్‌యు గ్రేటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో స్థానిక విద్యానగర్‌లోని వివేకానంద డిగ్రీ కాలేజ్, ఏ ఆర్ కె డిగ్రీ కాలేజీలలోని విద్యార్థులు సీఎం రేవంత్ రెడ్డికి పోస్ట్‌లో లేఖలు రాయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపొంగి నాగరాజు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షప్రధాన కార్యదర్శులు మంద నవీన్, కె శ్రీనివాస్‌లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత కొన్ని సంవత్సరాలు నుంచి పెండింగ్‌లో ఉన్న 8 వేల కోట్ల పైచిలుకు స్కాలర్‌షిప్, రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వెంటిలేషన్ పై ఉన్న ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలంటే ప్రస్తుతం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో విద్యారంగానికి కనీసం 20శాతం నిధులు కేటాయించాలని కోరారు. ప్రభుత్వ విద్యా రంగంలో ఎక్కువ శాతం చదివేది బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన పేద విద్యార్థులే స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకపోవడం అంటే ఈ పేద విద్యార్థులను విద్యకు దూరం చేసినట్టే తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.8వేల కోట్ల పైచిలుకు ఫీజు బకాయిలను విడుదల చేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా భారీ స్థాయిలో ఆందోళన చేస్తామని అసెంబ్లీని ముట్టడి చేస్తా మని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గడ్డం గౌతం, సహాయ కార్యదర్శులు ఆసిఫ్, తీగల శ్యామ్, జిల్లా నాయకులు మౌనిక, జాహ్నవి, అనూష తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు చేపట్టాలి

● అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



నవతెలంగాణ-అంబర్‌పేట

నియోజకవర్గంలో దోమలు విపరీతంగా పెరిగాయని, ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారని, తక్షణమే దోమల నివారణకు చర్యలు చేపట్టాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, జీహెచ్ఎంసీ ఎంట్రామాలజీ అధికారులకు సూచించారు. శుక్రవారం గోల్నాక క్యాంపు కార్యాలయంలో జీహెచ్ఎంసీ ఎంట్రామాలజీ విభాగం సిబ్బంది, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆయా బస్తీల్లో కాలనీలో రెండు మూడు రోజులకు ఒకసారి దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ, దుర్గ ప్రసాద్, ఏఈ అంబికా, ఈఎఫ్ఎస్ వెంకటేష్, అజయ్, పోతుల కళ్యాణి బాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైజ్ఞానిక శాస్త్రంపై జిజ్ఞాస పెంపొందించాలి

● శాలిబండ ప్రభుత్వ బాలుర పాఠశాలలో సైన్స్ ఎక్స్‌పో



నవతెలంగాణ-ధూల్‌పేట్

విద్యార్థులకు చిన్నప్పటి నుంచే వైజ్ఞానిక శాస్త్రంపై జిజ్ఞాస పెంపొందించాలని శాలిబండ ప్రభుత్వ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంమోహన్ ఉపాధ్యాయులను కోరారు. శుక్రవారం సీవీ రామన్ ఎఫెక్ట్ 1987 నుండి ఫిబ్రవరి 28న జరుపుకుంటున్న సైన్స్ దినోత్సవ సందర్భంగా గౌలిపురా, లలిత బాగ్‌రోడ్డులోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల శాలిబండలో సైన్స్ దినోత్సవ పురస్కరించుకొని విద్యార్థుల చేత వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు ప్రదర్శించిన ఎక్స్‌పోలను ఆయన ఉపాధ్యాయ బృందంతో కలిసి తిలకించారు. ఆలోచనలు రేకెత్తించే విధంగా విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైన్స్ ప్రదర్శనలు విద్యార్థులలోని మనోవికాసానికి పెంపొందిస్తాయన్నారు. భవిష్యత్ ప్రణాళికలు రూపుదిద్దుతాయన్నారు. పెద్ద పెద్ద శాస్త్రజ్ఞులకు చిన్నప్పుడు కలిగిన భావాలే పెద్దయ్యాక శాస్త్రవేత్తలను తయారు చేస్తుందన్నారు. పాఠశాల సైన్స్ టీచర్లు మంజుల, శ్రీదేవి విద్యార్థుల చేత చక్కని వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో బహదూర్ పుర మండల డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరి నారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు ఎస్. అనురుద్దరావు, వి.మధుసూధన్‌రావు, డాక్టర్.ఎస్. విజయ భాస్కర్, అంజలి, ఆర్.ప్రమిల, సంధ్య, నవనీత, పాఠశాల జూనియర్ అసిస్టెంట్‌లు అనిల్ కుమార్, సుధేష్ణ, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల బేరూన్ గౌలిపురా ఎల్.ఎఫ్. ఎల్. హెచ్.ఎం.రమాదేవి, ఉపాధ్యాయులు నందిని, శివ ప్రసాద్, ఎం.వి.ఎఫ్ ఉపాధ్యాయురాలు రజిత తదితరులు పాల్గొని వైజ్ఞానిక ప్రదర్శనలను తిలకించారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్నారు.

శైలజ సేవలు అభినందనీయం

● జోనల్ కమిషనర్ టీ. వెంకన్న



నవతెలంగాణ-ధూల్‌పేట్

విధి నిర్వహణలో తనదైన ముద్ర వేసుకున్న శైలజ సేవలు అభినందనీయమని జీహెచ్ఎంసీ చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ టీ. వెంకన్న అన్నారు. జోనల్ జాయింట్ కమిషనర్ శైలజ పదవీ విరమణ సందర్భంగా చాంద్రాయణ గుట్ట నర్కి ఫూల్ బాగ్‌లోని జోనల్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ డాక్టర్ యాదగిరిరావు, శేర్‌లింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్లు, అరుణ కుమారి, అలివేలు మంగ తయారు, సరిత, సురేందర్, పలు విభాగాల అధికారులు జాయింట్ కమిషనర్ శైలజ, శ్రీనివాస్ రావు దంపతులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జాయింట్ కమిషనర్ శైలజా మాట్లాడుతూ... విధి నిర్వహణలో సహకరించిన అధికారులు, ఉద్యోగులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చార్మినార్ జోన్ జాయింట్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆమె 2007లో గ్రూప్‌వన్‌లో ఉత్తీర్ణత సాధించి గ్రేడ్-2 మున్సిపల్ కమిషనర్‌గా ఎంపికై పురపాలక శాఖలో చేరారని గుర్తు చేశారు. నాటి నుంచే జీహెచ్ఎంసీలోని పలు సర్కిల్‌లో డిప్యూటీ కమిషనర్‌గా విధులు నిర్వహించారన్నారు. జాయింట్ కమిషనర్‌గా ఎల్బీనగర్ జోన్ విధులు నిర్వహిస్తూ బదిలీ పై 2022 నుంచే చార్మినార్ జోన్‌లో జాయింట్ కమిషనర్‌గా సేవలందిస్తున్నారు. బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ ప్రభుత్వానికి విశిష్ట సేవలు అందించరాని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ మహేశ్వర్ రెడ్డి, సంతోష్ నగర్, చాంద్రాయణ గుట్ట సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్ లు మంగతుయారు, సురేందర్, సరిత, అరుణ కుమారి, రవికుమార్, టౌన్ ప్లానింగ్ సీపీ మహమ్మద్ అబ్దుల్ మాజీద్, పలు విభాగల అధికారులు, పాల్గొన్నారు.

ఘనంగా ఉదయ్ కిరణ్ గౌడ్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట డివిజన్ బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు రంగు ఉదయ్ కిరణ్ గౌడ్ పుట్టినరోజు కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌ను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అంబర్‌పేట డివిజన్ అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్, నియోజకవర్గం చెందిన వివిధ పార్టీల నాయకులు శివకుమార్, దినేష్, సంతోష్ చారి, అజయ్ రసమల తదితరులు పాల్గొన్నారు.

మాదిగ అమరుల త్యాగాలను ఆగం చేసిన మందకృష్ణ

● ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

మాదిగ అమరుల త్యాగాలను ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆగం చేశారని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని 30 ఏండ్ల పాటు సజీవంగా నిలిపింది త్యాగాలు చేసిన కార్యకర్తలేనన్నారు. వారి త్యాగాల పునాదుల మీదనే మంద కృష్ణ మాదిగ భోగాలు అనుభవిస్తున్నారన్నారు. శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అమరవీరుల కుటుంబ సభ్యులు ములుగు అంజయ్య, ఇందిరమ్మ, నడిమింటి కావేరి, పొన్నాల యాదయ్యలతో కలిసి ఆయన మాట్లాడుతూ అగ్రకుల నేతల ఇండ్లలో పెండ్లిలకు, చావులకు పోయే సమయం ఉంటుందని, కానీ అమరుల కుటుంబాలను పరామర్శించిన పాపాన పోలేదన్నారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ ఫలితం అమరవీరుల త్యాగ ఫలితమన్నారు.ఈ వర్గీకరణ విజయాన్ని అమరులకు అంకితం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. మార్చి-19న అన్ని జిల్లా కేంద్రాలలో అమరుల సంస్మరణ దినోత్సవాన్ని, రాజకీయాలకు అతీతంగా సంస్మరణ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రమేష్, చాప కృష్ణ, కొల్లూరి వెంకటేష్, యాదన్న, శాంతికిరణ్, నవీన్ కుమార్, నాగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో యువత ఉద్యమించాలి



● ప్రగతిశీల యువజన సంఘం(పీవైఎల్) తెలంగాణ రాష్ట్ర కమిటీ

నవతెలంగాణ-ముషీరాబాద్

రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కారంకై భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో యువత ఉద్యమించాలని ప్రగతిశీల యువజన సంఘం(పీవైఎల్) రాష్ట్ర కమిటీ నాయకులు అన్నారు. కామ్రేడ్ మోకాళ్ళ రమేష్ అధ్యక్షతన శుక్రవారం విద్యానగర్‌లోని కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి భవన్ లో తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు అన్నింటిని భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం వేసిన నోటిఫికేషన్ ప్రకారం సుమారు 35వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల వివరాలు, ఖాళీగా ఉన్న ఉద్యోగాల వివరాలు శ్వేత పత్రం ద్వారా తెలియజేయాలన్నారు. ప్రయివేటు వైద్యం, మెడికల్ మాఫియాకు వ్యతిరేకంగా యువత పోరాడాలని పిలుపునిచ్చారు. మార్చి 23 నుండి 30 వరకు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ 94వ వర్ధంతి సందర్భంగా వర్ధంతి వారోత్సవాలను గ్రామ గ్రామాన జరపాలన్నారు. ఈ సమావేశంలో ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొర్రెపాటి రమేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు బెజాడి కుమార్, నోముల భానుచందర్, సిద్దేశ్వర్ రాష్ట్ర కోశాధికారి ధరావత్ రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రవి, ఎలగందుల సిద్దులు, ధర్మేందర్, బండమీది నరసయ్య, మనోహర్, మోస్రం మారుతి , తదితరులు పాల్గొన్నారు.

జీవవైవిధ్యంతో మానవ మనుగడ..



నవతెలంగాణ-ధూల్‌పేట్

జీవవైవిధ్యంతో మానవ మనుగడ ఉందని ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్.సి.సుధాకర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ వారి సౌజన్యంతో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా నిర్వహించిన డ్రాయింగ్, పెయింటింగ్, వ్యాస రచన, క్విజ్, పోస్టర్ ప్రెజెంటేషన్, సైంటిఫిక్ మోడల్ ప్రదర్శన పోటీలలో వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థులు పాల్గొని ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సైన్స్ చాలా ప్రామాణికమైనదన్నారు. జీవవైవిధ్య అధ్యయనంపై, ఇస్రో శాస్త్రీయ ప్రయోగాలపై అవగాహన కల్పించారు. సీనియర్ శాస్త్రవేత్త ఆచార్య.సి.మనోహరాచారి భారతీయ శాస్త్రవేత్తలు, వారి ఆవిష్కరణలు, మానవాళికి శాస్త్రీయ దృక్పథ ఆవశ్యకత ను వివరించారు. తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ ట్రెజరర్ ఆచార్య. ఎం.ఎస్.రెడ్డి తమ సంస్థ కార్యకలాపాలను వివరించారు. అంతకు ముందు ఫిజిక్స్ విభాగం నిర్వహించిన ఓపెన్ డేను సందర్శించిన విద్యార్థులు పురాతన ప్రయోగ పరికరాల విశేషాలను అడిగి తెలుసుకున్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.విప్లవ దత్ శుక్లా అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి డాక్టర్.నాగరాజు సమన్వయం చేశారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు శాస్త్రవేత్తల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు డాక్టర్. యాదయ్య, డాక్టర్.నైన వినోదిని, డాక్టర్.పర్వతాలు, డాక్టర్.వాసుదేవ రెడ్డి, రతన్ కుమార్, విజయ నిర్మల, డాక్టర్.చిత్తరంజన్, డాక్టర్. రాగసుధ, సుమన యాదగిరి, రమ్యశ్రీ పాల్గొన్నారు.

శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి పరిధిలోని వివేకానంద నగర్ శ్రీ చైతన్య స్కూలు విద్యార్థులు, అన్నింటా అగ్రగామిగా నిలుస్తున్నారని స్కూల్ ప్రిన్సిపాల్ నీలిమ తెలిపారు. ఫిబ్రవరి 28న సివి రామన్, జయంతి సందర్భంగా.. జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో 6వ తరగతి నుంచి 9వ తరగతివరకు విద్యార్థినీ విద్యార్థులు, ఈ సైన్స్ ఎక్స్ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థలు, వివేకానంద నగర్ బ్రాంచ్, ప్రిన్సిపాల్ నీలిమ, ఏ జీయం శివరామకృష్ణ ఆర్.ఐ పద్మజము శ్రీ నివాస్ రెడ్డి, జోనల్ కో ఆర్డినేటర్ మురళీ కృష్ణ, ఇన్‌చార్జి శాంతిబాబు అభినందనలు తెలిపారు.

విద్యుద్ఘాతంతో కార్మికుడు మృతి

నవతెలంగాణ-పేట్ బషీరాబాద్

పెట్ బషీరాబాద్ పరిధి సుభాష్ నగర్‌లో మయూరి అసోసియేట్స్ ప్రింటింగ్ కంపెనీలో శుక్రవారం ఉదయం 9:30 ని॥ అదే కంపెనీలో కటింగ్ మిషన్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న బండి కరుణ కుమార్, వయస్సు 41 సంవత్సరాలు తన విధులలో భాగంగా విద్యుత్ ఎంసిబిసీ ఆన్ చేసే క్రమంలో విద్యుత్ ఘాతంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. అక్కడే ఉన్న తోటి సహచరులు అతన్ని చికిత్స నిమిత్తం హుటాహుటిన షాపూర్‌లోని రామ్ రాజ్ హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. వైద్యులు అతడు చనిపోయినట్టు నిర్ధారించారు. మృతుడికి ఒక తమ్ముడు తరుణ్, ఒక చెల్లెలు ఉన్నారని.. తల్లిదండ్రులు కొన్ని సంవత్సరాల క్రితం చనిపోయినట్టు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. అతడి భార్య గొడవల కారణంగా అతనితో దూరంగా ఉంటుందని మృతుడి తమ్ముడు తరుణ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసును పెట్ బషీరాబాద్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

భవాని పాలీ క్లీనిక్ సీజ్



- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఉమాగౌరీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

బొల్లారం రిసాలా బజార్ వద్ద ఉన్న భవాని పాలీ క్లినిక్‌ను సీజ్ చేశారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టాన్ని ఉల్లంఘించినందుకు గాను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి.ఉమాగౌరీ శుక్రవారం జిల్లా ప్రోగ్రాం అధికారి (క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం) డాక్టర్ వినోద్ దాడులు చేసి సీజ్ చేశారు. ఈ క్లినిక్ ఏండ్లుగా నడుస్తున్నప్పటికీ, నమోదును చేయించకోక పోవడంతోపాటు ప్రజల ఆరోగ్యానికి ప్రమాదం కలిగించే విధంగా వైద్య సేవలను అందిస్తున్నట్టు గుర్తించారు. సీజ్ చేసే సందర్భంగా తనిఖీలు చేయగా నిర్వాహకులు నకిలీ జనరల్ ఫిజీషియన్‌గా అవతారమెత్తి, శక్తివంతమైన యాంటీబయాటిక్స్ రాయడం, ఐవీ ఇంజక్షన్లు ఇవ్వడం వంటి అనుచిత వైద్య చర్యలు చేపడుతున్నట్టు బయటపడింది. ఈ భవాని క్లినిక్ అనుభవం లేని, అర్హత లేని వ్యక్తులతో నడపబడుతుందనే ఫిర్యాదు ఆధారంగా ఆకస్మిక తనిఖీ నిర్వహించగా.. క్లినిక్ సీఈఏ చట్టాన్ని ఉల్లంఘిస్తూ, అక్రమంగా ఆలోపథిక్ మందులు అందించడంతో పాటు, ప్రజల జీవితాలను ప్రమాదంలోకి నెడుతున్నట్టు తేలింది. నిర్వాహకులు అక్రమ వైద్య సేవలు కొనసాగించడాన్ని ధృవీకరించడంతో క్లినిక్‌ను సీజ్ చేసినట్టు డీఎంఅండ్‌హెచ్ఓ ఉమాగౌరీ తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన నూతన కమిటీ సభ్యులు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 126 - జగద్గిరిగుట్ట డివిజన్ మైసమ్మ నగర్ - బి "సృజన వెల్ఫేర్ అసోసియేషన్" నూతన కమిటీ సభ్యులు శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌ని కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మైసమ్మ నగర్ - బి నూతన సంక్షేమ సంఘం సభ్యులకు అభినందనలు తెలియజేశారు. కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘం ఎంతో కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ ప్రెసిడెంట్ రుద్ర అశోక్, జగద్గిరి గుట్ట వేంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మెన్ వేణు యాదవ్, నాయకులు మెట్ల శ్రీను, ప్రెసిడెంట్ బసప్ప గుప్త, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ యాదవ్, ఉపాధ్యక్షులు రాములు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలు మేధస్సును పెంచుతాయి

- బీఆర్ఎస్ పార్టీ విప్,ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్





నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లోని మేధస్సును మరింత పెంచుతాయని బీఆర్ఎస్ పార్టీ విప్, స్థానిక ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. శుక్రవారం జాతీయ వైజ్ఞానిక దినోత్సవం పురస్కరించుకొని చింతల్ డివిజన్ ఐడిపిఎల్ సమీపంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ (చింతల్ బ్రాంచ్)లో నిర్వహించారు. ఈ "సైన్స్ ఎక్స్పో" (2025) కార్యక్రమాన్ని ఆర్ఐ.పద్మజా, కోఆర్డినేట ర్లు మురళీకృష్ణ, వెంకట శివ,ప్రిన్సిపల్ శ్వేతారెడ్డిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల్లోని మేధాశక్తిని వెలికితీసేలా తల్లిదండ్రులు ప్రోత్సహిస్తే వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందన్నారు. నేటి విద్యార్థులు భావితరాల శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశ ప్రతిష్టను మరింత పెంచాలని ఆకాంక్షించారు. రాష్ట్రపతి దివంగత (మిస్సయిల్ మ్యాన్)అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన అరుదైన నమూనాలను తిలకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు భావితరాల నిపుణులవ్వాలి

- బాపూజీ ఉన్నత పాఠశాల చైర్మెన్, కరస్పాండెంట్ నవ్వా ప్రభాకర్ రావు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

నేటి విద్యార్థులు భావితరాల నిపుణులు కావాలని ఆ దిశగా ప్రతిభ కనబరచాలని బాపూజీ ఉన్నత పాఠశాల చైర్మెన్, కరస్పాండెంట్ నవ్వా ప్రభాకర్ రావు అన్నారు.ఈ మేరకు శుక్రవారం జాతీయ వైజ్ఞానిక దినోత్సవం పురస్కరించుకొని.. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు ప్రదర్శనను ఆయన ఉపాధ్యాయులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుంచే విద్యార్థులు వారిలోని సృజనాత్మకతను వెలికి తీయాలని అప్పుడే ఉన్నతులుగా ఎదుగుతారని ఆకాంక్షించారు. తమ పాఠశాలలో చదివే విద్యార్థులకు విద్యతో పాటు వారి మనోభావాలకు అనుగుణంగా ప్రోత్సహిస్తున్నామన్నారు. విద్యార్థులు తయారుచేసిన ప్రదర్శనలో సుమారు 100 కు పైగా నమూనాలను తిలకించి అభినందించారు. ఇదే స్ఫూర్తి కొనసాగించి శాస్త్రవేత్తలుగా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగదీశ్వర్, రేణుక, కావ్య, సత్యనారాయణ, లీలారాణి, సుజాత, పుష్పలత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పంచశీల పాఠశాలలో సైన్స్ డే వేడుకలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా మూసాపేట్ పంచశీల పాఠశాలలో విద్యార్థులు, వైజ్ఞానిక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ హాజరయ్యారు. అనంతరం చిన్నారులు ఏర్పా టు చేసిన ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వైజ్ఞానిక రంగంలో సి.వి రామన్ చేసిన పరిశోధనలకు గాను వారి జయంతిని జరుపుకుంటమన్నారు. వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు సైన్స్ రంగం పట్ల ఆసక్తి కలిగేలా చేస్తాయన్నారు. వైజ్ఞానిక రంగంలో కొత్త ప్రయోగాలు చేసేలాఆసక్తిని నెలకొల్పు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, పంచశీల స్కూల్స్ అధినేత డి.శ్రీని వాస్, అనిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అమావాస్య అన్నదానం

ఆర్యవైశ్య సంఘం మూసాపేట్ ఆధ్వర్యంలో.. అమావాస్య అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ హాజరై, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి నెల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో.. అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. సంఘం సభ్యులు ఇలాగే ఐక్యంగా ముందుకు సాగి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కమిటీ చైర్మెన్ నేతి రాములు గుప్తా, చంద్రశేఖర్ గుప్తా, శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో సైన్స్ డే



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ నందు ఘనంగా "నేషనల్ సైన్స్ డే" ఘనంగా నిర్వహించారు. టీవీఆర్ మేనేజింగ్ డైరెక్టర్ టి.వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో.. వారి ఆదేశాల మేరకు శుక్రవారం టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ టీవీఆర్ మోడల్ హై స్కూల్ అపురూప కాలనీ, సత్యవాణి విద్యానికేతన్ ఎస్ఆర్ నాయక్ నగర్, బచ్పన్ ఒలంపియాడ్ స్కూల్ చింతల్, బచ్పన్ ప్లే స్కూల్ సూరారంలలో సైన్స్ డే ఘనంగా నిర్వహించారు. సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి సైన్స్ ఫెయిర్ ప్రారంభించారు. " రమన్ ఎఫెక్ట్ " నకు నోబెల్ బహుమతి లభించిన రోజు కనుక ఈరోజును నేషనల్ సైన్స్ డే గా జరుపుకుంటారు. ఈ సైన్స్ డే లో 5-9వ తరగతి విద్యార్థిని, విద్యార్థులు వివిధ రకాల నమూనాలను తయారు చేసి, సందర్శకులను ఆకట్టుకున్నారు. విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేసి ప్రోత్సహించారు.

దీక్ష జూనియర్ కాలేజ్ డైరెక్టర్ డా.సురా రవి చంద్రారెడ్డి విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టను పరిశీలించారు. నిత్య జీవితానికి సైన్స్ ఎంతగానో దోహదపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని తీర్చిదిద్దిన జ్ఞాపక బృందాన్ని, ప్రతిభను కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మెన్ టి.కోటి రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్స్ శ్రీమతి దీప్తి రెడ్డి లు అభినందించారు.

మత సామరస్యమే సమాజానికి రక్ష



- బాలానగర్ సీఐ నర్సింహా రాజు

నవతెలంగాణ-బాలానగర్

కులమతాలు వేరైనా మొదటిగా మనమందరం భారతీ యులమన్న విషయాన్ని మర్చిపోవద్దని.. సామరస్యమే సమాజానికి రక్ష అని, దీనికి ప్రతీకగా బాలానగర్ పోలీస్ స్టేషన్ ఉన్నదని సీఐ నర్సింహా రాజు అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా శుక్రవారం బాలానగర్ డివిజన్ పరిధిలోని ముస్లిం మత పెద్దలతో పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ.నర్సింహా రాజు పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని కులాలు, మతాల వారు సోదర భావంతో మెలగడం మంచి సంప్రదాయమన్నారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. ముస్లింలకు రంజాన్ మాసం పవిత్రమైనదని, నమాజ్ సమయంలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా మస్జీద్ పెద్దలు చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. ఏ సమస్య వచ్చినా మత పెద్దలు తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అందుకే డివిజన్‌ల వారీగా పీస్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అత్యవసర, ఆపద సమయంలో డయల్ 100కు కాల్ చేసి సమాచారం తెలపాలన్నారు. భద్రతాపరంగా పోలీసుశాఖ పూర్తి స్థాయిలో సంసిద్ధంగా ఉందన్నారు. అన్ని మతాల వారు ప్రశాంత వాతావరణంలో పండగలను జరుపుకోవాలని తెలిపారు. అందుకు ప్రజలు పోలీసు వారికి సహకరించవలసిందిగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రాంనారాయణ్, హాజీ మియా, సరళ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

- ట్రస్మ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు బిర్రు ఆంజనేయులు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

నేటి విద్యార్థులు వారిలోని సృజనాత్మకతను వెలికి తీసి భావితరాల శాస్త్రవేత్తలుగా ఎదగాలని శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాల చైర్మెన్, కరస్పాండెంట్ బిర్రు ఆంజనేయులు అన్నారు. ఈ మేరకు శుక్రవారం జాతీయ వైజ్ఞానిక దినోత్సవం పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూంనగర్ భగత్సింగ్ మార్గ్‌లో గల శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలో సైన్స్ ఫెస్ట్ (2025)ను టీయూడబ్ల్యుజె(ఐజేయూ)మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు గౌడ్, ట్రపస కుత్బుల్లాపూర్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ వినోద్ జాదవ్, దయాకర్, లీడ్ సంస్థ కోఆర్డినేటర్ అంజని మాథూర్, డైరెక్టర్ బిర్రు శోభారాణిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఏ రంగంలోనైనా కష్టపడే కంటే ఇష్టపడితే కలలు సాకారం చేసుకోవచ్చని తెలిపారు.విద్యతోపాటు శాస్త్ర,సాంకేతిక రంగాలలో రాణించి దేశ,రాష్ట్ర జిల్లా, పాఠశాల ప్రతిష్ఠలను ఇనుమడింపజేయాలని సూచించారు. వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు తయారుచేసిన సుమారు 150కిపై నమూనాలను వారు తిలకించి విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు మనోభావాలకు అనుగుణంగా విద్యానందిస్తూ వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అన్నేఫాతిమా, ప్రశాంతి, కృష్ణవేణి, మహేశ్వరి, సాజిత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

స్కూళ్లల్లో ఘనంగా సైన్స్ డే వేడుకలు



రాజధాని ఉన్నత పాఠశాలలో..



వైష్ణవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో సందడిగా సైన్స్ ఫెయిర్‌లో..



ఎస్ఎస్‌డీ గ్రామర్ హైస్కూల్‌లో..

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యార్థులు విద్యతోపాటు శాస్త్ర సాంకేతిక రంగాలలో రాణించాలని రాజధాని పాఠశాల చైర్మన్ కరస్పాం డెంట్ యాద నరేంద్ర గుప్తా సూచించారు. శుక్రవారం జాతీయ వైజ్ఞానిక దినోత్సవం పురస్కరించుకొని జగద్గి రిగుట్ట పరిధి పాపిరెడ్డి నగర్‌లో గల రాజధాని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన ఉపాధ్యాయులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివే విద్యార్థులకు చదువుతో పాటు వారి మనోభావాలకు అనుగు ణంగా వారిలోని నైపుణ్యతను వెలికి తీసేందుకు కృషి చేస్తున్నామన్నారు. వారి విజ్ఞానం పుస్తకాలకే పరిమితం కాకుండా దేశ ప్రతిష్టను పెంచే విధంగా తయారు చేస్తున్నామన్నారు. సుమారు 500 మంది విద్యార్థులు 300కు పైగా నమూనాలను తయారుచేశారు. కాలుష్యం, రవాణా నీటపారుదల, వ్యవసాయం, వైద్యం, పట్టాణాభివృద్ధి అంశాలపై తయారుచేసిన నమూనాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను యాజమాన్యం ఉపాధ్యాయ బృందం అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు యాద రేణుకా, యాద కార్తీక్ గుప్తా, అనిత, శిరీష, రాజ్యలక్ష్మి, కవిత, పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

జగద్గిరిగుట్ట: విద్యార్థులు చిన్ననాటి నుంచి మెదడుకు పదును పెడితే భావితరాల నిపుణులు అవుతారని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం జాతీయ వైజ్ఞానిక దినోత్సవం పురస్కరించుకొని.. వైష్ణవి గ్రూప్ ఆఫ్ స్కూల్‌లో పాఠశాల యాజమాన్యం ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను పాఠశాల చైర్మెన్ చెప్యాల నరసింహులు గౌడ్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల మనోభావాలకు అనుగుణంగా తల్లిదండ్రులు, గురువులు ప్రోత్సహించాలని అప్పుడే వారు ఉన్నతులుగా ఎదుగుతారని ఆకాంక్షించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన నమూనాలను తిలకించి విద్యార్థులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సుధగాని మల్లేష్ గౌడ్,అరుణ్ రెడ్డి,అప్పల శ్రీను,హనుమంతు,సునీల్ రెడ్డి,ప్రవీణ్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి: ఎస్ఎస్‌డీ గ్రామర్ హై స్కూల్ ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ అండ్ సైన్స్ టీం వేడుకలు, ఫిబ్రవరి 28న ప్రారంభమై, మరొక రెండు రోజుల పాటు అనగా (మార్చి 1-3న) మూడు రోజుల పాటు ఈ ఉత్సవాల్లో జరుగుతాయి. కాబట్టి ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆశిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఎగ్జిబిట్స్, లోటస్ టెంపుల్, తాజ్ మహల్ రెడ్ ఫోర్ట్, చార్మినార్, స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ బతుకమ్మ, వివిధ రాష్ట్రాల యొక్క చారిత్రక కట్టడాలను ఎంతో చక్కగా విద్యార్థులు రూపొందించడం జరిగింది. అంతేకాకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని దీటుగా రోబోటెక్స్, సైన్స్ ప్రయోగాలను ప్రయోగాత్మకంగా విద్యార్థులు నిరూపించారు. మన పల్లె సంస్కృతి కి దీటుగా వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేయడానికి అగ్రికల్చర్ మీద పిల్లలు ప్రయోగాత్మకంగా మొక్కలను వేసి, దానిలోని మెలకువలను వివరించారు.

వివిధ రకాల చారిత్రక కట్టడాలను విద్యార్థులు ఎంతో చక్కగా రూపొందించారు. కుంభమేళా, వ్యాలీ ఆఫ్ ఫ్లవర్ నేషనల్ పార్క్, లక్ష్మీ విల్లాప్యాలెస్, రాణిక వాహ, ఇండస్ వ్యాలీ, మౌంట్ అబూ, జంతర్ మంతర్ డెసర్ట్ అండ్ డిసర్ట్ ఫెస్టివల్స్, హవా మహల్, తులిప్ గార్డెన్, దా లేక్, కార్గిల్ వార్ మెమోరియల్, ఎంతో చక్కగా వారి ప్రాజెక్ట్ రూపంలో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ప్రతిభ పలువురుని ఆకట్టుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులకు వినోదాన్ని పంచడం కోసం పజిల్స్, గేమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇంకా ఫుడ్ కోర్టు కూడా యాజమాన్యం వారు ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో స్కూల్ ఫౌండర్ సురభి రవీందర్ రావు ,వారి సతీమణి సురభి దుర్గా వాణి, స్కూల్ చైర్మెన్ చెన్నమనేని స్రవంతి, ప్రిన్సిపల్ సురభి తేజస్విని, అకాడమిక్ డీన్ మినాలని, వైస్ ప్రిన్సిపల్ జయశ్రీ, ఇన్‌చార్జిలు, టీచర్స్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కూకట్‌పల్లి: భారతదేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న సైన్స్ డే జరుపుకుంటామని కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ తెలిపారు. సివి రామన్ ఎఫెక్ట్‌ను కనిపెట్టిన చంద్రశేఖర వేంకట రామన్ 1928లో తన పరిశోధనా ఫలితాన్ని సాధించినందుకు ఈ రోజును నేషనల్ సైన్స్ డే గా జరుపుకుంటమన్నారు.

సైన్స్ డే ని జరుపుకోవడం వల్ల సైన్స్ యొక్క ప్రాముఖ్యతను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. నేర్చుకోవాలనే జిజ్ఞాస యువతలో ఉండాలని తెలిపారు. మరి ముఖ్యంగా పాఠశాల వయస్సు నుంచే సైన్స్‌పై అవగాహన విద్యార్థులలో కలిగించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. వస్తువును తయారుచేసి ఏదైనా అడ్డు వస్తే దానికి బజార్ సౌండ్ వినిపించే విధంగా తయారు చేసిన విద్యార్థికీ.. అలాగే రహదారిలో కార్ డ్రైవ్ చేస్తూ అకస్మాత్తుగా డ్రైవర్ నిద్రపోయినచో వెంటనే ఆ కారు అక్కడే నిలిచే విధంగా ఒక సిస్టంని కనిపెట్టిన 9వ తరగతి విద్యార్థి చందు, గోపిలకు బహుమతి అందజేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆరిఫ్ ఖాన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



ప్రపంచాన్ని శాసించేది.. నడిపించేది సైన్స్



- మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సి.హెచ్. మల్లారెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ప్రపంచాన్ని శాసించేది... నడిపించేది సైన్స్ అని, వైజ్ఞానికా రంగంలో విద్యార్థులు అత్యున్నత స్థాయికి ఎదగాలని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం సూరారం కాలనీ "సీఎం అకాడమీ పాఠశాలలో "జాతీయ సైన్స్ దినోత్సవం" సందర్భంగా "సుస్థిర అభివృద్ధిలో సంకేతిక పాత్ర" వివిధ రకాల ప్రయోగాలను విద్యార్థులు నిర్వహించారు. మల్లారెడ్డి, తెలంగాణ సైన్స్ ఫెయిర్ అకాడమిక్ వైస్ ప్రెసిడెంట్ గాంధారిప్రభాకర్, ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వాసర్ల నతానియల్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని నమూనాలు పరిశీలించారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. ముందుగా సైన్స్ పితామహుడు సర్ సీవీ రామన్ చిత్రపటానికి మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ.. నోబెల్ గ్రహీత సీవీ రామన్ ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్నారని తెలిపారు. ఆయన గౌరవార్థం ఏటా ఈరోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని గుర్తు చేశారు. విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి పెంచుకొని రాణించాలన్నారు.వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతతో పాటు ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయి అన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో దేశం గర్వించదగ్గ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఇన్ని అద్భుతాలు ఆవిష్కరించడానికి కృషిచేసిన సి.ఎం అకాడమీ ప్రిన్సిపల్ గాయత్రిని, ఉపాధ్యాయులను మల్లారెడ్డి అభినందించారు.

మీనాక్షి నటరాజన్‌కు డా.సత్యం శ్రీరంగం స్వాగతం

నవతెలంగాణ-బాలానగర్

హైదరాబాద్ గాంధీ భవన్‌లో టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారా ల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏఐసీసీ కార్యదర్శులు ముఖ్య అతిథులుగా హాజరైనారు. అదే విధంగా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు సహా పలువురు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర, జాతీయ రాజకీయాలతో పాటు పార్టీ సంస్థాగత అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ సీనియర్ నాయకురాలని, పార్టీలో అనేక హోదాలలో వారు పనిచేశారని తెలిపారు. మీనాక్షి నటరాజన్ నాయకత్వంలో కాంగ్రెస్ మరింత బలంగా మారాలన్నారు. కాంగ్రెస్ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలిపారు.



4న ప్రసిద్ధ దర్శకుడు వంశీ సినీ జీవిత స్వర్ణోత్సవం



నవతెలంగాణ- కల్చరల్

పలు హిట్ సినిమాలు సితార,అన్వేషణ,లేడీస్ ట్రైలర్,ఆలాపన, వంటి చిత్రాలకు దర్శకత్వం వహించిన వంశీ సినీ జీవిత స్వర్ణోత్సవ వేడుక మార్చి నెల 4 వ తేదీన రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై వంశీ ఇంటర్నేషనల్ (ఇండియా) గాయని శారద (అమెరికా) సంయుక్తం నిర్వహిస్తున్నట్టు వంశీ రామరాజు శారద అకునూరి తెలిపారు. శుక్రవారం విలేకరులతో వారు మాట్లాడుతూ ముఖ్య అతిథిగా ప్రముఖ నటుడు రాజేంద్ర ప్రసాద్ పాల్గొని వంశీని సత్కరిస్తారని, సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు అధ్యక్షత వహిస్తారని చెప్పారు. అతిథులుగా రచయిత వేమూరి సత్యనారాయణ, సినీ ఆటోగ్రాఫర్‌లు ఏంపీ రఘు హరి అనుమోలు, నిర్మాత ఏడిద రాజా పాల్గొంటారన్నారు. సభా కార్యక్రమానికి తొలుత శారద నిర్వహణ లో వంశీ సినిమాల లోని సినీ గీతాల విభావరి ఉంటుందని వారు చెప్పారు



కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌ను శుక్రవారం కార్పొరేటర్ పి విజయ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నవతెలంగాణ-బంజారాహిల్స్


ఎస్సార్ నగర్‌లో దారి దోపిడీ

- ఎస్‌బీఐ కోఠి బ్రాంచ్ డిప్యూటీ మేనేజర్‌పై దాడి చేసి నగదు, బ్యాగ్ ఎత్తుకెళ్లిన దుండగులు
- తెల్లవారుజామున 4 గంటలకు ఘటన

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

తెల్లవారుజామున ఎస్సార్ నగర్‌లో దారి దోపిడీ జరిగిన ఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపిన వివరాలు ప్రకారం ఎస్‌బీఐ కోఠి బ్రాంచ్‌లో డిప్యూటీ మేనేజర్‌గా పనిచేస్తున్న కష్టారావు శివరాత్రి పండుగ సందర్భంగా తన స్వగ్రామం చిలకలూరిపేటకు కుటుంబంతో వెళ్ళాడు. శుక్రవారం ఉదయం నాలుగు గంటలకు చిలకలూరిపేట నుంచి తిరిగి ఎస్సార్ నగర్‌కు ప్రయివేటు బస్సులో ఒక్కడే వచ్చాడు. బస్సు దిగి శ్రీనివాస్‌నగర్ కాలనీలో ఉన్న తన ఇంటికి నడుచుకుంటూ వెళుతుండగా ఎదురుగా స్కూటర్‌పై వచ్చిన ఇద్దరు యువకులు అతనిని ఆపి ఫోన్ ఇవ్వాలని అడిగారు. తన వద్ద ఫోన్ లేదని చెప్పగా ఓ వ్యక్తి వాహనంపై నుంచి దిగి చెంపపై కొట్టగా అతను కింద పడిపోయాడు. వెంటనే అతని ప్యాంటు వెనుక జేబులో ఉన్న రూ.15వేల క్యాష్, చేతిలో ఉన్న బ్యాగు కూడా తీసుకొని పారిపోయారు. దాంతో బాధితుడు వెంటనే మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బ్యాగులో సెల్‌ఫోను బట్టలు ఉన్నాయని పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరాలు ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు. త్వరలో నిందితులను అరెస్టు చేస్తామని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

బేగంపేట ఇన్‌స్పెక్టర్‌గా బి .ప్రసాద్ రావు



నవతెలంగాణ-బేగంపేట్

బేగంపేట్ ఇన్‌స్పెక్టర్‌గా బి .ప్రసాద్ రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తించిన చిత్రామయ్యను రాష్ట్ర సచివాలయం సెక్యూరిటీ వింగ్‌కు బదిలీ చేస్తూ నగర సీపీ సీవీ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన స్థానంలో 2007 బ్యాచ్‌కు చెందిన బి. ప్రసాద్ రావును స్పెషల్ బ్రాంచ్ నుంచి బేగంపేటకు బదిలీ చేశారు. ప్రసాద్ రావు నగరంలోని అబిడ్స్, బంజారాహిల్స్ ట్రాఫిక్ విభాగాల్లో కూడా పనిచేశారు.

శాంతిభద్రతలకు తొలి ప్రాధాన్యం

బేగంపేట్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన బి.ప్రసాద్ రావు మాట్లాడుతూ బేగంపేట పరిధిలో శాంతిభద్రతలకు తొలి ప్రాధాన్యం ఇస్తామన్నారు. అలాగే కళాశాలలు, పాఠశాలల వద్ద ఈవ్ టీజింగ్ నిర్మూలనకు ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. గంజాయి, డ్రగ్స్ పై నిరంతరం నిఘా కొనసాగుతుందన్నారు. అల్లర్లకు పాల్పడే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కేసులు తక్షణ పరిష్కారానికి ఇరు వర్గాలతో చర్చించి శాంతియుతంగా పరిష్కరించుకునేందుకు కషి చేస్తా మన్నారు. మద్యం దుకాణాలు, హెూటల్స్ సమయపాలన కచ్చితంగా పాటించాలని చెప్పారు. రౌడీషీటర్లపై నిఘా ఉంటుందని, ఎక్కడైనా శాంతి భద్రతలకు విగాతం కలిగించేందుకు ప్రయత్నిస్తే కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు.

సైన్స్ ఎగ్జిబిషన్లు విద్యార్థుల జ్ఞానానికి ప్రేరణ

- డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి



నవతెలంగాణ-ఓయూ

సైన్స్ ఎగ్జిబిషన్లు విద్యార్థుల జ్ఞానానికి ప్రేరణగా నిలుస్తాయనిడిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మోతే శోభన్ రెడ్డి అన్నారు. శుక్రవారం లాలాపేట్ గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ వారు నిర్వహించిన నేషనల్ సైన్స్ డే వేడుకల్లో ముఖ్య అతిథులుగా వారు పాల్గొన్నారు. సైన్స్ ఎగ్జిబిషన్‌ను వారు సందర్శించి విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను పరిశీలించారు. విద్యార్థుల సజనాత్మకతను, శ్రద్ధను అభినందించిన డిప్యూటీ మేయర్.. విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన టెక్నాలజీలు, ముఖ్యంగా ఏఐ వంటి పురోగతులను అభివద్ధి చేసి, మన భారతదేశాన్ని ప్రపంచాన్ని వైజ్ఞానికంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. సైన్స్ ఎగ్జిబిషన్లు విద్యార్థులలో పరిశోధనాత్మక ఆలోచనలను పెంచి, భవిష్యత్తులో శాస్త్ర సాంకేతిక రంగాల్లో కొత్త మార్గాలను అందించేందుకు ఉపయోగపడుతుందన్నారు. సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు సహకారం అందించాలని కోరారు. ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్ పురోగతికి బలమైన పునాది వేస్తాయని అభిప్రాయపడ్డారు. డిప్యూటీ డీఈఓ బాలు నాయక్, హెడ్మాస్టర్ ప్రతాప్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



టెక్నోస్మానియా 2కే25 పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఓయూ

ఓయూ టెక్నాలజీ కళాశాలలో ఏప్రిల్ 23, 24, 25 తేదీలలో జరగనున్న టెక్నోస్మానియా 2కే25కు సంబంధించిన బ్రోచర్స్, పోస్టర్స్‌ను శుక్రవారం ఓయూ వీసీ ప్రొ. కుమార్ మొలుగరం, కళాశాల ప్రొఫెసర్స్, నిర్వాహకులతో కలిసి తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. జి. నరేష్ రెడ్డి, ఓఎస్డీ ప్రొ. జితేందర్ కుమార్ నాయక్, టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. వి.రమేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్, టెక్నాస్మానియా కన్వీనర్ ప్రొ. శ్రీను నాయక్, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్స్ డా. ఎ.అభిలాష్, డా.వి.భాస్కర్, డా.కె.శ్రీనివాసులు,డా.ఎస్. అనిత,డా.ఎ.పరశురాములు, డా. సాదం. ఐలయ్య, స్టూడెంట్ కోఆర్డినేటర్స్ అయినాల వినయ్, ఎం. కవి చన్య రెడ్డి, యు.నంద కిషోర్, ఎం.స్ఫూర్తి,డి. వైష్ణవి,జి. భవిత, ఎం.శ్రీనివాస్ నివతి పాల్గొన్నారు.

అన్నదానం ప్రారంభించిన ప్రతాప్



నవతెలంగాణ-కంటోన్మెంట్

న్యూ బోయినపల్లి బాపూజీనగర్ లోని శ్రీ దేవి నల్లపోచమ్మ ఆలయం చిన్నతోకట్ట కట్టమైసమ్మ ఆలయాల్లో అమావాస్య అన్నదానం నిర్వహించారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై ఆలయాల్లో కొలువై ఉన్న అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అమావాస్యకు ఆలయ నిర్వాహకులు అన్నదానం నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రకాష్ భాటియా, ఆలయ కమిటీ సభ్యులు నరసింహ, రామారావు, అజిత్, శ్రీకాంత్, నరేందర్, జహంగీర్ పాల్గొన్నారు .

ఇంధన సంరక్షణ అవగాహన వార్షిక ప్రచారం ముగింపు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇంధన సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఏడాది నిర్వహించే సంరక్షణ సామర్థ్య మహెూత్సవం-2025ను శుక్రవారం నాంపల్లిలోని తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ నందమూరి తారక రామారావు కళామందిరంలో విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమాన్ని భారత్ ప్రభుత్వం, పెట్రోలియం అండ్ సహజవాయువు మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్రస్థాయి చమురు పరిశ్రమ సమన్వయకర్త నిర్వహించారు. ఈ 16 రోజుల ప్రచారంలో పరిశ్రమ ప్రతినిధులు, విధాన నిర్మాతలు, విద్యార్థులు, సాధారణ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రభుత్వ పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ వీఎస్ఎన్‌వీ ప్రసాద్ స్వచ్ఛమైన, స్థిరమైన ఇంధన వినియోగం అవసరాన్ని ప్రస్తావిస్తూ, సంపత్తిని సంరక్షించడానికి అందరి బాధ్యతను గుర్తు చేశారు. ముఖ్యోపన్యాసంలో ఇంధన సామర్థ్యాన్ని పెంపొందించడం, సమాజాన్ని బాధ్యతాయుతంగా ఇంధన వినియోగానికి ప్రోత్సహించడం, పరిశ్రమల్లో స్థిరమైన ఆచరణలను అమలు చేయడం వంటి అంశాల్లో సాక్షం 2025 ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం వాల్ పెయింటింగ్, వ్యాస రచనా పోటీల విజేతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బెన్నీ సి.థామస్, జోనల్ హెడ్, హెచ్‌పీసీఎల్, నితిన్ సెలుకార్, జీఎం (రిటైల్), రాష్ట్ర అధిపతి దేవ్ కాంత్ సిన్హా జోనల్ జీఎం, జీఏఐఎల్, వైపీ సింగ్, తెలంగాణ కోసం చమురు పరిశ్రమ రాష్ట్ర స్థాయి సమన్వయకర్త పాల్గొన్నారు.

పిల్లలలో సైంటిఫిక్ టెంపర్ పెంపునకు 'సైన్స్ ఫెయిర్'



- జీవితంలో ప్రతిది సైన్స్‌తో ముడిపడి ఉంది
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- 65 చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు చెందిన 800 పిల్లలతో విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన

నవతెలంగాణ-సిటీబ్యూరో

జీవితంలో ప్రతిది సైన్స్‌తో ముడిపడి ఉందని, చిన్నప్పటి నుంచే పిల్లలలో సైన్స్ టెంపర్ పెంపొందించడానికి విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు ఎంతో దోహదపడతాయని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్స్, డిజేబుల్డ్ చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో ఉన్న 6 నుంచి 18 ఏండ్ల పిల్లలతో ఓల్డ్ బోయిన్‌పల్లిలోని తార హెూమ్ నందు నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవితంలో సైన్స్‌తో ప్రతి ఒక్కటి ముడిపడి ఉందన్నారు. పిల్లలలో సైంటిఫిక్ టెంపర్ పెంపొందించడానికి విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ ప్రదర్శన వల్ల పిల్లల్లో నిగుడీకృతమై ఉన్న ప్రతిభతో సమాజానికి ఉపయోగపడే ఎన్నో ఆవిష్కరణలు ఆవిష్కరించవచ్చని తెలిపారు. ఈ విజ్ఞాన ప్రదర్శనలో జిల్లాలోని 57 చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్స్, 7 డిజేబుల్డ్ చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్స్‌లోని 800 పిల్లలు పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాల్గొనడమే వారు ప్రైజ్ సాధించడమన్నారు.

అనంతరం 6-18 ఏండ్లలోపు విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ ప్రాజెక్టులను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అడిగి తెలుసుకున్నారు. సైన్స్, మాథ్స్‌లో ఉన్నత స్థాయిలో ఎదిగేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి అబ్దుల్ జావిద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని, వృత్తిలో భాగంగా ప్రతి హెూంను సందేశం ఇవ్వడం జరుగుతుందనీ, జాతీయ న్యాయ సేవ ద్వారా ఉచితంగా లీగల్ ఏడ్ అందించడం జరుగుతుందన్నారు. ఫ్రెండ్లీ ఎన్విరాన్‌మెంట్ ఫర్ ది డిసేబుల్డ్ చైర్మెన్ గంగారం మాట్లాడుతూ సైన్స్ ఎగ్జిబిషన్‌లో దివ్యాంగులు పాల్గొని వారు సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీడబ్యూలసీ చైర్ పర్సన్ శైలజ, ఎస్సీపీసీఆర్ నెంబర్ బృందాధర్, అపర్ణ, రాగజ్యోతి, తార హెూం ఫాదర్ జోస్ మాథ్యూ, జిల్లా సంక్షేమాధికారి ఓ.అక్కేశ్వరావు, నబి, లలిత, ప్రమోద, జిల్లా సైన్స్ ఆఫీసర్ ధర్మేందర్ రావు, జ్యూరీ సభ్యులు, బాలరక్ష భవన్ యూనిట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా గమనించాలి

- అక్షర హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు గురు ప్రసాద్ రెడ్డి

నవతెలంగాణ-బంజారాహిల్స్

విద్యార్థులు ప్రత్యక్షంగా భాగస్వాములై ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా గమనించి తెలుసుకున్నప్పుడే సైన్స్ ఫెయిర్ సఫలీకృతం అవుతుందని అక్షర హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు గురు ప్రసాద్ రెడ్డి అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. శుక్రవారం బంజారాహిల్స్ ఆనంద్ నగర్ కాలనీలోని అక్షర హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు ప్రస్తుత కాలానికి అనుగుణంగా ప్రత్యక్షంగా వివిధ రకాల పరికరాలను వినియోగించి అదరగొట్టారు. సైన్స్ ఫెయిర్‌లోని ప్రదర్శనలను గురు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు తిలకించారు. రాబోయే వేసవిలో నీటి ఎద్దడి ఎలా ఎదుర్కోవాలో విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించారు.



ఎల్లమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

నవతెలంగాణ-కంటోన్మెంట్

బొల్లారంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ఐదో వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రెసిడెంట్ నరహరి, బోయిన్‌పల్లి మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మెన్ వేణుగోపాల్, అరుణ్, రవీందర్ రెడ్డి, వెంకట్, ప్రేమ్, భక్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జిని కలిసిన డా.వెంకటేష్



నవతెలంగాణ-ఓయూ

గాంధీ భవన్‌లోనిటీపీసీసీ విస్తత కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌చార్జి గౌరవ మీనాక్షి నటరాజన్ పాల్గొనగా ఆమెను ఏఐసీసీ జాతీయ ఓబీసీ కో ఆర్డినేటర్ డా.వెంకటేష్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



హాస్టళ్ల నిర్వాహకులతో పోలీసుల సమావేశం

నవతెలంగాణ - బంజారాహిల్స్

మధురానగర్,పంజాగుట్ట పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు ఇతర అధికారులు హాస్టల్ నిర్వాహకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమ నిబంధనలు, రాబోవు వేసవికాలంలో అగ్నిమాపక సమర్థించే జాగ్రత్తలు, హాస్టల్ నిర్వాహకులు చేస్తున్న తప్పిదాలపై శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. దీనిపై హాస్టల్ నిర్వాహకులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని వారి అభిప్రాయాలను పోలీసు అధికారులకు తెలిపారు. ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి పని చేసుకోవాలని నిబంధనలో అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీస్ అధికారులు హెచ్చరించినట్టు సమాచారం. దీంతో హాస్టల్ నిర్వాహకులందరంతా కలిసికట్టుగా పోలీసులు తెలిపిన సూచనలను తూచా తప్పకుండా పాటిస్తూ హాస్టల్ నిర్వహణలో లోపాలు లేకుండా పనిచేసుకుంటామని పోలీసులకు వివరించారు. తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, హాస్టళ్లకు వచ్చి వెళ్తున్న వారి వివరాలు, సంబంధిత ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపినట్టు సమాచారం

నిమ్స్‌లో ఉద్యోగుల పదవీ విరమణ



- సన్మానించిన ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్

నవతెలంగాణ-సిటీబ్యూరో

నిమ్స్ హాస్పిటల్‌లో విధులు నిర్వహిస్తున్న పలువురు ఉద్యోగులు శుక్రవారం పదవీ విరమణ చేశారు. హాస్పిటల్ మొదటి అంతస్తులోని లెర్నింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ డాక్టర్ శాంతివీర్ వారిని సత్కరించి, వారు హాస్పిటల్‌కు అందించిన సేవల్ని కొనియాడారు. పదవీ విరమణ పొందుతున్న వారిలో టి.ఆర్ నాగేంద్రమణి (డీపీఏ), ఆర్.సుధీర్ (హెల్త్ ఇన్స్పెక్టర్), వి.సుదర్శన్ (సీనియర్ అసిస్టెంట్), ఎం.రీటా సలోమి (సీనియర్ ఏఎం), టి.సాయిబాబా (థెటర్ అసిస్టెంట్) ఉన్నారు. డీన్ లిజా రాజశేఖర్, డాక్టర్ వై.ఎస్.ఎన్ రాజు, డాక్టర్ మల్లికార్జున శెట్టి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ సుజాత, సత్యగౌడ్, మీడియా రిలేషన్ ఆఫీసర్, శ్రీనివాసులు, డాక్టర్ సల్మాన్, ఆశాలత, శాంతి, వివిధ ఉద్యోగుల సంఘం నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

రాజ్యాధికారానికి ఉద్యమించక తప్పదు

- బీసీ ఇంటెలెక్చువల్ ఫోరం చైర్మెన్ టి.చిరంజీవులు



నవతెలంగాణ-బంజారాహిల్స్

బీసీలంతా ఏకమై రాజ్యాధికారమే లక్ష్యంగా ఉద్యమించాలని బీసీ ఇంటెలెక్చువల్ ఫోరం చైర్మెన్,మాజీ ఐఏఎస్ అధికారి టి.చిరంజీవులు అభిప్రాయపడ్డారు. వెనుకబడిన వర్గాలు హక్కులు సాధించుకోవడానికి వచ్చే బడ్జెట్‌లో బిసి జనాభా ప్రకారం వాటా కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం వల్లకాటి రాజ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బీసీల పరిస్థితి దయనీయంగా మారిందని, కులవృత్తులు నశించిపోయాయని తెలిపారు. అన్ని కులవృత్తిదారుల కంటే పద్మశాలీల ఆత్మహత్యలు ఎక్కువ అని చెప్పారు. పద్మశాలీలే రాజ్యాధికారంకోసం పోరాడితే ఈ ఆత్మహత్యలుండవన్నారు. ఒక శాతం ఉన్న అగ్రవర్ణాలు రాజ్యమేలుతున్నారని.. బీసీలు విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లను అడుక్కోవడం కాదు... పోరాడి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. జనాభాలో సగం ఉన్న బీసీల ఓటేసే ముందు ఎవరికి వేస్తున్నాం.... ఎందుకు వేస్తున్నామని ఆలోచించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. రాజ్‌కుమార్ మాట్లాడుతూ బీసీల కులగణన సర్వేను ఇంకా పొడిగించాలని కోరారు. బీసీల సమగ్ర లెక్క తీయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీసీ రాజ్యాధికార సమితి చైర్మెన్ దాసు సురేశ్, సంఘం ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాసరావు, కోశాధికారి బింగి నవీన్ కుమార్, సంఘం సలహాదారులు గుజ్జ రాజేశ్వరి, వడిచర్ల మారుతి, వనమనం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పీఓటీ చట్టాన్ని రద్దు చేయాలి



- లేని పక్షంలో ఆమరణ దీక్షకు సిద్ధం
- ప్రొ.గాలి వినోద్ కుమార్

నవతెలంగాణ-బంజారాహిల్స్

రాష్ట్రంలో 1977 పీఓటీ చట్టాన్ని రద్దు చేసి, అసైన్డ్ భూములన్న వారికే ఆ భూమలపై సంపూర్ణ హక్కులు కల్పించాలని ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో అసైన్డ్ హక్కు దారుల పక్షాన ఉద్యమిస్తూ హైదరాబాద్‌లో ఒకరోజు ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని హెచ్చరించారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ అసైన్డ్ ల్యాండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోళ్ల శివయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నిమార్లు విజ్ఞప్తి చేసినా అసైన్డ్ భూములపై స్పందించలేదన్నారు. పైగా ధరణి పేరిట లక్షలాది ఎకరాలను స్వాధీనం చేసుకున్నదని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 24 లక్షల ఎకరాల అసైన్డ్ భూములను ఆ భూములపై సర్వహక్కులన్న వారికే అప్పగించాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం ఉపాధ్యక్షులు రుద్రారం శంకర్, బింగి రాములు, అంటోని, దళిత సేన అధ్యక్షులు గంట మల్లేశ్, ఆలిండియా ఎస్సీ, ఎస్టీ ఐక్య వేదిక జి. మల్లేశం, తెలంగాణ బీసీ వికాస సమితి అధ్యక్షులు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్ వర్గీకరణలో మాలలకు తీవ్ర అన్యాయం



- పలువురు వక్తలు

నవతెలంగాణ-బంజారాహిల్స్

కమిషన్ విధానంతో మాల, మాల అనుబంధ కులాలకు రిజర్వేషన్ వర్గీకరణలో తీవ్ర అన్యాయం జరిగిందని వక్తలు అన్నారు. వర్గీకరణలో మాలలకు జరిగిన అన్యాయంపై మాల యూత్ ఫెడరేషన్, మాల మేధావుల ఫోరం, మాల విద్యావంతుల వేదిక, ఆల్ మాల స్టూడెంట్ అసోసియేషన్, మాల స్టూడెంట్ జేఏసీలు సంయుక్తంగా శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాయి. మాల ఇంటెలెక్చువల్ ఫోరం చైర్మెన్ ప్రొఫెసర్ నాగం కుమారస్వామి, మాల యూత్ ఫెడరేషన్ చైర్మెన్ మాండోల భాస్కర్, మాల దాసరి సంఘం అధ్యక్షులు రఘుపతిలు మాట్లాడారు.

సుప్రీంకోర్టు ఆదేశాలను పాటించకుండానే కమిషన్ రిజర్వేషన్ల వర్గీకరణ చేపట్టిందన్నారు. దీంతో మాల, మాల అనుబంధ కులాలకు భవిష్యత్తులో ఉద్యోగం, పదోన్నతిలో తీవ్ర అన్యాయం జరగనున్నదని ఆందోళన వ్యక్తంచేశారు. సమావేశంలో లెక్చరర్ మామిడి నారాయణ, మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నర్సయ్య, సత్యనారాయణ, నాగరాజు, హరి(ఒయు) తదితరులు పాల్గొన్నారు.



ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని అంకుషాపూర్ గ్రామంలో శివరాత్రి సందర్భంగా శ్రీ భవాని శివ శంకర స్వామి రథోత్సవ కార్యక్రమం ఆలయ కమిటీ సభ్యుల గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ బత్తుల రాజ మహేందర్ గౌడ్, వైస్ చైర్మెన్ మోర రాజిరెడ్డి, సభ్యులు అర్థ బుచ్చిరెడ్డి, గడ్డం జనార్దన్ రెడ్డి, నాయకులు కొమ్మిడి శోభా దామోదర్ రెడ్డి, కొత్త కాపు జయపాల్ రెడ్డి, అట్ల లక్ష్మీ నరసింహారెడ్డి, బత్తుల శ్రీనివాస్ గౌడ్, సామల రాజశేఖర్ రెడ్డి, బత్తుల ఆంజనేయులు గౌడ్, గుల్ల శ్రీనివాస్, మహేష్, శంకరయ్య, అశోక్, సంజీవ తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-ఘట్కేసర్

'అధికారుల పట్ల ఎమ్మెల్యే వైఖరి మారాలి'



నవతెలంగాణ-బాలానగర్

జీహెచ్ఎంసీ అధికారులు ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన ఆరోపణలు అవాస్తవమని, అంత దౌర్భాగ్య పరిస్థితి పట్ట లేదని కాంగ్రెస్ కూకట్ పల్లి నియోజకవర్గం ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. కూకట్ పల్లి హౌసింగ్ బోర్డులో పర్యటించిన ఎమ్మెల్యే ప్రజలను చూడగానే ఒక రకమైన అసహనానికి గురవుతున్నాడని, తన కోపాన్ని అమాయకులైన అధికారులపై అక్కసును వెళ్ళగక్కుతున్నాడని విమర్శించారు. అధికారులపై ఎమ్మెల్యే ధోరణి ఇలాగే ఉంటే అధికారులు ఎమ్మెల్యేపై తిరగబడడం ఖాయమన్నారు. పొద్దున నుంచి రాత్రి వరకు, పండగ పబ్బాలు అనకుండా, ఎప్పుడూ పిలిస్తే అప్పుడు వస్తున్నందుకు అధికారులు ఎమ్మెల్యేకు చులకన అయ్యారన్నారు. ఎటుగూడి పడుతున్నామనీ, ఎలా పడితే అలా తిడితే అధికారుల మనోభావాలు దెబ్బతింటాయని అన్నారు.

మానవ సంక్షేమానికి సైన్స్ భరోసా

- జన విజ్ఞాన వేదిక సభ్యులు
- జేవీవీ ఆధ్వర్యంలో 2కే రన్



నవతెలంగాణ - చర్లపల్లి

మానవ సంక్షేమానికి సైన్స్ భరోసా సైన్స్ ప్రాధాన్యతను నేటి అవసరాలకు అనుగుణంగా ఉపయోగించుకుంటూ, ప్రపంచ సవాళ్లను తగ్గించడంలో, మానవ సంక్షేమానికి భరోసా ఇవ్వడంతో పాటు శాస్త్రీయ జ్ఞానాన్ని విస్తృతం చేయాలని జన విజ్ఞాన వేదిక నాయకులు అన్నారు. శుక్రవారం జన విజ్ఞాన వేదిక ఆవిర్భావ దినోత్సవం, జాతీయ సైన్స్ డే సందర్భంగా కుషాయిగూడ ఇండస్ట్రియల్ లోని జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యాలయం నుంచి పరిమళనగర్, కాప్రా, భవాని నగర్, కుషాయిగూడ ఇండస్ట్రియల్ ఏరియా ప్రాంతాల మీదుగా 2కే రన్‌ను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర చెకుముకి కన్వీనర్ ఆనంద్ కుమార్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక జెండాని ఎగరవేసి, 2 కే రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జన విజ్ఞాన వేదిక గత 36 సంవత్సరాల నుంచి ప్రజల కోసం సైన్స్, ప్రగతి కోసం సైన్స్ స్వావలంభన కోసం సైన్స్ అనే నినాదాలతో సైన్స్ ప్రచార సంస్థగా అనేక రకమైన కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజల్లో దాగి ఉన్న మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా, చిన్నతనం నుండే విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తి పెంచేందుకు చెకుముకి సైన్ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తూ, వారిలో గల సృజనాత్మక శక్తిని ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించేందుకు జన విజ్ఞాన వేదిక కృషి చేస్తున్నదన్నారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ముప్ప శ్రీనివాస్ మాట్లాడుతూ.. జన విజ్ఞాన వేదిక ఒక సైన్స్ ప్రచార సంస్థగా శాస్త్రీయ ప్రచారం, శాస్త్రయ దృక్పథాన్ని పెంపొందిస్తూనే తమ సామాజిక బాధ్యతగా బీపీ, షుగర్ పేషెంట్స్ గురించి గత పది సంవత్సరాలుగా మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని, అలానే ఉగాది రోజు శీతల పానీయాలకు వ్యతిరేకంగా మన ఇంట్లోనే తయారు చేసుకోగల నిమ్మరసం, వివిధ పండ్ల రసాలు, కొబ్బరినీళ్లు వంటి సహజ సిద్ధ పానియాలే తాగాలని ప్రచారం చేస్తూ, ఉగాది పచ్చడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు సీఎస్ శేషు, గురుబ్రహ్మారెడ్డి, నరసింహారావు, మాల్యాద్రి, నాగేశ్వర్ రావు, వెంకటరామయ్య, రవి, సోమయ్యాచారి, రామ్మోహన్ రావు, ప్రభాకర్, నాగరాజు, శ్రవణ్ కుమార్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మత పెద్దలతో శాంతి సమావేశం



నవతెలంగాణ -శామీర్ పేట

రంజాన్ మాసం సందర్భంగా శుక్రవారం శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ముస్లిం మత పెద్దలతో పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఏసీపీ రాములు ఆధ్వర్యంలో ఎస్‌హెచ్ఓ శ్రీనాథ్ శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... ఎలాంటి అవంచానియా సంఘటనలకు తావియ్యకుండా శాంతియుత వాతావరణంలో రంజాన్ మాసం జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎస్ఐలు హరిక, పరశురాం, దశరథ, సిబ్బంది పాల్గొన్నారు.



అడిషనల్ కమిషనర్ అడ్మిన్‌గా భాధ్యతలు స్వీకరించిన తర్వాత మర్యాద పూర్వకంగా మేయర్ గద్వాల్ విజయ లక్ష్మిని కలిసిన వేణు గోపాల్. నవతెలంగాణ - సిటీబ్యూరో

తొలి తరం తెలుగు సాహిత్య నిధి నోరి నరసింహశాస్త్రి

- సీబీఐ న్యాయస్థానం విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ నాగ మారుతీ శర్మ



నవతెలంగాణ - కల్చరల్

ఎట్టి ప్రచార మధ్యమాలు లేని కాలంలో రచయితలు తమ సాహిత్యం ద్వారా తెలుగు భాషా సంపదను పరిపుష్టం చేయటానికి కృషి చేశారని వారిలో నోరి నరసింహ శాస్త్రి తొలితరం సాహిత్య నిధి వంటి వారని సీబీఐ న్యాయస్థానం విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ నాగ మారుతీ శర్మ అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై గాన సభ నిర్వహణలో జరుగుతున్న ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపరలో భాగంగా బహుముఖీన పండితుడు నోరి నరసింహశాస్త్రి యాదిలో సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గుంటూరు జిల్లా రేపల్లె నగర వాసి అయిన నోరి నరసింహశాస్త్రి తన యౌవన దశలోనే సాహిత్య రచన ప్రారంభించి పలు గ్రంథాలను రచించారని తెలిపారు. ఆయనకు సంస్కృత ఆంగ్ల తెలుగు సాహిత్యాలపై అపార సాధికారత ఉందని చెప్పారు. న్యాయ వద వృత్తి లో రాణిస్తూ రచనా రంగంలోనూ కీర్తి పొందారన్నారు. కీలక ప్రసంగం చేసిన కవి వ్యాఖ్యాత పెద్దురి వెంకట దాసు మాట్లాడుతూ యాదిలో పేరిట ఎందరో తెలుగు మహానుభావులను గుర్తు చేసుకోవడం, వారి స్ఫూర్తి కొనసాగించాలి అనే సదుద్దేశ్యంతో ప్రభుత్వ సంస్థలు చేయలేని పని గాన సభ చేయడం విశేషం అన్నారు. నోరి నరసింహశాస్త్రి చారిత్రక నవలా రచనలో ప్రసిద్ధులు అని, వారు రచించిన కవిద్వయం ధూర్జటి నారాయణ భట్టు తదితర రచనలు రిఫరెన్స్‌గా ఉపయుక్తం అన్నారు. పద్య రచన గ్రాంథిక భాషలో చేసినా కాలానుగుణం గా వచన రచనలు వ్యవహారిక భాష లోనే చేసి సామాన్య పాఠ కులను సైతం ఆకట్టుకున్నారని వివరించారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన వేదిక పై గాయకులు రాంకుమార్ రుక్మిణి పాల్గొన్నారు.

పాఠశాలలో కలెక్టర్ రాత్రి బస

- విద్యార్థులు లక్ష్యసాధనకు శ్రమించాలి
- భయం వీడి పట్టుదలతో చదవాలి
- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- షేక్‌పేట్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో కలెక్టర్ రాత్రి బస





నవతెలంగాణ - సిటీబ్యూరో

షేక్ పేట్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల,జూనియర్ కళాశాలలో శుక్రవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి రాత్రి బస చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలు అంటే భయం వీడి పట్టుదలతో చదవి మెరుగైన ఫలితాలు సాధించాలని తల్లిదండ్రులకు, తమ ఊరికి, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. విద్యార్థులు కష్టపడి చదవడం వల్ల మంచి ఫలితాలు సాధించవచ్చునీ తద్వారా లక్ష్యం మేరకు ఉద్యోగాలు సాధించే అవకాశం ఉంటుందని అన్నారు. గత సంవత్సరం లాగానే ఎస్ఎస్ సి ఇంటర్మీడియట్పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత ఉండాలని అన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి రాత్రి బస చేశారు. విద్యార్థుల స్టడీ అవర్స్ తీరును గమనించి ఉపాధ్యాయులను అభినందించారు. దీంతోపాటు నిద్రించే సమయంలో విద్యార్థులతో మాట్లాడుతూ భయం వీడాలని, పరీక్షల సమయంలో మానసిక ఆందోళన పడవద్దని పరీక్షలు ప్రశాంత వాతావరణం లో రాయాలని లక్ష్యంతో చదివి తల్లిదండ్రుల కలల సహకారాన్ని నిలబెట్టాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు అందు తున్న సౌకర్యాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

పది, ఇంటర్మీడియట్ విద్యార్థుల స్టడీ అవర్స్ ను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన, వసతి సదుపాయాలు, విద్యా బోధన, రోజువారీ దినచర్య, మెనూ తదితర వివరాలను పాఠశాల ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. స్టడీ అవర్స్ కొనసాగుతున్న గదులను సందర్శించి విద్యార్థులతో కలెక్టర్ ఇష్టాగోష్టిగా మాట్లాడారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి తెలుసుకొని వారి సామర్థ్యాన్ని పరిశీలించారు. ప్రభుత్వ పరంగా వారికి అందించిన పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఇతర వసతులను పరిశీలించారు. అన్ని తరగతి గదులను, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని సందర్శించి అందుబాటులో ఉన్న సదుపాయాలను పర్యవేక్షించారు. వంటలను అందించ గురుకులాల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. పాఠశాలలో సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని సూచించారు. పదో తరగతి విద్యార్థులతో కలిసి పాఠశాలలోనే జిల్లా కలెక్టర్ నిద్రించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. బాలస్వామి, అధ్యాపకులు వి. పాండు, వెంకట నారాయణ, త్రిపాటి, రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



జర్నలిస్ట్ కార్పొరేషన్ ఏర్పాటుకు 16న చలో హైదరాబాద్



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

జర్నలిస్టులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ తో మార్చి 16న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ, దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల ఎల్లేష్, ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లా సంతోష్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ కోఠి లో గల బీసీ సాధికారిత భవన్‌లో జరిగిన జర్నలిస్టుల సమావేశంలో వారు మాట్లాడారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ సంఘాల ఆధ్వర్యంలో జాయింట్ యాక్షన్ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద మహాధర్నాను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులు అక్రిడిటేషన్ కార్డు లు, హెల్త్ కార్డులు,ఇంటి స్థలాలు సమస్యలతో పాటు దాడులు, హత్యలకు గురవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో విఫలమైందని జర్నలిస్టుల సంఘాలు భావిస్తున్నాయన్నారు. ఈ సమావేశంలో ఆయా జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు తక్కళ్లపల్లి రాజేందర్, కోళ్ల శివ, కాటేపాగ హుస్సేన్, మైలారపు ప్రేమ్ , బొల్లెపాక రాజేష్, అంకగళ్ల కరుణాకర్, సుక్క అశోక్, సుంచు లింగయ్య కడియం నాగయ్య, పెద్దింటి శ్రీనివాస్, మంచాల అనిల్, స్వామి, శివ, నరసింహ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, Christina Maria Clotilda Coelho, W/O Ashley John Coelho, R/O, 49 Surya Enclave, near LIC office, Trimulgherry, Dist Hyderabad, Telangana have changed my name to CHRISTINA COELHO. For all record purposes.

CHANG OF NAME

I,TALLOJU SARITHA W/O.TALLOJU SRIDHAR, Qualification; SSC, Designation: Private, shall henceforth be known as TALLOJU PRANATHI W/O.TALLOJU SRIDHAR for the purpose of correction of wratis entries occurred in school records due to parental mistakes, Due to Marriage

IN THE COURT OF I ADDL SENIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT: AT L.B.NAGAR
O.S.NO.141 OF 2023

BETWEEN:
Smt.Chintakindi Seetha Kumari ...Plaintiff
AND
1)Shiva
2)Kum V.N.Jagadamba ...Defendants

To
D2)Kum.V.N.Jagadamba, D/o. V.R.Natesa Chettyar, R/o MIG-18, HUDA Colony, HUDA Complex, Saroornagar, Ranga Reddy District

Take notice that the plaintiff filed the above suit for perpetual injunction against you and another in respect of the suit schedule property. You have arrayed as Defendant No.2 in the above suit. The above suit stands posted on 24.03.2025 at 10.30 A.M., for your appearance. If you fails to appear on that day either in person or through an advocate on that day, the matter will be decided basing on the material available on record.

SCHEDULE OF PROPERTY

All that the H.No.6-3-275, (S1-B-275) (Since demolished), PTIN No. 1030600683, in the category of LIG admeasuring 131.57 Sq yards or equivalent to 110 Sq meters in Sy No.201, under ward No.6, Block No.3, situated at Sachivalaya Nagar, Saheb Nagar Kalan Village, Hayathnagar Mandal, Ranga Reddy District, bounded by:
North: H.No.S1-B-276
South: H.No.S1-B-274
East: 20 Feet Wide Road
West: H.No.S1-B-248

T.RADHAKISHAN RAO
Advocate
Plot No.26, Road No.2, Arunodaya Colony, Nagole, Hyderabad 500068, Phone: 9866599013

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 41 OF 2023

Between:
UNION BANK OF INDIA
Mehdipatnam Branch, ...Plaintiff
AND
Mr. SUDHAKAR GUNTHI ...Defendant

To
Mr. SUDHAKAR GUNTHI
S/o. Mr. G. Narayana
Aged About 36 Years,
Occ: Business
R/o H.no. 13-3-506/38/25, Jiyaguda Keshav Swamy Nagar, Asif Nagar, Hyderabad-500 006. ....Defendant

Whereas the above named plaintiff filed suit against the defendants for Recovery of Claim and the same is posted to **04-03-2025** at 10-30 A.M for your appearance. You are hereby directed by the Hon'ble Court to appear before the said Court on the date and time mentioned above. Otherwise the matter will be heard on your absence.

//BY ORDER OF THE COURT//
Sd/-MOMIN MOHAMMED RAFIQ, ADVOCATE
Flat No.103, First Floor, 1-1-694/103, M.G. Castle, Gandhi Nagar, Hyderabad-500080.

IN THE COURT OF THE IX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 1025 OF 2021

Between:
UNION BANK OF INDIA
Asifnagar Branch, ...Plaintiff
AND
JARAPLA MOHAN NAYAK ...Defendant

To
JARAPLA MOHAN NAYAK
S/o. Jarapla Harya Nayak
Aged About 32 Years,
Occ: Business
R/o. Block No.4/7, Phase 1, Laxmiguda, Rajendra Nagar, Hyderabad-500 005. ...Defendant

Whereas the above named plaintiff filed suit against the defendants for Recovery of Claim and the same is posted to **03-03-2025** at 10-30 A.M for your appearance. You are hereby directed by the Hon'ble Court to appear before the said Court on the date and time mentioned above. Otherwise the matter will be heard on your absence.

//BY ORDER OF THE COURT//
Sd/-MOMIN MOHAMMED RAFIQ, ADVOCATE
Flat No.103, First Floor, 1-1-694/103, M.G. Castle, Gandhi Nagar, Hyderabad-500080.

PUBLIC NOTICE

My clients1)Vikas Vijay Pissay S/o Vijay Kumar Pissay, and 2)SAPNA PISSAY W/o Vikas Pissay, both R/o.Brindavan Colony, Malkajgiri, R.R.District. 500047. have entered into an Agreement of Sale for the Purchase of Property bearing No.3-5-7/2,on Plot No.24/Part in Survey No.378, admeasuring 215 Square yards, consisting of Ground and First Floor, having total Plinth area of 3410 Square feet, situated at Attapur Village, Under GHMC Rajender nagar, Ranga Reddy District, from 1) M.SRINIVAS GOUD S/o Venkat Rajaiah Goud, 2) M.BALDAS S/O M.Venkat Rajaiah Goud, 3) Shanker Goud S/o Venkat Rajaiah Goud, 4) MODEPU ANITHA W/o Late M.Ashok, 5)M.VIKYATH GOUD S/o Late M.Ashok, and 6)M.HANSHITH PRANAV GOUD S/o Late M.Ashok, (No.5 and 6 are minors under the guardianship of their mother M. ANITHA W/O M.ASHOK, all R/o 3-5-7/2 Hyderguda Village Rajender Nagar, R.R.Dist. on 22-2-2025, and paid substantial amount towards advance sale consideration and agreed to pay the balance sale consideration at the time of registration. If any peron or persons have got anyright, title or claim over the above mentioned property may contact under-signed with thier title documents, within (7) days from the date of this publication else my client will proceed with the Registration of Sale Deed.

A.G.DESHMUKH
Advocate.
20-2-157, III Floor K.Y.Complex, Chotabazar Hyderabad.TS. 500065
Cell No. 9392259154.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: KUSHAIGUDA
S.R.A.S.No.2941 of 2024
IN.
I.A.No.409 of 2024

BETWEEN:
Smt.S.B.Dulari Bai & another ...Petitioners/Plaintiffs/Appellants
AND
Sri.Manikanta Nair & another ...Respondents/Respondents

NOTICE

To,
1)Sri.Kamaraj Krishna, S/o. A.Krishna, aged about: 47 yrs, Occ: Saftware Engineer, R/o: H.No.3-16-688/A, Tirumalgherry Post, Secunderabad-500 015.
2)Sri.Manikanta Nair, S/o. Neelakantan Nair, aged about: 55 yrs, Occ: Service, R/o:H.No. 5-74/3, Mach Bolaram, Alwal Municipality, Medchal-Malkajgiri District. ...Respondents/Respondents

Take notice that the above named Petitioners/Plaintiffs/Appellants has filed the above Appeal against you for Cancellation of Sale deeds vide no.769/1997 & 5062/2006 declared to null and void schedule property, the above case is posted on 3rd March, 2025, for your appearance before the Hon'ble Court, therefore you are hereby directed to appear before the Hon'ble Court either in person or through your pleader on 3rd March, 2025 ,at 10-30 A.M. the said date and time failing which the matter will be heard and decided as per law.

(Published as per the orders of the Hon'ble Court)
K. RAJENDER
ADVOCATE FOR PETITIONERS/PLAINTIFFS/APPELANTS HYDERABAD
Office/Residence:
H. No.10-37, Plot No.72, Prem Vijay Nagar Colony, Malkajgiri, Hyderabad-47. Cell: 9908860392.

IN THE COURT OF HON'BLE V ADDITIONAL DISTRICT JUDGE RANGA REDDY DISTRICT :: AT: L.B.NAGAR
I.A.No.427 OF 2024
IN
O.S.No.1364 OF 2018

BETWEEN:
JupallyMallesh& another ...Petitioners/Petitioners/Plaintiffs
AND
1.Devulapally Susheela & 5 others ...Respondents/Respondents /Defendants
7.U.V.Sudha Lakshmi & others ...Proposed Respondent No. 7 to 16/Defendant No.7 to 16
17.J.Pentamma(died) W/o. Late Jangaiah& others ...Proposed Respondents No.17 to 22/ Proposed Defendants No.17 to 22

To,
21.K.Joji Reddy, S/o.Late Gnana Reddy, Aged about 48 years, Occ: Service, R/o 187/A, Road No. 13, Jubilee hills, Hyderabad.
22.Panchavati Developers Rep by its Managing Partner, M.Bhasker Rao, S/o.Ankmma, Aged about 50 years, Occ: Business, R/o 6-3-668/10/68, Durganager colony, Panjagutta, Hyderabad.

Take notice that the above Petitioners/Plaintiffs have filed an application in the above suit which is numbered as IA. No. 427 of 2024 filed under Order VI Rule 17 of CPC R/w. Rule 28 of CRP and the same is posted on 07.03.2025 at 10:30 A.M. for your appearance and Counter, if any. Hence, you are required to appear either in person or through your counsel, failing which the matter may be decided in your absence.

// BY THE ORDER OF HON'BLE V ADDITIONAL DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT, AT: L.B. NAGAR //
S/d/-
M/S.SHARAD SANGHI & ASSOCIATES
Sharad Sanghi.
Ashish Kumar Bhuriwale
Advocates

IN THE COURT OF HON'BLE PRINCIPAL DISTRICT JUDGE, MEDHCAL MALKAJGIRI DISTRICT: AT:: MALKAJGIRI
W.O.P.No. 14 of 2025

Between:
1.Talla Srilatha alias Swargam Srilatha W/o. Late Swargam Krishna, Age about: 45 years, Occ: House Wife, R/o 1-4-210/79/101, Netajinagar, Kapra, Medchal Malkajgiri District.
2. Swargam Sri Laasya D/o. Late Swargam Krishna and Mrs.Swargam Srilatha, Age: 16 years (Minor) Occ:Student, R/o.1-4-210/79/101, Netajinagar, Kapra, Medchal Malkajgiri District, through her next friend, guardian and biological mother Mrs. Talla Srilatha alias Swargam Srilatha W/o. Late Swargam Krishna, Age about: 45 years, Occ: House Wife. ...Petitioners
And
All Concerned. ...Respondents
To,
All Concerned ...Respondents

Please take notice that the Petitioner filed the above G.W.O.P.No. 14 of 2025 for appointing petitioner no.1 as guardian for petitioner No.2 who is minor, for her person and property and to sell her 1/3 share in the petition schedule property and the matter stands posted for appearance on 15/04/2025.

You all are hereby required to appear in this court in person or by a pleader on 15/04/2025 at 10.30 a.m. failing which the matter would be decided in your absence in accordance with law.

PETITION SCHEDULE PROPERTY

All that undivided/unspecified 1/3rd share in Plot No.18, admeasuring 350.0 Sq.Yards, or 292.6 Sq.Yards, in Survey Nos.35 and 36, situated at Village & Grampanchyat Nagarm, Mandal:Keesara: Regn.Sub-Dist: Shamirpet, Dist & Regn.Dist: Medchal-Malkajgiri (formerly Ranga Reddy)and bounded as follows: North: by 25 Feet Wide Road, South: by Plot No.19, East:: by Plot No.17, West: by 35 feet Wide Road.

(BY ORDER OF THE HON'BLE COURT)
M/s. M.V.S. PRASAD,
V.V.Poornachander Rao
Advocates for Petitioners
Plot No.135/5, Street No.5, M.J.Colony, Gayatri Nagar, Moula Ali(w), Hyderabad-500 040
Email: mvsprasad.advocate@gmail.com

IN THE COURT OF THE HON'BLE XII AMM COURT MADCHAL-MALKAJGIRI AT KUKATPALLY
O.S. No. 749 OF 2024

Between:
Ch Yellamma And another ...Plaintiffs
And
The Tahsildar, Kukatpally, JNTU Road, Kukatpally, Hyderabad-500072 and all Concerned. ...Defendants

To,
All Concerned, Kukatpally, JNTU Road, Kukatpally, Medchal-Malkajigiri District.

Please take Notice that the above suit is filed vide OS.No. 749 of 2024 on the file of XII Additional Metropol itan Magistr ate Judge, Medchal-Malkajgiri District Kukat pally seeking Legal Heirs Certific ate. The Hon'ble court was pleased to post the matter on 13-03-2025 and you are hereby directed to appear before this Hon'ble Court on **13-03-2025** at 10.30 AM as otherwise the matter will be decided accordingly.

By the order of Hon'ble XII Additional Metropol itan Magistrate Judge, Medchal-Malkajgiri District Kukatpally.
B.VIJAY KUMAR
CH.V.S.S. SIRISHA
ADVOCATES
H.No. 6-12, Gandhi Nagar Sai Aishwarya Colony, Parvathapur, Road No.14, Uppal, Hyderabad - 98
Phone : 9154415304

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE,RANGA REDDY DIST., AT : RAJENDRA NAGAR.
O.S. No. 47 of 2025

Between:
1. Smt. NIKHAT SULTANA W/o Late Syed Musheeduddin Ahmed aged about: 54 years, Occ: House Hold,
2. Mr. SYED MUKURAM UDDIN AHMED S/o Late Syed Musheeduddin Ahmed aged about: 33 years, Occ: Business,
3. Mr. SYED MOIZUDDIN AHMED S/o Late Syed Musheeduddin Ahmed aged about: 30 years, Occ: Business,
4. SAYEDA SANOBAR D/o Late Syed Musheeduddin Ahmed, aged about: 27 years, Occ: House Hold,All R/o H.No. 7-13/9, Alkapur Town Ship, Rajendra Nagar mandal, R.R. Dist., T.S. ...Plaintiffs

AND

1. The Thasildar, Rajendra Nagar Mandal, Rangareddy Dist., Telangana & Another ...Defendants

To.
All concerned

It is informed to the general public the above plaintiffs are filed a suit for Declaration declaring them as a legal heirs of LATE SYED MUSHEEDUDDIN AHMED S/o Syed Khaja Muntajeebuddin Ahmed, Suit is filed before the Hon'ble II ADDL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DIST., AT RAJENDRA NAGAR if anyone having any objection or claim in the above suit appear before this Hon'ble Court on **13-03-2025** personally or through an advocate along with relevant documents, failing which the matter will be decided on merits.

//By order of the Hon'ble Court//
SYED SHAFIULLAH QUADRI
Advocate & Associates
Office at: Flat No. 308, Lenaine Estate, Abids, Hyderabad, T.S.
Cell No. 9182728104

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT: KUSHAIGUDA.
S.O.P.No. 2 OF 2025

Between:
Mrs. Majeeda Sulthana ..Plaintiff
AND
State Bank of India and another ...Defendants

To
All Concerned

Take notice that the above case is posted to **12-03-2025** for your appearance. Kindly be present on the said date either in person or through Advocate before the Hon'ble Court at 10:30. Otherwise the matter will be decided as per law.

(BY ORDER OF THE COURT)
SYED FARATH AHMED
ADVOCATE
#3-4-937/109, Ratna nagar, Barkatpura, Hyderabad, T.S. 500027
Cell. No. 9000161776

PUBLICNOTICE

General Public is hereby inform that our client namely (1). Mohammed Akbar, S/o. Mohammed Dastagir, aged about 65 years, Occupation : Business, R/o. H. No. 6-4-88/1, Komatla Basti, Near Majid, Balanagar, Rangareddy, Hyderabad, T.S. and (2). Mohammed Azhar, S/o. Mohammed Akbar, aged about 33 years, Occupation: Business, R/o. H. No. 6-4-88/1, Komatla Basti, Near Majid, Balanagar, Rangareddy, Hyderabad, T.S., has entered into an Agreement of Sale dated 20-02-2025 with its lawful owner M/s. Umasri Developers, a Partnership Firm rep. by its Managing partner Nayudamma Yarlagadda, Aged about 67 years, Occ: Business, Office at H. No. 8-3-229/23, Second Floor, Plot No. 23, Thaherville, Yousufguda Checkpost, Hyderabad, T.S., for Lawful Owner and Peaceful Possessor of H. No. 2-27 with PTIN No. 1215507788 of Khanamet and Izzathnagar, GHMC Circle No. 21 – Chandanagar,situated in House plots bearing No's. 27, 28, 34 and 35, admeasuring 1200 Sq. yds., or 11003.2 Sq. Mtrs (eacg Plot is 300 sq. yds.), having plinth area of 400 Square feet (A. C. C. Room) in the plots, situated at Survey No. 41/11, Khanamet Village, Serilingampally Mandal and GHMC, Ranga Reddy District, Telangana State. Bounded by, NORTH : 30-0 Ft. Wide Road, SOUTH : 30-0 Ft. Wide Road, EAST : Plot Nos. 26 and 36, WEST: Plot Nos. 29 and 33., and in this aspect our client has paid advance sale consideration and the final sale proceeds will be completed soon. In view of the above Parties are entering into a Sale Deed of the said Property. Therefore the General Public are hereby informed that anybody having objection for the above shall approach the undersigned with documents in support of their claims within (7) seven days from this publication else our clients shall complete the above mentioned deed deeming no objection and will get the above document executed by registering the same before the competent authority and thereafter no objection will be entertained.

// BY THE ORDER OF HON'BLE COURT //
Sd/- MOHD. BARKAT ALI,
POOJA SHUKLA,
ADVOCATE
Office at: 3-5-854/1, Hyderguda, Hyd-29.
Cell: 9866696887

IN THE COURT OF THE III JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S.No. 677 of 2025

Between :
1] Smt. A. Narsamma Wife of, Late Sri Alichala Sudershan Rao, Age: 60 years, Occ. House hold, R/o H.No. 3-3-712/A, Kachiguda, Hyderabad – 500 027.
2] Smt. Bonala Sunitha Daughter of,Late Sri Alichala Sudershan Rao, W/o Bonala Srikanth, Age: 39 years,Occ. House hold, R/o H.No. 4-1-109/2A,Bhavani Nagar, Street No. 1,Mallapur, Nacharam, Ranga Reddy District– 500 078.
3] Smt. A. Srilatha Daughter of, Late Sri Alichala Sudershan Rao, W/o Sri Teegulla Sraven Kumar, Age: 36 years,Occ. House hold, R/o H.No. 3-3-712/A,Kachiguda, Hyderabad – 500 027.
4] Sri. Alichala Srikanth Son of, Late Sri Alichala Sudershan Rao, Age: 37 years, Occ. Business, R/o H.No. 4-7-117, 4 th Floor, ASR GFS Residency, Esamia Bazar,Kachiguda, Hyderabad – 27. ...Plaintiffs

And

1] The Tehsildar, Mandal Revenue Officer,Nampally Mandal, Nampally, Hyderabad District
2] All concerned ....Defendants

NOTICE

To,
All concerned

Whereas the above named Plaintiffs are filed suit for Declaration to declare the plaintiffs as legal heirs of Late Sri Alichala Sudershan Rao for legal status. The said case is posted on 19-03-2025 for appearance. If anybody is interested in the above said suit are hereby required to appear personally or duly authorized agent or counsel on the said date ie., on **19-03-2025** at 10-30 A.M. before the III Junior Civil Judge, City Civil Court, Hyderabad, otherwise the matter will be decided as per law.

[BY ORDER OF THE COURT]
A.V. SRINIVASA RAO
Advocate
H.No. 10-3-174 & 175, Humayunnagar, Hyderabad-28
Mobile No. 9885245626

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
శనివారం | మార్చి 01 , 2025 | www.navatelangana.com

బొంతు శ్రీదేవి యాదవ్‌కు శుభాకాంక్షల వెల్లువ..



నవతెలంగాణ - చర్లపల్లి

జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్‌గా ఎన్నికైన చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్‌ను శుక్రవారం చర్లపల్లిలోని వివిధ కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు, వివిధ కాలనీ వాసులు కార్పొరేటర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. పూల బొకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వరల్డ్ విజన్ కృషి అభినందనీయం : ఎమ్మెల్యే బండారి



నవతెలంగాణ-కాప్రా

పేదలకు, అనారోగ్య బాధితుల కోసం వరల్డ్ విజన్ చేస్తున్న కృషి అభినందనీయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ రాజీవ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం లో వరల్డ్ విజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగింపు కార్య క్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద వారికి అండగా నిలుస్తున్న వరల్డ్ విజన్ సేవలు మునుముందు కొనసాగించాలని సూచించారు. ఆరోగ్యపరంగా ఎలాంటి ఆపద వచ్చినా తన దృష్టికి తీసుకురావాలన్నారు. తన ట్రస్ట్ ద్వారా అనేక సేవా, సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు జంపాల్ రెడ్డి, ఎన్జీవో శ్యామల దేవి, బీవీ. కృష్ణ, నరేష్, బొల్లం జ్యోతి, నిస్సార్ అహ్మద్ గోరి, నరేందర్ పాల్గొన్నారు.

పల్లె దవాఖానాను సందర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కాప్రా

మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని హెచ్‌బీ కాలనీ వార్డు కార్యాలయంలోని పల్లె దవాఖానను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి శుక్రవారం సందర్శించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదజల ఆరోగ్య పరిరక్షణకు బస్తీ, పల్లె దవాఖానాలు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పల్లవి మాట్లాడుతూ.. ప్రతి రోజు 70 నుండి 80 ఓపీ సేవలు అందిస్తున్నామని తెలిపారు. షుగర్, బీపీ, ఫీవర్, కోల్డ్, కాఫ్‌లకు వైద్యం అందిస్తున్నామని చెప్పారు. బుధవారం, శనివారం చిన్న పిల్లలకు టీకాలు వేయడం, ప్రెగ్నెన్సీ రెగ్యులర్ చెకప్ చేస్తూ, ప్రసవాలకు వారు కోరిన దవాఖానకు సమన్వయం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ తార, నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, నిస్సార్, అహ్మద్ గోరి, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు ఘన సన్మానం



నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్ సర్కిల్‌కు చెందిన నలుగురు పరిశుభ్ర కార్మికులు శుక్రవారం పదవీ విరమణ పొందారు. 35 ఏండ్లుగా సేవలందించిన కార్మికులను అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి కార్మిక నాయకులు రవిచంద్రన్, బి. యాదగిరి హాజరై పదవీ విరమణ పొందిన బాలమణి, సి. ఆగమ్మ, పోచయ్యలకు రావాల్సిన బెనిఫిట్స్ తక్షణమే అందేలా చూడాలని డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రజిని, శానిటేషన్ సూపర్వైజర్ ప్రభాకర్, కార్మిక నాయకులు శేఖర్, మహేందర్, శ్రీనివాస్, దుర్గయ్య, రాజు, పద్మారావు, కార్మికులు పాల్గొన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్ పథకం ప్రారంభం



నవతెలంగాణ-అల్వాల్

జీహెచ్‌ఎంసీ ప్రవేశపెట్టిన ఎల్‌ఆర్‌ఎస్ (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) పథకాన్ని అల్వాల్ సర్కిల్ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ కమిషనర్ (డీసీ) శ్రీనివాస్ రెడ్డి కోరారు. శుక్రవారం అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో ఆయన ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. అక్రమ లేఅవుట్లను క్రమబద్ధీకరించుకునేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. అర్హులైన వారంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ స్వామి నారాయణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-కాప్రా

మహిళా జర్నలిస్ట్ మమత తండ్రి కన్నయ్య ఇస్త్రారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా తోటి విలేకరులు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్‌తో కలిసి శుక్రవారం మౌలాలి హౌసింగ్ బోర్డ్ కాలనీ రాజీవ్ నగర్‌లో మమతను పరామర్శించారు. తోటి విలేకరులు రూ.14 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జర్నలిస్టులలో ఏఒక్కరికి కష్టం వచ్చినా ప్రతి ఒక్కరూ ఐక్యతతో ఒకరికొకరు సాయం చేసుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పటేల్ నర్సింహులు యాదవ్, దొమ్మటి కిరణ్ కుమార్, గుమ్మడి రోజరాణి, బెల్దే అశోక్, ఏంపల్లి పద్మారెడ్డి, వెంకట్, రామచంద్రమూర్తి, గంగి కృష్ణ, ముత్యం ముకేశ్ గౌడ్, జి.శ్రీనివాస్ రావు, గుమ్మడి హరిప్రసాద్, నిరంత్ గౌడ్, కీర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్య పరిష్కరించాలి



- జలమండలి జీఎం అశోక్ రెడ్డికి కార్పొరేటర్ సునీత వినతి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

వేసవికాలంలో గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్, వాణి నగర్, ఏకలవ్య నగర్, యాదవ నగర్ తదితర ప్రాంతాలలో పెండింగ్‌లో ఉన్న భూగర్భ పైపులైన్, మంచినీటి సమస్యలు పరిష్కరించాలని ఖైరతాబాద్ జలమండలి జీఎం అశోక్ రెడ్డికి గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గౌతమ్ నగర్ డివిజన్‌లో మంచినీటి కష్టాలు తీవ్రంగా ఉన్నాయన్నారు. ప్రజలు గుక్కెడు నీటి కోసం అల్లాడుతున్నారన్నారు. గౌతమ్ నగర్ డివిజన్‌లోని అన్ని కాలనీలలో రోజు విడిచి, రోజు మంచినీటిని సరఫరా చేసి ఉపయోగంలో లేని బోర్‌వెల్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, బైరు అనిల్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా మేడ్చల్-కిష్టాపూర్ రోడ్డు

- పట్టించుకోని మున్సిపల్, ఆర్ అండ్ బీ అధికారులు
- ఇష్టానుసారంగా అనుమతులు
- రోడ్డుపై గుంతలను పూడ్చాలని పలువురి డిమాండ్





నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ నుంచి కిష్టాపూర్‌కు వెళ్లే ఆర్‌అండ్‌బీ రహదారి గుంతల మయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మేడ్చల్ ఆర్టీసీ డిపో నుంచి కేఎల్‌ఆర్ కమాన్ వరకు రోడ్డును ఇష్టానుసారంగా వివిధ పనుల నిమిత్తం తవ్వి సక్రమంగా మరమ్మతులు చేపట్టకపోవడంతో గుంతలు ఏర్పడ్డాయి. అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనుల కోసం జంగ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్, కేఎల్‌ఆర్ కమాన్ వద్ద, మిషన్ భగీరథ పైప్‌లైన్ కోసం న్యూ లిటిల్ లిల్లీ స్కూల్ కు వెళ్లేదారిలో, కిష్టాపూర్ ఎల్లమ్మ ఆలయం వద్ద రోడ్డును తవ్విన సదరు వ్యక్తులు సక్రమంగా మరమ్మతులు చేపట్టకపోవడంతో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్ అండ్ బీ, మున్సిపల్ అధికారుల పర్యవేక్షణలోపంతో సమస్యలు తీవ్రం అవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. వివిధ పనుల నిమిత్తం అనుమతులు తీసుకున్న వ్యక్తులు సక్రమంగా మరమ్మతులు చేపట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగాఆర్ అండ్ బీ అధికారులు వివిధ పనులకు ఇష్టానుసారంగా అనుతులు ఇస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్, ఆర్ అండ్ బీ అధికారులు మేడ్చల్ నుంచి కిష్టాపూర్‌కు వెళ్లే రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



ఘనంగా ఎంఈఓ పదవీ విరమణ మహోత్సవం



నవతెలంగాణ -శామీర్‌పేట

ఉమ్మడి శామీర్ పేట మండల ఎంఈఓ వసంత కుమారి పదవీ విరమణ మహోత్సవం తూంకుంట మున్సిపల్ కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో తూంకుంట జడ్పీహెచ్‌ఎస్ ఇన్ చార్జి ప్రధానోపాధ్యాయులు అన్నపూర్ణ అధ్యక్షతన శుక్రవారం శామీర్ పేట, మూడు చింతలపల్లి మండలాల విద్యాధికారి, తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె.వసంత కుమారి పదవీ విరమణ మహోత్సవ అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో సుమారు 36 ఏండ్లు పలు పాఠశాలతోపాటు ఎంఈఓగా సేవలందించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో ఆయురారోగ్యాలతో సంతోషాలతో వారు విశ్రాంత జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆమెను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డీఈఓ విజయకుమారి, తూంకుంట మున్సిపల్ కమిషనర్ ఆర్ వెంకట్ గోపాల్, మాజీ శాసనమండలి సభ్యులు కాటేపల్లి జనార్ధన్ రెడ్డి, ఆర్‌టీఏ మెంబర్ జైపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్, జిల్లాలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలు, వివిధ సంఘాల బాధ్యులు జిల్లాలోని ఉపాధ్యాయులు, తదితరులున్నారు.

నేడు, రేపు ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు

నవతెలంగాణ-కాప్రా

మార్చి1,2 తేదీలలో మేడ్చల్ జిల్లా ఈసీఐఎల్‌లోని లయన్స్ క్లబ్ హాల్‌లో అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు జరగనున్నాయని, ఈ సమావేశాలకు మేధావులు, విద్యావేత్తలు హాజరుకానున్నారని, ఈసీఐఎల్ ప్రాంతాన్ని జెండాలు, తోరణాలతో అలంకరించినట్లు ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్య ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ రెండు రోజుల పాటు జరిగే రాష్ట్ర సమితి సమావేశాల్లో మొదటి రోజు "సాంకేతికత, అభివృద్ధి, నిరుద్యోగ సమస్య" అనే అంశంపై సెమినార్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు ప్రధాన వక్తగా శాస్త్రవేత్త, సామాజిక కార్యకర్త ఎం. కృష్ణ ప్రసాద్ హాజరుకానున్నారని పేర్కొన్నారు. అనంతరం అన్ని జిల్లాల నుండి హాజరైన సభ్యులతో కౌన్సిల్ సమావేశం జరుగుతుందన్నారు.

స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో నేషనల్ సైన్స్ డే

నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో కమలానగర్ ఆఫీసులో ప్రముఖ శాస్త్రవేత్త సీవీ రామన్ ఎఫెక్ట్ కనుగొన్న సందర్భంగా నేషనల్ సైన్స్ డే నిర్వహించారు. ఈకార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. ముందుగా సీవీ రామన్ చిత్రపటానికి విద్యార్థి నాయకుడు శ్యామ్, పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ నాయకులు వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ దేశానికి మొట్టమొదటి నోబుల్ బహుమతి సాధించిన సర్ సీవీ రామన్ ఆసియాలోనే నోబుల్ బహుమతి సాధించిన మొట్టమొదటి వ్యక్తిగా నిలిచారని చెప్పారు. 1928 ఫిబ్రవరి 28వ తేదీన రామన్ ఎఫెక్ట్ కనుగొన్నారని తెలిపారు. స్ఫూర్తి గ్రూపు



నాయకులు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ..సీవీ రామన్ సముద్రంలో నీటిని నీలం రంగు రావడానికి కారణం సముద్రంలోని అంశాలే కారణమని రుజువు పరిచారని తెలిపారు. దానినే అంతర్జాతీయంగా రామన్ ఎఫెక్ట్‌గా పరిగణలోకి తీసుకున్నారని అన్నారు. సీవీ రామన్ తమిళనాడులో జన్మించినప్పటికీ తండ్రి ఉద్యోగ రీత్యా విశాఖపట్నంలో విద్యాభ్యాసం చేశారని తెలిపారు. ఉన్నత చదువులు మద్రాసు నగరానికి వెళ్లారని తెలిపారు. రామన్ ఎఫెక్ట్ విషయమై ప్రపంచంలోనే వేల పరిశోధనలు చేశారని వాటన్నిటిని గ్రంథస్తం చేపట్టాయని చెప్పారు. వారు విజ్ఞాన దృక్పథంతో ఉన్నత భావాలతో జీవించారని చెప్పారు. సామాజిక ఉద్యమ నేత కోమటి రవి మాట్లాడుతూ రామన్ కృషి ఫలితంగానే భారతదేశానికి విజ్ఞాన దృక్పథం కలిగి ఉందని ప్రపంచానికి తెలిసిందన్నారు. కానీ నేడు శాస్త్రీయ దృక్పథాలను వీడి కుంభమేళా లాంటి మూఢనమ్మకాలు పెంచి పోషించే విధంగా ప్రభుత్వ విధానాలు కొనసాగుతున్నాయన్నారు. శారద , జి శివరామకృష్ణ తదితరులు ప్రసంగించారు. అనంతరం సబికులందరూ సీవీ రామన్ చిత్రపటానికి పూలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు సంతోష్, శ్యామ్, విద్యార్థులు, శారద, గౌస్య, శోభ, శ్రీనివాసరావు, ఎన్ శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, శ్రీమన్నారాయణ, శివరామకృష్ణ, యాదగిరిరావు, ఉన్ని కృష్ణన్, నవతెలంగాణ రవి తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ విజ్ఞానంతోనే దేశాభివృద్ధి

- కృపా విజ్ఞాన్ పాఠశాల కరస్పాండెంట్ శరత్ సుదర్శి
- ఘనంగా సైన్స్ డే వేడుకలు



నవతెలంగాణ - చర్లపల్లి

శాస్త్రీయ విజ్ఞానంతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని కృపా విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ శరత్ సుదర్శి అన్నారు. చర్లపల్లి డివిజన్ ఈసీ నగర్‌లోని కృపా విజ్ఞాన్ స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు శరత్ సుదర్శి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ముందుగా



విద్యార్థులతో కాలనీలో ర్యాలీ తీశారు. అనంతరం భౌతిక శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శాస్త్రవేత్తల కృషి తో చంద్రమండలానికి కూడా వెళ్లే పరిస్థితి ఏర్పడిందన్నారు. నాటి నుంచి ఈరోజు వరకు ఎన్నో కొత్త కొత్త ఆవిష్కరణలు చేస్తూ, మానవ జీవితం సుఖమయం చేస్తున్నారని అన్నారు. అయినా సమాజంలో అశాస్త్రీయ విధానాలు రోజురోజుకు పెరుగుతున్నాయని చెప్పారు. వాటిని రూపుమాపడానికి ప్రతి ఒక్కరూ కృషి చేస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. మూఢనమ్మకాలను పారదోరాలని పిలుపునిచ్చారు. విద్యా ర్థులు తయారు చేసిన వివిధ నమూనాల మోడల్స్‌ను ప్రదర్శించడం ఎంతో గర్వకారణంగా పేర్కొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినం దించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల లో ప్రిన్సిపాల్ కృపా సుదర్శి, వైస్ ప్రిన్సిపాల్ సుదర్శి తాన్య, ఉపాధ్యా యులు అర్జున్, ప్రకాష్, రీటా మిశ్రా, అనుపమ, ప్రత్యూషా, నాగామణి, షీబా, భువనేశ్వరి, శ్రావణి, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని అడ్డుకోవద్దు..

- బీఆర్‌ఎస్‌నేతలకు కార్పొరేటర్ శ్రవణ్ సూచన



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి డివిజన్‌లో రూపాయి, రూపాయితో అభివృద్ధి చేస్తుంటే బీఆర్‌ఎస్ నాయకులు ఓర్వలేక పోతున్నారని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. ఎదో రకంగా నలుగురితో ఫోటో దిగి సోషల్ మీడియాలో పెట్టుకోవడానికి ఉన్న తాపత్రయం మల్కాజిగిరి ప్రజల అభివృద్ధిపై లేదన్నారు. శుక్రవారం మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్ లో ఉన్న నాలాను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రూపాయి కూడా నిధులు తేలేక, చేసే అభివృధి పనులను అడ్డుకునే ప్రయత్నాన్ని తిప్పి కొడతామన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కేటీఆర్ హామీ ఇచ్చినా రూపాయి పని చేయని నాయకులు ఇప్పుడు రూ.60 లక్షలతో నాలా నిర్మిస్తుంటే ప్రజలను రెచ్చగొడుతూ ఒక వర్గానికి కొమ్ము కాస్తునారన్నారు. పటేల్ నగర్ ముంపునకు గురి కాకుండా కోట్ల రూపాయలతో పనులు చేస్తుంటే అడ్డుకునే బీఆర్‌ఎస్ నాయకులు రేపు బస్తీ ముంపునకు గురైతే బాధ్యత వహించాలన్నారు. మల్కాజిగిరిలో నాలా కబ్జాలు, ముంపు వారి హయంలో పాపాలే కారణమన్నారు. అందరికీ ఉపయోగపడేలా నిపుణుల సలహాతో పనులు చెయ్యాలని, అవసరమానుకుంటే ఎన్ని నిధులు తేవడానికైనా సిద్ధమని, ప్రజల సంతోషమే ముఖ్యమన్నారు. నాలా కడితే బతుకమ్మ ఆడుతారా అని ఒక వర్గం వారు కావాలని హిందూ మహిళలను కించ పరచడం సరికాదన్నారు. నాలా కబ్జా పెట్టి బార్లు నడిపించే నాయకులు, నాలాను కబ్జా చేసి అపార్ట్‌మెంట్‌లు కట్టిన నాయకుల పనులను చూస్తుంటే విడ్డూరంగా ఉందన్నారు. రక్తం చిందించి అభివృధి చేస్తుంటే ఓర్వలేక పోతున్న బీఆర్‌ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈఈ లక్ష్మాన్, డీఈ మహేష్, ఏఈ నవీన్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రమేష్, సుబ్బారావు, సులోచన, సురేష్, శ్రీనివాస్, శ్రీకాంత్, శ్రీధర్‌రెడ్డి, సూర్యప్రకాష్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

లోతుకుంటలో ఘనంగా 'టైలర్స్ డే' వేడుకలు



నవతెలంగాణ-అల్వాల్

కుట్టు మిషన్ కనిపెట్టిన విలియమ్స్ హెూవే జయంతిని పురస్కరించుకుని ఫిబ్రవరి 28న "టైలర్స్ డే" ఉత్సవాన్ని మేరు సంఘం తెలంగాణ జోన్-11 ఆధ్వర్యంలో లోతుకుంటలోని వారి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం అధ్యక్షులు రాపర్తి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి కరణ్, ఉపాధ్యక్షులు బాలయ్య, సత్యనారాయణ, గోపాల్, కార్యదర్శులు కీర్తి గణేష్, రాపర్తి కరుణాకర్, కీర్తి సుధాకర్, వేణి, బాల్ నర్సయ్య, వినోద్, భిక్షపతి, సంతోష్, రామగిరి ప్రభాకర్, శంకర్, శేఖర్, శ్రీనివాస్, సాయి తేజ, శ్రీనాథ్, పొడి శెట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


మారుతీ మిత్ర మండలి ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ - చర్లపల్లి

మారుతీ మిత్రమండలి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం శుక్రవారం చర్లపల్లి డివిజన్‌లోని కుషాయిగూడ పోచమ్మ గుడి ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శివాంజనేయ దేవస్థాన చైర్మెన్ ఘట్టమనేని సుబ్బారావు, పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మెన్ సంకురి శ్రీనివాస్ గౌడ్, మారుతీ మిత్రమండలి అధ్యక్షులు గురుమంచి అశోక్ చారి, ప్రధానకార్యదర్శి వరగంటి హనుమంతు, కోశాధికారి మచ్చబాబులు హాజరై అమ్మవార్లకు నైవేద్యం సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అనురాధ గురుమంచి, విజయలక్ష్మి రావిరాల, లక్ష్మీనారాయణ, కమిటీ సభ్యులు సురేష్ గౌడ్, గుంటి ఆంజనేయులు యాదవ్, గుర్రాల మల్లేష్, అల్లం దుర్గాసతీష్, కాసుల శ్రీకాంత్ గౌడ్, శీలం శ్రీనివాస్ యాదవ్, చిత్తుల శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వాసవీ మిత్ర మండలి ఆధ్వర్యంలో పింఛన్ అందజేత



అమావాస్య అన్నదానం

నవతెలంగాణ - చర్లపల్లి

వాసవీ మిత్ర మండలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రతి నెలా నిర్వహించే అమావాస్య అన్నదాన కార్యక్రమం శుక్రవారం ఈసీఐఎల్ చౌరస్తాలోని సాయిబాబా మందిరంలో నిర్వహించారు. పెద్ది నాగరాజు గుప్తా, జమున రాణి దంపతులు తొలత సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక సాయం అందజేసిన పెద్ది నిఖిల్ గుప్తా, మౌనిక దంపతులకు కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. పేద వృద్ధురాలు మాలే వరమ్మ, కొండూరి విజయ, పడకంటి రామచందర్ గుప్తాలకు ప్రతినెలా అందజేసే పింఛన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్త, కోశాధికారి రామిణి తిరుమలేష్ గుప్త, కార్యనిర్వాక కార్యదర్శి గంప కృష్ణ గుప్త, సభ్యులు నంగునూర్ అశోక్ గుప్తా, వైవియు నాగేశ్వరరావు గుప్తా, బాచెల్లి నవీన్ గుప్తా, చందాసంతోష్ గుప్తా, అమర కృష్ణ గుప్తా, కార్యవర్గ సభ్యులు మిరియాల అరుణ్ కుమార్ గుప్తా, ఉప్పల ఆంజనేయులు గుప్తా, సభ్యులు రాయకంటి ముత్యాల గుప్తా, దిడిగం కైలాసం గుప్తా, పెద్ది నవీన్ గుప్తా, పెద్ది శ్రీనివాస్ గుప్త, కూర శ్రీనివాస్ గుప్తా, చంద్రగిరి తారకేశ్వర్ గుప్తా, బుస్సా శ్రీనివాస్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ మానవి
15
శనివారం
1 మార్చి 2025
హైదరాబాద్
www.navatelangana.com

ఈ విటమిన్ లోపిస్తే...

మన శరీరానికి అవసరమయ్యే అనేక రకాల విటమిన్లలో విటమిన్ సి ఒకటి. ఇది నీటిలో కరిగే పోషక పదార్థం. శరీరం దీన్ని నిల్వ చేసుకోలేదు. శరీరంలో అధికంగా ఉండే విటమిన్ సి మూత్రం ద్వారా బయటకు వస్తుంది. కాబట్టి విటమిన్ సి మనకు రోజూ కావల్సిందే. అయితే ఈ విటమిన్ లోపిస్తే మనకు అనేక రకాల వ్యాధులు వస్తుంటాయి. ముఖ్యంగా శరీరం పలు సంకేతాలను తెలియజేస్తుంది. ఈ విటమిన్ ఉండే ఆహారాలను తింటుంటే విటమిన్ సి లోపం నుంచి బయట పడవచ్చు.



విటమిన్ సి లోపం ఉంటే శరీర రోగ నిరోధక వ్యవస్థ బలహీనంగా మారుతుంది. దీంతో గాయాలు, పుండ్లు మానడం ఆలస్యమవుతుంది. రక్తనాళాలు ధృఢత్వాన్ని కోల్పోతాయి. అలాగే ఎముకల ఆరోగ్యంపై ప్రభావం పడుతుంది. దీని వల్ల ఆస్టియో పోరోసిస్ వచ్చే అవకాశాలు ఉంటాయి. దీంతో ఎముకలు సులభంగా విరిగిపోతాయి. త్వరగా అతుక్కోవు కూడా. విటమిన్ సి లోపం ఉంటే శరీరం కొల్లాజెన్‌ను కూడా ఉత్పత్తి చేసుకోలేదు. దీంతో కండరాల పనితీరు మందగిస్తుంది. కండరాల వాపులు, నొప్పులు వస్తుంటాయి. అలాగే చర్మం ముడతలు పడుతుంటుంది.చిన్న పని చేసినా అలసిపోతారు. నీరసం వచ్చినట్లు అనిపిస్తుంది.

ఐరన్ శోషణ జరగదు..

విటమిన్ సి లోపిస్తే మనం తినే ఆహారాల్లో ఉండే ఐరన్‌ను కూడా శరీరం సరిగ్గా శోషించుకోలేదు. దీంతో రక్తం తయారుకాదు. దీర్ఘకాలంలో ఇది రక్తహీనతకు దారి తీస్తుంది. కాబట్టి రక్తం తయారు కావాలంటే విటమిన్ సి కూడా అవసరమే. ఈ విటమిన్ లోపిస్తే రక్తనాళాల గోడలు సులభంగా డ్యామేజ్ అవుతుంటాయి. తరచూ చర్మంపై దురదలు, దద్దుర్లు వస్తుంటాయి. గజ్జి, తామర వంటి చర్మ సమస్యలు కూడా వస్తాయి. ఈ విటమిన్ లోపం ఉంటే జుట్టుపై కూడా ప్రభావం పడుతుంది. కొల్లాజెన్ ఉత్పత్తి తగ్గుతుంది కనుక జుట్టు బలహీనంగా మారి చిట్లిపోతుంది. చర్మం, జుట్టు పొడిగా మారుతాయి. జీవం లేనట్లు కనిపిస్తాయి.

రక్తస్రావం జరుగుతుంది..

విటమిన్ సి లోపం ఉంటే రక్తనాళాల గోడలు పలచగా మారి వాపులు వస్తాయి. ఫలితంగా చిగుళ్లలో ఉండే రక్త నాళాలు పగిలిపోతాయి. అక్కడి నుంచి రక్త స్రావం జరుగుతుంది. నోటి దుర్వాసన వస్తుంది. నోట్లో బ్యాక్టీరియా పెరుగుతుంది. అలాగే తరచూ ఇన్‌ఫెక్షన్ల బారిన పడుతుంటారు. దీంతో దీర్ఘకాలంలో ఇది న్యుమోనియాకు దారి తీసే అవకాశం ఉంటుంది. విటమిన్ సి లోపిస్తే కంటి ఆరోగ్యంపై కూడా ప్రభావం పడుతుంది. కళ్లలో శుక్లాలు ఏర్పడతాయి. కంటి చూపు మందగిస్తుంది. కనుక ఈ లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. వెంటనే వైద్యులను కలిసి పరీక్షలు చేయించుకుని చికిత్స తీసుకోవాలి. అవసరం అయితే మందులను వాడడంతోపాటు విటమిన్ సి ఉండే ఆహారాలను తీసుకోవాలి. దీంతో ఈ లోపం నుంచి బయట పడవచ్చు. ■

ప్రేమా..ఆకర్షణా..?

చిన్న వయసులోనే ప్రేమించుకోవడం, పెద్దలను ఎదిరించడం ఈ మధ్య కాలంలో బాగా పెరిగిపోయింది. దీనికి కారణం సినిమాలు, స్మార్ట్‌ఫోన్, సోషల్ మీడియా ఇలా చాలా కారణాలను చెప్పకోవచ్చు. కానీ ఇలాంటి ప్రేమల వల్ల ఆ పిల్లల భవిష్యత్తుతో పాటు తల్లిదండ్రులు కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రేమకు, ఆకర్షణకు తేడా తెలుసుకునే లోపే తొందర పడి పెండ్లి చేసుకుంటున్నారు. ఆ తర్వాత వచ్చే పరిణామాలను తట్టుకోలేకపోతున్నారు. అలాంటి ఓ కథనమే ఈ వారం ఐద్వా అదాలత్‌లో మీకోసం...

లావణ్యకు 42 ఏండ్లు ఉంటాయి. ఆమె భర్త కుమార్. వీరికి ముగ్గురు అమ్మాయిలు. పెద్దమ్మాయికి 20 ఏండ్లు, రెండో అమ్మాయి నిత్యకు 18 ఏండ్లు, మూడో అమ్మాయికి 10 ఏండ్లు ఉంటాయి. పెద్దమ్మాయి డిగ్రీ చదువుతోంది. రెండో అమ్మాయి ఇంటర్ చేస్తోంది. ఇప్పుడు సమస్య కూడా ఈ రెండో అమ్మాయితోనే. దినేష్ అనే అబ్బాయిని ప్రేమిస్తుంది. కాలేజీకి సరిగ్గా వెళ్లకపోవడం వల్ల ఇంటర్ మొదటి ఏడాది ఫెయిల్ అయ్యింది. అయినా ఆమెలో ఎలాంటి బాధా లేదు. చదువు కంటే దినేష్ గురించే ఎక్కువగా ఆలోచిస్తూ ఉంటుంది. ఇంట్లో ఉన్నా, కాలేజీలో ఉన్నా ఆ అబ్బాయితో చాటింగ్ చేస్తూ, ఫోన్ మాట్లాడుతూ ఉంటుంది.

ఐద్వా అదాలత్
సెల్: 9490098024

ఈ విషయం ఇంట్లో వాళ్లకు తెలిసింది. నిత్యను మందలించి ఊళ్లో ఉండే వాళ్ల మేనత్త ఇంటికి పంపించారు. అక్కడ రెండు నెలలు ఉన్నా ఆమెలో ఎలాంటి మార్పు లేదు. కాలేజీ కూడా పోతుంది. క్లాస్‌లు మిస్ అవుతుంది. మళ్లీ చదువులో ఎక్కడ వెనకబడి పోతుందో అని తిరిగి ఇంటికి తీసుకొని వచ్చారు. ఇంటికి వచ్చిన తర్వాత రెండు మూడు నెలలు బాగానే ఉంది. ఆ తర్వాత సమస్య మళ్లీ మొదటికి వచ్చింది. తల్లిదండ్రులు గట్టిగా మాట్లాడితే ఆత్మ హత్య చేసుకుంటానని బెదిరించడం మొదలుపెట్టింది. దాంతో ఎవరూ ఆమెను ఏమీ అనడం లేదు. ఇంట్లో ఏమీ అనడం లేదు కదా అని దినేష్‌తో ఆమె రిలేషన్ శారీరక సంబంధం వరకు వెళ్లింది.

ఈ విషయం తెలిసి లావణ్య, నిత్య దగ్గర ఉన్న ఫోన్ తీసేసుకుంది. దాంతో నిత్య పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తల్లిపై ఫిర్యాదు చేసింది. 'నన్ను మా అమ్మ అనేక రకాలుగా హింసిస్తుంది' అని పోలీస్ స్టేషన్‌లో చెప్పింది. పోలీసులు లావణ్య వాళ్లను పిలిచి మాట్లాడారు. నిత్యను కూడా మందలించి 'వచ్చే నెలలో నీకు 18 ఏండ్లు నిండుతాయి. కాబట్టి అప్పటి వరకు మీ అమ్మ వాళ్లతో వుండు, 18 ఏండ్లు నిండిన తర్వాత నీకు నచ్చినట్టు ఆ అబ్బాయినే పెండ్లి చేసుకోవచ్చు' అని చెప్పి పంపించారు.



ఆ తర్వాత రెండు రోజులకు లావణ్య, నిత్యను తీసుకొని ఐద్వా లీగల్‌సెల్‌కు వచ్చింది. జరిగిన విషయం మొత్తం చెప్పి బాధపడింది. నిత్యను ప్రేమించిన దినేష్ గురించి అడిగితే... ఆ అబ్బాయి 10వ తరగతిలోనే చదువు ఆపేశాడు. ఇంట్లో వాళ్ల అమ్మ మాత్రమే ఉంటుంది. ఆమె కూడా మద్యానికి బానిసయ్యింది. అంతే కాదు గుట్కాలు కూడా తింటుంది. అవే అలవాట్లు దినేష్‌కి వచ్చాయి. అలాంటి అబ్బాయికి చూస్తూ చూస్తూ నిత్యను ఎలా ఇవ్వాలని లావణ్య బాధపడుతుంది. ఇటు నిత్య చూస్తే వచ్చే నెలలో పెండ్లి చేసుకోవడానికి రెడీ అవుతుంది. 'మీరే ఎలాగైనా నిత్యతో మాట్లాడి తన మనసు మార్చండి. లేదంటే నా కూతురు జీవితం నాశనమై పోతుంది' అంటూ లావణ్య కన్నీళ్లు పెట్టుకుంది.

అంతా విన్న తర్వాత మేము లావణ్యను బయటకు పంపించి నిత్యతో 'నీకు దినేష్‌లో ఉన్న చెడు అలవాట్లు ఏమీ కనిపించడం లేదా..?' అని అడిగితే 'నేనంటే అతనికి చాలా ఇష్టం, నాకు ఎక్కడ దూరమైపోతాడో అని మద్యానికి బానిసై పోయాడు. నాతో పెండ్లి జరిగితే ఇక అతనికి మద్యంతో పని లేదు. నా గురించే ఆలోచిస్తాడు. పూర్తిగా మారిపోతాడు. అందుకే అతన్ని పెండ్లి చేసుకోవడానికి సిద్ధమయ్యాను. నేను ఇంకా ఆలస్యం చేస్తే నా కోసం అతను పిచ్చివాడైపోతాడు' అని చెప్పింది.

'సరే మేము దినేష్‌తో మాట్లాడతాము, మీ ఇద్దరికీ మేము పెండ్లి చేస్తాము, అతనికి ఫోన్ చేసి పిలిచించు' అని చెప్పాము. నిత్య వెంటనే అతనికి ఫోన్ చేసి పిలిపించింది. ఆ అబ్బాయిని చూసిన వెంటనే మాకు అర్థం అయ్యింది. నిత్య విషయంలో లావణ్య ఎందుకు అంత ఆందోళన చెందుతుందో తెలిసింది. ఇప్పుడు అతన్ని పెండ్లి చేసుకోవద్దు అంటే ఆమె వినే పరిస్థితుల్లో లేదు. అన్నీ ఆలోచించి మేము ఒక నిర్ణయం తీసుకున్నాం.

దినేష్‌తో మాట్లాడితే 'నిత్యనే నన్ను పెండ్లి చేసుకుంటానంటుంది. వాళ్ల అమ్మ నిత్యను నాతో మాట్లానివ్వదు కాబట్టి నాతో పెండ్లి జరిగితే ఇక సమస్య ఉండదు కదా అంటుంది' అన్నాడు.

మరి మీరిద్దరు పెండ్లి చేసుకొని ఎక్కడ ఉంటారు, ఏం తింటారు. నువ్వు ఏం ఉద్యోగం చేస్తున్నావు, ఎంత సంపాదిస్తున్నావు. కనీసం నిత్య చదువు కూడా అయిపోలేదు. అయినా పెండ్లి తర్వాత భార్యను, కుటుంబాన్ని చూసుకోవల్సింది నువ్వే కదా! ఉద్యోగం చేయకపోతే నిత్యను ఎలా చూసుకుంటావు. అందుకే మీ ఇద్దరూ ఏడాది సమయం తీసుకోండి. అప్పటికి నిత్య ఇంటర్ అయిపోతుంది. అలాగే నువ్వు కూడా తాగడం, గుట్కాలు మానేసి ఏదైనా ఉద్యోగం చూసుకో. అప్పుడు మేమే మీ ఇద్దరికి పెండ్లి చేస్తాము. అప్పటి వరకు మీరు మంచి స్నేహితులుగా ఉండండి. నిత్య వాళ్ల అమ్మ కూడా మిమ్మల్ని ఏమీ అనదు. కానీ మీరు అప్పటి వరకు మీ పరిమితుల్లో ఉండాలి. మీరు అలా ఉంటేనే మీ ఇద్దరి పెండ్లికి మీ పెద్ద వాళ్లను మేము ఒప్పిస్తాము. మీ ఇద్దరిదీ నిజమైన ప్రేమే అయితే మేము చెప్పినట్టు వినండి. మా మాట నిలబెట్టండి. అప్పుడు మేము మీకిచ్చిన మాట నిలబెట్టుకుంటాం. మీది ప్రేమా లేదా ఆకర్షణ అనే విషయం మాకు కూడా తెలియాలి కదా' అని అంటే ఇద్దరూ దీనికి ఒప్పుకున్నారు.


తర్వాత లావణ్యను పిలిచి 'మీరు అనుకున్నట్టుగా వాళ్లు ఇప్పుడే పెండ్లి చేసుకోరు. ఇద్దరికీ ఏడాది సమయం ఇచ్చాము. ఈలోపు నిత్య ఇంటర్ పూర్తి అవుతుంది. అలాగే ఆ అబ్బాయిని మందు, గుట్కాలు మానేయ్యాలని చెప్పాము. ఇప్పుడు ఉన్న ఆలోచన అప్పుడు ఉండాలని ఏమీ లేదు. నిజంగానే అతను నిత్య కోసం చెడు అలవాటు మానేసి ఉద్యోగం చేస్తుంటే అప్పుడు ఆలోచిద్దాం. ఇప్పుడు మీరు కంగారు పడాల్సిన అవసరం లేదు' అని ధైర్యం చెప్పి పంపించాము.

'నేనంటే అతనికి చాలా ఇష్టం, నాకు ఎక్కడ దూరమైపోతాడో అని మద్యానికి బానిసై పోయాడు. నాతో పెండ్లి జరిగితే ఇక అతనికి మద్యంతో పని లేదు. నా గురించే ఆలోచిస్తాడు. పూర్తిగా మారిపోతాడు. అందుకే అతన్ని పెండ్లి చేసుకోవడానికి సిద్ధమయ్యాను. నేను ఇంకా ఆలస్యం చేస్తే నా కోసం అతను పిచ్చివాడైపోతాడు'

- వై వరలక్ష్మి,
9948794051

మందగించిన ఆర్థిక వ్యవస్థ

న్యూఢిల్లీ : భారత ఆర్థిక వ్యవస్థ మందగించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో జీడీపీ 6.2 శాతానికే పరిమితమయ్యింది. ఇది నాలుగేండ్ల కనిష్ట స్థాయి కావడం ఆందోళన కలిగించే అంశం. తయారీ, మైనింగ్ రంగాల్లో పేలవమైన పనితీరు కారణంగా వృద్ధి క్షీణించిందని కేంద్ర గణంకాల శాఖ (ఎన్ఎస్ఓ) శుక్రవారం ఓ నివేదికలో వెల్లడించింది. 2023-24 ఇదే త్రైమాసికంలో 9.5 శాతం వృద్ధి నమోదయ్యింది. దీంతో పోల్చితే భారీగా తగ్గింది. గతేడాది జులై - సెప్టెంబర్ త్రైమాసికంలోని 5.6 శాతం వృద్ధితో పోల్చితే కొంత మెరుగుదల కనబడింది. 2024-25లో జీడీపీ 6.4 శాతం ఉండొచ్చన్న ఎన్ఎస్ఓ గణంకాలతో పోల్చినా పేలవ ప్రదర్శన నమోదయ్యింది. ఆర్బీఐ, ఆర్థిక సర్వే వేరు వేరుగా వేసిన అంచనా 6.8 శాతం కంటే కూడా తక్కువే కావడం గమనార్హం. గడిచిన 2023-24 ఆర్థిక సంవత్సరంలో జీడీపీ రేటును 8.2 శాతం నుంచి 9.2 శాతానికి సవరించింది. 2022-23లో ఆర్థిక వ్యవస్థ 7.2 శాతం, 2021-22లో 8.7 శాతం చొప్పున వృద్ధి చోటు చేసుకుంది. గడిచిన డిసెంబర్ త్రైమాసికంలో స్థిర ధరల వద్ద జీడీపీ రూ.47.17 లక్షల కోట్లుగా ఎన్ఎస్ఓ అంచనా వేసింది. ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకమైన వ్యవసాయ రంగం రాణించగా.. తయారీ రంగం వెలవెల పోయింది. 2024 డిసెంబర్ త్రైమాసికంలో తయారీ రంగం ఏకంగా 3.5 శాతానికి క్షీణించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో తయారీలో 14 శాతం వృద్ధి నమోదయ్యింది. దీంతో పోల్చితే భారీ పతనాన్ని చవి చూసింది. క్రితం క్యూ3లో గనుల రంగం 2.8 శాతం పెరుగుదలతో పేలవ ప్రదర్శన కనబర్చింది. ఇంతక్రితం ఏడాది ఈ రంగం 3.2 శాతం వృద్ధిని సాధించింది. వ్యవసాయ రంగం మెరుగైన ప్రగతిని కనబర్చింది. ఈ రంగం 5.6 శాతం వృద్ధిని సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఈ రంగం 1.5 శాతం మాత్రమే పెరిగింది. ఇదే సమయంలో విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా ఇతర యుటిలిటీ సర్వీసులు 10.1 శాతం వృద్ధిని కనబర్చగా.. గడిచిన క్యూ3లో 5.1 శాతానికి పరిమితమయ్యాయి. ఫైనాన్సియల్, రియల్ ఎస్టేట్, నైపుణ్య సేవలు 8.4 శాతం నుంచి 7.2 శాతానికి తగ్గాయి. ప్రపంచంలోనే భారత్ అత్యధిక వేగంగా అభివృద్ధి చెందుతోందని మోడీ సర్కార్ ప్రచార ఆర్భాటాలకు భిన్నంగా వాస్తవ పరిస్థితులు చోటు చేసుకోవడం గమనార్హం. కనీసం 7 శాతం వృద్ధిని కూడా సాధించలేకపోవడంతో ఆర్థిక వ్యవస్థ పనితీరు, ప్రగతిపై అనుమానాలు పెరుగుతున్నాయి. దేశ జనాభాకు సరిపడ ఉద్యోగాల సృష్టి జరగాలంటే కనీసం 9 శాతం వృద్ధి ఉండాలని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



2న ఉప రాష్ట్రపతి రాక సమన్వయంతో ఏర్పాట్లు చేయండి

సీఎస్ శాంతికుమారి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మార్చి 2న హైదరాబాద్‌కు ఉప రాష్ట్రపతి రానున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. శుక్రవారం ఆమె ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కమ్యూనికేషన్ గ్యాప్ రాకుండా చూసుకోవాలని సూచించారు. ఒక రోజు పర్యటనలో ఉప రాష్ట్రపతి ఐబిటీ హైదరాబాద్ బోధనా సిబ్బంది, సిబ్బంది, విద్యార్థులతో ముచ్చటిస్తారనీ, అదే విధంగా నగరంలో ఒక ప్రయివేటు కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. అదే రోజు తిరిగి ఢిల్లీకి వెళతారని చెప్పారు. ఈ సమావేశంలో పోలీస్, రోడ్లు, భవనాలు, వైద్యారోగ్య, ఇంధన శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఉత్తరాఖండ్‌లో ఘోరం..

(మొదటిపేజి తరువాయి)

ఆటంకం ఏర్పడింది.అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. రహదారి విస్తరణ, మనా నుంచి మనా పాస్ వరకు నిర్మించే రోడ్డు నిర్మాణ ప్రాజెక్టు కోసం ఒక కంపెనీ ఈ కార్మికులను నియమించుకున్నట్టు తెలిసింది. బద్రీనాథ్ గుడికి మూడు కిలో మీటర్ల దూరంలో రహదారి వద్ద ఈ మంచు చరియలు విరిగిపడ్డాయి. ఈ ప్రమాద సమయంలో అక్కడ పనిలో ఉన్న 57 మంది కార్మికులు మంచులో కూరుకుపోయారు. శిథిలాల కింద చిక్కుకుపోయిన వారిలో 32 మందిని కాపాడిన ఆర్మీ.. మనా వద్ద ఉన్న క్యాంప్‌నకు వారిని తరలించింది. గాయాలపాలైన ముగ్గురు కార్మికులను ఆస్పత్రికి తరలించినట్టు జిల్లా యంత్రాంగం వివరించింది.

కొన్ని రోజుల నుంచి భారీగా కురుస్తున్న మంచు

సహాయక చర్యల్లో పాలు పంచుకోవటానికి ఇండియన్ ఆర్మీ, ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్(ఐటీబీపీ), రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్‌డీఆర్ఎఫ్), జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం(ఎన్‌డీఆర్ఎఫ్)లు రంగంలోకి దిగాయి. మంచులోనే చిక్కుకొని ఉన్న మిగతా 25 మంది కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. గత కొన్ని రోజుల నుంచి భారీగా మంచు కురవటంతో చమోలి ఎగువ ప్రాంతాలలో కఠిన పరిస్థితులున్నట్టు అధికారులు తెలిపారు.

భారీగా మంచు కురుస్తుండటంతో గత మూడ్రోజులుగా ఉత్తరాఖండ్ లో వాతావరణం కఠినంగా ఉన్నది. తీవ్ర వాతావరణ పరిస్థితుల కారణంగా హనుమాన్ చట్టి దాటి ఉన్న హైవేను మూసివేశారు.

రక్షణ బృందాలకు ఆటంకాలు

సహాయక చర్యల్లో పాలు పంచుకోవటం కోసం మూడు, నాలుగు అంబులెన్సులను పంపినట్టు బీఆర్ఓ ఎగ్జిక్యుటివ్ ఇంజినీర్ సి.ఆర్ మీనా తెలిపారు. అయితే, భారీగా మంచు కురుస్తున్న కారణంగా సహాయక బృందం అక్కడికి చేరుకోవటానికి ఇబ్బందులను ఎదుర్కొంటున్నదని వివరించారు. సహాయక చర్యలను కొనసాగించటానికి ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ రంగంలోకి దిగాయని ఎస్‌డీఆర్ఎఫ్ కమాండెంట్ అర్పన్ యాదవన్ని తెలిపారు. అయితే, ప్రస్తుతం రహదారి మూసేయటంతో ఆ దళాలు చేరుకోవటం కష్టంగా మారిందని చెప్పారు. ఐటీబీపీ ప్రస్తుతం సహాయక చర్యల్లో నిమగ్నమైంది.

అలర్ట్‌గా ఉండాలంటూ అధికారులకు ఆదేశాలు

చమోలీ జిల్లాలో వర్షం, మంచు కురవటం ఇబ్బందికరంగా మారింది. ప్రమాద ప్రతిస్పందన వ్యవస్థ (ఐఆర్ఎస్)కు చెందిన అధికారులు హైఅలర్ట్‌గా ఉండాలని జిల్లా మేజిస్ట్రేటు డాక్టర్ సందీప్ తివారీ సూచనలు చేశారు. బ్లాక్ అయిన రోడ్లపై ట్రాఫిక్‌ను పునరుద్ధరించాలనీ, డ్యామేజీ అయిన పవర్ లైన్లను రిపేర్ చేయించాలనీ, విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించినట్టు ఆయన వివరించారు.

ఉత్తరాఖండ్ సీఎం విచారం

ప్రమాదంపై ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి 'ఎక్స్' వేదికగా స్పందించారు. ఘటనపై బాధను వ్యక్తం చేశారు. ఐటీబీపీ, బీఆర్ఓ, ఇతర రెస్క్యూ టీమ్‌లు సహాయ, రక్షణ చర్యలను కొనసాగిస్తున్నాయని వివరించారు.

ఎస్ఎల్‌బీసీపై సమగ్ర న్యాయ విచారణ చేయాలి

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

దోమలపెంట దగ్గర ఉన్న ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని, ప్రమాదంపై సమగ్ర న్యాయ విచారణ చేసి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచలక్ష్మయ్య ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సొరంగం పనులు మొదలుపెట్టే ముందు మౌలిక మరమ్మతులు చేయకుండా ఎలా ముందుకెళ్లారని ప్రశ్నించారు. ఆధునిక సమాజంలో ఎంతో టెక్నాలజీ ఉన్నా సొరంగంలో ఇరుక్కున్న వారిని కాపాడటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులున్నా సాంకేతిక సహాయం, నిధుల విషయంలో రాష్ట్రానికి అన్యాయం జరుగుతోందన్నారు. బీఆర్ఎస్ పదేండ్లపాటు అధికారంలో ఉండి ప్రాజెక్టుల నిర్వహణ చేయకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్రాధాన్యత రంగానికి నిధులు కెటాయించలేదని చెప్పారు. వెనుకబడిన జిల్లాల వలసల నుంచి తగ్గించడానికి.. స్వస్థలాల్లోనే ఉపాధి కల్పించేందుకు తీసుకొచ్చిన ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గించి నీరు గార్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం, పరిశ్రమలు, ఉపాధి, సంక్షేమ రంగానికి నిధులు, సబ్సిడీలు తగ్గించిందని వివరించారు. ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన సబ్‌ప్లాన్‌కు నిధులు తగ్గించడం దారుణమన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో సైతం సామజిక రంగాలకు నిధులు తగ్గించడం ఏమటని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రుణమాఫీ, కూలీలకు ఆత్మీయ బరోసా, నిరుద్యోగ భృతి, మహిళలకు నెలకు రూ.2500 వంటి పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేయడం చేయలేదన్నారు. దళితులకు రూ.12 లక్షల మాటే ఎత్తడం లేదన్నారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సూచించారు. సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పుట్టా అంజనేయులు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జబ్బార్, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆగని పతనం

న్యూఢిల్లీ : అమెరికా టారిఫ్ యుద్ధ అనిశ్చిత్తులకు తోడు దిగుమతిదారుల నుంచి డాలర్లకు డిమాండ్ పెరగడంతో రూపాయి విలువ మరింత పడిపోయింది. దీనికి తోడు స్టాక్ మార్కెట్ల వరుస పతనం.. ఎఫ్ఐఐలు తరలిపోవడంతో శుక్రవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ ఏకంగా 28 పైసలు పతనమై 87.46కు దిగజారింది. ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్సేంజీలో డాలర్‌తో రూపాయి విలువ 86.32 వద్ద ప్రారంభ.. ఇంట్రాడేలో ఏకంగా 87.53కి పడిపోయింది. తుదకు 28 పైసలు కోల్పోయి 87.46 వద్ద ముగిసింది. ముడి చమురు బ్యారెల్ ధర 0.74 శాతం తగ్గి 73.49 వద్ద ముగిసింది. గురువారం సెషన్‌లో రూ.556.56 కోట్ల ఎఫ్ఐఐలు తరలిపోయాయి. పరిస్థితులు ఇలాగే కొనసాగితే డాలరుతో రూపాయి విలువ 90కి చేరినా ఆశ్చర్యపోవాల్సిందేమీ లేదని నిపుణులు పేర్కొంటున్నారు. రూపాయి పతనంతో దిగుమతి, దిగుమతి ఆధారిత ఉత్పత్తులు భారం కానున్నాయి. దీంతో వినియోగదారుల నెత్తిన శిరోభారంగా మారనున్నదని హెచ్చరిస్తున్నారు. బంగారం ధర మరింత పెరగనుంది. అదే విధంగా ప్రభుత్వ విదేశీ అప్పు చెల్లింపులు భారంగా మారనున్నాయి. ఈ పరిణామాలు అంతిమంగా దేశ ఆర్థిక వ్యవస్థను ప్రమాదంలోకి నెట్టనున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఏపీ వార్షిక బడ్జెట్ రూ. 3.22 లక్షల కోట్లు

(మొదటిపేజి తరువాయి)

రూ.79,926 కోట్లుగా అంచనా వేశారు. అన్నదాత సుఖీభవ కోసం రూ.6,300 కోట్లు, ఏపీ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు కోసం బడ్జెట్‌లో రూ.6,705 కోట్లు కేటాయించారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం పయ్యావుల మాట్లాడుతూ.. రాష్ట్ర రుణ సామర్థ్యం సున్నాకు చేరుకుందని.. అప్పు తీసుకొనే శక్తి లేని ఏకైక రాష్ట్రంగా ఏపీ మిగిలిందని అన్నారు. అయినప్పటికీ సీఎం చంద్రబాబు స్ఫూర్తితో బడ్జెట్ రూపొందించినట్టు చెప్పారు. 2014-19 మధ్య రాష్ట్రం రెండంకెల వృద్ధి సాధించిందన్నారు. రాష్ట్ర విభజన కారణంగా రాజధానిని కోల్పోయిన ఏపీకి అమరావతిని ప్రజా రాజధానిగా చేసుకున్నామన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అమరావతి పనులు పెద్దఎత్తున చేపడతామని చెప్పారు. మహారాష్ట్రకు ముంబయి, తెలంగాణకు హైదరాబాద్ ఎంత ముఖ్యమో.. మనకూ అమరావతి అంతే ముఖ్యమన్నారు. ప్రధాని మోడీ సహకారంతో ముంబయి, హైదరాబాద్ నగరాలకు సరితూగేలా అమరావతిని అభివ ృద్ధి చేస్తామని పయ్యావుల వెల్లడించారు.



సంక్షేమానికే పెద్దపీట

(మొదటిపేజి తరువాయి)

తెలిపారు. ఇవి రాష్ట్ర జీడీపీని పెంచుతాయన్నారు. రైజింగ్ తెలంగాణలో బ్యాంకర్ల పాత్ర కీలకమనీ, ప్రపంచాన్ని ఆకర్షించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని చెప్పారు. స్కిల్ యూనివర్సిటీ, ఐటీఐల అడ్వాన్స్‌మెంట్ ద్వారా నైపుణ్యం కలిగిన మానవ వనరులను, రెప్పపాటు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా, శాంతి భద్రతలతో మంచి వాతావరణాన్ని కల్పించి ప్రపంచాన్ని ఆకర్శిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ కృషి ఫలితంగా దావోస్‌లో రూ.1.80 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయని తెలిపారు. వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చెప్పడమే కాదు, చేసి చూపామని వివరించారు. ఈ ఒక్క రంగానికి రూ.52వేల కోట్లు కేటాయించామని తెలిపారు. రెండు నుంచి మూడు నెల్ల వ్యవధిలోనే రైతు రుణమాఫీ కింద సుమారు రూ.22 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామన్నారు. దేశ చరిత్రలో ఇది ఒక రికార్డని చెప్పారు. ప్రభుత్వ నిర్ణయంతో రైతులతో పాటు బ్యాంకర్లకు మేలు జరిగిందనీ, సింగిల్ ఖాతా ద్వారా రూ. 22 వేల కోట్లు బ్యాంకుల్లో జమ అయ్యాయనీ, సింగిల్ స్ట్రోక్‌తో పెద్ద మొత్తంలో బ్యాంకర్లకు రికవరీ జరిగిందని తెలిపారు. రైతు భరోసా పథకం కింద ఇప్పటికే రూ.11,500 కోట్లు, రైతు బీమా కింద రూ.1,500 కోట్లు, రైతులకు ఉచిత విద్యుత్తు పథకం కింద సబ్సిడీ మొత్తం రూ.11 వేల కోట్లు, సన్నధాన్యం బోనస్ గా రూ.1,800 కోట్లు, ఇవి కాకుండా కేంద్ర ప్రాయోజిత పథకాలు, వివిధ రాష్ట్ర ప్రభుత్వ పథకాల కింద రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం బాగా వృద్ధి సాధిస్తుందని ఇందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. దేశ ఆలోచనను ముందుకు తీసుకుపోయే కార్యక్రమంలో భాగంగా ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేపట్టామన్నారు. వెయ్యి మెగావాట్లు ఉత్పత్తి లక్ష్యంగా సోలార్ కంపెనీలతో ఎంఓయూ కుదుర్చుకున్నట్టు వివరించారు. మహిళలను ప్రోత్సహించేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని కోరారు. హైదరాబాద్ నగరానికి మూసీ నది మణిహారంగా రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుందని వివరించారు. మూసీ నదిని పునర్జీవింపజేసి ఆదాయంతో పాటు, పరిసరాల్లో నివసించే వారి ఆరోగ్యాన్ని పరిరక్షించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. దాని అభివృద్ధి క్రమంలో నిర్వాసితులయ్యే వారికి బ్యాంకర్లు ఆర్థికంగా చేయూతనందిం చాలన్నారు. మూసీ నిర్వాసిత మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తామన్నారు. ఏడాదికి రూ. 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందించినట్టు తెలిపారు. కోటి మంది జనాభా ఉండే హైదరాబాద్ నగరంలో మహిళలకు ఆర్థిక చేయూత అందిస్తామన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంతో ఇండస్ట్రియల్, ఫార్మా, హౌసింగ్ క్లస్టర్లు పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తామని చెప్పారు. రీజినల్ రింగ్ రోడ్డు పూర్తయితే రాష్ట్రంలోకి పెద్ద ఎత్తున పెట్టుబడులు వెల్లువెత్తుతాయన్నారు. ప్రపంచాన్ని ఆకర్షించే ప్రణాళికలను రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసిందని చెప్పారు. లక్షలాది మందికి ఉపాధి కల్పించే (ఎంఎస్ఎంఈ) సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు బ్యాంకర్లు ఆర్థిక చేయుతనందించాలని కోరారు. రాష్ట్రంలో అభివృద్ధి కొన్ని ప్రాంతాలకు పరిమితం కాకుండా అన్ని ప్రాంతాలు, వర్గాలు అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో బ్యాంకర్లు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలనీ, బడ్జెట్‌కు ముందు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. పదేండ్ల తర్వాత సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లుగా రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుందని చెప్పారు. అందుకనుగుణంగా బ్యాంకర్లు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని భట్టి తెలిపారు.

శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి



మానవ పరిణామ క్రమాన్ని అధ్యయనం చేయండి
సైన్స్ అభివృద్ధిని క్షుణ్ణంగా పరిశీలించండి : విజ్ఞాన్ వైభవ్-2025లో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

యువత శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలనీ, మానవ పరిణామ క్రమాన్ని అధ్యయనం చేయడంతో పాటు సైన్స్ అభివృద్ధిని క్షుణ్ణంగా పరిశీలించాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పిలుపునిచ్చారు. విమర్శనాత్మక ఆలోచనా విధానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో నేషనల్ సైన్స్‌డే ఉత్సవాల్లో భాగంగా డీఆర్‌డీఓ, ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా, కలాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్సలెన్స్ సంయుక్త ఆధ్వర్యంలో విజ్ఞాన్ వైభవ్-2025 పేరిట ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఓపెన్‌టాప్‌లో ప్రదర్శనలో తిరిగారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ..తాను కొంత కాలం సైన్స్ అధ్యాపకునిగా పనిచేశానని గుర్తుచేసుకున్నారు. నోబెల్ గ్రహీత సర్.సీవీ రామన్ రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్నారనీ, ఆయన జ్ఞాపకార్థం ప్రతిఏటా ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. వ్యవసాయంతో పాటు అన్ని రంగాల్లోనూ సైన్స్ ముఖ్య పాత్ర పోషిస్తున్నదన్నారు. సైన్స్ ప్రయోజనాలను యువత గమనించాలని సూచించారు. కొత్త ఆవిష్కరణల సృష్టిలో, దేశ ప్రగతిలో విద్యార్థులదే కీలక పాత్ర అని నొక్కి చెప్పారు. వేగంగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కొత్త ఆవిష్కరణలను చేయాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. సాంకేతిక సవాళ్లకు పరిష్కార మార్గాలుంటే క్లిష్టపరిస్థితుల్లోనూ మనదేశం సురక్షితంగా, బలంగా ఉండగలుగుతుందని చెప్పారు. నూతన ఆవిష్కరణలకు హబ్‌గా భారత్ నిలుస్తోందన్నారు. సాంకేతిక రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్నదనీ, రక్షణ రంగంలోనూ అనేక కీలక మార్పులు వస్తున్నాయని వివరించారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని సూచించారు. సైన్స్ ఎగ్జిబిషన్‌లో సందర్శనార్థం ఉంచిన త్రివిధ దళాలకు సంబంధించిన క్షిపణులు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, రక్షణశాఖ కార్యదర్శి, డీఆర్‌డీఓ చైర్మెన్ సమీర్.వి.కామత్, ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ జి.సతీశ్‌రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మెన్ శివసేనారెడ్డి, శాస్త్రవేత్తలు, మేధావులు పాల్గొన్నారు.

హైదరాబాద్-బెంగుళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌ను ప్రకటించాలి : సీఎం రేవంత్‌రెడ్డి

దేశ రక్షణ రంగానికి హైదరాబాద్, బెంగుళూరు ముఖ్య కేంద్రాలుగా ఉన్నాయనీ, ఈ నేపథ్యంలో హైదరాబాద్-బెంగుళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌ను ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి కోరారు. ఆ కారిడార్ వస్తే భారీ పెట్టుబడులు వస్తాయనీ, రాకెట్ తయారీ సహా ఆకాశ మార్గం (స్కై రూట్) వంటి స్టార్టప్‌లు అభివృద్ధి చెందుతాయని ఆకాంక్షించారు. అందుకోసం కేంద్ర సహకరిస్తే రక్షణ రంగంలో భారతదేశాన్ని నంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లేందుకు తెలంగాణ ప్రభుత్వం శక్తిమేరకు కృషి చేస్తుందని హామీనిచ్చారు. దేశ రక్షణ బాధ్యత యువతపై ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరం కొన్ని దశాబ్దాలుగా దేశరంగంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. బీడీఎల్, డీఆర్‌డీఓ, మిధాని, హెచ్‌ఏఎల్ వంటి దేశ రక్షణ కోసం రాకెట్లు, మిస్సైల్స్ తయారు చేస్తున్నాయని తెలిపారు. ఆ పరిశ్రమలన్నీ హైదరాబాద్ నగరం చుట్టూ విస్తరించి ఉన్నాయని చెప్పారు. లక్షలాది మంది విద్యార్థుల్లో దేశభక్తి , దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత విషయంలో వారిలో స్ఫూర్తిని, అవగాహన కల్పించడానికి ఈ ప్రత్యేకమైన ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసుకున్నా మన్నారు. తెలంగాణ నుండి ఏటా లక్షకు పైగా ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు, ముఖ్యంగా కంప్యూటర్ సైన్స్ చదివి అమెరికాకు వెళ్తున్న విషయాన్ని ప్రస్తావించారు. వారిలో దేశభక్తితో, దేశ రక్షణ ప్రాధాన్యతనలు వివరించడానికి ఈ వైజ్ఞానిక ప్రదర్శన దోహదపడుతుందని ఆకాంక్షించారు. తెలంగాణ నుంచి కేవలం ఐటీ ప్రొఫెషనల్స్ మాత్రమే అమెరికాకు వెళ్లకుండా, దేశ రక్షణ రంగానికి అవసరమైన సమర్థవంతమైన ఇంజినీర్లు అందించేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. దేశ రక్షణ కోసం అవసరమైన ఇంజినీర్లను తయారుచేసే బాధ్యత తెలంగాణపై ఉందన్నారు.

భాషా, సాంస్కృతిక వైవిధ్యతలను దెబ్బతీసేవారే జాతి వ్యతిరేకులు !

తమిళనాడు సీఎం స్టాలిన్ విమర్శ

చెన్నై : భారతదేశ భాషాపరమైన, సాంస్కృతికపరమైన వైవిధ్యతను నాశనం చేసి, దేశ ఐక్యతను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్న వారే నిజమైన జాతి వ్యతిరేకులని తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధ్యక్షుడు ఎం.కె.స్టాలిన్ శుక్రవారం విమర్శించారు. హిందీ భాషను బలవంతంగా ప్రజలపై రుద్దడంపై డీఎంకే కార్యకర్తలకు వరుసగా లేఖలు రాస్తూ వస్తున్న ఆయన తన నాలుగో లేఖలో ఈ వ్యాఖ్యలు చేశారు. పార్టీ స్థాపించినప్పటి నుంచి పాలక పక్షంలో వున్నా, ప్రతిపక్షంలో కూర్చున్నా పార్టీ ఎప్పుడూ భాషను రక్షించుకునే పోరాటాల్లో అగ్ర భాగాన వుందని చెప్పారు. అందుకే డీఎంకే పోరాటం చేపట్టగానే కేంద్రంలోని పాలకులు భయపడుతున్నారని అన్నారు. 1930ల్లో, 1960ల్లో హిందీ వ్యతిరేక ఆందోళనల కాలం నుంచి, హిందీని వ్యతిరేకిస్తూ డీఎంకే నేతలు పార్లమెంట్‌లో ఇచ్చే ప్రసంగాల వరకు వివిధ చారిత్రక సంఘటనలు ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. హిందీని రుద్దడమనేది సంస్కృతీకరణ, తమిళంపై సాంస్కృతికంగా దాడికి కుట్ర అని విమర్శించారు.

ఇది గ్రహించే ద్రవిడ ఉద్యమనం దీనిపై పోరాడుతోందన్నారు. సంస్కృతం బదులుగా ఆలయాల్లో తమిళంలో పూజలు చేసుకోగలమా ? అని మేం ప్రశ్నించినట్లైతే 'తమిళం మాదిరిగా హిందీ కూడా మరో భాష అంతే' అని వాదించే వారి అస్సలు ఉద్దేశం బయటపడుతుందని అన్నారు. అందుకే హిందీని రుద్దడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకించాలనుకుంటున్నామన్నారు. రాష్ట్రానికి నిధులు విడుదల చేయకుండా, హిందీని రుద్దుతున్న కేంద్రాన్ని ప్రశ్నించడానికి బదులుగా తమిళనాడు బీజేపీ నేతలు విచిత్రమైన కారణాలు చెప్పడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు.



విదర్భ పైచేయి!

తొలి ఇన్నింగ్స్‌లో 37 పరుగుల ఆధిక్యం

నాగ్‌పూర్ (మహారాష్ట్ర)

ఉత్కంఠగా సాగుతున్న రంజీ ట్రోఫీ ఫైనల్లో కేరళపై విదర్భ కాస్త పైచేయి సాధించింది. విదర్భ తొలి ఇన్నింగ్స్‌లో 379 పరుగులు చేయగా.. కేరళను తొలి ఇన్నింగ్స్‌లో 342 పరుగులకే పరిమితం చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో విలువైన 37 పరుగుల ఆధిక్యం దక్కించుకుంది. ఓవర్‌నైట్ బ్యాటర్ ఆదిత్య (79, 185 బంతుల్లో 10 ఫోర్లు), కెప్టెన్ సచిన్ బేబి (98, 235 బంతుల్లో 10 ఫోర్లు) కేరళకు మంచి స్కోరు అందించారు. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సాగిన కేరళ.. సచిన్ బేబి నిష్క్రమణతో డీలా పడింది. సల్మాన్ నిజార్ (21), మహ్మద్ అజహరుద్దీన్ (34), జలజ్ సక్సేనా (28) అంచనాలను అందుకోలేదు. 125 ఓవర్లలో కేరళ 342 పరుగులు చేసింది. విదర్భ బౌలర్లలో దర్శన్ (3/52), హర్ష్ దూబె (3/88), పార్థ్ రాకేశ్ (3/65) మూడేసి వికెట్లు పడగొట్టారు. రంజీ ట్రోఫీ ఫైనల్లో చివరి రెండు రోజుల ఆట మిగిలి ఉండగా.. ఫలితం తేలేందుకు మరో రెండు ఇన్నింగ్స్‌లు పూర్తి కావాల్సి ఉంది. పిచ్ నుంచి స్పిన్నర్లకు టర్న్ లభిస్తుండటంతో నేడు ఉదయం సెషన్ నుంచే స్పిన్ మాయ ప్రభావం కనిపించనుంది.

కెప్టెన్సీ వదిలేసిన బట్లర్

నేడు దక్షిణాఫ్రికాతో ఇంగ్లాండ్ ఢీ



కరాచి (పాకిస్థాన్) : ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ వైఫల్యానికి ఇంగ్లాండ్ కెప్టెన్ జోశ్ బట్లర్ పూర్తి బాధ్యత తీసుకున్నాడు. గ్రూప్-బిలో చిరకాల ప్రత్యర్థి ఆస్ట్రేలియా చేతిలో ఐదు వికెట్ల తేడాతో ఓడిన ఇంగ్లాండ్.. తర్వాతి మ్యాచ్‌లో అఫ్గనిస్తాన్ చేతిలో 8 పరుగుల తేడాతో ఓటమి చెందింది. వరుస ఓటములతో చాంపియన్స్ ట్రోఫీ నుంచి గ్రూప్ దశ నుంచే నిష్క్రమించింది. 'కెప్టెన్‌గా తప్పుకోవటం సరైన నిర్ణయం అనుకుంటున్నాను. కోచ్ మెక్‌కలమ్‌తో కలిసి మరొకరు ఇంగ్లాండ్‌ను నడిపించాల్సిన సమయం ఇది. నాయకుడిగా నా శకం ముగిసింది' అని జోశ్ బట్లర్ పేర్కొన్నాడు. 2022 ఐసీసీ టీ20 ప్రపంచకప్‌లో ఇంగ్లాండ్‌ను చాంపియన్‌గా నిలిపిన జోశ్ బట్లర్.. వన్డేల్లో ఆశించిన ఫలితాలు సాధించలేదు. 34 వన్డేల్లో కెప్టెన్సీ వహించగా.. 22 మ్యాచుల్లో ఇంగ్లాండ్ పరాజయం పాలైంది. ఇయాన్ మోర్గాన్ కెప్టెన్సీ వారసత్వాన్ని బట్లర్ కొనసాగించటంలో విఫలమయ్యాడు. నిరుడు ఐసీసీ టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్లో భారత్ చేతిలో ఓటమితో కోచ్ మాథ్యూ మాట్ నిష్క్రమించగా.. మెక్‌కలమ్ పొట్టి ఫార్మాట్ బాధ్యతలు సైతం చేపట్టిన సంగతి తెలిసిందే.

నేడు సఫారీతో ఢీ : కెప్టెన్‌గా బట్లర్ తప్పుకోవటంతో యువ ఆటగాడు హ్యారీ బ్రూక్‌కు సారథ్య పగ్గాలు దక్కనున్నాయి. జో రూట్ సైతం రేసులో నిలిచినా అతడు సుముఖంగా లేడని తెలుస్తోంది. గ్రూప్-బిలో రెండు మ్యాచుల్లో ఓడిన ఇంగ్లాండ్ నేడు ఊరట విజయంపై కన్నేసింది. సఫారీలు మాత్రం విజయంపై కన్నేసి బరిలోకి దిగుతున్నారు. ఇతర సమీకరణాలతో సంబంధం లేకుండా నేరుగా సెమీఫైనల్ బెర్త్ ఖాయం చేసుకోవాలని దక్షిణాఫ్రికా ఆలోచన. గాయం బారిన పడిన స్టార్ బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్ నేడు కరాచిలో బరిలోకి దిగనుండటం దక్షిణాఫ్రికాకు అదనపు బలం.

రోహన్ ఎన్నిక ఏకగ్రీవమే!

నేడు బీసీసీఐ ప్రత్యేక సర్వ సభ్య సమావేశం



ముంబయి : భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)లో చిన్న రాష్ట్రాల క్రికెట్ సంఘాల ప్రతినిధులకు ఆఫీస్‌బేరర్లుగా అవకాశాలు లభించటం శుభ సూచకం. ఇటీవల అస్సాం క్రికెట్ సంఘం నుంచి దేవజిత్ సైకియా బీసీసీఐ కార్యదర్శి పదవి చేపట్టగా.. చత్తీస్‌గఢ్ రాష్ట్ర క్రికెట్ సంఘం నుంచి ప్రభుతేజ్ సింగ్ భాటియా కోశాధికారిగా ఎన్నికైన సంగతి తెలిసిందే. సాధారణంగా మహారాష్ట్ర, న్యూఢిల్లీ, గుజరాత్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్ర క్రికెట్ సంఘాలు బీసీసీఐలో అధికారంలో చెలాయించటం పరిపాటి. జై షా ఐసీసీ చైర్మన్‌గా వెళ్లిన తర్వాత.. బీసీసీఐలో రాజకీయం సరికొత్తగా సాగుతుంది. తాజాగా గోవా క్రికెట్ సంఘం కార్యదర్శి రోహన్ దేశాయ్ బీసీసీఐ సంయుక్త కార్యదర్శిగా ఎన్నిక కానున్నాడు. తొలుత సంయుక్త కార్యదర్శిగా ఎన్నికైన దేవజిత్ సైకియా.. ఇటీవల కార్యదర్శిగా ఎన్నికవటంతో జాయింట్ సెక్రటరీ పదవికి ఖాళీ ఏర్పడింది. ముంబయిలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో నేడు బోర్డు ప్రత్యేక సర్వ సభ్య సమావేశం జరగనుంది. ఎస్‌జీఎంకు బీసీసీఐ అనుబంధ సంఘాల (35) ప్రతినిధులు హాజరు కానున్నారు. సంయుక్త కార్యదర్శి పదవికి రోహన్ దేశాయ్ ఒక్కరే పోటీలో ఉన్నారు. దీంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవం కానుంది. గత ఏడాది దక్షిణాఫ్రికా పర్యటనలో భారత జట్టుకు రోహన్ దేశాయ్ టీమ్ మేనేజర్‌గా వ్యవహరించారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు, ఆంధ్ర క్రికెట్ సంఘం (ఏసీఏ) కార్యదర్శి సాన సతీశ్ బాబు నేడు ఎస్‌జీఎంకు హాజరు కానున్నారు.

థియేటర్స్‌లో చూడాల్సిన సినిమా



జీవా

హీరో జీవా, అర్జున్ సర్జా లీడ్ రోల్స్‌లో నటించిన ఫాంటసీ హర్రర్ థ్రిల్లర్ 'అగత్యా'. వెల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్, వామిండియా బ్యానర్స్ పై ఇషారి కే గణేష్, అనీష్ అర్జున్ దేవ్ నిర్మించిన ఈ చిత్రానికి గీత రచయిత పా.విజయ్ దర్శకత్వం వహించారు. రాశీఖన్నా హీరోయిన్‌గా నటించింది. శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చి, అద్భుతమైన రెస్పాన్స్‌తో సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో హీరో జీవా మీడియాతో ముచ్చటించారు.

- "రంగం' సినిమా నుంచి తెలుగు ప్రేక్షకులు ఎంతగానో సపోర్ట్ చేస్తున్నారు. డైరెక్టర్ పా.విజయ్ అద్భుతమైన స్క్రిప్ట్‌తో, గొప్ప సినిమా ఇచ్చారు. సినిమాకి చాలా గొప్ప రెస్పాన్స్ వస్తోంది. అందరూ థియేటర్స్‌లో చూడాల్సిన సినిమా ఇది.
- కథాపరంగా హెవీ సిజీ వర్క్, వీఎఫ్ఎక్స్ ఉన్న సినిమా ఇది. ఇంటర్నేషనల్ టెక్నికల్ టీంతో ఈ సినిమా చేశాం. 'అవతార్' స్థాయిలో షూట్ చేశాం. చాలా కొత్త టెక్నాలజీని వాడాం. మన ల్యాండ్, కల్చర్, హెరిటేజ్, మెడిసిన్‌ని సెలబ్రేట్ చేసుకునే సినిమా ఇది. ముఖ్యంగా భారతీయ ఔషదాలు, వైద్యానికి సంధించిన చాలా విలువైన అంశాలు ఇందులో ఉన్నాయి. అవి ఆడియన్స్‌కి చాలా కొత్త అనుభూతిని పంచుతాయి. అందరికీ రిలేట్ అయ్యే సినిమా ఇది. హర్రర్‌తో పాటు మంచి ఎమోషనల్ హై కూడా ఆడియన్స్ ఎక్స్‌పీరియన్స్ చేస్తున్నారు.
- నాకు ఇలాంటి సినిమా చేయాలని ఎప్పటినుంచో ఉండేది. ఈ సినిమాతో ఆ కోరిక తీరింది. దేశవ్యాప్తంగా ప్రేక్షకులను అలరించే కంటెంట్ ఉన్న సినిమా చేసినందుకు చాలా సంతోషంగా ఉంది. ఈ క్రెడిట్ మొత్తం డైరెక్టర్ విజయ్‌కి దక్కుతుంది. ప్రతి క్రాఫ్ట్‌లో చాలా కేర్ తీసుకున్నారు. ఆర్ట్ డైరెక్టర్ షన్ముఖం అద్భుతమైన సెట్స్‌ని తీర్చిదిద్దారు. కెమెరా వర్క్, సౌండ్ డిజైన్ కూడా సినిమాకి స్పెషల్ హైలెట్‌గా నిలిచింది. అర్జున్, రాశిఖన్నాతో కలిసి నటించడం మంచి ఎక్స్‌పీరియన్స్. మంచి కథలు వస్తే తెలుగులోనూ నటించడానికి రెడీగా ఉన్నాను.

తెలుగులో 'ఆఫీసర్ ఆన్ డ్యూటీ'



కుంచాకో బోబన్, ప్రియమణి

కుంచాకో బోబన్ నటించిన మలయాళ చిత్రం 'ఆఫీసర్ ఆన్ డ్యూటీ'. ఫిబ్రవరి 20న విడుదలై అద్భుతమైన రివ్యూస్‌తో బాక్సాఫీస్ వద్ద విజయవంతమైంది. ప్రియా మణి కథానాయికగా నటించగా, జగదీష్, విశాక్ నాయర్ కీలక పాత్రలు పోషించారు.

జీతు అష్రఫ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని మార్టిన్ ప్రక్కట్, రెంజిత్ నాయర్, సిబి చావర నిర్మించారు. ఈ చిత్రం ఇప్పుడు తెలుగులో విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ4 ఎంటర్‌టైన్‌మెంట్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ హక్కులను సొంతం చేసుకోగా, మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఈనెల 7న గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. శుక్రవారం మేకర్స్ తెలుగు ట్రైలర్‌ని రిలీజ్ చేశారు. ఓ కేసు ఇన్వెస్టిగేషన్‌లో భాగంగా హరిశంకర్ అనే పోలీసు అధికారి ఎలాంటి సవాళ్లు ఎదుర్కొ న్నాడు? ఆయన వ్యక్తిగత జీవితంలో చోటుచేసుకున్న పరిణామాలేంటి? ఒక చిన్న నేరాన్ని దర్యాప్తు చేస్తూ ఆర్గనైజ్ నేరాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, సైకో కిల్లర్స్‌ని ఎలా వెలికితీస్తాడనే ఎలిమెంట్స్‌ని చాలా ఎగ్జైటింగ్‌గా ప్రజెంట్ చేశారు.

ఈ చిత్రానికి దర్శకత్వం: జీతు అష్రఫ్, రచయిత: షాహి కబీర్, డిఓపీ: రాబీ వర్గీస్ రాజ్, సంగీతం: జేక్స్ బిజోయ్, ఎడిటర్: చమన్ చక్కో.

నవచిత్రం

కడుపుబ్బా నవ్విస్తాం..



బ్లాక్ బస్టర్ చిత్రం 'మ్యాడ్'కి సీక్వెల్‌గా రూపొందుతోన్న 'మ్యాడ్ స్క్వేర్' కోసం సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్, విష్ణు ఓఐ ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు.

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్, శ్రీకర స్టూడియోస్ పతాకాలపై హారిక సూర్య దేవర, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. ఈనెల 29న ఈ చిత్రం విడుదల కానుంది.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నార్నే నితిన్ మాట్లాడుతూ, "మ్యాడ్-1'కి మించి ఈ సినిమా ఉంటుంది. థియేటర్లలో ఎవరూ సీట్లలో కూర్చొని ఉండరు. సినిమాని చూస్తూ అంతలా నవ్వుతారు' అని తెలిపారు. 'మీరు టీజర్‌లో చూసింది చాలా తక్కువ. సినిమాలో అంతకుమించిన వినోదం ఉంటుంది. మ్యాడ్ సినిమా సమయంలో నిర్మాత వంశీ ఒక మాట చెప్పారు. సినిమా నచ్చకపోతే టికెట్ డబ్బులు వెనక్కి ఇస్తామని. ఇప్పుడు ఆయన మాటగా నేను చెప్తున్నా.. ఎవరికైనా సినిమా నచ్చకపోతే టికెట్ డబ్బులకి డబుల్ ఇచ్చేస్తాం (నవ్వుతూ)' అని సంగీత్ శోభన్ చెప్పారు. రామ్ నితిన్ మాట్లాడుతూ, 'అందర్ని కడుపుబ్బా నవ్విస్తాం. ఫ్యామిలీతో వచ్చి సినిమాని ఎంజాయ్ చేయండి' అని తెలిపారు.

'మంచి సినిమా తీశాము. రెండు గంటల పాటు మనస్ఫూర్తిగా నవ్వుకోవడానికి ఈ సినిమాకి రండి' అని నిర్మాత సూర్యదేవర నాగవంశీ చెప్పారు. దర్శకుడు కళ్యాణ్ శంకర్ మాట్లాడుతూ, "మ్యాడ్ సినిమాకి పది రెట్లు ఈ సినిమా ఉంటుంది. ప్రతి సీనూ మిమ్మల్ని నవ్విస్తుంది. ఈనెల 29న విడుదలవుతున్న మా సినిమాని చూసి ఆదరించండి. ఖచ్చితంగా బ్లాక్ బస్టర్ కొడుతున్నాం అనే నమ్మకం ఉంది' అని అన్నారు.

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌కి 'రెట్రో' తెలుగు హక్కులు



సూర్య

విభిన్న చిత్రాలు, పాత్రలలో ప్రేక్షకుల హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు హీరో సూర్య. ప్రస్తుతం ఆయన నటిస్తున్న 'రెట్రో' చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. టీజర్‌తో అందరి దృష్టిని ఆకర్షించిన ఈ చిత్రం మే 1న విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ సినిమా తెలుగు రాష్ట్రాల థియేట్రికల్ రైట్స్‌ను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సొంతం చేసుకుంది.

ఒక వైపు వరుస సినిమాలను నిర్మిస్తూ, భారీ విజయాలను అందుకుంటున్న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, మరోవైపు పంపిణీ రంగంలోనూ తనదైన ముద్ర వేస్తోంది. లియో (తమిళం), దేవర (తెలుగు), భ్రమయుగం (మలయాళం) వంటి చిత్రాలను తెలుగునాట విజయవంతంగా పంపిణీ చేసింది. ఇప్పుడు తెలుగులో ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది.

సితార పంపిణీ చేస్తుందంటే, తెలుగు రాష్ట్రాల్లో భారీ విడుదల ఉంటుందని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సూర్య తెలుగు అభిమానులు థియేటర్లలో పండుగ జరుపుకునేలా ఘనంగా ఈ సినిమా విడుదల ఉండనుంది అని సితార అధినేతలు చెబుతున్నారు. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. భారీ తారాగణంతో, అద్భుతమైన సాంకేతిక బృందంతో కార్తీక్ సుబ్బరాజ్ తన విలక్షణమైన దర్శకత్వ ముద్రతో ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని కలిగించేలా ఈ సినిమా తెరకెక్కుతోంది. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన నిర్మాణానంతర కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. పూజా హెగ్డే, జోజు జార్జ్, జయరామ్, నాజర్, ప్రకాష్ రాజ్ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు సంతోష్ నారాయణన్ స్వరకర్తగా వ్యవహరిస్తున్నారు.

ఆ దెయ్యాల కథ ఏంటి?



జీవీ ప్రకాష్ కుమార్

హీరోగా, మ్యూజిక్ కంపోజర్‌గా రాణిస్తున్న జీవీ ప్రకాష్ కుమార్ తాజాగా నటించిన సినిమా 'కింగ్స్టన్'. తొలి భారతీయ సీ అడ్వెంచర్ ఫాంటసీ సినిమాగా ఇది తెరకెక్కింది. ప్యారలల్ యూనివర్స్ పిక్చర్స్, జి స్టూడియోస్ సంస్థలు రూపొందించాయి.

ఈ చిత్రాన్ని జీవీ ప్రకాష్ కుమార్ స్వయంగా నిర్మించడం విశేషం. ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకుల ముందుకు గంగ ఎంటర్టైన్మెంట్స్ అధినేత మహేశ్వర్ రెడ్డి తీసుకొస్తున్నారు. తెలుగు, తమిళ భాషల్లో ఈనెల 7న సినిమా థియేటర్లలోకి రానుంది. తాజాగా తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు. సముద్ర తీరంలో ఉన్న ఓ ఊరు. ఆ ఊరిలో ఏదో ఉందని, ఇంకేదో జరుగు తోందని ప్రచారం జరుగుతోంది. 'ఒకరి ఆత్మాశ ఈ ఊరిని నాశనం చేసింది. మళ్ళీ నువ్వు ఆ తప్పు చేయకు' అని ఎందుకు ఒకరు చెప్పారు... సముద్రంలోకి హీరో ఎందుకు వెళ్ళాడు?, సముద్రంలోకి హీరో వెళ్ళినప్పుడు అతని దగ్గరకు వచ్చిన దెయ్యాల కథ ఏమిటి? అనేది ఆసక్తికరం. సముద్రంలో సాహసాలను, దెయ్యాలను, ఫాంటసీని కలగలిపి ఒక రకమైన ఉద్వేగాన్ని కలిగించే విధంగా ఈ సినిమా ఉంటుందనే భావాన్ని ఈ ట్రైలర్ కచ్చితంగా కలిగిస్తుంది అని మేకర్స్ తెలిపారు. జీవీ ప్రకాష్ కుమార్ సరసన దివ్యభారతి హీరోయిన్ రోల్ చేసిన ఈ సినిమాలో చేతన్, అళగన్ పెరుమాళ్, ఎలాంగో కుమార్ వేల్, రాజేష్ బాలాచంద్రన్, అరుణాచలేశ్వరన్ ఇతర ప్రధాన తారాగణం.

ఈ చిత్రానికి ఎడిటర్: సాన్ లోకేష్, ఆర్ట్: ఎస్ఎస్ మూర్తి, యాక్షన్: దిలీప్ సుబ్బరాయన్, సినిమాటోగ్రఫీ: గోకుల్ బినోయ్, మ్యూజిక్: జీవి ప్రకాష్ కుమార్.



శ్రీ విష్ణు

'మృత్యుంజయ్'గా శ్రీ విష్ణు

శ్రీ విష్ణు హీరోగా 'మృత్యుంజయ్' వంటి ఇన్వెస్టి గేటివ్ థ్రిల్లర్‌ని హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వంలో లైట్ బాక్స్ మీడియా, పిక్చర్ పర్‌ఫెక్ట్ ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్స్‌పై సందీప్ గుణ్ణం, వినయ్ చిలక పాటి నిర్మిస్తున్నారు. రమ్య గుణ్ణం సమర్పకురాలు. రెబా జాన్ హీరోయిన్. శుక్రవారం హీరో శ్రీవిష్ణు బర్త్‌డే సందర్భంగా ఈ చిత్ర టైటిల్ టీజర్‌ను విడుదల చేశారు.

నూతన దర్శకుడితో కొత్త సినిమా

నూతన దర్శకుడు యదునాథ్ మారుతీ రావు దర్శకత్వంలో శ్రీ విష్ణు హీరోగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ నాయుడుజి ఓ చిత్రాన్ని నిర్మించనున్నారు. దీనికి సమర్పణ : హేమ, షాలిని, సహ నిర్మాతలు : సుబ్రహ్మణ్యం నాయుడు జి, రామాచారి ఎం.

జయప్రద సోదరుడు రాజబాబు మృతి



రాజబాబు

సీనియర్ నటి జయప్రద సోదరుడు రాజబాబు (65) కన్ను మూశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని అపోలో హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం తుదిశ్వాస విడిచారు. 'రాజమండ్రి రోమియోలు', 'బోరింగ్ పాప' వంటి తదితర చిత్రాల్లో హీరోగా నటించి, నిర్మించారు. రాజ బాబుకు భార్య కుమారుడు ఉన్నారు.

'ఊహలోన ఊసులాడే...'



నోమిన తార, అరవింద్ ముదికొండ

వినయ్ కుమార్, శ్రావణి మజ్జరి, అరవింద్ ముదిగొండ, నోమిన తార ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా 'కాలమేగా కరిగింది'. సింగార క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పై మరే శివశంకర్ నిర్మిస్తున్నారు. సింగార మోహన్ దర్శకుడు. త్వరలో ఈ సినిమా థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఈ సినిమా నుంచి 'ఊహలోన ఊసులాడే..' పాటను విడుదల చేశారు.

ఈ పాటను మ్యూజిక్ డైరెక్టర్ గుడప్పన్ బ్యూటీఫుల్‌గా కంపోజ్ చేయగా, సింగార మోహన్ క్యాచీ లిరిక్స్ రాశారు. సాయి మాధవ్, ఐశ్వర్య దరూరి ఆకట్టుకునేలా పాడారు. సోల్‌ఫుల్ మెలోడీగా సాగే ఈ పాట విడుదలైన క్షణం నుంచే అందర్నీ విశేషంగా అలరిస్తోంది అని చిత్రయూనిట్ తెలిపింది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

సెబీ నూతన చైర్మెన్‌గా తుహిన్ కాంత పాండే



న్యూఢిల్లీ : మార్కెట్, పెట్టుబడుల రెగ్యులేటరీ సంస్థ సెక్యూరిటీస్ అండ్ ఎక్సేంజీ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ) నూతన చైర్మెన్‌గా తుహిన్ కాంత పాండే నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన ఆర్థిక శాఖ కార్యదర్శిగా పని చేస్తున్నారు. పంజాబ్ విశ్వవిద్యాలయం నుంచి అర్థ శాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీని, బ్రిటన్‌లో ఎంబీఏ చేసిన పాండే అనేక పదవులను చేపట్టిన అనుభవం ఉంది. అదే విధంగా ప్రధాని మోడీకి అత్యంత నమ్మకస్తుల్లో పాండే ఒక్కరనే ప్రచారం ఉంది. ఆయన నియామకానికి క్యాబినెట్ నియామకాల కమిటీ ఆమోదం తెలపడంతో.. సెబీ చైర్మెన్‌గా మూడేండ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. కాగా.. ప్రస్తుత సెబీ చైర్మెన్ మాధబి పూరీ బుచ్ పదవీ కాలం మార్చి1తో ముగియనుంది. అదానీ, ఇతర కార్పొరేట్లతో మాధబి అంటకాగారని అమెరికన్ రీసెర్చ్ సంస్థ హిండెన్‌బర్గ్ రిపోర్ట్ పెద్ద దుమారం రేపిన విషయం తెలిసిందే.

జియో గేమ్స్‌తో 7సీస్ ఎంటర్‌టైన్‌మెంట్ జట్టు

నవతెలంగాణ - హైదరాబాద్

జియో గేమ్స్‌తో 7 సీస్ ఎంటర్‌టైన్‌మెంట్ లిమిటెడ్ భాగస్వామ్యం కుదుర్చుకుంది. దీంతో హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తోన్న 7 సీస్ మరిన్ని గేమ్స్‌ను అందుబాటులోకి తేనున్నట్టు పేర్కొంది. జియో గేమ్స్‌తో జట్టు తమకెంతో సంతోషంగా ఉందని 7 సీస్ ఎంటర్‌టైన్‌మెంట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎల్ మారుతి శంకర్ తెలిపారు. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా స్మార్ట్‌ఫోన్‌లు, సెట్ టాప్ బాక్స్ వినియోగదారులకు విభిన్న రకాల గేమ్‌లు అందుబాటులోకి వస్తాయన్నారు. జియో గేమ్స్‌లో క్యాజువల్, అడ్వెంచర్, పజిల్, స్పోర్ట్స్ టైటిళ్ల మిశ్రమంతో గేమింగ్ అనుభవాలను మెరుగుపరుస్తుందని తెలిపారు. ఈ ఒప్పందం గేమింగ్ కమ్యూనిటీకి ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. జియో గేమ్స్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని 7 సీస్ థ్రిల్లింగ్ అడ్వెంచర్ గేమ్‌లను ప్రసిద్ధ క్యాజువల్-పజిల్స్‌తో ఆస్వాదించవచ్చన్నారు.

వచ్చే వారం మూడు గెలాక్సీ ఫోన్ల ఆవిష్కరణ

గూర్‌గావ్ : సామ్‌సంగ్ కంపెనీ వచ్చే వారం భారత్‌లో మూడు కొత్త గెలాక్సీ ఎ సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లను విడుదల చేయనున్నట్టు ప్రకటించింది. గతేడాది విడుదల చేసిన గెలాక్సీ ఎ 35, గెలాక్సీ ఎ 55 స్మార్ట్‌ఫోన్‌లకు కొనసాగింపుగా కొత్త ఫోన్లను అందుబాటులోకి తెస్తోన్నట్లు పేర్కొంది. ఎ సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లు కొత్త డిజైన్, మెరుగైన మన్నిక, అధునాతన భద్రతను కలిగి ఉంటాయని ఆ కంపెనీ తెలిపింది.

మైక్రోసాఫ్ట్ స్కైప్ సేవల నిలిపివేత..!

వాషింగ్టన్ : వీడియో కాన్ఫరెన్సింగ్ వేదిక స్కైప్ సర్వీసులను నిలిపివేయ నున్నట్టు టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ తెలిపింది. త్వరలో ఈ సేవలను శాశ్వతంగా నిలిపివేయనున్నట్టు ఆ సంస్థ ఎక్స్‌డీఏ తన నివేదికలో వెల్లడించింది. 2003లో స్కైప్‌ను ప్రారంభించగా.. 2011లో మైక్రోసాఫ్ట్ దాన్ని కొనుగోలు చేసింది. మైక్రోసాఫ్ట్ 2017లో అందుబాటులోకి తెచ్చిన టీమ్స్‌కు ప్రాధాన్యత ను పెంచడంతో స్కైప్‌కు గుడ్‌బై చెప్పాలని భావిస్తోందని సమాచారం.

వీఆర్ఏ వారసునికి మెరుగైన వైద్యం అందించండి

- ప్రభుత్వానికి వీఆర్ఏ జేఏసీ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం, వెలుటూరు గ్రామానికి చెందిన వీఆర్ఏ వారసుడు దండు రామ్‌సాగర్‌కు మెరుగైన వైద్యం అందించాలని వీఆర్ఏ జేఏసీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వంగూరి రాములు ఆధ్వర్యంలో శుక్రవారం రెవెన్యూ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్‌ను కలిసి వినతి పత్రం అందించారు. వీఆర్ఏ బాలస్వామి అనారోగ్య కారణంగా గత మూడేండ్లుగా అతని కుమారుడు రామ్‌సాగర్ విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ నెల 25న పెద్దమందడి తహసీల్దార్ కార్యాలయానికి తాళం వేసి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మతి స్థిమితం కోల్పోయారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్దమనస్సుతో బాధితునికి వైద్య సాయంతో పాటు ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ వారసుల నాయకులు నగేష్ కుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తో చిన్నారెడ్డి భేటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ జి. చిన్నారెడ్డి సమావేశమయ్యారు. హైదరాబాద్ లోని దిల్ కుశ అతిథి గృహంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత అంశాలపై ఈ సందర్భంగా చిన్నారెడ్డి ఆమెతో చర్చించారు.

మామునూర్ ఎయిర్ పోర్ట్‌కి గ్రీన్ సిగ్నల్ పట్ల హర్షణీయం

- దాని కోసం కృషి చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు : మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం వరంగల్ జిల్లాలో మామునూరు విమానాశ్రయానికి గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం పట్ల రాష్ట్ర మంత్రి కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు. ఆ ఎయిర్‌పోర్టు కోసం కృషి చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆ విమానాశ్రాయానికి అవసరమైన 253 ఎకరాల అదనపు భూమిని సేకరణలో సహకరించిన రైతులకు, ప్రజలకు, అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. మామూనూరులో విమానాశ్రయానికి అనుమతి లభించడంతో వరంగల్ వాసుల దశాబ్ద కాలం కోరిక నేరవేరబోతున్నదని సంతోషం వ్యక్తం చేశారు. ఆ విమానాశ్రయాన్ని అతి త్వరగా అందుబాటులోకి తీసుకురానున్నట్టు వెల్లడించారు.

ఎయిర్ పోర్టును అందుబాటులోకి తీసుకొచ్చేందుకు రేవంత్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందని కొనియాడారు. మంత్రిగా స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు, అధికారులతో కలిసి మామునూరు ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు సంబంధించిన భూసేకరణ నిమిత్తం స్థల పరిశీలన పలుమార్లు చేసిన విషయాన్ని ఆమె గుర్తుచేసుకున్నారు. గాడిపల్లి, గుంటూరుపల్లి, నక్కలపల్లి గ్రామస్తులతో మంత్రి హెూదాలో సమావేశమై విమానాశ్రయ ఏర్పాటుకు కావల్సిన 253 ఎకరాల భూసేకరణకు రైతులను ఒప్పించామని తెలిపారు. విమానాశ్రయం అందుబాటులోకి వస్తే వరంగల్ జిల్లా పెద్ద ఎత్తున అభివృద్ధి అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

అమిత్ షాను నమ్మేదెవరు?



పునర్విభజనపై విస్తృత చర్చలు అవశ్యం : బృందాకరత్

న్యూఢిల్లీ : పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన అంశంపై సంబంధిత భాగస్వామ్య పక్షాలందరితోనూ విస్తృత చర్చలు చేపట్టాల్సిందేనని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ అన్నారు. ఈ అంశంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాలు ఎనిమిది నియోజకవర్గాలను కోల్పోయే ప్రమాద ముందని ఆందోళన వ్యక్తం చేయడం, దీనికి ప్రతిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందిస్తూ ఒక్క స్థానాన్ని కూడా కోల్పోయే అవకాశం లేదని, ఇంకా పెరిగే వీలుందని చెప్పడం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇదే అంశంపై శుక్రవారం పిటిఐ వార్తా సంస్థ ప్రతినిధితో బృందాకరత్ మాట్లాడారు. నియోజకవర్గాల పునర్విభజన అంశం రాజ్యాంగ బద్ధమైన అవసరమని, అయితే దీని చట్టబద్ధతపై దక్షిణాది ముఖ్యమంత్రులే కాకుండా దేశ ప్రజానీకం మొత్తంగా ఆందోళన వ్యక్తం చేస్తోందని బృందాకరత్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వివక్షపూరిత వైఖరే ఇందుకు ప్రధానకారణమని ఆమె తెలిపారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో విస్తృత సంప్రదింపులు, సమగ్ర చర్చలు ద్వారానే ఇలాంటి కీలకమైన అంశాలపై ఏకాభిప్రాయానికి రావాల్సివుం టుందని ఆమె ఉద్ఘాటించారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగబోదనే హామీలు ఇవ్వడానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఎవ్వరు? ఆయనను నమ్మేదెవరు? అందువల్ల ఇలాంటి అంశాలపై తగిన పద్ధతుల్లో చర్చలే ప్రధానమని ఆమె తెలిపారు.

ఇజ్రాయిల్‌పై అంతర్జాతీయంగా ఒత్తిడి తేవాలి

పూర్తి స్థాయిలో కాల్పుల విరమణపై హమాస్

కైరోలో ప్రారంభమైన చర్చలు

వెస్ట్ బ్యాంక్‌లో కొనసాగుతున్న దాడులు



గాజా : గాజాలో కాల్పుల విరమణకు సంబంధించి ఇజ్రాయిల్‌పై అంతర్జాతీయంగా ఒత్తిడి తీసుకురావాలని హమాస్ కోరింది. తాము కాల్పుల విరమణకు పూర్తి స్థాయిలో కట్టుబడి వున్నామని మరోసారి స్పష్టం చేసింది. ఈ మేరకు హమాస్ ఒక ప్రకటన విడుదల చేసింది. కాల్పుల విరమణ, ఖైదీల మార్పిడికి వెసులుబాటు కల్పించిన మొదటి దశ కాల్పుల విరమణ ఒప్పందం శనివారంతో ముగుస్తుండడంతో అన్ని దశల్లో ఒప్పందంలోని అన్ని క్లాజులను పూర్తి స్థాయిలో అమలు చేయడానికి తాము సంసిద్ధంగా వున్నామని హమాస్ స్పష్టం చేసింది. ఇజ్రాయిల్ కూడా పూర్తి స్థాయిలో ఒప్పందాన్ని అమలు చేసేలా ఇజ్రాయిల్‌పై అంతర్జాతీయ సమాజం ఒత్తిడి తీసుకురావాలని కోరుతున్నామని ఆ ప్రకటన పేర్కొంది. ఇక ఎలాంటి జాప్యం లేదా వెనుకంజ లేకుండా తక్షణమే రెండో దశలోకి ప్రవేశించేలా చర్యలు తీసుకోవాలని కోరింది. శనివారంతో ఒప్పందం మొదటి దశ ముగియనున్న నేపథ్యంలో రెండో దశపై ఇప్పటికే చర్చలు ప్రారంభమయ్యాయని ఈజిప్ట్ ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. చర్చల కోసం గురువారమే కైరోకు ఉభయ పక్షాల ప్రతినిధులు చేరుకున్నారు. కాల్పుల ఒప్పందం పొడిగించడానికి అవసరమైన చర్చలు జరిపేందుకు తగిన ప్రాతిపదిక వుందో లేదో తమ ప్రతినిధి బృందం పరిశీలిస్తోందని విదేశాంగ మంత్రి గిడెన్ సార్ వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో వెస్ట్‌బ్యాంక్‌లో ఇజ్రాయిల్ దాడులు ఆగడం లేదు. వెస్ట్ బ్యాంక్‌లోని ఉత్తర ప్రాంతంలో గత వారం రోజులుగా దాడులు కొనసాగుతుండడంతో జెనిన్ శరణార్ధ శిబిరంలోని తమ ఇళ్ళను వీడి వెళ్ళాలని బాధితులు భావిస్తున్నారు. ఈ శిబిరంలో సాధారణంగా 24వేల మంది జీవించవచ్చు, కానీ ఇజ్రాయిల్ బలగాలు కొనసాగిస్తున్న దాడులతో ఇప్పటిక చాలామంది శిబిరాన్ని వీడి వెళ్ళిపోయారు. పదే పదే దాడులు జరుగుతుండడంతో పరిస్థితులు అధ్వాన్నంగా మారుతున్నాయని బాధితులు వ్యాఖ్యానిస్తున్నారు. గత నెల రోజులుగా ఒక కమ్యూనిటీ సెంటర్‌లో వందలాది కుటుంబాలు తల దాచుకున్నాయి.

నూర్ షామ్స్ శిబిరంలో చాలా ఇండ్లను ఇజ్రాయిల్ ఆర్మీ తగలబెట్టిందని సామాజిక హక్కుల కార్యకర్తలు పేర్కొంటున్నారు. ఈ శిబిరంలో చాలా భవనాల నుంచి దట్టమైన పొగ వెలువడుతోందన్నారు. ఇండ్లను పేల్చివేయడమో లేదా కూల్చివేయడమో చేస్తున్నారని పాలస్తీనా మీడియా వర్గాలు పేర్కొన్నాయి. గత నెల్లో వెస్ట్ బ్యాంక్ ఉత్తర ప్రాంతంలో ఇజ్రాయిల్ దాడులు ఆరంభించినప్పటి నుండి వేలాదిమంది పాలస్తీనియన్లు ఇండ్లను వీడి వెళ్లిపోయారు.

ఈయూ కమిషన్ చీఫ్‌తో మోడీ భేటీ

ఎఫ్‌టీఏపై చర్చలు



న్యూఢిల్లీ : యూరోపియన్ యూనియన్ కమిషన్ చీఫ్ ఉర్సులా వాన్ డెర్ లేయన్‌తో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పెండింగ్‌లో ఉన్న ద్వైపాక్షిక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని (ఎఫ్‌టీఏ)ను ఈ ఏడాది చివరి నాటికి ముగించే దిశగా చర్చలు జరిపామని మోడీ తెలిపారు. అలాగే నూతన వ్యూహాత్మక భద్రత, రక్షణ భాగస్వామ్య ఒప్పందంపై కూడా చర్చించినట్లు చెప్పారు. భారత్-ఈయూల మధ్య సంబంధం సహజమైనది, సేంద్రీయమైనదని మోడీ ఈ సందర్భంగా అభివర్ణించారు. ప్రజాస్వామ్య విలువలు, ఉమ్మడి నమ్మకంపై ఈ బంధం ఆధారపడి ఉంటుందని చెప్పారు. ఉర్సులా వాన్ డెర్ లేయన్ మాట్లాడుతూ ఆర్థిక సమస్యలు, సాంకేతిక సహకారం, భద్రత, రక్షణ వంటి అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ప్రస్తుతం నెలకున్న భౌగోళిక, రాజకీయ సందర్భం నేపథ్యంలో భారత్‌తో నిర్ణయాత్మక చర్యను కోరుకుంటున్నట్లు చెప్పారు. 21 మంది కమిషనర్లతో కూడిన యూరోపియన్ యూనియన్ ప్రతినిధి బృందంతో కలిసి ఉర్సులా వాన్ డెర్ లేయన్ ప్రస్తుతం భారత్‌లో పర్యటిస్తున్నారు.

ఒక దేశంలో ఇంత భారీ బృందంతో ఈయూ కమిషన్ చీఫ్ పర్యటన జరపడం ఇదే మొదటిసారి. ఈ పర్యటన భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉన్న ఈయూ మధ్య సంబంధాలకు కొత్త ఊపును తీసుకొస్తుందని భావిస్తున్నారు. శుక్రవారం సమావేశంలో రష్యాపై ఆంక్షలపై ఎటువంటి చర్చలు జరగలేదని కేంద్ర విదేశాంగ శాఖ అధికారులు తెలిపారు. అయితే ఈ భేటీ ఉక్రెయిన్ వివాదంపై విస్తృతమైన చర్చలు జరిగినట్లు ఈయూ అధికారి ఒకరు చెప్పారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఎ)పై భారత్-ఈయూ మధ్య 2007లో తొలిసారిగా చర్చలు జరిగాయి. 2022లో పున:ప్రారంభమయ్యాయి. అయినా ఇప్పటి వరకూ ఎలాంటి పురోగతి లేదు.

రైతులపై కేంద్రం ప్రతీకారేచ్ఛ

ఎంఎస్‌పీకి చట్టబద్ధమైన హామీ ఇవ్వాలి : కాంగ్రెస్ డిమాండ్

న్యూఢిల్లీ : కనీస మద్దతు ధరకు చట్టబద్ధమైన హామీ కల్పించాలని కాంగ్రెస్ శుక్రవారం డిమాండ్ చేసింది. దేశంలోని రైతులపై ప్రతీకారం తీర్చుకునేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించింది. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు కనీస మద్దతు ధరను నిర్ధారించాలని కోరింది. మద్దతు ధరలు సమర్థవంతమైన రీతిలో పారదర్శకంగా వుండేలా చూసేందుకు ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసిందని, ఈ నెల 22 వరకు ఈ కమిటీ ఏడుసార్లు సమావేశమైందని, ఉప సంఘం 39సార్లు సమావేశమైందని కాంగ్రెస్ నేత అభయ్ దూబే చెప్పారు. ఇదే సమయంలో 22న కేంద్ర వ్యవసాయ మంత్రికి విమానంలో విరిగిన కుర్చీ కేటాయించినందుకు, ఆయన ప్రయాణంలో ఇబ్బంది పడ్డానంటూ సోషల్ మీడియాలో రచ్చ చేశారు.



కానీ అనేక సంవత్స రాలుగా ఇబ్బందులు పడుతున్న రైతాంగం సమస్యలు ఆయన దృష్టికి రావట్లేదు, వారి గురించి ఎవరూ మాట్లాడడం లేదని దూబే ఇక్కడ ఒక పత్రికా సమావేశంలో ప్రశ్నించారు. రైతు వ్యతిరేకిగా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఇచ్చే బోనస్‌లు ఆపేసిందన్నారు. భూమి హక్కులు లాక్కోవడానికి ప్రక్రియ ప్రారంభమైందన్నారు. కనీస మద్దతు ధర కోసం గగ్గోలు పెడుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. రైతులకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవడంలో మునిగిపోయిందన్నారు. తమ పంటలకు ఇచ్చే మద్దతు ధరలకు చట్టబద్ధమైన హక్కులు కావాలని పోరాడుతున్న వారి విషయంలో కాలయాపన చేస్తోందని విమర్శించారు.

ఉత్సాహంగా పడవ పోటీలు

ఘనంగా గోదావరి నదీ జలాల సంరక్షణ దినోత్సవం



రాజమహేంద్రవరం : గోదావరి నదీ జలాల సంరక్షణ దినోత్సవం శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని పుష్కర్ ఘాట్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 'ఘాట్ పే యోగా', అనంతరం మత్స్యకారులకు పడవల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 15 బోట్లు పాల్గొన్నాయి. విజేతలకు రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కేతన్ గార్గ్ బహుమతులను అందజేశారు. జల ఉత్సవంలో భాగంగా స్థానిక కాస్మోపోలిటన్ క్లబ్‌లో వాల్ పేయింటింగ్స్ ప్రదర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ నేషనల్ రివర్ కన్సర్వేషన్ డైరెక్టరేట్ అండర్ మినిస్ట్రీ ఆఫ్ వాటర్ రిసోర్సెస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. నదీ సంరక్షణ, నీటి కాలుష్యం నియంత్రణ, శానిటేషన్ నిర్వహణపై అవగాహన కల్పించామని తెలిపారు. నగరంలో ప్రస్తుతం 160 టన్నుల చెత్త వస్తోందని, లిక్విడ్ వేస్ట్ 60 నుంచి 65 ఎంఎల్ ఉత్పత్తి అవుతోందని వివరించారు. పుష్కరాలకు ఇది రెట్టింపు అయ్యే అవకాశం ఉందన్నారు.

ఈ నేపథ్యంలో సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల ద్వారా నీటి శుద్ధికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఐదు నుంచి పది ఎస్‌టిపిలు ఏర్పాటు కానున్నాయన్నారు. ఇప్పటికే 65 శాతం పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. ప్రాసెసింగ్ చేసిన వాటర్ క్వాలిటీ ఇంప్రూవ్ అయిన తర్వాతే నదిలో విడిచిపెడతారని తెలిపారు.

ఎస్ఎల్బీసీ ప్రమాదం దురదృష్టకరం

ప్రతిపక్షాలు రాజకీయం చేయడం తగదు : శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎస్ఎల్బీబీసీ ప్రమాదం దురదృష్టకరమనీ, దాన్ని ప్రతిపక్షాలు రాజకీయం చేయడం మానుకోవాలని శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి హితవు పలికారు. శుక్రవారం శాసనసభ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కృష్ణా బేసిన్‌లోని సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసింది గత బీఆర్ఎస్ ప్రభుత్వమనే విషయం మర్చిపోరాదని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు పెట్టిన ఖర్చులో గోరంత దీనిపై పెడితే ఎప్పుడో పూర్తయేదని పేర్కొన్నారు. ఇలాంటి క్లిష్ట సమయంలో వివాదాలు మాని ఎలా ముందుకు తీసుకెళ్లాలో సలహాలు ఇవ్వాలని సూచించారు. 2005లో ఈ ప్రాజెక్ట్‌ను ఎలా చేపట్టాలి అనే దానిపై అప్పటి ప్రభుత్వం వేసిన కమిటీ నివేదిక మేరకే సొరంగ మార్గాన్ని ఎంచుకున్నారని చెప్పారు. ఆ తర్వాత అధికారం చేపట్టిన బీఆర్ఎస్ హయాంలో సైతం దీనిపై అప్పటి సీఎం కేసీఆర్ సమీక్ష నిర్వహించి పాత మార్గానికే అమోదం తెలిపారని గుర్తు చేశారు. వాస్తవాలను పక్కన పెట్టి తాము సొరంగ మార్గానికి ఆమోదం తెలపలేదని అనడం సరికాదని అన్నారు. సహాయ చర్యల్లో ముగ్గురు మంత్రులు ప్రమాద ఘటన వద్ద ఉంటూ నిరంతరం పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. నల్లగొండ ప్రజల సాగు, తాగునీటి కష్టాలు తీర్చే ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్‌ను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఈ సందర్భంగా గుత్తా విజ్ఞప్తి చేశారు

ఎస్ఎల్‌బీసీ ఘటనపై న్యాయమూర్తితో విచారణ జరపాలి

కాంగ్రెస్ నేతలు తమ జేబులు నింపుకునేలా ప్రాజెక్టుల డిజైన్ రూపకల్పన : ఎన్వీఎస్ఎస్.ప్రభాకర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనపై న్యాయమూర్తితో విచారణ జరిపించాలని బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్.ప్రభాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. నల్లగొండ జిల్లాకు తాగు, సాగు నీరు అందించేందుకు 2004లో ప్రారంభించిన ప్రాజెక్టు నేటికీ పూర్తికాలేదన్నారు. నల్లగొండలో జలయజ్ఞం పేరుతో నిర్వహించిన చర్చా వేదికలో తాను ఇంజినీర్‌నే అని కోమటిరెడ్డి వెంకటరెడ్డి వచ్చారనీ, జేపీ అనే సంస్థకు ప్రాజెక్టు కట్టబెట్టారని గుర్తుచేశారు. సబ్ కాంట్రాక్ట్ కోసం ఓ కాంగ్రెస్ నేత జేపీ సంస్థను ముప్పు తిప్పలు పెట్టారనీ, టెన్ జన్‌పథ్ ఆదేశాలతో ఆ నేతకు సబ్ కాంట్రాక్టు దక్కిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక జేపీ సంస్థ తట్టెడు మట్టి కూడా తీయలేదనీ, టీబీఎం ద్వారా పనులు ప్రారంభించిన నాలుగు రోజులకే ప్రమాదం జరిగిందని చెప్పారు. టీబీఎం విధానం అక్కడ అనువైందని కాదని తాను ప్రస్తావించిన విషయాన్ని గుర్తుచేశారు. కోమటి రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిసి ఈ ప్రాజెక్టును నడిపిస్తున్నారనీ, నల్లగొండ జిల్లా ప్రజలకు కాంగ్రెస్ నాయకులు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు తమ జేబులు నింపుకునేందుకు ప్రాజెక్టుల డిజైన్ రూపకల్పన చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ హత్యారాజకీయాలకు పాల్పడుతున్నదని విమర్శించారు. కేంద్రం నుంచి అనేక శాఖలకు పెద్ద ఎత్తున నిధులు వస్తున్నాయనీ, రేవంత్‌రెడ్డి ప్రకటనల్లో సారం లేదని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత దిగజారిపోయిందనే అంశంపై రేవంత్ రెడ్డి బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేశారు.

నేడు 'తెగమురిసేమేక' కవితా సంకలనం ఆవిష్కరణ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'తెగ మురిసేమేక' కవితా సంకలనం పుస్తకావిష్కరణను బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం సాయంత్రం ఐదు గంటలకు చేయనున్నట్టు పుస్తక రచయిత మంగురపు విష్ణుప్రసాద్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కవితా సంకలనాన్ని ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ఆవిష్కరిస్తారనీ, తొలి ప్రతిని సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి స్వీకరిస్తారని తెలిపారు. ముఖ్య అతిథులుగా నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ ఎడిటర్ ఆనందాచారి, టీయూడబ్ల్యూజే అధ్యక్షులు విరాహత్ అలీ, ఆత్మీయ అతిథులుగా సామాన్యశాస్త్రం వ్యవస్థాపకులు కందుకూరి రమేశ్‌బాబు, యువ కవి నరేశ్‌కుమార్ సూఫీ, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, విశిష్ట అతిథిగా నవతెలంగాణ జీఎం పి.నరేందర్‌రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు సమన్వయకర్తగా వ్యవహరిస్తారని తెలిపారు.

అభివృద్ధిపై అఖిలపక్షం సమావేశం పెట్టండి

రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చారో చూపెట్టాలి : ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిపై విమర్శలు మానుకుని తెలంగాణలో ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధిపై అఖిల పక్ష సమావేశాన్ని పెట్టాలని సీఎం రేవంత్‌రెడ్డికి బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి సూచించారు. దమ్ముంటే రాష్ట్రంలో ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు కట్టించారో లెక్కలతో సహా చూపాలని ముఖ్యమంత్రికి సవాల్ విసిరారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పార్టీలు మారి ముఖ్య నాయకుల్ని మోసం చేసి, ఢిల్లీ నేతలకు కప్పం కట్టి సీఎం అయిన వ్యక్తి రేవంత్‌రెడ్డి అని అరోపించారు. ఆయనకు కిషన్‌రెడ్డిని విమర్శించే నైతిక అర్హత లేదన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలే ఆయన్ను పట్టించుకోవడం లేదనీ, సీఎం స్థాయి వ్యక్తికి ఇది సిగ్గుచేటని విమర్శించారు. రేవంత్ రెడ్డి బ్రదర్స్ దండుకోవడానికి దక్షిణ భాగం రింగ్ రోడ్డు అలైన్ మెంట్ మార్చాలని చూస్తున్నారనీ, దానికి నల్లగొండ మంత్రులు ప్లాన్ చేశారని ఆరోపించారు. పేద ప్రజల భూమి పోయేలా అలైన్‌మెంట్ చేస్తే కేంద్రం ఒప్పుకోలేదని చెప్పారు. రేవంత్ రెడ్డి.. కిషన్ రెడ్డికి రాసినది దిక్కుమాలిన లేఖ అని కొట్టిపడేశారు.కనీసం క్యాబినెట్‌ను కూడా విస్తరించలేనీ, స్థానిక ఎన్నికలు నిర్వహించలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు. కేంద్రం ఇతర రాష్ట్రాల కంటే ఎక్కువ తెలంగాణ అభివృద్ధికే ఎక్కువ మొగ్గుచూపుతున్నదని స్పష్టం చేశారు.

ఉద్యోగుల తొలగింపులపై ట్రంప్ నిర్ణయానికి జడ్జి బ్రేక్

వాషింగ్టన్: అమెరికా ప్రభుత్వ వ్యయాల తగ్గింపు ప్రణాళికల్లో భాగంగా పలు విభాగాల్లో పెద్ద ఎత్తున కోతలు విధిస్తున్న ట్రంప్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. భారీ సంఖ్యలో ఫెడరల్ ఉద్యోగులను తొలగిస్తూ డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్ని యుఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి విలియం అల్సప్ అడ్డుకున్నారు. ట్రంప్ నిర్ణయాన్ని నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేశారు. పర్సనల్ మేనేజ్‌మెంట్ కార్యాలయానికి అలాంటి అధికారాలు లేవని న్యాయమూర్తి స్పష్టం చేశారు. తొలగింపు ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆదేశించారు.

ఉద్యోగుల కోతలపై ట్రంప్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ కొన్ని కార్మిక యూనియన్లు కోర్టును ఆశ్రయించాయి. అనేక ఏజెన్సీల్లో దాదాపు ప్రొబేషనరీ సిబ్బంది అందర్నీ తొలగిస్తున్నారని, ఇది చట్ట వ్యతిరేకమని వారు ఆరోపించారు. దీనిపై విచారణ జరిపిన న్యాయమూర్తి అల్సప్ కీలక వ్యాఖ్యలు చేశారు. "పర్సనల్ మేనేజ్‌మెంట్ కార్యాలయానికి తన సొంత సిబ్బందిని తొలగించే హక్కు ఉంది గానీ.. ఇతర విభాగాల్లో కోతలు విధించే అధికారం లేదు. ఫెడరల్ ఏజెన్సీలే తమ విభాగాల్లో సిబ్బంది నియామకాలు, తొలగింపులు నిర్వహించుకునేలా కాంగ్రెస్ వాటికి అధికారం కల్పించింది. కోతలపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చట్టవ్యతిరేకంగా కన్పిస్తోంది" అని న్యాయమూర్తి పేర్కొన్నారు.

అమెరికాలో ప్రభుత్వానికి చెందిన పలు ఫెడరల్ ఏజెన్సీల్లో దాదాపు 2లక్షల మంది ఫెడరల్ ఉద్యోగులు ఉన్నారు. వీరిలో చాలామందిని విధుల నుంచి తొలగించాలని ఎలాన్ మస్క్ నేతృత్వంలోని డోజ్ నిర్ణయించింది. దీన్ని అధ్యక్షుడు ట్రంప్ కూడా సమర్థించారు. దీంతో లక్షలాది మంది ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది. తాజాగా కోర్టు నిర్ణయంతో వారికి తాత్కాలిక ఊరట లభించినట్లయ్యింది.